అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

మంగళవారం 20-2-2024

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 సంచిక : 360 | Published from Khammam, Rangareddy, Hyderabad, Karimnagar | 12 పేజీలు | వెల : 6.50



గ్రూప్-1కు కొత్త నోటిఫికేషన్

పాత నోటిఫికేషన్ రద్దు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గ్రూప్-1 నోటిఫికేషన్‌ను టీఎస్‌పీఎస్సీ రద్దు చేసింది. ఈ మేరకు సోమవారం వెబ్ నోటీసును విడుదల చేసింది. 503 పోస్టులతో గతంలో ఇచ్చిన నోటిఫికేషన్‌ను రద్దు చేస్తున్నట్టు అందులో పేర్కొంది. 2022లో ఇచ్చిన నోటిఫికేషన్‌ను రద్దు చేసిన గంటల వ్యవధిలోనే టీఎస్‌పీఎస్సీ మొత్తం 563 ఉద్యోగాల భర్తీకి కొత్త నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆమేరకు ఫిబ్రవరి 23 నుంచి మార్చి 14వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నారు. మే/జూన్‌లో ప్రిలిమినరీ పరీక్ష, సెప్టెంబర్/అక్టోబర్‌లో మెయిన్ పరీక్ష నిర్వహించనున్నారు.

2022 ఏప్రిల్‌లో 503 పోస్టులతో గ్రూప్-1 నోటిఫికేషన్ వెలువడింది. అదే ఏడాది అక్టోబరు 16న ప్రిలిమినరీ పరీక్ష జరిగింది. ప్రశ్నపత్రాల లీకేజీ కారణంగా ఈ పరీక్షను టీఎస్‌పీఎస్సీ రద్దు చేసింది. 2023 జూన్ 11న రెండోసారి పరీక్షను నిర్వహించింది. దాదాపు 2 లక్షల 33 వేల మంది ఆ పరీక్షను రాశారు. అయితే ఈ పరీక్ష నిర్వహణలోనూ లోపాలున్నాయనీ, అభ్యర్థుల బయోమెట్రిక్ తీసుకోలేదనీ, ప్రిలిమినరీ పరీక్ష రోజున ఇచ్చిన హాజరు సంఖ్యకు, తుది కీ సమయంలో ...11లో

పోస్టుల వివరాలు

- డిప్యూటీ కలెక్టర్ (సివిల్ సర్వీసెస్, ఎగ్జిక్యూటివ్ బ్రాంచ్) - 45 ఖాళీలు
- డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ క్యాటగిరీ-2 (పోలీస్ సర్వీస్) - 115
- కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్ (కమర్షియల్ ట్యాక్స్ సర్వీస్) -48
- రీజినల్ ట్రాన్స్ పోర్ట్ ఆఫీసర్ (ట్రాన్స్ పోర్ట్ సర్వీస్) - 04
- డిస్ట్రిక్ట్ పంచాయత్ ఆఫీసర్ (పంచాయత్ సర్వీసెస్) - 07
- డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ (రిజిస్ట్రేషన్ సర్వీసెస్) - 06
- డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ జైల్స్ (మెన్)(జైల్స్ సర్వీస్) - 05
- అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ (లేబర్ సర్వీస్) - 08
- అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ (ఎక్సైజ్ సర్వీస్) - 30
- మున్సిపల్ కమిషనర్ - గ్రేడ్ 2 (మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్) - 41
- డిస్ట్రిక్ట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్, డిస్ట్రిక్ట్ షెడ్యూల్డ్ క్యాస్ట్ డెవలప్ మెంట్ ఆఫీసర్ -03
- డిస్ట్రిక్ట్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్ ఆఫీసర్ ఇన్‌క్లూడింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ (డిస్ట్రిక్ట్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ డెవలప్ మెంట్ ఆఫీసర్) (బ్యాక్ వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్ సర్వీస్ - 05
- డిస్ట్రిక్ట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ (ట్రైబల్ వెల్ఫేర్ సర్వీస్) - 02
- డిస్ట్రిక్ట్ ఎంప్లాయ్ మెంట్ ఆఫీసర్ (ఎంప్లాయ్ మెంట్ సర్వీస్) - 05
- అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఇన్‌క్లూడింగ్ లే సెక్రెటరీ అండ్ ట్రెజరర్ గ్రేడ్ 2 (మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్) - 20
- అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్, అసిస్టెంట్ అకౌండ్స్ ఆఫీసర్, అసిస్టెంట్ లెక్చరర్ ఇన్ ది ట్రైనింగ్ కాలేజ్ అండ్ స్కూల్ (ట్రెజరీస్ అండ్ అకౌంట్స్ సర్వీస్ - 38
- అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్ (స్టేట్ ఆడిట్ సర్వీస్) - 41
- మండల్ పరిషత్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ (పంచాయత్ రాజ్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సర్వీస్) - 140



లాభాల యూనిట్లను ప్రయివేటీకరిస్తారా?

రైల్వే బోర్డుపై పీపుల్స్ కమిషన్ ఆగ్రహం

- పరిశీలించాలంటూ కాగ్‌కు లేఖ

వివరాలు 11లో

క్విడ్‌ప్రోకో నిజమే..!

కార్పొరేట్ కంపెనీలకు పన్ను రాయితీలు, ప్రోత్సాహకాలు

- ఎగవేతదారులకు రుణమాఫీలు
- ప్రతిఫలంగా పాలక పక్షానికి భారీగా ఎన్నికల విరాళాలు
- బినామీలు, షెల్ కంపెనీల ద్వారా కూడా...

వివరాలు 3లో



సీఎం పొలిటికల్ టూర్

లోక్ సభ అభ్యర్థులు, నామినేట్ పోస్టులపై అధిష్టానంతో చర్చలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాజకీయ, పరిపాలనాపరమైన అంశాలపై పార్టీ అధిష్టానంతో చర్చించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సాయంత్రం ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. అధికారిక సమాచారం ప్రకారం... కాంగ్రెస్ జాతీయ నాయకులు రణదీప్ సుర్జేవాలా కూతురు వివాహానికి హాజరయ్యేందుకు రేవంత్ ఢిల్లీ ఫ్లైటెక్కారు. అనధికారిక సమాచారం ప్రకారం మాత్రం ఆయనది పక్కా పొలిటికల్ టూర్ అని తెలుస్తోంది. రానున్న లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలో పోటీ చేయబోయే అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేసేందుకే సీఎం ఢిల్లీ వెళ్లినట్టు సమాచారం. రాష్ట్రానికి చెందిన పలువురు బీఆర్ఎస్ సీనియర్ నేతలు, మాజీ మంత్రులు, ప్రస్తుత జెడ్పీ చైర్ పర్సన్లు హస్తం గూటికి చేరిన సంగతి విదితమే. త్వరలో జరగబోయే ఎంపీ ఎలక్షన్లలో వీరి చేరిక తీవ్ర ప్రభావాన్ని చూపనుంది. మరోవైపు లోక్‌సభ సీట్ల కోసం కాంగ్రెస్‌లో తీవ్రమైన పోటీ నెలకొంది. ఖమ్మం, నల్లగొండ, వరంగల్, మహబూబ్ నగర్ జిల్లాల్లోని లోక్‌సభ స్థానాలకు ఒక్కో సీటు కోసం ఐదారుగురు పోటీ పడుతున్నారు. సీఎం రేవంత్‌తో పాటు కాంగ్రెస్ అధిష్టానాన్ని ప్రసన్నం చేసుకోవడం ద్వారా సీటు దక్కించుకునేందుకు నేతలు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. బీజేపీకి చెందిన పలువురు సీనియర్లు కూడా తమకు టికెట్ ఇస్తే కాంగ్రెస్‌లో చేరేందుకు రెడీ అంటున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో సీట్ల కేటాయింపులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకునేందుకే రేవంత్ పీసీసీ అధ్యక్షుని హోదాలో ఢిల్లీకి వెళ్లినట్టు కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. మరో వైపు పదేండ్ల పాటు పార్టీ అధికారానికి దూరంగా ఉన్నా... దాన్ని ...2లో





మూసీ క్లీనింగ్ ప్రక్రియను పూర్తి చేయండి

అధికారులకు సీఎం ఆదేశం 2లో

సీఎంఆర్ఎఫ్ నిధుల దుర్వినియోగం

గుర్తించిన రాష్ట్ర సర్కార్

- రూ.200 కోట్లు గోల్ మాల్ అయినట్టు అంచనా



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సీఎంఆర్ఎఫ్ నిధులు దుర్వినియోగమయినట్టు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీలో భారీ గోల్‌మాల్ జరిగింది. 2018లోనే రాష్ట్ర అసెంబ్లీకి ముందస్తు ఎన్నికలకు ముందు అప్పటి ఎమ్మెల్యేల సన్నిహిత అనుచరులకు నియోజకవర్గానికి 20 మంది చొప్పున ఎలాంటి మెడికల్ బిల్లులు లేకుండా రూ.10 లక్షల నుంచి రూ.15 లక్షల వరకు చెక్కులను అందించారు. దీంతో ఈ వ్యవహారంలో రూ.200 కోట్లు దుర్వినియోగం అయినట్టు అంచనా వేస్తున్నారు. 2014లో మొదటిసారి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ఐదేండ్లు పూర్తి కాకుండా ఏడాది ముందే ఎన్నికలకు వెళ్లిన సంగతి తెలిసిందే. దీంతో ఎన్నికల సమయంలో అనుచరుల నుంచి లబ్ధి పొందేందుకే ఈ రకంగా చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అసలు దీని వెనక ఎవరు ఉన్నారు? ఏ విధంగా ముఖ్యమంత్రి సహాయనిధిని దుర్వినియోగం చేశారు? ఎవరి ఆదేశాలతో ఈ తతంగం నడిపించారనే దానిపై ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం అంతర్గతంగా విచారిస్తున్నది. గత ప్రభుత్వ హయాంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ పెద్ద సంఖ్యలోనే ఉన్నది. అయితే అర్హులైన పేదలు రూ.లక్షల్లో పెట్టుకున్న బిల్లులకు రూ.50 వేల లోపే చెక్కుల రూపంలో అందగా.. ఎలాంటి బిల్లులు లేకుండా రూ.లక్షల్లో ఎమ్మెల్యేలకు దగ్గరగా ఉన్నోళ్లకు అందజేయడం గమనార్హం.

సాధారణంగా ప్రయివేటు ఆస్పత్రుల్లో చికిత్స చేయించుకున్న పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తుంది. ఇందుకోసం తెల్ల రేషన్ కార్డు ఉన్న పేదలు స్తోమతకు మించి ప్రయివేటు హాస్పిటళ్లలో ఖర్చు పెట్టి చికిత్స చేయించుకుంటే.. అందుకు సంబంధించిన పూర్తి బిల్లులను ప్రభుత్వానికి సమర్పించాల్సి ఉంటుంది. ముందుగా బాధితులు ఎమ్మెల్యేకు దరఖాస్తు చేసుకుంటే వారు సీఎంవోకు పంపుతారు. అక్కడ సీఎంఆర్ఎఫ్ సెక్షన్‌లో కమిటీ పరిశీలించి ఆర్థిక సాయం మంజూరు చేస్తుంది. ఆ తరువాత మూడు లేదా నాలుగు నెలలకు చెక్కులను ఎమ్మెల్యేల చేతుల మీదుగా బాధితులకు అందజేస్తారు. అయితే 2018లో మూడు వేలకు పైగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల్లో లక్షలాది రూపాయలు అధికార పార్టీ ఎమ్మెల్యేల దగ్గరకు వెళ్లాయి. వారు ప్రత్యేకంగా సూచించిన పేర్లకే రూ.10 లక్షలు రూ.15 లక్షల దాకా సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందినట్టు తెలిసింది.

కృష్ణుడు కూడా భ్రష్టుడై ఉండేవాడు

సుప్రీంకోర్టు ఎలక్టోరల్ బాండ్ల తీర్పుపై మోడీ అక్కసు



న్యూఢిల్లీ: ఎలక్టోరల్ బాండ్లపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై ప్రధాని నరేంద్ర మోడీ సోమవారం తన అక్కసునంతా వెళ్లగక్కారు. ఎలక్టోరల్ బాండ్లను రాజ్యాంగ విరుద్ధమంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు వ్యతిరేకంగా మోడీ అవమానకరమైన వ్యాఖ్యలు చేశారు. 'ఈరోజు కుచేలుడి ఆరోపణలు స్వీకరించి ఉంటే కృష్ణుడిని కూడా అవినీతిపరుడే' అని చెప్పేవారేమో అని మోడీ సుప్రీంకోర్టుపై పరోక్షంగా దాడి చేశారు. ఈ వీడియోతో ఎవరైనా ప్రజాహిత వ్యాజ్యం దాఖలు చేస్తే, అది అవినీతిగా కోర్టు తీర్పు ఇస్తుందని ప్రధాని అన్నారు. కల్కిధామ్ ఆలయానికి శంకుస్థాపన చేసిన అనంతరం ప్రధాని మాట్లాడుతూ కోర్టు తీర్పును అపహాస్యం చేశారు. రాజకీయ పార్టీలకు విరాళాలు సేకరించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎలక్టోరల్ బాండ్ పథకాన్ని రద్దు చేస్తూ గత వారం సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం ఈ పథకం రాజ్యాంగ విరుద్ధమని, అనామక విరాళాల పద్ధతి పార్టీలకు ఎవరు డబ్బు ఇస్తున్నారో తెలుసుకునే పౌరుల హక్కును ఉల్లంఘిస్తుందని పేర్కొంది.

2016లో నోట్ల రద్దు తర్వాత కేంద్ర ప్రభుత్వం చట్ట సవరణ ద్వారా ఎలక్టోరల్ బాండ్లను ప్రవేశపెట్టింది. 2017లో ఆర్థిక చట్టం, ప్రజాప్రాతినిధ్య చట్టం, విదేశీ విరాళాల నియంత్రణ చట్టం, రిజర్వు బ్యాంకు చట్టం, ఆదాయపు పన్ను చట్టాలను హడావుడిగా సవరించి ఇందుకు రంగం సిద్ధం చేశారు.రూ.1000, రూ.10,000, రూ.10 లక్షలు, కోటి రూపాయల బాండ్లను జారీ చేస్తారు. వీటిని స్వీకరించే రాజకీయ పార్టీలు 15 రోజుల్లోగా బాండ్లను బ్యాంకుకు సమర్పించి, నగదుగా మార్చుకోవాలని చెప్పింది. ఎలక్టోరల్ బాండ్ల స్కీమ్ చట్టబద్ధతను ప్రశ్నిస్తూ సీపీఐ(ఎం), అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ సుప్రీంకోర్టును ఆశ్రయించగా, సుప్రీం కోర్టు పైన పేర్కొన్న విధంగా చారిత్రాత్మక తీర్పు ఇచ్చింది.

కనీవినీ ఎరుగని రీతిలో మేడారం జాతర



మంత్రి పొంగులేటి, సీతక్క

నవతెలంగాణ - ములుగు

ముఖ్యమంత్రి నేతృత్వంలో కనీవినీ ఎరుగని రీతిలో మేడారం జాతరను నిర్వహిస్తామని మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క తెలిపారు. సోమవారం ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారలమ్మను వారు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో పొంగులేటి మాట్లాడుతూ.. మేడారం వచ్చే సందర్శకులందరికీ వీవీపీ తరహాలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకుని తగిన ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఇప్పటికే దాదాపు 58 లక్షల మంది సందర్శకులు వనదేవతలను దర్శించుకున్నారని, జాతర సమయంలో ...11లో

కమలానికి చేరువగా గులాబీ?



నేతలతో బీఆర్ఎస్ బాస్ అభిప్రాయ సేకరణ

- త్వరలోనే హస్తినకు కేసీఆర్!
- బీజేపీ పెద్దలను కలిసేందుకే అంటున్న విశ్లేషకులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు, సమీకరణాలు వేగంగా మారిపోతున్నాయా..? రానున్న లోక్‌సభ ఎన్నికల్లో గులాబీ.. కమలం స్నేహ హస్తం అందుకోబోతున్నాయా..? అంటే విశ్లేషకుల నుంచి అవుననే సమాధానమే వస్తోంది. 'బీజేపీతో మాకు ఎలాంటి పొత్తు ఉండదు.. మాది పక్కా సెక్యులర్ పార్టీ...' అంటూ బీఆర్ఎస్ నేతలు చెబుతున్నప్పటికీ జరుగుతున్న పరిణామాలు ...2లో



ఎంఎస్‌పీ చట్టం చేయం

ఐదు పంటలకే ఐదేండ్లపాటు ఎంఎస్‌పీ

- కనీస మద్దతు ధరపై కేంద్రం ప్రతిపాదన
- మిగిలిన పంటలకు ఎటువంటి హామీలేదు
- ప్రతిపాదనను తిరస్కరించిన ఎస్‌కేఎం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) చట్టం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం విముఖత వ్యక్తం చేసింది. ఐదు పంటలకు ఐదేండ్ల పాటు ఎంఎస్‌పీ ఇస్తామని ప్రతిపాదించింది. మిగిలిన పంటల సేకరణకు ఎటువంటి హామీ ఇవ్వలేదు. రైతులతో చర్చలు ప్రారంభమైన తర్వాత ఆదివారం (ఫిబ్రవరి 18) జరిగిన నాలుగో విడత చర్చల సందర్భంగా కనీస మద్దతు ధర హామీ అంశంపై రైతు నేతల ముందు కేంద్ర ప్రభుత్వం ఈ ప్రతిపాదనను ...11లో

పుస్తకం ఒక దిక్సూచి

జ్ఞాన సంపదకు నిలయం బుక్‌ఫెయిర్

- భవిష్యత్‌లో సౌకర్యాలు కల్పిస్తాం : మంత్రి పొన్నం ప్రభాకర్
- చరిత్ర వక్రీకరణ, ఎత్తివేత తగదు : రమా మెల్కోటే
- ఫోన్లను పక్కనబెట్టండి..పిల్లలను చదివించండి : కె.శివారెడ్డి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

జీవన విధానాన్ని మలుచుకోవడంలోనూ, మార్గాన్ని ఎంచుకోవడంలోనూ పుస్తకం ఒక దిక్సూచిగా పనిచేస్తుందని బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. జ్ఞానసంపదకు నిలయం బుక్‌ఫెయిర్ అని కొనియాడారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో హైదరాబాద్ బుక్ ఫెయిర్ ఆధ్వర్యంలో నిర్వహించిన 36వ జాతీయ పుస్తక ప్రదర్శన సోమవారంతో ముగిసింది. ముగింపు సభకు ముఖ్య అతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పదో తరగతి తర్వాత దశ,దిశ నిర్ణయించడంలో పుస్తకాలదే కీలక పాత్ర అన్నారు. రాజకీయ, సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక, తదితర రంగాలకు చెందిన ప్రత్యేక పుస్తకాలున్నాయని చెప్పారు. బంగారు తెలంగాణలో బుక్‌ఫెయిర్‌కు అన్ని సౌకర్యాలు కల్పించారని అనుకున్నాననీ, ఇది కూడా మేడిపండు మేడిగడ్డ లెక్కనే ఉందా? విమర్శించారు. ఎన్టీఆర్ స్టేడియంలో ఒకదాని వెనుక మరొక కార్యక్రమాలు జరుగుతున్న క్రమంలో కనీస వసతులు కల్పిస్తామనీ, అయితే, వాటి నిర్వహణ కూడా కీలకమేనని చెప్పారు. భవిష్యత్‌లో మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రయత్నిస్తామని హామీనిచ్చారు. పుస్తకాలు చదివేవారి గ్రాఫ్ రోజురోజుకీ పడిపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. పిల్లల్లో పుస్తక పఠనాన్ని పెంచాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనని నొక్కి చెప్పారు. పిల్లలతో విధిగా పుస్తకాలు చదివించాలని విజ్ఞప్తి చేశారు. సమాజానికి మార్గదర్శనం ఇవ్వాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. పుస్తక ప్రదర్శన ...11లో

ఏసీబీకి చిక్కిన ట్రైబల్ వెల్ఫేర్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్

- కాంట్రాక్టర్ నుంచి రూ.84వేలు తీసుకుంటూ..

నవతెలంగాణ-మెహిదీపట్నం

ట్రైబల్ వెల్ఫేర్ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న జగ జ్యోతి ఏసీబీ చేతికి చిక్కారు. హైదరాబాద్ మాసబ్ ట్యాంక్‌లోని తన కార్యాలయంలో ఓ కాంట్రాక్టర్ నుంచి రూ.84 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. కాంట్రాక్టర్ చేసిన పనులకు బిల్లులు ఎంబీ చేయడానికి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జగ జ్యోతి డబ్బులు డిమాండ్ చేయడంతో ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. దీంతో ఏసీబీ అధికారులు చెప్పిన విధంగా కాంట్రాక్టర్ జగ జ్యోతికి డబ్బులు ఇస్తుండగా పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అధికారులు ఆమె కార్యాలయంతో పాటు ఇంట్లోనూ సోదాలు నిర్వహించినట్టు తెలిపారు. జగ జ్యోతిని కోర్టులో హాజరుపరుస్తామని అధికారులు తెలిపారు.

సీఎం పొలిటికల్ టూర్ (మొదటిపేజీ తరువాయి)

కాపాడుకుంటూ మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేల గెలుపునకు తీవ్రంగా కృషి చేసిన నాయకులకు కార్పొరేషన్ల చైర్మెన్ల పదవులను ఇస్తామంటూ రేవంత్ హామీ ఇచ్చిన విషయం విదితమే. కష్టకాలంలో పార్టీని అంటిపెట్టుకుని ఉన్న వారికి తగు రీతిలో గౌరవం కల్పించి, న్యాయం చేస్తామని ఆయన పలుమార్లు ప్రకటించారు. ఈ క్రమంలో అనేక మంది నాయకులు కార్పొరేషన్ చైర్మెన్ పదవులపై గంపెడాశలు పెట్టుకున్నారు. అయితే వీరి సంఖ్య లెక్కకు మిక్కిలిగా ఉంది. ఏ మాత్రం ఏమరుపాటుగా ఉన్నా పదవులు దక్కని నేతలు అలిగే అవకాశముంది. లోక్‌సభ ఎన్నికల వేళ ఈ విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాల్సిన బాధ్యత కూడా సీఎంపైన్నే ఉంది. అందువల్ల అత్యంత కీలకమైన ఈ అంశంపై కూడా అధిష్టానంతో చర్చించి జాతీయ స్థాయి నేతలను ఒప్పించి, మెప్పించి కార్పొరేషన్ పదవులపై ఒక క్లారిటీతో రావాలని ముఖ్యమంత్రి భావించారు. తన హస్తిన పర్యటనలో ఈ విషయంపై స్పష్టత వస్తుందని ఆయన తన సన్నిహితులతో చెప్పినట్టు సమాచారం. కాకపోతే ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి గానీ, గాంధీభవన్ నుంచి గానీ సీఎం పర్యటనపై ఎలాంటి వివరాలు బయటకు పొక్కకుండా జాగ్రత్తలు తీసుకోవటం గమనార్హం.

PITTI
PITTI ENGINEERING LIMITED
CIN : L29253TG1983PLC004141
Regd. Office: IVth Floor, Padmaja Landmark, 6-3-648/401,
Somajiguda, Hyderabad – 500 082, Telangana, India
Ph: 040-23312774, Email: shares@pitti.in
Website: www.pitti.in,

ఫామ్ నెం. సిఎఎ 2
(కంపెనీల చట్టం,2013లోని సెక్షన్ 230(3) ఆఫ్ కంపెనీస్ (కాంప్రమైజెస్, అరేంజ్‌మెంట్స్ అండ్ అమాల్గమేషన్స్) రూల్స్,2016లోని రూల్ 6 అండ్ 7కు అనుగుణంగా)
గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ ఎదుట
కంపెనీ అప్లికేషన్ నెం. సిఎ(సిఎఎ) 66/230/హెచ్‌డిబి/2023
కంపెనీల చట్టం,2013 విషయంలో
మరియు
కంపెనీల చట్టం,2013లోని సెక్షన్స్ 230 నుంచి 232 వరకు మరియు దీనితో పాటుగా వర్తింపదగిన నిబంధనలు మరియు రూపొందించబడిన ఇతర నిబంధనల విషయంలో
మరియు
స్కీమ్ ఆఫ్ అమాల్గమేషన్ విషయంలో
వీటి మధ్య
పిట్టి క్యాస్టింగ్స్ ప్రయివేట్ లిమిటెడ్ (ద 'అమాల్గమేటింగ్ కంపెనీ1')
మరియు
పిట్టి రైల్ అండ్ ఇంజినీరింగ్ కాంపోనెంట్స్ లిమిటెడ్ ('ద 'అమాల్గమేటింగ్ కంపెనీ2')
మరియు
పిట్టి ఇంజినీరింగ్ లిమిటెడ్ (' ద అమాల్గమేటెడ్ కంపెనీ')
మరియు
వారి యొక్క సంబంధిత వాటాదారులు మరియు క్రెడిటార్లు
పిట్టి ఇంజినీరింగ్ లిమిటెడ్ (సిఐఎన్: ఎల్29253టిజి1983పిఎల్‌సి004141),
పబ్లిక్ లిమిటెడ్ కంపెనీ, కంపెనీల చట్టం,1956లోని నిబంధనలకు అనుగుణంగా
దీని యొక్క వ్యవస్థాపన జరిగింది, దీని యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం
చిరునామా: 4వ అంతస్తు, పద్మజా ల్యాండ్‌మార్క్, 6-3-648/401,
సోమాజిగూడ, హైదరాబాద్,తెలంగాణ-500082.
....థర్డ్ అప్లికంట్ కంపెనీ/అమాల్గమేటెడ్ కంపెనీ

గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ ('ఎన్‌సిఎల్‌టి' లేదా 'ట్రిబ్యునల్') వారి యొక్క నిర్దేశానుసారం మరియు అనుగుణంగా పిట్టి ఇంజినీరింగ్ లిమిటెడ్ యొక్క ఈక్విటీ వాటాదారుల యొక్క సమావేశం నిర్వహణ యొక్క ప్రకటన

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా గౌరవ నేషనల్ లా ట్రిబ్యునల్ (ఎన్‌సిఎల్‌టి) హైదరాబాద్ బెంచ్ వారు 09.ఫిబ్రవరి,2024 తేదీన జారీ చేసిన ఆదేశాల ప్రకారం పిట్టి ఇంజినీరింగ్ లిమిటెడ్ ("ద కంపెనీ") యొక్క ఈక్విటీ వాటాదారుల యొక్క సమావేశం, స్కీమ్ ఆఫ్ అమాల్గమేషన్‌లో భాగంగా పిట్టి క్యాస్టింగ్స్ ప్రయివేట్ లిమిటెడ్ ("అమాల్గమేటింగ్ కంపెనీ1") మరియు పిట్టి రైల్ అండ్ ఇంజినీరింగ్ కాంపోనెంట్స్ లిమిటెడ్ (అమాల్గమేటింగ్ కంపెనీ2) మరియు పిట్టి ఇంజినీరింగ్ లిమిటెడ్ ('అమాల్గమేటెడ్ కంపెనీ') మరియు వారి యొక్క సంబంధిత వాటాదారులు మరియు క్రెడిటార్లు (ఇప్పటి నుంచి వీరందరినీ కలుపుకొని 'ద స్కీమ్'గా రిఫర్ చేయాలి) సమావేశం ద్వారా పరిగణనలోకి తీసుకోవడం, ఒకవేళ ఫిట్ అయినట్టయితే, ఆమోదించడం, ఎలాంటి సవరణలు లేకుండా నిర్వహించడం వంటివి చేపట్టాలని కంపెనీల చట్టం,2013 ('ద యాక్ట్')లోని సెక్షన్ 230 నుంచి 232 వరకు మరియు ఇతర వర్తింపదగిన నిబంధనలకు కలుపుకొని పేర్కొంటూ ప్రకటించబడింది.

పైన పేర్కొన్న ఆదేశాలకు సమ్మతిగా మరియు నిర్దేశాల మేరకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా కంపెనీ యొక్క ఈక్విటీ వాటాదారుల యొక్క సమావేశం వీడియో కాన్ఫరెన్సింగ్ ("విసి")/ మరియు ఇతర దృశ్య శ్రవణ మాధ్యమాల ద్వారా ("ఓఏవిఎం") శుక్రవారం, 22, మార్చి,2024, సా.గం.5-00కు ("సమావేశం") నిర్వహించబడును, సదరు తేదీ మరియు సమయంలో ఈక్విటీ వాటాదారులు హాజరు కావాల్సిందిగా కోరడమైనది.

కంపెనీ వారు పైన పేర్కొన్న నోటీసు యొక్క బట్వాడా ప్రక్రియను ఈక్విటీ వాటాదారులెవరైతే వారి యొక్క పేర్లు సభ్యుల యొక్క రిజిస్టర్‌లో /లబ్దిదారులైన యజమానుల జాబితాలో కల్గివున్నారో మరియు నేషనల్ సెక్యూరిటీ డిపాజిటరీ లిమిటెడ్ (ఎన్ఎస్‌డిఎల్) నుంచి మరియు సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్ ద్వారా శుక్రవారం, 09,ఫిబ్రవరి,2024 తేదీన పంపించే ప్రక్రియ పూర్తయింది. కంపెనీ/రిజిస్ట్రార్ అండ్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ /డిపాజిటరీ పార్టిసిపెంట్స్/డిపాజిటరీల వద్ద నమోదై ఉన్నయో వారందరికీ నోటీసును ఇ-మెయిల్ విధానం ద్వారా 16,ఫిబ్రవరి,2024 తేదీన పంపించడం జరిగింది. సభ్యుల్లో ఎవరైతే వారి యొక్క ఇ-మెయిల్ అడ్రస్లను రిజిస్టర్ చేసుకోలేదో వారందరికీ 19,ఫిబ్రవరి,2024 తేదీన ఆర్డినరీ పోస్ట్ ద్వారా నోటీసు పంపించడం జరిగింది. కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.pitti.in వద్ద కూడా నోటీసు అందుబాటులో ఉంటుంది. దీనితో పాటుగా నోటీసు మరియు డాక్యుమెంట్లు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా(ఎన్ఎస్ఇ) మరియు బిఎస్ఇ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ www.nseindia.com వద్ద మరియు www.bseindia.com వద్ద అందుబాటులో ఉంటుంది. నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ (ఎన్ఎస్‌డిఎల్) యొక్క వెబ్‌సైట్ https://www.evoting.nsdl.com వద్ద కూడా నోటీసు అందుబాటులో ఉంటుంది.

నోటీసు యొక్క భౌతిక కాపీ, స్టేట్‌మెంట్ మరియు వీటితో పాటుగా సంబంధిత డాక్యుమెంట్లను కంపెనీ యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం యొక్క చిరునామా: 4వ అంతస్తు, పద్మజా ల్యాండ్‌మార్క్, 6-3-648/401, సోమాజిగూడ, హైదరాబాద్, తెలంగాణ-500082, ఇండియా చిరునామా వద్ద (శనివారం, ఆదివారం మరియు పబ్లిక్ హాలిడేస్ మినహా) ఉ.గం.9-00 నుంచి సా.గం.6-00లోపు సంప్రదించి ఎలాంటి రుసుము చెల్లించకుండానే సమావేశం నిర్వహణ కంటే ఒక రోజు ముందు వరకు ఉచితంగా పొందవచ్చును. అంతేగాకుండా, కంపెనీలో మీ యొక్క వాటాల యొక్క వివరాలను పొందుపర్చి కూడా shares@pitti.in మెయిల్ ద్వారా వివరాలను పొందవచ్చును.

విసి/ఓఏవిఎం ద్వారా సమావేశం నిర్వహించడం కారణంగా సభ్యుల యొక్క భౌతిక హాజరు డిస్పెన్స్ చేయబడింది. దీనికి అనుగుణంగా, సమావేశం కొనసాగుతున్న సమయంలో కంపెనీ యొక్క సభ్యుల ద్వారా ప్రాక్సీల నియామకం సౌకర్యం అందుబాటులో ఉండదని తెలియజేయడమైనది.

గౌరవ ట్రిబ్యునల్ వారు శ్రీ గండ్లూరి రామాంజనేయులు గారిని, అడ్వొకేట్, సమావేశం యొక్క నిర్వహణ కోసం చైర్‌పర్సన్‌గా నియమించడం జరిగింది మరియు పుచ్చా శారదా, పిసిఎస్ వారిని సమావేశం యొక్క స్క్రూటినైజర్‌గా నియమించడం జరిగింది.

సదరు యాక్ట్‌లోని సెక్షన్ 230 నుంచి 232లోని నిబంధనలకు అనుగుణంగా, కంపెనీ యొక్క ఈక్విటీ వాటాదారులు స్కీమ్ ద్వారా ఆమోదించబడుతుంది, ఒకవేళ మెజారిటీ సభ్యుల ద్వారా స్కీమ్ ఆమోదం లభించినట్టయితే, కంపెనీ యొక్క ఈక్విటీ వాటాదారుల్లో నాలుగింట మూడో భాగం రిప్రెజెంట్ చేయబడినట్టయితే, రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓటింగ్/సమావేశం కొనసాగుతున్న సమయంలో ఇ-ఓటింగ్ ద్వారా నిర్వహించబడును.

ఇంకనూ, మాస్టర్ సర్క్యులర్ నెం.సెబి/హెచ్‌ఓ/సిఎఫ్‌డి/డిఐఎల్1/సిఐఆర్/పి/2021/0000000665, తేది:23,నవంబర్,2021 మరియు సెబి/హెచ్‌ఓ/సిఎఫ్‌డి/పిఓడి-2/పి/సిఐఆర్/2023/93, తేది:20,జూన్,2023 ప్రకారం సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (వీటిని 'సెబి సర్క్యులర్'గా రిఫర్ చేయాలి) ద్వారా జారీ చేయబడిన నిబంధనలు, పబ్లిక్ షేర్‌హోల్డర్ల ద్వారా స్కీమ్ ఆమోదించబడి వీటి యొక్క పైన పేర్కొన్న తీర్మానం ఆమోదించబడుతుంది. ఒకవేళ స్కీమ్ ఆమోదం లభించినట్టయితే దీనికి అనుగుణంగా గౌరవ ట్రిబ్యునల్ వారి యొక్క ఆమోదం లభిస్తుంది, అనుమతి మంజూరు చేయబడుతుంది మరియు ఇతర రెగ్యులేటరీ లేదా చట్టబద్ధమైన అథారిటీ/టీలు ద్వారా నిర్వహించబడుతుంది.

కంపెనీ/రిజిస్ట్రార్ అండ్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ (ఆర్టీఏ) లేదా డిపాజిటరీల ద్వారా సభ్యుల యొక్క లబ్దిదారులైన వారి యొక్క పేరు నమోదై ఉన్నవారు సభ్యుల యొక్క రిజిస్టర్‌లో పేరు నమోదై ఉన్నవారు కటాఫ్ తేదీ (అనగా 15,మార్చి,2024) నాటికి అతడు/ఆమె/వారి యొక్క నోటీసులో పొందుపర్చిన తీర్మానంకు లోబడి మరియు సమావేశానికి హాజరై ఓటింగ్ హక్కులను సద్వినియోగం చేసుకోవాలి.కటాఫ్ తేదీ నాటికి ఈక్విటీ వాటాదారులుగా కాని వ్యక్తి, ఈ యొక్క నోటీసును సమాచారం నిమిత్తంగా భావించాల్సిందిగా కోరడమైనది. ఈక్విటీ వాటాదారుల యొక్క ఓటింగ్ హక్కులు కంపెనీ యొక్క కటాఫ్ తేదీ నాటికి ఈక్విటీ వాటా మూలధనానికి సంబంధించి వారి యొక్క చెల్లించిన వాటా మూలధనానికి ప్రపోర్షనేట్‌గా ఉంటుంది.

సమావేశం యొక్క తేదీ మరియు ఇ-ఓటింగ్ యొక్క కటాఫ్ తేదీ మరియు రిమోట్ ఇ-ఓటింగ్ యొక్క పిరియడ్ తదితర వివరాలు దిగువ చూపబడినవి:

సమావేశం తేదీ మరియు వారం	శుక్రవారం, 22, మార్చి,2024	
సమావేశం సమయం	సా.5-00 గం॥ (ఐఎస్‌టి)	
సమావేశం విధానం	వీడియో కాన్ఫరెన్స్/ ఇతర దృశ్య శ్రవణ మాధ్యమాల ద్వారా	
ఇ-ఓటింగ్ యొక్క కటాఫ్ తేదీ	శుక్రవారం, మార్చి 15, 2024	
రిమోట్ ఇ-ఓటింగ్ ప్రారంభ తేదీ & సమయం	సోమవారం, 18,మార్చి,2024, ఉ.గం.9-00 (ఐఎస్‌టి)	
రిమోట్ ఇ-ఓటింగ్ ముగింపు తేదీ& సమయం	గురువారం, 21, మార్చి,2024, సా.గం.5-00 (ఐఎస్‌టి)	
ఇ-మెయిల్ ఐడీ మరియు సంప్రదించాల్సిన నెంబర్, సమావేశం ముందుగా లేదా తర్వాత సహాయం కోసం సంప్రదించాల్సిన నెంబర్	evoting@nsdl.co.in 022-48867000 / 022-24997000	evoting@cdslindia.com 1800 22 55 33

రిమోట్ ఇ-ఓటింగ్ విధానం మాడ్యూల్‌ను ఎన్ఎస్‌డిఎల్ వారు గురువారం, మార్చి,21, 2024, సా.గం.5-00 తర్వాత నిలిపివేయబడుతుంది. ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానం ద్వారా ఇ-ఓటింగ్ విధానం ఈక్విటీ వాటాదారులకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానం ద్వారా ఎవరైతే వారి యొక్క ఓట్లను రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా సమావేశం కొనసాగుతున్న సమయంలో సౌకర్యం కల్పించబడుతుంది మరియు ఎన్ఎస్‌డిఎల్ ద్వారా సమావేశం ముగిసిన 15నిమిషాల తర్వాత నిలిపివేయబడుతుంది. రిమోట్ ఇ-ఓటింగ్ విధానం ద్వారా ఓటు నమోదు చేసిన వారు, సమావేశం కంటే ముందుగా, సమావేశం కొనసాగుతున్న సమయంలో మరోసారి ఓటింగ్ నమోదు చేసేందుకు అనుమతించబడరు.

ఈక్విటీ వాటాదారుడు ఒక్కసారి తీర్మానంపై ఓటు నమోదు చేసిన తర్వాత, అతడు లేదా ఆమె మరోసారి ఓటు నమోదు చేసేందుకు అనుమతించబడరు. కంపెనీ యొక్క సభ్యుడిగా మారిన సభ్యుడు మరియు కంపెనీ యొక్క నోటీసు డిస్పాచ్ చేసిన తర్వాత కటాఫ్ చేసిన 15,మార్చి,2024 నాటికి యూజర్ ఐడీ మరియు పాస్‌వర్డ్ ను పొందవచ్చును. ఈమేరకు evoting@nsdl.co.in మెయిల్‌కు అతడు/ఆమె ఫోలియో నెంబర్/డిపి ఐడి/మరియు/లేదా క్లయింట్ ఐడి పొందవచ్చును. ఏదేమైనప్పటికీ, ఒకవేళ తమరు ఎన్ఎస్‌డిఎల్ వద్ద రిజిస్టర్ అయి ఉన్నట్టయితే, అలాంటి సందర్భంలో ప్రస్తుతమున్న యూజర్ ఐడీ మరియు పాస్‌వర్డ్ ద్వారా ఓటింగ్‌ను నమోదు చేయవచ్చును.

ఈక్విటీ వాటాదారులకు విజ్ఞప్తి చేయడమేమనగా వారంతా సమావేశం యొక్క నోటీసును రిఫర్ చేసుకోవాలి మరియు రిమోట్ ఇ-ఓటింగ్ విధానం ద్వారా ఓటును నమోదు చేయాలి లేదా సమావేశం కొనసాగుతున్న సమయంలో ఇ-ఓటింగ్ విధానం ద్వారా ఓటు నమోదు చేయాలి.

ఓటింగ్ కొనసాగుతున్న సమయంలో వారి యొక్క అభిప్రాయాలను పంచుకోవాలని భావించే సభ్యులు లేదా ప్రశ్నలను అడగాలని భావించే సభ్యులంతా వారి యొక్క అభ్యర్థనను వారి యొక్క రిజిస్టర్డ్ ఇ-మెయిల్ చిరునామా ద్వారా వారి యొక్క పేరు, డిపి ఐడి మరియు క్లయింట్ ఐడి/ఫోలియో నెంబర్, పాన్, మొబైల్ నెంబర్ తదితర వివరాలను shares@pitti.in వద్ద 15,మార్చి, 2024 (ఉ.గం.9.00 ఐఎస్‌టి) నుంచి 19,మార్చి, 2024 (మ॥3.00 (ఐఎస్‌టి) వరకు పొందుర్చాలి. సమావేశం కొనసాగుతున్న సమయంలో స్పీకర్‌గా నమోదై ఉన్నవారు మాత్రమే వారి యొక్క అభిప్రాయాలు/ప్రశ్నలు వ్యక్తపరిచేందుకు అనుమతించబడతారు.

స్క్రూటినైజర్ రిపోర్టుతో పాటుగా ఫలితాలను కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.pitti.in వద్ద ప్రకటించబడతాయి మరియు సదరు ఫలితాలను ఎన్ఎస్‌డిఎల్ యొక్క వెబ్‌సైట్ https://www.evoting.nsdl.com వద్ద కూడా పొందవచ్చును. కంపెనీ యొక్క ఫలితాలను నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా మరియు బిఎస్ఇ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ వద్ద ఎక్కడైతే ప్రకటించబడి ఉంటాయో వాటి వద్ద పొందవచ్చును.

సం/-
తేది: 19, ఫిబ్రవరి,2024 గండ్లూరి రామాంజనేయులు
ప్రదేశం: హైదరాబాద్ సమావేశం నిర్వహణ నిమిత్తం గౌరవ ట్రిబ్యునల్ ద్వారా నియమితులైన చైర్‌పర్సన్

సిటీ జర్నీపై 'మేడారం' ఎఫెక్ట్

- 2800 బస్సుల్లో 2200 మేడారం జాతరకే..!
- 25 డిపోల నుంచి 80 నుంచి 100 బస్సులు అక్కడికే..
- వారం పాటు గ్రేటర్‌లో నడిచేవి 600 బస్సులే..
- ప్రత్యామ్నాయ రవాణా చూసుకోవాలని టీఎస్ఆర్టీసీ విజ్ఞప్తి



నవతెలంగాణ-సిటీబ్యూరో

మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికుల సంఖ్య విపరీతంగా పెరిగింది. హైదరాబాద్ గ్రేటర్ పరిధిలో ఒకప్పుడు రోజుకు 12 లక్షల మంది ప్రయాణిస్తే.. ఇప్పుడు సుమారు 18లక్షల మందికిపైగా ప్రయాణిస్తున్నారు. ఉదయం, సాయంత్రం సిటీ బస్సులు కిక్కిరిసిపోతున్నాయి. దీనికితోడు గ్రేటర్ పరిధిలో ఇప్పటికే వెయ్యి బస్సులు తగ్గి.. సమయానికి బస్సులు రాక జనం అవస్థలు పడుతున్నారు. అలాంటి పరిస్థితుల్లో మేడారం జాతరకు గ్రేటర్ ఆర్టీసీ దాదాపు 80శాతం బస్సులను కేటాయించడంతో.. ఆ ప్రభావం నగరంలోని సిటీబస్సు ప్రయాణికులపై పడింది. 80 శాతానికిపైగా బస్సులు అటే వెళ్లనున్నాయి.

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో మొత్తం 25 డిపోలుండగా.. వీటి పరిధిలో సుమారు 2800 వరకు ఆర్టీసీ బస్సులు నడుస్తున్నాయి. ప్రతిరోజూ సుమారు 18-20లక్షల మందికిపైగా ప్రయాణికులను చేరవేస్తున్నాయి. మహాలక్ష్మి నేపథ్యంలో గతంలో ఆర్టీసీలో మహిళ ప్రయాణికులు 40శాతం వరకు ప్రయాణిస్తే.. ఇప్పుడా సంఖ్య 80శాతానికి పెరిగింది. ఈ క్రమంలో రేపట్నుంచి (21వ తేదీ) నుంచి ప్రారంభం కానున్న మేడారం జాతరకు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 6 వేల ప్రత్యేక బస్సులు నడుపుతుండగా.. గ్రేటర్ జోన్ నుంచి 2200 సిటీబస్సులను నడిపించాలని టీఎస్ఆర్టీసీ నిర్ణయం తీసుకుంది. ప్రతి డిపో నుంచి 80 నుంచి 100 బస్సులు ఇప్పటికే మేడారం జాతరకు బయలుదేరాయి. మంగళవారం ఉదయం నుంచే ఆయా డిపోల నుంచి బస్సులు బయలుదేరగా.. ఒక్కో బస్సుకు ఇద్దరు డ్రైవర్లు, కండక్టర్ చొప్పున ఉన్నారు. వీరితో పాటు ఆర్ఎంలు, డీవీఎంలు, డీఎంలు, పీవోలు, ఇతర అధికారులు వెళ్లారు. మొత్తంగా గ్రేటర్ పరిధిలో నేటి నుంచి ఆదివారం వరకు 600 రూట్లలో 600 బస్సులు మాత్రమే ప్రజలకు అందుబాటులో ఉండనున్నాయి.

జాతరకు లక్షలాది 'మహాలక్ష్మి'లు

గ్రేటర్ హైదరాబాద్‌లో ఇప్పటికే వెయ్యి బస్సులు తగ్గడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. మహాలక్ష్మి పథకం అమలుతో ఆర్టీసీ బస్సుల్లో రోజురోజుకూ రద్దీ పెరుగుతోంది. కొత్త బస్సులు వస్తాయని ప్రభుత్వం, ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు. అయితే, ఇప్పుడు ఉన్న బస్సుల్లో 80శాతం మేడారం జాతరకు నడుపుతుండటంతో.. సిటీ ప్రయాణికులు ప్రత్యామ్నాయ రవాణాను వెతుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. సాధారణ సమయంలోనే ఓలా, ఊబర్, ఆటోవాలాలు చార్జీలతో బాదేస్తుంటే.. ఇప్పుడు రెండింతలు దోపిడీ చేసే అవకాముందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వం ప్రజలకు ఇబ్బందులకు లేకుండా మెట్రో, ఎంఎంటీఎస్ సర్వీసులు పెంచుతూనే.. ప్రయివేట్ రవాణాపై పోలీసుల, ఆర్టీఏ అధికారులతో నిఘా పెట్టించాలని కోరుతున్నారు. మహాలక్ష్మి పథకం నేపథ్యంలో ఈసారి మేడారం జాతరకు లక్షలాది మంది వచ్చే అవకాశముంది. అందుకు అనుగుణంగా రాష్ట్రంలోని అన్ని బస్సులతో పాటు సిటీ బస్సులను జాతరకు ఉపయోగిస్తున్నామని, వారం రోజులపాటు ప్రజలు ప్రత్యామ్నాయ రవాణా చూసుకొని.. తమకు సహకరించాలని టీఎస్ఆర్టీసీ అధికారులు కోరుతున్నారు. ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ ప్రాంతాల నుంచి ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులు నడవనున్నారు.

రాజ్యాంగ రక్షణకు ఉద్యమం

- మనువాదం దేశ భవిష్యత్‌కు పెనుప్రమాదం
- దాన్ని బలవంతంగా అమలు చేస్తే ఉద్యమం తప్పదు : సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుల చాడ వెంకట్ రెడ్డి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మోడీ విధానాల వల్ల భారత రాజ్యాంగం ప్రమాదంలో పడ్డదనీ, దాని రక్షణకు బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మించాల్సిన అవసరం ఏర్పడిందని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి చెప్పారు. సోమవారం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో అఖిల భారత దళిత హక్కుల ఉద్యమం (ఏఐడీఆర్ఎం) జాతీయ సమితి సమావేశాల నేపథ్యంలో దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్‌పీఎస్) ఆధ్వర్యంలో "మనువాదం-దళితులు-రాజ్యాంగం" అనే అంశంపై సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా చాడ మాట్లాడుతూ మనువాద సిద్ధాంతాన్ని అమల చేయాలని ప్రయత్నిస్తే.. తాము ఎంతటికైనా తెగిస్తామనీ, మతో న్మాదాన్ని బొంద పెట్టేందుకు అవసరమైన త్యాగాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. దళితుల కులగణన చేపట్టాలనీ, జనాభా ప్రతిపాదకన వారికి రిజర్వేషన్లను పెంచాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌లో అందుకు వీలుగా నిధులను కేటాయించాలని కోరారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్స రాలు పూర్తయినప్పటికీ దళితులకు న్యాయం జరగటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగ హక్కుల అమలు కోసం చర్చించాల్సిన పరిస్థితులకు నేడు ఎందుకొచ్చాయని ప్రశ్నించారు. ప్రజల కోసం పని చేయాల్సిన ప్రభుత్వం, పేదల బతుకులను బజారున పడేస్తున్నదని చెప్పారు. పాలకులు మారుతున్నప్పటికీ పేదరికం పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్రోల్, డీజిల్ ధరలు, నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగినా వాటిని పట్టించుకునే పరిస్థి తుల్లో వారు లేరని విమర్శిం చారు. పోరాటం ద్వారానే హక్కు లను సాధించుకోగలుగుతామని చాడ గుర్తు చేశారు. ఏఐడీఆర్ఎం జాతీయ అధ్యక్షులు రామ్మూర్తి మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం దళితులకు హక్కులను కల్పించిం దన్నారు. అంటరానితనం లేదని అది స్పష్టం చేసిందని వివరించారు. మనుధర్మంలో నాలుగు వర్ణాలుగా విభజించారనీ, ఇందులో దళితులను అంటరానివారిగా చూశారని వివ రించారు. ఏఐడీ ఆర్ఎం ప్రధాన కార్యదర్శి నిర్మల్ కుమార్ మాట్లా డుతూ మను ధర్మాన్ని పాటించ టమంటే భారత రాజ్యాంగాన్ని విస్మరిం చట మేనని గుర్తు చేశారు. అప్పుడు పౌర హక్కులకే బంగం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సదస్సుకు దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు బందెల నర్సయ్య అధ్యక్షత వహించగా ఏఐడీఆర్ఎం జాతీయ కోశాధి కారి దేవి కుమారి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నర్సింహ, డీహెచ్‌పీఎస్ గౌరవ అధ్య క్షులు ఎ.ఏసురత్నం, వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్, రాష్ట్ర నేత రత్నకుమారి , తెలంగాణ ప్రజా నాట్య మండలి ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహ తదితరులు హాజరయ్యారు.

టీఎస్ పీఈసెట్ -2024 షెడ్యూల్ విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్


(ఫైల్)

బీ.పీఇడీ, డీ.పీఇడీలో ప్రవేశాలు పొందేందుకు నిర్వహించే టీఎస్ పీఈసెట్ -2024 షెడ్యూల్ విడుదలైంది. సోమవారం హైదరాబాద్‌లో ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో టీఎస్ పీఈసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ రాజేశ్ కుమార్, మండలి చైర్మెన్ ప్రొఫెసర్ ఆర్.లింబాద్రి తదితర ఉన్నతాధికారులు షెడ్యూల్‌పై చర్చించారు. అనంతరం రాజేశ్ కుమార్ ఒక ప్రకటన విడుదల చేశారు. మార్చి 12న సెట్ నోటిఫికేషన్ విడుదల చేస్తారు. మార్చి 14 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులను స్వీకరిస్తారు. ఎలాంటి అపరాధ రుసుం లేకుండా మే 15 వరకు వాటి స్వీకరణకు గడువు. అపరాధ రుసుంతో మే 31 వరకు సమర్పించుకోవచ్చు. జూన్ 10 నుంచి 13వ తేదీ వరకు పరీక్షలను నిర్వహిస్తారు.

తెలంగాణ ప్రభుత్వం
అటవీ-శాఖ-హనుమకొండ జిల్లా
ఆర్.సి.నెం.3003/2022/ఎస్-3 టెండర్ మరియు వేలము ప్రకటన తేది : -02-2024
"ఏది ఎక్కడ ఎలా ఉందో అదే విధంగా" ప్రాతిపదికన సంపూర్ణంగా స్వాధీనం చేసుకొన్న (26) వాహనముల యొక్క విక్రయం కొరకు బిడ్డర్ల నుండి సీల్డ్ టెండర్లు ఆహ్వానించడమైనది. పైన తెలిపిన (26) వాహనముల మరియు వాటి యొక్క ఇతర తుక్కు యొక్క విక్రయం కొరకు, ఎస్‌బిఐ శాఖ, హన్మకొండ వద్ద చెల్లుబాటయ్యే విధంగా డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసర్, హనుమకొండ & జనగాం పేరున డి.డి ద్వారా రూ.590/-చెల్లింపుపై తేది: 26.02.2024 సా.04.00 గం.వరకు అన్ని పని దినములలో జిల్లా అటవీ అధికారి,హనుమకొండ & జనగాం జిల్లాగారి కార్యాలయం నుండి టెండర్ ఫారంలు, ఇతర వివరాలు, నిబంధనలు మరియు షరతులు పొందవచ్చును.1) టెండర్ ఫారంలు పొందుటకు ఆఖరు తేది : 26-02-2024 సా. 4.00 గం.కు 2) సీల్డ్ టెండర్ ఫారంల స్వీకరణకు ఆఖరు తేది : 28-02-2024 మ. 01.00 గం.కు 2) సీల్డ్ టెండర్లు తెరవబడే తేది : 29-02-2024 సా. 3.00 గం.కు
సం./- జిల్లా అటవీశాఖాధికారి, హనుమకొండ మరియు జనగాం.
DIPR. R.O.No. 2763-DP/CL/ADVT/1/2023-24, Dt. 19-02-2024

కమలానికి చేరువగా గులాబీ?

(మొదటిపేజీ తరువాయి)

మాత్రం అందుకు భిన్నంగా ఉండటం గమనార్హం. ఇందుకు సంబంధించి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పార్టీ సీనియర్ నేతలు, ముఖ్యుల నుంచి అభిప్రాయాలను సేకరిస్తున్నట్టు వినికిడి. అత్యంత విశ్వసనీయ సమాచారం ప్రకారం... రాష్ట్రంలో అధికారం కోల్పోయిన కారు పార్టీ.. లోక్‌సభ ఎన్నికల్లో ఎలాగైనా కాసిన్ని ఎక్కువ సీట్లు గెలుచుకోవటం ద్వారా పోయిన వైభవాన్ని తిరిగి సంపాదించుకునేందుకు తీవ్రంగా శ్రమిస్తోంది. ఇందుకోసం కేసీఆర్ గత నెల రోజుల నుంచి మేధోమథనం చేస్తున్నారు. ఇప్పటి వరకూ అధికారంలో ఉండటంతో ఏ కోణంలో చూసినా కారు పార్టీకి ఎలాంటి ఇబ్బందీ రాలేదు. కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావటంతో ఆ పార్టీకి రాజకీయంగా పలు సవాళ్లు ఎదురవుతున్నాయి. బీఆర్ఎస్‌కు చెందిన పలువురు సీనియర్లు, మాజీ ఎమ్మెల్యేలు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్లు ఇప్పటికే హస్తం పార్టీలో చేరారు. మరికొందరు త్వరలోనే కాంగ్రెస్ కండువా కప్పుకునేందుకు రెడీ అయ్యారు. మరోవైపు అసెంబ్లీలో వివిధ రంగాలపై శ్వేతపత్రాలను విడుదల చేయటం ద్వారా సీఎం రేవంత్...ప్రధాన ప్రతిపక్షాన్ని ఇరుకున పెట్టారు. త్వరలోనే వీటిపై కఠిన నిర్ణయాలు ఉంటాయంటూ ఆయన హెచ్చరించారు. ఇప్పుడు ఈ పరిస్థితి నుంచి గట్టెక్కటం, రాబోయే లోక్‌సభ ఎన్నికలను ఎదుర్కోవటం గులాబీ పార్టీకి పెద్ద సవాల్‌గా మారింది. ఈ క్రమంలో పార్టీనీ, క్యాడర్‌ను కాపాడుకోవటం మాజీ సీఎంకు ప్రతిష్టాత్మకమైంది. అందువల్లే కేసీఆర్... బీజేపీతో పొత్తు ఆలోచన చేస్తున్నట్టు సమాచారం. తద్వారా పార్లమెంటు ఎన్నికల్లో ఎక్కువ సీట్లు గెలవటంతోపాటు కేంద్రంలో మరోసారి బీజేపీ అధికారంలోకి వస్తే ఎన్డీయేలో భాగస్వామ్యం కావాలన్నది ఆయన వ్యూహంగా కనబడుతున్నది. అలా అయితేనే ఇక్కడి రేవంత్ సర్కార్‌తో ఎలాంటి ఇబ్బందులనైనా తట్టుకోలగమనే అంచనాతో గులాబీ బాస్ ఉన్నట్టు తెలుస్తోంది. ఈ లెక్కలన్నీ వేసుకునే ఆయన బీజేపీ జాతీయ నాయకత్వంతో భేటీ కాబోతున్నారనీ, ఇందుకోసం త్వరలోనే ఢిల్లీ విమానమెక్కనున్నారని సమాచారం.

ఎవరి సీట్లు వారివే...

బీజేపీతో పొత్తుపై ఏకాభిప్రాయానికి వస్తే ప్రస్తుతమున్న సీట్లలో ఎవరివాటిలో వారే (బీజేపీ ఉంటే బీజేపీ, బీఆర్ఎస్ ఉంటే బీఆర్ఎస్) పోటీ చేయాలన్నది గులాబీ పార్టీ ఆలోచనగా ఉంది. ప్రస్తుతం రాష్ట్రంలో ఆ పార్టీకి 9 ఎంపీ సీట్లు, బీజేపీకి 4 ఎంపీ సీట్లు ఉన్నాయి. పొత్తు కుదిరితే ఇప్పుడున్న సీట్లలో ఆయా పార్టీలే పోటీ చేస్తాయి. కాంగ్రెస్ సిట్టింగ్ సీట్లను ఈ రెండు పార్టీలూ పంచుకుని పోటీ చేస్తాయని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. ఇలాంటి అంశాలన్నింటిపై చర్చించి, తుది నిర్ణయం తీసుకోవటానికి వీలుగా కేసీఆర్ త్వరలోనే హస్తిన పర్యటనకు బయల్దేరి వెళ్లనున్నారని తెలుస్తోంది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డాతోపాటు ప్రధాని మోడీని, ఇతర పెద్దలను ఆయన కలవనున్నారని చర్చ జరుగుతోంది. ఏదైమైనా ఆయన ఢిల్లీ పర్యటన తర్వాతే ఈ విషయమై ఒక స్పష్టత రానుంది.

ఔను నిజమే...

- బ్యాలెట్లను దిద్దినట్టు అంగీకరించిన ప్రిసైడింగ్ అధికారి!
- ప్రాసిక్యూట్ చేయాలన్న సుప్రీం
- చండీగఢ్ మేయర్ ఎన్నికపై ప్రిసైడింగ్ అధికారిని విచారించిన బెంచ్
- నేడు మళ్లీ విచారణ

చండీగఢ్ : బీజేపీ మేయర్ మనోజ్ సోన్‌కర్ విజయం సాధించేందుకు మార్గం సుగమం చేసేలా బ్యాలట్ పత్రాలపై క్రాస్ మార్క్ పెట్టినట్టు ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి అనిల్ మసిహ్ అంగీకరించారు. గత నెల్లో జరిగిన చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో జరిగిన అవకతవకలపై సుప్రీం కోర్టు సోమవారం విచారణ పునరుద్ధరించింది. ఈ సందర్భంగా ప్రిసైడింగ్ అధికారి 8 బ్యాలెట్ పత్రాలపై క్రాస్ మార్క్ వేసి, అనంతరం వాటిని చెల్లని ఓట్లుగా ప్రకటించారు. అయితే ఓటింగ్ ప్రక్రియ సందర్భంగా కౌన్సిలర్లు దిద్దిన బ్యాలట్ పత్రాలపైనే తాను క్రాస్ మార్క్ పెట్టినట్టు చెబుతూ ఆ అధికారి తన చర్యను సమర్థించుకున్నారు. ఆ పత్రాలు మిగిలిన వాటితో కలిసి పోకుండా చూసేందుకే తాను అలా గుర్తు పెట్టినట్లు తెలిపారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ స్పందిస్తూ, బ్యాలెట్ పత్రాలపై మీరు కేవలం సంతకం మాత్రమే చేయాల్సివుంటుంది. మీరు ఇతరత్రా మార్కులు కూడా పెట్టవచ్చని నిబంధనల్లో ఎక్కడైనా వుందా? అని ఆయన ప్రశ్నించారు. అనంతరం సొలిసిటర్ జనరల్‌నుద్దేశించి మాట్లాడుతూ, 'ఎన్నికల క్రమంలో జోక్యం చేసుకున్నందున ఆయనను ప్రాసిక్యూట్ చేయాల్సి వుంది.' అని పేర్కొన్నారు.

సుప్రీం తీర్పు ప్రకారమే "అటవీ" నిర్వచనం

రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సుప్రీం ఆదేశం

మధ్యంతర ఉత్తర్వులిచ్చిన సీజేఐ ధర్మాసనం

- అటవీ సంరక్షణ చట్ట సవరణ సవాల్



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

భూమిని గుర్తించే ప్రక్రియలో 1996లో టి.ఎన్.గోదావర్మన్ తిరుమల్‌పాడ్ తీర్పులో పేర్కొన్న "అటవీ" నిర్వచనం ప్రకారం రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు తప్పనిసరిగా వ్యవహరించాలని ఆదేశిస్తూ సుప్రీంకోర్టు సోమవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. అటవీ సంరక్షణ చట్టానికి 2023లో చేసిన సవరణలను సవాలు చేస్తూ దాఖలైన రిట్ పిటిషన్లను సోమవారం సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్, న్యాయమూర్తులు జస్టిస్ జేబీ పార్ధీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

పిటిషనర్ తరపు సీనియర్ న్యాయవాదులు ప్రశాంత భూషణ్, చంద్రసేన్ వాదనలు వినిపిస్తూ 2023 సవరణలోని సెక్షన్ 1ఎ గోదావర్మన్ తీర్పులో ఇచ్చిన 'అడవి' నిర్వచనం కుదించబడిందని, దీని ప్రకారం భూమిని అటవీగా నోటిఫై చేయాలని, ప్రభుత్వంలో ప్రత్యేకంగా అటవీగా నమోదు చేయాలని పేర్కొన్నారు. ఈ నిర్వచనాన్ని కుదించడం వల్ల దాదాపు 1.99 లక్షల చదరపు కిలోమీటర్ల అటవీ భూమి 'అటవీ' పరిధి నుండి బయటపడుతుందని అన్నారు. అడవులను అటవీయేతర వినియోగానికి మళ్లించబడుతున్న భూముల గురించి ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ ఆందోళనలను పరిగణనలోకి తీసుకుని సీజేఐ ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. "రూల్ 16 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు పరిపాలన కసరత్తు పూర్తి చేయడానికి పెండింగ్‌లో ఉంది. గోదావర్మన్‌లోని ఈ కోర్టు తీర్పులో స్పష్టంగా వివరించబడిన సూత్రాలను తప్పనిసరిగా పాటించాలి. 16వ నిబంధనలో నిపుణుల కమిటీ గుర్తించాల్సిన అటవీ, వంటి ప్రాంతాలు, వర్గీకరించని అటవీ భూములు, కమ్యూనిటీ ఫారెస్ట్ భూములు ఉంటాయి. అందువల్ల గోదావర్మన్ తీర్పులో వివరించిన విధంగా "అటవీ" అనే వ్యక్తీకరణ పరిధికి అనుగుణంగా ఉండేలా చూసుకోవాలి" అని పేర్కొంది. ఈ ఆర్డర్‌కు సంబంధించి అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు సర్క్యులర్‌ను జారీ చేయాలని కేంద్రాన్ని ధర్మాసనం ఆదేశించింది. ఈ ఉత్తర్వు తేదీ నుండి రెండు వారాల వ్యవధిలో రాష్ట్రాలు ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీలచే అడవులుగా గుర్తించబడిన భూమికి సంబంధించిన సమగ్ర రికార్డును అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు, కేంద్ర ప్రభుత్వం తమకు అందించాలని ధర్మాసనం ఆదేశించింది. నిపుణుల కమిటీల నివేదికలను మార్చి 31లోగా ఫార్వర్డ్ చేయడంతో అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు తప్పనిసరిగా ఆదేశాలను పాటించాలని, ఈ రికార్డులు ఏప్రిల్ 15 నాటికి అధికారిక వెబ్‌సైట్‌లో డిజిటలైజ్ చేసి, అందుబాటులో ఉంచాలని సూచించింది.

2023 రూల్స్‌లోని రూల్ 16 ప్రకారం ఏర్పాటైన నిపుణుల కమిటీలు గోదావర్మన్ తీర్పు ప్రకారం ఏర్పాటైన మునుపటి నిపుణుల కమిటీలు చేసిన పనిని దృష్టిలో ఉంచుకోవాలి. అయితే, 2023 నిబంధనల ప్రకారం ఏర్పడిన నిపుణుల కమిటీలకు రక్షణకు అర్హమైన అటవీ భూముల పరిధిని విస్తరించేందుకు స్వేచ్ఛ ఉంటుందని ధర్మాసనం స్పష్టం చేసింది. ముందస్తు అనుమతి లేకుండా అటవీ భూములను జంతుప్రదర్శనశాలలు, సఫారీలకు తెలియజేయకూడదని పేర్కొంది. తదుపరి విచారణ జూలైకి వాయిదా వేసింది.

Chola
Enter a better life
చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ కార్యాలయం: "చోల క్రెస్ట్", సి54& 55, సూపర్ బి-4, తిరు వి కెవి ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
బ్రాంచ్ కార్యాలయం: చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్. చిరునామా:102, మొదటి అంతస్తు, మందనా టవర్స్, 7-1-59/2, 59/6, అమీర్‌పేట్, హైదరాబాద్-500 016. సంప్రదించాల్సిన నెంబర్: శ్రీ దీకొండ సురేష్ కుమార్, మొబైల్:98666 99104.

ఇ-వేలం ద్వారా స్థిరాస్తి విక్రయానికి సంబంధించి అమ్మకపు ప్రకటన


సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002తో పాటు చదువదగిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1) కు అనుగుణంగా ఇ-వేలం ద్వారా అమ్మకపు ప్రకటన జారీ చేయబడింది.
ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి సాధారణంగా మరియు ప్రత్యేకంగా రుణగ్రహీతకు/సహ-రుణగ్రహీతకు/తనఖాపెట్టినవారికి తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్ దిగువ పేర్కొన్న తనఖాపెట్టబడిన స్థిరాస్తులను చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి భౌతికంగా తమ స్వాధీనంలోకి తీసుకున్నారు. దీన్ని చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా ఇప్పటి నుంచి రిఫర్ చేసుకోవాలి. సదరు సెక్యూర్డ్ ఆస్తులను "ఎక్కడ ఎలా ఉందో అలాగే" "ఏదైతే ఉన్నదో అదే" మరియు "ఏదైతే ఎలా ఉందో అలాగే" ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా విక్రయించబడును.
ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా బహిరంగ ఇ-వేలాన్ని వెబ్‌సైట్: https://bankauctions.in ద్వారా నిర్వహించబడును.

అకౌంట్ నెం. మరియు రుణగ్రహీత, సహ-రుణగ్రహీత, తనఖాపెట్టినవారి యొక్క పేరు	సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం	ఆస్తి యొక్క వివరణ	రిజర్వ్ ధర / ధరావత్తు (ఇఎండి) / వేలం పెంపు మొత్తం
లోన్ అకౌంట్ నెంబర్: HE01AMM00000026392 1.శ్రీనివాస్ రావు శ్రీరంగం రంగారావు, 2. శివరంజని శ్రీరంగం, 3.భావన డిస్ట్రిబ్యూటర్స్, 4. సింధూర్ ఏజెన్సీస్, అందరి నివాసం: ఇంటి నెం.10-2-21, మామిళ్లగూడెం, ఖమ్మం, వాసవి కిరాణం, ఖమ్మం, తెలంగాణ-507001.	13-12-2022 & Rs.1,04,35,920/- as on 13-12-2022	ఆస్తికి సంబంధించి ఇంటి నెం.10-2-21 (కొత్త), 1-7-13 (పాత), విస్తీర్ణం 202 చ.గ. మామిళ్లగూడెం, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్, ఖమ్మం జిల్లా మరియు హద్దులు: తూర్పు: మున్సిపల్ రోడ్డు, పడమర: హరిబాబు యొక్క నివాసం, ఉత్తరం: ఉమ్మడి గోడ& జి.రాజేంద్రప్రసాద్ యొక్క నివాసం& చారి (ఇంటి నెం.10-2-21/1), దక్షిణం: ఉమ్మడి గోడ& శ్రీమతి పద్మ యొక్క నివాసం (ఇంటి నెం.10-2-20)	Rs.1,17,00,000/- Rs.11,70,000/- Rs.1,00,000/-

ఇ-వేలం తేదీ మరియు సమయం : 12-03-2024, ఉ.గం.11-00 నుంచి మ.గం.1-00 వరకు (అపరిమిత వేలం 5నిమిషాల నిడివితో పొడిగింపు)
ఇఎండి సమర్పణకు చివరి తేదీ:11-03-2024 (సా.గం.5-30 వరకు) ఆస్తి తనిఖీ తేదీ:07-03-2024 మరియు 08-02-2024, ఉ.గం.10-00 నుంచి మ.గం.1-00 వరకు
1. విశ్వాసిత వేలందారులు/పార్టిసిపెంట్స్ దయచేసి https://bankauctions.in/&https://www.cholamandalam.com/auction.notices వెబ్‌సైట్‌ను సందర్శించాలి. ఇ-వేలానికి సంబంధించిన వివరాలు, సహాయం, విధానం మరియు ఆన్‌లైన్ ట్రైనింగ్, విశ్వాసిత బిడ్డర్లు దయచేసి సంప్రదించండి: శ్రీ మహమ్మద్ రహీస్-81240 0030, మెసర్స్4క్లోజర్: సంప్రదించాల్సిన వ్యక్తి: శ్రీ జయ ప్రకాష్ రెడ్డి, ఫోన్ నెం.8142000064, ఇ-మెయిల్: info@bankauctions.inలో సంప్రదించాలి.
2. ఇ-వేలంలో పాల్గొనే క్రమానికి సంబంధించి షరతులు మరియు నిబంధనల కోసం దయచేసి దిగువ వెబ్‌సైట్‌ను సందర్శించాలి. https://bankauctions.in/&https: www.cholamandalam.com/auction-notices
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్, 2002లోని రూల్ 9(1) ప్రకారం చట్టబద్ధంగా జారీ చేసిన 15 రోజుల ప్రకటన
ప్రదేశం: హైదరాబాద్, తేది:20-02-2024 సం/- అధీకృత అధికారి, మెసర్స్ చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

క్విడ్‌ప్రోకో నిజమే...!

- కార్పొరేట్ కంపెనీలకు పన్ను రాయితీలు, ప్రోత్సాహకాలు
- ఎగవేతదారులకు రుణమాఫీలు
- ప్రతిఫలంగా పాలక పక్షానికి భారీగా ఎన్నికల విరాళాలు
- బినామీలు, షెల్ కంపెనీల ద్వారా కూడా...



న్యూఢిల్లీ : 'పగటి వెలుగు ఎంత ప్రకాశవంతంగా ఉంటుందో కంపెనీలు రాజకీయ విరాళాలు ఇవ్వడానికి కారణం కూడా అలాగే ఉంటుంది. క్విడ్‌ప్రోకో ద్వారా సానుకూలత పొందేందుకు కార్పొరేట్ విరాళాలు ఉపయోగపడతాయన్న విషయాన్ని విచారణ సందర్భంగా సొలిసిటర్ జనరల్ కూడా తోసి పుచ్చలేదు'.... ఎన్నికల బాండ్లపై ఇచ్చిన తీర్పులో సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్య ఇది. ఎన్నికల బాండ్లు చట్టానికి, రాజ్యాంగానికి విరుద్ధమంటూ అత్యున్నత న్యాయస్థానం సుస్పష్టంగా, నిర్ద్వంద్వంగా ప్రకటించింది. కంపెనీలు అందించే అపరిమిత, రహస్య విరాళాలు క్రిడ్‌ప్రోకోకు దారి తీస్తాయని కూడా తెలిపింది. ఈ నేపథ్యంలో...2017లో ఎన్నికల బాండ్ల పథకాన్ని ప్రవేశపెట్టిన తర్వాత క్విడ్‌ప్రోకో ఏ విధంగా జరిగిందో పరిశీలించాల్సిన అవసరం ఉంది.

కార్పొరేట్ పన్ను రేట్లను తగ్గించి...

పెద్ద నోట్ల రద్దు, జీఎస్టీ విధింపు తర్వాత దేశ ఆర్థిక వ్యవస్థ అతలాకుతలమైపోయింది. ఆ వెంటనే అదను చూసుకొని మోడీ ప్రభుత్వం ఎన్నికల బాండ్ల పథకాన్ని ప్రారంభించింది. పెద్ద నోట్ల రద్దు, జీఎస్టీ విధింపు ఫలితంగా సూక్ష్మ, మధ్య, చిన్న తరహా పరిశ్రమ కుదేలైంది. అదే సమయంలో బడా కార్పొరేట్ సంస్థలు మరింత బలోపేతం అయ్యాయి. చిన్న తరహా పరిశ్రమల రంగాన్ని దెబ్బతీసి అవి తమ మార్కెట్ వాటాను పెంచుకున్నాయి. 2018లో కూడా ఈ ధోరణి కొనసాగింది. 2019 సెప్టెంబరులో ప్రధాని మోడీ కార్పొరేట్ రంగానికి అసాధారణ ప్రయోజనం కలిగించారు. మనుగడలో ఉన్న కంపెనీల బేస్ కార్పొరేట్ పన్ను రేటును 30శాతం నుంచి 22శాతానికి తగ్గించారు. తాజాగా మూలధన పెట్టుబడుల ప్రాజెక్టులు ప్రారంభించిన కొత్త కంపెనీల పన్ను రేటును కూడా 25శాతం నుండి 15శాతానికి తగ్గించారు. కంపెనీలకు రాయితీలు అందించడం ద్వారా ఆర్థిక మంత్రిత్వ శాఖ రూ.1,45,000 కోట్ల ప్రజా ధనాన్ని 'త్యాగం' చేసింది. బడా కంపెనీల నుండి కొత్తగా మూలధనపు పెట్టుబడులు రాకపోవడంతో ఆర్థిక మంత్రిత్వ శాఖ పెద్ద ఎత్తున ప్రోత్సాహకాలు అందించింది.

లాభాలు మూటకట్టుకున్న కంపెనీలు

స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో లిస్ట్ అయిన 50-100 బడా కంపెనీల లాభాలు 2019 తర్వాత ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోయాయి. 2019కి ముందు అనేక సంవత్సరాల పాటు నిఫ్టీలో లిస్ట్ అయిన యాభై కంపెనీల ఉమ్మడి లాభం ఏటా ఐదు శాతం కంటే తక్కువే పెరిగింది. కానీ 2019 తర్వాత వాటి లాభం ఏటా 15% పెరగడం మొదలైంది. నిఫ్టీలో లిస్ట్ అయిన టాప్ పది కంపెనీల లాభం 2022-23 నాటికి మూడు లక్షల కోట్ల రూపాయలు దాటింది. కార్పొరేట్ పన్నుల్లో భారీగా విధించిన కోతల కారణంగానే ఇది సాధ్యపడింది. నిఫ్టీలో లిస్ట్ అయిన 50 కంపెనీలు 2019 తర్వాత స్టాక్ మార్కెట్‌లో కూడా ఓ వెలుగు వెలగడం ప్రారంభించాయి.

'కోవిడ్' రాయితీలతో మరింత ఎదిగి...

కోవిడ్ కష్టకాలంలో అటు ప్రభుత్వం, ఇటు ఆర్‌బీఐ రాయితీల వరద పారించాయి. వడ్డీ రేట్లను భారీగా తగ్గించాయి. ఈ చర్య కారణంగా భారీ కంపెనీలు మరోసారి ప్రయోజనం పొందాయి. చౌకగా లభించిన ప్రత్యామ్నాయాలతో రుణభారాన్ని తగ్గించుకొని లాభాలు పెంచుకున్నాయి. ఆ కాలంలో బడా కంపెనీల వాటాల విలువలు పెరిగినప్పటికీ రుణం-ఈక్విటీ నిష్పత్తి బాగా తగ్గింది.

రాయితీలకు ప్రతిఫలంగా...

ఆ తర్వాత జరిగిన పరిణామం అత్యంత ఆసక్తిని కలిగించింది. తమకు ప్రభుత్వం అందించిన పన్ను ప్రోత్సాహకాలను ఉపయోగించుకొని భారీ పెట్టుబడులు పెట్టి, ఉద్యోగావకాశాలు కల్పించాల్సిన కార్పొరేట్ ప్రపంచం ఆ పని చేయలేదు. దానికి బదులుగా ఆ కంపెనీలు కార్పొరేట్ పన్ను కోతలతో లాభాలు మూటకట్టుకున్నాయి. కంపెనీల సామర్థ్యాన్ని విస్తరించేందుకు అవి ఎలాంటి పెట్టుబడులు పెట్టలేదు. ఆ తర్వాత నాలుగు సంవత్సరాల్లో కార్పొరేట్ సంస్థలు పన్ను కోతల నుంచి సుమారు ఆరు లక్షల కోట్ల రూపాయల ప్రయోజనం పొందాయి. తమకు పన్ను రాయితీలు కల్పించిన సర్కారుకు ప్రతిఫలం అందించాలి కదా? అందుకోసం ఎన్నికల బాండ్లు ఉపయోగపడ్డాయి. వాటిలో అధిక భాగం పాలక పక్షమే సొంతం చేసుకున్నదన్న విషయాన్ని వేరే చెప్పాల్సిన అవసరం లేదు.

బినామీలు, షెల్ కంపెనీల ద్వారా...

దారుణమైన విషయమేమంటే ఈ కంపెనీలు ఎన్నికల బాండ్లను నేరుగా కొనుగోలు చేయలేదు. బినామీల ద్వారా, షెల్ కంపెనీల ద్వారా కొనుగోలు చేశాయి. వాదనల సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ దీనిపై వ్యాఖ్యానిస్తూ 'నష్టాలు మూటకట్టుకుంటున్న కంపెనీలు ఎన్నికల బాండ్లను కొనుగోలు చేయడం లేదని మనం ఎలా తెలుసుకుంటాం?' అని ప్రశ్నించారు. అనేక షెల్ కంపెనీలను లాభాల కోసం ఏర్పాటు చేయలేదు. మనీ లాండరింగ్ కోసం వాటిని ఉపయోగించుకున్నారు. ఎన్నికల బాండ్లను కొనుగోలు చేయడానికి ఈ కంపెనీలను వాడుకోలేదని ఎలా తెలుస్తుంది? బ్యాంకు రుణాలు ఎగవేసిన అనేక మంది కంపెనీ ప్రమోటర్లు మోడీ పాలనలో రుణమాఫీల ద్వారా రూ.14 లక్షల కోట్ల ప్రయోజనం పొందారు. వారు ఇప్పటికీ సంపన్నులుగానే చలామణి అవుతున్నారు. వీరు బినామీ కంపెనీల ద్వారా ఎన్నికల బాండ్లు కొనుగోలు చేసి ఉండవచ్చు. ఇది భారీ స్థాయిలో జరగలేదని మనకు ఎలా తెలుస్తుంది?

ఎన్నికల బాండ్ల పథకంపై అనేక ప్రశ్నలు తలెత్తాయి. వాటన్నింటికీ నేటి వరకూ సమాధానం లభించలేదు. సుప్రీంకోర్టు ఆదేశానుసారం కార్పొరేట్ దాతల జాబితా విడుదలైన తర్వాత దీనిపై కొంత స్పష్టత వచ్చే అవకాశం ఉంది

నిబంధనలకు తూట్లు

అపరిమిత విరాళాలు అందించేందుకు అనుమతించడం, అది కూడా దాతల పేర్లను గోప్యంగా ఉంచడం ద్వారా క్విడ్‌ప్రోకో ఆరోపణ నుండి కార్పొరేట్ సంస్థలు తప్పించుకోవడానికి అవకాశం లభించింది. కంపెనీలు తాము ఆర్జించే లాభాల నుండి ఎంత మేరకు రాజకీయ పార్టీలకు విరాళాలు అందించవచ్చుననే విషయంలో గతంలో పరిమితులు ఉండేవి. ఆ విరాళాలను ఆయా కంపెనీలు తమ వార్షిక నివేదికల్లో విధిగా ప్రకటించాల్సి వచ్చేది. అయితే ఎన్నికల బాండ్ల పథకం ప్రవేశపెట్టిన తర్వాత ఈ పరిమితులు, నిబంధనలకు తిలోదకాలు ఇచ్చారు.

ఇక్కడ గమనించాల్సిన విషయమేమంటే ప్రభుత్వ విధానాలు అగ్ర స్థానంలో ఉన్న వంద కంపెనీలకు లబ్ది చేకూర్చాయి. ఆ సమయంలోనే ఆ కంపెనీలు ఎన్నికల బాండ్లు కొనుగోలు చేసి, పాలక పక్షానికి విరాళంగా అందజేశాయి. ఇది ఓ రకమైన క్విడ్‌ప్రోకోయేనన్నది సుస్పష్టం.



కండీషన్స్ అప్లై

సీట్ల పంపకంపై యూపీలో కాంగ్రెస్‌కు అఖిలేశ్ షరతు

ఒప్పందం తర్వాతే రాహుల్ యాత్రలో పాల్గొననున్న ఎస్పీ చీఫ్

లక్నో : యూపీలో కాంగ్రెస్‌తో కలిసి నడిచే విషయంలో ఎస్పీ 'కండీషన్స్ అప్లై' అంటున్నది. సీట్ల పంపకంపై ఆ పార్టీ అధినేత అఖిలేశ్ షరతులు విధిస్తున్నారు. యూపీలో కాంగ్రెస్‌కు 17 లోక్‌సభ స్థానాలను ఆఫర్ చేసినట్టు ఎస్పీ తెలిపింది. సీట్ల పంపకం ఖరారయ్యే వరకు రాహుల్ గాంధీ నేతృత్వంలోని భారత్ జోడో న్యాయ్ యాత్రలో పార్టీ చీఫ్ అఖిలేశ్ యాదవ్ పాల్గొనరని వివరించింది. "మేము కాంగ్రెస్‌కు 17 లోక్‌సభ స్థానాలకు తుది ఆఫర్ ఇచ్చాం. మంగళవారం రాయ్‌బరేలీలో జరిగే న్యాయ్ యాత్రలో అఖిలేశ్ యాదవ్ పాల్గొనటం వారి అంగీకారంపై ఆధారపడి ఉంటుంది" అని ఎస్పీ ముఖ్య అధికార ప్రతినిధి రాజేంద్ర చౌదరి తెలిపారు. అయితే కాంగ్రెస్‌కు ఇచ్చే సీట్ల గురించి మాత్రం ఆయన చెప్పడానికి నిరాకరించారు. "ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయి. వారి నుంచి జాబితాలు వచ్చాయి. మేము వారికి కూడా జాబితాను ఇచ్చాం. సీట్ల పంపిణీ పూర్తయిన క్షణం, ఎస్పీ వారి న్యాయ యాత్రలో చేరుతుంది" అని అన్నారు.

'ఇండియా' కూటమిలో ఎస్పీ, కాంగ్రెస్‌లు భాగస్వాములు. ముఖ్యంగా తన రాష్ట్రంలో ఒంటరిగా పోటీ చేయాలని నిర్ణయించుకున్న పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీతో ఇప్పటికే చర్చలు విఫలమయ్యాయి. దీంతో ఇప్పుడు ఈ రెండు పార్టీల మధ్య సీట్ల పంపకాల చర్చలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

ఎస్పీ గతంలో కాంగ్రెస్‌కు 11 సీట్లను ఆఫర్ చేసింది. అయితే, కాంగ్రెస్ రాష్ట్ర యూనిట్ మాత్రం ఎక్కువ కేటాయించాలని డిమాండ్ చేసింది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఒక్క రాయ్‌బరేలీ సీటును మాత్రమే కైవసం చేసుకున్నది. రాహుల్ గాంధీ అమేథీలో స్మృతి ఇరానీ చేతిలో ఓడిపోయారు. ఆ సమయంలో ఎస్పీ అమేథీ, రాయ్‌బరేలీలో పోటీ చేయని విషయం విదితమే

ఈడీ సమన్లను ఆరోసారి దాటవేసిన కేజ్రీవాల్

న్యూఢిల్లీ : ఎక్సైజ్ పాలసీ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి ఈడీ సమన్లను మరొకసారి దాటవేశారు.ఈ కేసులో దర్యాప్తు సంస్థ ఇప్పటి వరకు ఆయనకు ఆరు సార్లు ఈ సమన్లను పంపింది. కేజ్రీవాల్‌కు గతంలో జారీ చేసిన నోటీసులను ధిక్కరించినందుకు స్థానిక కోర్టు ఇటీవలే దోషిగా నిర్ధారించిందనీ, ఏడో సారి సమన్లకు హామీ ఇచ్చిందని ఈడీ వర్గాలు పేర్కొన్నాయి. ఈడీ తనకు పదేపదే సమన్లు పంపే బదులు కోర్టు నిర్ణయం కోసం వేచి ఉండాలని కేజ్రీవాల్ అన్నారు. ఎక్సైజ్ పాలసీతో ముడిపడి ఉన్న మనీలాండరింగ్ కేసులో తమ సమన్లను ధిక్కరించినందుకు కేంద్ర ఏజెన్సీ దాఖలు చేసిన ఫిర్యాదుకు సంబంధించి ఫిబ్రవరి 17న ఢిల్లీ కోర్టు కేజ్రీవాల్‌కు వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇచ్చింది. కోర్టు కేసును మార్చి 16కి వాయిదా వేసింది. ఈ కేసులో కేజ్రీవాల్‌కు జారీ చేసిన మొదటి మూడు సమన్లను ఉద్దేశపూర్వకంగా ధిక్కరించినందుకు ఆయనపై ఐపీసీ సెక్షన్ 174 కింద కోర్టు ముందు ఫిర్యాదు చేసినట్టు ఈడీ వర్గాలు తెలిపాయి.



విద్య, వైద్యం అభివృద్ధికి సంపూర్ణ సహకారం

- ప్రముఖ సినీ నటుడు సోనూసూద్
- శంషాబాద్‌లో సిద్దురెడ్డి నిర్మించిన స్కూల్ భవనం ప్రారంభం

నవతెలంగాణ-శంషాబాద్

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్య, వైద్య రంగాల అభివృద్ధికి అన్ని విధాలా సహాయ, సహకారాలు అందిస్తామని ప్రముఖ సినీ నటుడు సోనూసూద్ అన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లోని సిద్ధాంతి గ్రామంలో ప్రముఖ వ్యాపారవేత్త కందకట్ల సిద్దురెడ్డి సుమారు రూ.65 లక్షలతో ప్రభుత్వ పాఠశాల భవనాన్ని నిర్మించారు. ఈ భవనాన్ని చేవెళ్ల ఎంపీ జి.రంజిత్ రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్, దాత సిద్దురెడ్డితో కలిసి సోమవారం సోనూసూద్ ప్రారంభించారు. స్థానిక కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పాఠశాల వద్ద జరిగిన కార్యక్రమంలో సోనూసూద్ మాట్లాడారు. తాను పుట్టి పెరిగింది పంజాబ్‌లో అన్నారు. నార్త్‌లో హీరోగా.. సౌత్‌లో విలన్‌గా నటిస్తూ అక్కడ, ఇక్కడ ప్రజల అభిమానాన్ని సంపాదించానని తెలిపారు. తను నార్త్ అయినప్పటికీ తన భార్య తెలుగు అమ్మాయి అని చెప్పారు. దీంతో తెలుగుతో తనకు విడదీయరాని బంధం ఏర్పడిందని తెలిపారు. దేశంలోగానీ రాష్ట్రంలోగానీ ప్రభుత్వ విద్య, వైద్య రంగాలనే బలపడితేనే సామాన్య ప్రజలకు మేలు జరుగుతుందని చెప్పారు. తద్వారా సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. శంషాబాద్‌లో సిద్దురెడ్డి నిర్మించిన పాఠశాల భవనం గురించి హీరో ఇంద్రసేన ద్వారా తెలుసుకున్నానని చెప్పారు. ఈ విషయంపై సిద్దురెడ్డిని పిలిపించి చర్చించినట్టు తెలిపారు. రాబోవు రోజుల్లో శంషాబాద్‌లో తాను కూడా సొంత నిధులతో ప్రభుత్వ పాఠశాల భవనాల నిర్మాణం చేస్తానని హామీ ఇచ్చారు. త్వరలో ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు సిద్దురెడ్డి ద్వారా చర్యలు తీసుకుంటానన్నారు. విద్యార్థులకు బ్యాగులు అందజేశారు. ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రముఖ నటుడు సోనూసూద్ కోవిడ్-19 సమయంలో సహాయ, సహకారాలు అందించి ఎంతోమంది జీవితాలను కాపాడారని తెలిపారు. ఆయన స్ఫూర్తితో సిద్దురెడ్డి ప్రభుత్వ పాఠశాల భవనం నిర్మించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

'కండ్లకు కూలింగ్ అద్దాలు తీయడు..



- 'ఇంత అహంకారి నిజామాబాద్ ఎంపీగా వద్దు' అంటూ పేపర్ పాంప్లెట్స్
- జగిత్యాలలో ప్రకటన కాగితాలు
- 'నేను అద్దాలు పెట్టుకుంటే మీ తమ్ముడికి ఏం నొప్పి.. అంకుల్' అంటూ ఎంపీ అరవింద్ ఫైర్

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

'కండ్లకు ఉన్న కూలింగ్ అద్దాలు తీయడు.. కారు దిగి ప్రజలతో మాట్లాడడు.. ఇంత అహంకారి, నియంత.. ధర్మపురి అరవింద్ నిజామాబాద్ ఎంపీగా వద్దు' అని ప్రింట్ చేసి ఉన్న పేపర్ పాంప్లెట్లు జగిత్యాల జిల్లాలో వైరల్ అయ్యాయి. ఇదే సమయంలో 'నేను అద్దాలు పెట్టుకుంటే మీ తమ్ముడికి ఏం నొప్పి అంకుల్' అంటూ సోషల్ మీడియా ద్వారా జీవన్‌రెడ్డిని ఉద్దేశిస్తూ నిజామాబాద్ ఎంపీ అర్వింద్ చేసిన వ్యాఖ్యలూ అదేస్థాయిలో చర్చకు దారి తీశాయి. రానున్న నిజామాబాద్ లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ నుంచి అర్వింద్, కాంగ్రెస్ నుంచి జీవన్‌రెడ్డి మధ్యనే పోటీ ఉండనున్నట్టు వస్తున్న సంకేతాలతో ఇరుపార్టీల మధ్య పొలిటికల్ వార్ మొదలైంది. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ గత లోక్‌సభ ఎన్నికల్లో వంద రోజుల్లోనే పసుపు బోర్డు తీసుకొస్తానంటూ బాండ్‌పేపర్ రాసిచ్చి మరీ ఫెల్యూర్ అయ్యారనే విమర్శ మొదలు.. మాటల్లో దూకుడు, దుర్భాష కూడా ఆయన పట్ల ప్రజల్లో కొంత చులకన భావం తెచ్చిందంటూ పార్టీ వర్గాల్లోనే చర్చ మొదలైంది. అందులోనూ ఇటీవల జగిత్యాల జిల్లాలోని కోరుట్ల అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి ఓటమిపాలయ్యారు. ఈ క్రమంలో ఆయనకు తన సొంత పార్టీ సీనియర్ల నుంచి తిరుగుబాటు ప్రతికూలంగా మారుతోంది. మళ్లీ వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో నిజామాబాద్ బీజేపీ నుంచి ఆయనే పోటీలో ఉంటారనే సంకేతాలు వెలుడుతున్న క్రమంలో ఆయనను‌ద్దేశిస్తూ కొన్ని వ్యాఖ్యలు ప్రింట్ చేసిన పేపర్‌పాంప్లెట్స్ జగిత్యాలలో వెలుగుజూడటం గమనార్హం. 'నియంత ధర్మపురి అర్వింద్ నిజామాబాద్ ఎంపీగా వద్దు' అంటూ ఈ.కృష్ణమాచారి, పి.గంగాధర్, కె.శ్రీనివాస్, బి.రమేష్ పేర్లతో పేపర్‌పాంప్లెట్ సోమవారం ఉదయమే జగిత్యాల జిల్లాలో వెలుగుజూశాయి. జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి న్యూస్‌పేపర్లతో కలిపి వాటిని కొందరు పంపిణీ చేశారు. క్షణాల్లోనే ఆ పాంప్లెట్ ఫొటోలు సోషల్ మీడియాలోనూ చక్కర్లు కొట్టాయి.

పాంప్లెట్ ఇష్యూపై ఎంపీ అర్వింద్ ఫైర్

'జీవన్ రెడ్డి అంకుల్ నేను కూలింగ్ గ్లాసెస్ పెట్టుకుంటే మీ తమ్ముడికి ఏం నొప్పి' అంటూ నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ కామెంట్స్ చేశారు. సోషల్ మీడియా వేదికగా ఓ వీడియో రిలీజ్ చేసిన ఆయన 'మీరు ఎప్పుడు కలిసినా.. మీ ఆశీర్వాదం తీసుకునే వాడిని' అలాంటిది తనలో అహంకారం ఎక్కడ కనబడిందని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని ప్రశ్నించారు. ఇవే చివరి ఎన్నికలు అని చెబుతూ 2014 నుంచి వచ్చిన అన్ని ఎన్నికల్లో పోటీ చేస్తూనే ఉన్నారంటూ విమర్శించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఇద్దరం ప్రత్యర్థుల్లా తలపడినా ఎన్నికల ముందు 'మీ ఆశీర్వాదం తీసుకుంటా' అని చెప్పడం గమనార్హం.

'ఎన్సీపీ-శరద్‌చంద్ర పవార్' ఉపయోగించుకోవచ్చు : సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ : తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకూ 'నేషనల్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) - శరద్‌చంద్ర పవార్' పేరును ఉపయోగించుకోవచ్చునని శరద్ పవార్ గ్రూపునకు సుప్రీంకోర్టు సోమవారం తెలిపింది. అజిత్ పవార్ గ్రూపుదే అసలైన ఎన్సీపీ అని ఈ నెల 7న ఎన్నికల కమిషన్ ప్రకటించడాన్ని వ్యతిరేకిస్తూ శరద్ పవార్ సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. శరద్ పవార్ గ్రూపు పిటిషన్‌ను జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ కెవి విశ్వనాథన్ ధర్మాసనం సోమవారం విచారించింది. ఈ నెల 26 నుంచి మహారాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయని, తమ గ్రూపునకు ఎలాంటి పేరు, పార్టీ గుర్తింపు లేకుండా ఉంటుందని శరద్ పవార్ తరఫు న్యాయవాదులు ధర్మాసనం ముందు తెలిపారు.

PITTI CASTINGS PRIVATE LIMITED
CIN : U27310TG2011PTC077833
Regd. Office: IVth Floor, Padmaja Landmark, 6-3-643/401, Somajiguda, Hyderabad – 500 082, Telangana, India
Ph: 040-23312774 / 2770,
Email: pitti.castings@pitti.in Website: www.pitticastings.com,

ఫామ్ నెం. సిఎఎ 2
(కంపెనీల చట్టం,2013లోని సెక్షన్ 230(3) ఆఫ్ కంపెనీస్ (కాంప్రమైజెస్, అరేంజ్‌మెంట్స్ అండ్ అమాల్గమేషన్స్) రూల్స్,2016లోని రూల్ 6 అండ్ 7కు అనుగుణంగా)
గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ ఎదుట
కంపెనీ అప్లికేషన్ నెం. సిఎ(సిఎఎ) 66/230/హెచ్‌డిబి/2023
కంపెనీల చట్టం,2013 విషయంలో
మరియు
కంపెనీల చట్టం,2013లోని సెక్షన్స్ 230 నుంచి 232 వరకు మరియు దీనితో పాటుగా వర్తింపదగిన నిబంధనలు మరియు రూపొందించబడిన ఇతర నిబంధనల విషయంలో
మరియు
స్కీమ్ ఆఫ్ అమాల్గమేషన్ విషయంలో
వీటి మధ్య
పిట్టి క్యాస్టింగ్స్ ప్రయివేట్ లిమిటెడ్ (ద 'అమాల్గమేటింగ్ కంపెనీ1')
మరియు
పిట్టి రైల్ అండ్ ఇంజినీరింగ్ కాంపోనెంట్స్ లిమిటెడ్ ('ద 'అమాల్గమేటింగ్ కంపెనీ2')
మరియు
పిట్టి ఇంజినీరింగ్ లిమిటెడ్ (' ద అమాల్గమేటెడ్ కంపెనీ')
మరియు
వారి యొక్క సంబంధిత వాటాదారులు మరియు క్రెడిటార్లు
పిట్టి క్యాస్టింగ్స్ ప్రయివేట్ లిమిటెడ్ (సిఐఎన్: యు27310టిజి2011పిటిసి077833), ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ, కంపెనీల చట్టం,1956లోని నిబంధనలకు అనుగుణంగా దీని యొక్క వ్యవస్థాపన జరిగింది, దీని యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం చిరునామా: 4వ అంతస్తు, పద్మజా ల్యాండ్‌మార్క్, 6-3-643/401, సోమాజిగూడ, హైదరాబాద్,తెలంగాణ-500082.
....మొదటి అప్లికెంట్ కంపెనీ/అమాల్గమేటింగ్ కంపెనీ1
గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ ('ఎన్‌సిఎల్‌టి' లేదా 'ట్రిబ్యునల్') వారి యొక్క నిర్దేశానుసారం మరియు అనుగుణంగా పిట్టి క్యాస్టింగ్ లిమిటెడ్ యొక్క అన్‌సెక్యూర్డ్ వాటాదారుల యొక్క సమావేశం నిర్వహణ యొక్క ప్రకటన
ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా గౌరవ నేషనల్ లా ట్రిబ్యునల్ (ఎన్‌సిఎల్‌టి) హైదరాబాద్ బెంచ్ వారు 09,ఫిబ్రవరి,2024 తేదీన జారీ చేసిన ఆదేశాల ప్రకారం పిట్టి ఇంజినీరింగ్ లిమిటెడ్ ...
[illegible]
... www.pitticastings.com ... pitti.castings@pitti.in ... priyapoluri@gmail.com ... www.pitticastings.com ...
తేది: 19, ఫిబ్రవరి,2024
ప్రదేశం: హైదరాబాద్

PITTI ENGINEERING LIMITED
CIN : L29253TG1983PLC004141
Regd. Office: IVth Floor, Padmaja Landmark, 6-3-648/401, Somajiguda, Hyderabad – 500 082, Telangana, India
Ph: 040-23312774, Email: shares@pitti.in
Website: www.pitti.in.

ఫామ్ నెం. సిఎఎ 2
(కంపెనీల చట్టం,2013లోని సెక్షన్ 230(3) ఆఫ్ కంపెనీస్ (కాంప్రమైజెస్, అరేంజ్‌మెంట్స్ అండ్ అమాల్గమేషన్స్) రూల్స్,2016లోని రూల్ 6 అండ్ 7కు అనుగుణంగా)
గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ ఎదుట
కంపెనీ అప్లికేషన్ నెం. సిఎ(సిఎఎ) 66/230/హెచ్‌డిబి/2023
[illegible]
... www.nseindia.com ... www.bseindia.com ... www.pitti.in ... shares@pitti.in ... saradacompanysecretary@gmail.com ... www.pitti.in ... shares@pitti.in ...
తేది: 19, ఫిబ్రవరి,2024
ప్రదేశం: హైదరాబాద్

నవతెలంగాణ

జాతికి రూపురేఖలు సంతరింపజేసేది పార్లమెంటు కాదు, పాఠశాలు
- జవహర్‌లాల్ నెహ్రూ

మంగళవారం 20 ఫిబ్రవరి 2024
www.navatelangana.com

కష్టజీవుల దిశానిర్దేశం

సంపాదకీయం

దేశమంతా నిరసన స్వరమై మోగిన శుక్రవారంనాటి 'భారత్‌బంద్' మోడీ సర్కార్‌కు సవాలుగా నిలిచింది. వ్యవసాయరంగాన్ని కార్పొరేట్ల హస్తగతం చేసే నిరంకుశ పోకడలకు, ప్రజా వ్యతిరేక విధానాలకు తిరుగులేని హెచ్చరిక చేసింది. ప్రత్యేకించి ప్రధాని మోడీ ఏకఛత్రాధిపత్యానికి ఎదురులేదనే అబద్ధపు వాతావరణాన్ని సృష్టించే పన్నాగాలను పటాపంచలు గావించింది. కేంద్రంలోని మోడీ ప్రభుత్వ దుర్మార్గపు విధానాలపై దేశవ్యాప్తంగా సంపద సృష్టికర్తలు పిడికిలెత్తి మరోసారి తమ సత్తాచాటారు. ఢిల్లీని చుట్టుముట్టిన రైతులకు బాసటగా ఉద్యోగులు, కార్మికులు, కూలీలు ఒకేసారి రోడ్డెక్కడం ఉద్యమస్ఫూర్తిని రగిలించింది. గ్రామీణ భారత్‌బంద్‌లో ప్రజలు మోడీ విధానాలను తిప్పికొడతామని ప్రతిన బూనడం, ఢిల్లీలో రైతులు తమ ఉద్యమానికి పునరంకితం కావడం వంటి సంకేతాలు చూస్తుంటే బీజేపీ మెడలు విరిచే సమయం ఆసన్నమైందని అర్థమవుతోంది. రైతులు పండించే పంటకు కనీస మద్దతు ధరను చట్టబద్ధమైన గ్యారంటీగా అమలు చేయాలని, ప్రభుత్వరంగ సంస్థలను అదానీకి అప్పగించడాన్ని ఆపాలని, కార్మికుల హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్లను వెనక్కి తీసుకోవాలని, వినాశకరమైన విద్యుత్ చట్ట సవరణ బిల్లును ఉపసంహరించాలని కోరుతూ మోడీ, ఆయనను మోసే కార్పొరేట్ల చెవులు చిల్లులు పడేలా శ్రామికలోకం నినదించింది.

> అదానీకి ఆస్తుల అప్పగింతలో, ఆలయాల నిర్మాణంలో అద్భుతమైన 'ఫ్రేమ్ వర్క్' చేసిన ప్రభుత్వం... వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర హామీనిచ్చే చట్టపరమైన విధి విధానాల రూపకల్పనకు ఒక్క నిముషమైనా కేటాయించలేకపోవడం శోచనీయం. వ్యవసాయ సమస్యలను పరిష్కరించడానికి స్వామినాథన్ కమిటీ చేసిన సిఫార్సులను అమలు చేయాలని రైతులు కోరడం తప్పేమీ కాదు. ఈమధ్యనే స్వామినాథన్‌ను భారతరత్నగా కీర్తించిన మోడీ ప్రభుత్వం ఆ కమిటీ సిఫార్సుల పట్ల జాప్యం చేయడం అర్థరహితం.

సామాన్యుల పొట్టనిండితే ఎంత? నిండకపోతే ఎంత? భజనలు చేసుకుంటే మానసిక ప్రశాంతత వస్తుందంటూ మోడీ మందిరాలు ప్రారంభిస్తూ, ప్రవచనాలు వల్లిస్తూ, కాలయాపన చేస్తున్నారేతప్ప ప్రజల బాధలను ముఖ్యంగా అన్నదాతల ఆక్రందనలను చల్లార్చే తరుణోపాయాలను అన్వేషించడం లేదు. "చిత్తశుద్ధిలేని శివపూజలేలరా!" అన్నట్టు... సమస్యలు పరిష్కరించాలన్న ఆలోచనే లేకుండా చర్చలు జరిపే మొక్కుబడి కార్యక్రమంగా అది మారిపోతే ఫలితం శూన్యమే కదా!



రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలను నిరసిస్తూ ఆనాడు రైతులు ఢిల్లీని ముట్టడించి, చరిత్ర సృష్టించారు. ఈ నల్ల చట్టాలను నాటి మహా నిరసనల తర్వాత మోడీ ప్రభుత్వం ఉపసంహరించుకుంది. కనీస మద్దతుధర గ్యారంటీ వంటి అంశాలపై ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఎన్డీఏ సర్కార్ వైఫల్యమే తాజాగా రైతులు 2.0 పేరుతో మరోసారి రాజధానిని ముట్టడించడానికి కారణభూతమైంది. హర్యానా, పంజాబ్ మధ్య శంభు సరిహద్దులో రైతులను చెదరగొట్టడానికి పోలీసులు బాష్ప వాయువు, రబ్బర్ బుల్లెట్లను ప్రయోగించి ఉద్రిక్త పరిస్థితులు కల్పించడమే కాదు. డ్రోన్ల ద్వారా టియర్ గ్యాస్‌లను వాడటం ఎంత దారుణం? ఘాజీపూర్, టిక్రీ సరిహద్దుల్లో బారికేడ్లు ఏర్పాటు చేసి, బ్రిటిష్ వారిని తలదన్నేలా మోడీ చేపట్టిన అణచివేత చర్యలు, భయానక దృశ్యాలు ఇంకా కళ్లముందు కదులుతూనే ఉన్నాయి. ఇప్పుడు అదే వ్యవహారం మళ్లీ పునరావృతం అవుతుంది.

రైతులు కోరింది ఆర్థిక భద్రత మాత్రమే. ఉద్యోగులకు పింఛనున్నట్లు రైతుకుండద్దా? అనేది వారి ప్రశ్న. అందుకే అరవై ఏండ్లు నిండిన రైతులకు నెలకు రూ.పదివేల పెన్షన్ ఇవ్వాలని చేస్తున్న డిమాండ్ సహేతుకమే. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద వ్యవసాయ పనుల కోసం స్థిరమైన రోజువారీ వేతనాలు కోరడం అన్యాయమా? ప్రతిపాదిత వేతనం ఏడాదికి రెండువందల రోజుల పని హామీతో రోజుకు రూ.700 అడగడం తప్పా? అదానీకి ఆస్తుల అప్పగింతలో, ఆలయాల నిర్మాణంలో అద్భుతమైన 'ఫ్రేమ్‌వర్క్' చేసిన ప్రభుత్వం... వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర హామీనిచ్చే చట్టపరమైన విధివిధానాల రూపకల్పనకు ఒక్క నిముషమైనా కేటాయించలేకపోవడం శోచనీయం. వ్యవసాయ సమస్యలను పరిష్కరించడానికి స్వామినాథన్ కమిటీ చేసిన సిఫార్సులను అమలు చేయాలని రైతులు కోరడం తప్పేమీ కాదు. ఈ మధ్యనే స్వామినాథన్‌ను భారతరత్నగా కీర్తించిన మోడీ ప్రభుత్వం ఆ కమిటీ సిఫార్సుల పట్ల జాప్యం చేయడం అర్థరహితం. రైతులు తమ ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలి. గత కొన్నేండ్లు సాగు ఖర్చులు పెరిగాయి. వ్యవసాయం నష్టదాయక ప్రక్రియగా మారిపోయింది. రైతులు తమ మొత్తం ఉత్పత్తి వ్యయంపై కనీసం 50 శాతం లాభం పొందేలా చూడాల్సిన అవసరం ఉంది.

ఆంక్షల సంకెళ్లను ఛేదించుకుని ఆసేతు హిమాచలం ఒకటిగా కదం తొక్కడం బంద్ విజయానికి సంకేతం. వ్యవ సాయరంగ పరిరక్షణ కోసం ప్రారంభమైన ఈ ఉద్యమం "సమస్త ప్రభుత్వరంగాన్నీ కాపాడుకోవాలంటే మోడీ గద్దె దిగాలి" అనే దిశగా రూపుదిద్దుకోవడమే కాదు, కార్మిక, కర్షక మైత్రిని పటిష్టమొనర్చింది. ఈ బంద్ నయా ఉదారవాద విధానాలను ఎండగట్టడమే కాదు, భావి కార్యాచరణకు దారులు వేసింది. ఒక్క మాటలో చెప్పాలంటే ప్రజాపక్షం వహించే శక్తులకూ, ప్రత్యామ్నాయ రాజకీయాలకూ దిశానిర్దేశం చేసింది.

ఆటవిక దశ వైపుగా పతనం



ప్రభాత్ పట్నాయక్

రోజా లక్సెంబర్గ్ 1915లో జైలు నుండి 'ది జూనియస్ పాంఫ్లెట్' అన్న రచన చేశారు. అందులో మానవాళి ముందు ఎంచుకోడానికి రెండే రెండు దారులున్నాయని, ఒకటి సోషలిజం వైపునకు, రెండవది ఆటవిక దశ వైపునకు తీసుకుపోతుందని అన్నారు. దీనిని ఉదారవాద బూర్జువాలు అంగీకరించరు. ఆటవిక దశ రెండు ప్రపంచ యుద్ధాలలో వ్యక్తమైందని, ఆ రెండు యుద్ధాలకు, పెట్టుబడిదారీ విధానానికి సంబంధంలేదని వారంటారు. ఆ కాలంలో బూర్జువా ఉదారవాదమే బలంగా ముందు కొచ్చి ఆ కాలపు ఆటవికతను ఎదిరించి పోరాడిందని అంటారు. మానవ విలువలను అంతకు మునుపెన్నడూ చేరుకోనంత అత్యున్నత విలువలకు చేర్చింది పెట్టుబడిదారీ విధానమేనని వారు బలంగా చెప్తారు. దానికి యుద్ధానంతర కాలపు పరిణామాలే ఉదాహరణలు అని అంటారు.

పెట్టుబడిదారీ విధానంలో మానవత్వ విలువలు ముందుండడం అని చెప్పడం అంటే, అది మన ముందు దర్శనమిచ్చే సామ్రాజ్యవాదం అన్నదానిని గుర్తించకపోవడమే. భారతదేశంలో బ్రిటిష్ పాలనలో రుద్దిన కరువుల గురించి అందరికీ తెలిసినదే. బ్రిటిష్ వలస పాలన 1770లో బెంగాల్‌లో తలెత్తిన కరువుతో మొదలైంది. అందులో కోటి మంది మరణించారు. ఆనాటికి బెంగాల్ ప్రావిన్స్‌లో ఉన్న మొత్తం జనాభా మూడు కోట్లు. వారిలో మూడవ వంతు మరణించారు. భూములపై బ్రిటిష్ వారు వసూలు చేసిన పన్నుల భారం అంత ఎక్కువగా ఉండింది. ఈ బ్రిటిష్ పాలన ముగుస్తుందనగా 1943లో మళ్ళీ కరువు వచ్చింది. ఈ కరువుకు కారణం యుద్ధ ఖర్చుల నిమిత్తం బ్రిటిష్ ప్రభుత్వం మనమీద మోపిన అదనపు భారాలు. ఈ కరువులో ఇంకో 30 లక్షల మంది మరణించారు. ప్రస్తుతం నమీబియాగా పిలువబడుతున్న ఆఫ్రికన్ ప్రాంతంలో ఆనాటి జర్మన్ల పాలన సాగింది. పెద్దసంఖ్యలో స్థానిక గిరిజన తెగల ప్రజలను నిర్బంధించి అంతం చేయడానికి అక్కడ డెత్ క్యాంప్‌లు నిర్మించారు. ఆ నమూనాయే తర్వాత 1930 దశకంలో హిట్లర్‌కు కాన్సెంట్రేషన్ క్యాంప్‌లు నిర్మించడానికి ప్రేరణ అయింది. కాంగోలో బెల్జియన్ ప్రభుత్వం లియోపాల్డ్ నేతృత్వంలో మానవులను ముక్కలు ముక్కలుగా నరికి చంపిన క్రూరాతి క్రూరమైన ఉదంతాలు ప్రపంచానికంతటికీ తెలిసినవే. యూరోపియన్ దేశాల నుండి ఉష్ణ మండల దేశాలకు వలసలు వచ్చినవారు అక్కడ ఉండే స్థానిక ప్రజానీకాన్ని మూకుమ్మడిగా భారీ స్థాయిలో నిర్మూలించడం, తక్కినవారిని కొద్దిపాటి భూభాగాలకు పరిమితం చేయడం, వారి భూములను, నివాసాలను స్వాధీనం చేసుకోవడం కూడా అందరికీ తెలుసు. ఈ మాదిరి క్రూర సంఘటనలు ఇంకా చాలా చెప్పు కోవచ్చు. ఇక్కడ ముఖ్యమైనది ఏమిటంటే, ఆ క్రూరత్వానికి ప్రేరణ కేవలం సంపదను చేజిక్కించుకోవాలన్న ఆకాంక్ష మాత్రమే. ఇది పెట్టుబడిదారీ విధానపు ముఖ్య స్వభావం.

యుద్ధాలు, ఆక్రమణలు, కొల్లగొట్టడాలు పెట్టుబడిదారీ విధానం రాకముందు నుంచీ ఉన్నవే కదా, కాబట్టి వాటిని పెట్టుబడిదారీ విధానంతో ముడిపెట్టడం ఎందుకు? అని కొందరు వాదిస్తారు. అంతకు మునుపు జరిగిన కొల్లగొట్టడాలలో, దాడులలో, బాధితుల వద్ద ఇంకా ఎంతో కొంత మిగిల్చారు. లేదా, ఆ బాధితులు మళ్లీ కోలుకునేందుకు అవకాశాలు ఉండేవి (అలా కోలుకున్న తర్వాత మళ్లీ దాడులు జరిగేవి). కాని పెట్టుబడిదారీ విధానంలో దోపిడీకి గురైనవారి నుండి సమస్తమూ శాశ్వతంగా లాక్కున్నారు.

రెండు ప్రపంచ యుద్ధాల తర్వాత కాలంలో పెట్టుబడిదారీ విధానం తానెంతో మానవత్వం కలిగిన వ్యవస్థగా చూపించుకొనేందుకు ప్రయత్నించింది. ఆటవికతను ఎదిరించి పోరాడేది తానేనని చెప్పుకోడానికి పూనుకుంది. తమ హాలీవుడ్ చిత్రాల ద్వారా రెండో ప్రపంచ యుద్ధం పశ్చిమ దేశాల ప్రజాస్వామ్యానికి, ఫాసిజానికి మధ్య జరిగినట్టు చిత్రించింది. ఫాసిజాన్ని ఓడించడంలో, ఆ యుద్ధాన్ని ముగించడంలో సోవియట్ యూనియన్ నిర్వహించిన కీలకపాత్రను తక్కువచేసి చూపింది. యుద్ధం ముగిసిన తొలి సంవత్సరాలలో సోవియట్ యూనియన్ పట్ల ప్రపంచవ్యాప్తంగా వెల్లువెత్తిన సంఘీభావం, సానుభూతి క్రమంగా కరిగిపోయేలా ఈ ప్రచారం చేసింది. ప్రజలు అంతకు ముందెన్నడూ చూడని గొప్ప మానవత్వ ప్రపంచంలో జీవి స్తున్నట్టు భ్రమలు కల్పించింది. రోజా లక్సెంబర్గ్ వ్యాఖ్య ఇప్పుడు ప్రపంచానికి ఏ మాత్రమూ వర్తించదని నిరూపించే ప్రయత్నం చేసింది. ఆ తర్వాత కాలంలో జరిగిన వియత్నాం యుద్ధం గాని, సిఐఎ ద్వారా ప్రపంచంలోని వివిధ దేశాలలో ప్రభుత్వాలను కూలదోయడం, నియంతలను గద్దెనెక్కించడం వంటి కుట్రలు గాని ప్రజానీకం విస్మరించేలా ప్రచారం నిర్వహించింది. వాటన్నిం టినీ ఉగ్రవాదుల కార్యకలాపాలుగా కొట్టిపారేసింది.

అయితే ఇప్పుడు పెట్టుబడిదారీ విధానం మానవీయమైనదన్న భ్రమ తొలగిపోయింది. పెట్టుబడిదారీ వ్యవస్థ క్రూరత్వం, ఆటవిక స్వభావం మునుపెన్నడూ లేనంతగా బయటపడుతోంది. గుండెలవిసిపోయేలాంటి తన క్రూరత్వం పాలస్తీనా ప్రజలపై సాగుతున్న మారణహోమంలో మనకు కనిపిస్తోంది. ఇప్పటికి సుమారు 28వేల మంది ప్రజలు హతులయ్యారు. వారిలో 70 శాతం మహిళలు, చిన్న పిల్లలు. లక్ష మందికి పైగా ప్రజలు కనిపించడం లేదు. వారిలో చాలామంది మరణించి వుంటారని భావిస్తున్నారు. అంటే ఈ మారణహోమంలో మృతుల సంఖ్య 28వేలకన్నా చాలా ఎక్కువే. చాలామందిని బాంబులు కురిపించి ఇండ్లు వదిలి పోయేలా చేశారు. బాధితులకు ఐరాస ద్వారా చేపట్టిన సహాయక చర్యలను పెట్టుబడిదారీ ప్రభుత్వాలు అడ్డుకున్నాయి. ఇప్పుడు పశ్చిమ ఆసియాలో సాగుతున్నది 21వ శతాబ్దంలోకెల్లా అత్యంత దారుణమైన దమనకాండ అని ఐరాసకు చెందిన ఆర్థిక సామాజిక కమిషన్ పేర్కొంది. ఇజ్రాయిల్‌లోని జియోనిస్టుల ద్వారా అత్యంత అమానవీయమైన మానవ హననం ఇప్పుడు పశ్చిమ ఆసియాలో సాగుతోంది. దానికి పెట్టుబడిదారీ ప్రభుత్వాలు ఊతం ఇస్తున్నాయి.

ఇజ్రాయిల్ ప్రభుత్వ దురహంకారం ఎంత ముదిరిపోయిందంటే అది తమపై అంతర్జాతీయ కోర్టులో ఫిర్యాదు చేసిన దక్షిణాఫ్రికా విదేశాంగ మంత్రిని, ఆమె కుటుంబ సభ్యులను "తీవ్ర పరిణామాలను ఎదుర్కోవలసి వస్తుందంటూ" బహిరంగంగా హెచ్చరించింది. అంతర్జాతీయ కోర్టు దక్షిణాఫ్రికా ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ వాదనలు సహేతుకమని తీర్పునిచ్చింది. ఎటువంటి జాతి నిర్మూలనకూ పాల్పడరాదంటూ ఇజ్రాయిల్‌ను ఆ కోర్టు ఆదేశించింది. గాజాలో సాగుతున్న యుద్ధాన్ని వెంటనే నిలుపు చేయాలన్న ఒక్కమాట తప్ప తక్కినదంతా చెప్పింది. ఇంత జరిగాక కూడా పెట్టుబడిదారీ దేశాల ప్రభుత్వాలు ఇజ్రాయిల్‌నే బలపరుస్తున్నాయి. అంతర్జాతీయ కోర్టుతీర్పు అర్థం లేనిదంటూ అమెరికా కొట్టిపారేసింది. ఇజ్రాయిల్ జాతి నిర్మూలనకు పాల్పడుతోందని ఆరోపణ చేయడం అంటే నైతికంగా హద్దులు దాటి వ్యవహరించడమేనని ఫ్రాన్స్, జర్మనీ వాదిస్తున్నాయి.

ఇక్కడ ప్రత్యేకంగా చెప్పవలసినది ఒకటుంది. 1915లో ఫాసిస్టు ప్రమాదం గురించి రోజా లక్సెంబర్గ్ హెచ్చరించి నప్పుడు ఏవిధంగా సోషల్ డెమోక్రాట్లు పట్టించుకోకుండా తమ దేశాల పెట్టుబడిదారీ ప్రభుత్వాలకు సహకరించాయో, ఇప్పుడూ అదే చేస్తున్నారు. ఒకపక్క ఆ పెట్టుబడిదారీ దేశాలతో సహా ప్రపంచవ్యాప్తంగా సామాన్య ప్రజానీకం రోడ్లమీదకు వచ్చి ఇజ్రా యిల్ దురాగతాలను ఖండిస్తున్నాయి. కాని ఆ పెట్టుబడిదారీ దేశాల్లో వివిధ రాజకీయ పార్టీలు-అటు పచ్చి మితవాద పార్టీల నుండి ఇటు సోషల్ డెమోక్రాట్ల వరకూ, గ్రీన్స్ పార్టీతో సహా, సోషల్ డెమోక్రాట్లలోని వామపక్షవాద పార్టీలతో సహా (ఉదా: జర్మనీలోని డై లింక్ పార్టీ) సామ్రాజ్యవాదం వెనుక బారులు తీరాయి. ఇజ్రాయిల్‌ని, దాని సెట్లర్ వలసవాదాన్ని సమర్థిస్తున్నాయి.

ప్రపంచ ప్రజానీకమంతా ఈ ఆటవికతను అసహ్యించుకుంటున్నారు. ముఖ్యంగా మూడవ ప్రపంచ దేశాలలో మరీ ఎక్కువగా ఇజ్రాయిల్ ఆటవికతను ఖండిస్తున్నారు. అయినప్పటికీ, సామ్రాజ్యవాదం ఇంత బాహాటంగా అదే ఆటవికతను సమ ర్థించే ధైర్యాన్ని ఎలా ప్రదర్శిస్తోంది? అన్నది ఇక్కడ తక్షణం తలెత్తే ప్రశ్న. తన ఆటవిక స్వరూపాన్ని ఇంత అత్యవసరంగా వెల్లడి చేయవలసిన అగత్యం ఏమొచ్చింది? ఇది రెండవది. మొదటి ప్రశ్నకు సమాధానం సోవియట్ యూనియన్ పతనంలో, దానితో బాటు సోషలిస్టు శక్తుల నుండి ఎదురయ్యే సవాలు ముగిసిపోవడంలో ఉంది. రెండవ ప్రపంచ యుద్ధం ముగిశాక, సోవియట్ యూనియన్ కొనసాగినంత కాలమూ సామ్రాజ్యవాదుల ఆటవికతను నిరోధించే శక్తిగా అది వ్యవహరించింది. తక్కిన దేశాల్లో కూడా సోషలిజం వచ్చేస్తుందేమోనన్న భయం సామ్రాజ్యవాదుల ఆటవికత బయటపడకుండా నిలుపు చేసింది. అంటే పెట్టుబడి దారీ వ్యవస్థ లక్షణమైన ఆటవికతను అడ్డుకున్నది సోషలిజమే. రోజా లక్సెంబర్గ్ ఆనాడు చెప్పినది సత్యం అన్నది దీనిని బట్టే రుజువు అయింది. ఒకసారి ఆ సోషలిజం అనేది లేకుండా పోయాక ఇప్పుడు పెట్టుబడిదారీ శక్తులకు అడ్డు లేకుండా పోయింది.



ఇక రెండవ ప్రశ్నకు సమాధానం ఇది: గతంలో సామ్రాజ్యవాదం ఆధిపత్యం వలస విధానం అంతం కావడంతో అస్థి రతకు లోనైంది. వలసల స్వాతంత్ర్యాన్ని అంగీకరించవలసి వచ్చింది. ఆ దేశాల్లో ప్రభుత్వాల ప్రత్యక్ష జోక్యంతో ఆర్థిక వ్యవస్థలు కొంతమేరకైనా సామ్రాజ్యవాద ఉచ్చు నుండి బయట పడగలిగాయి. ఆ తర్వాత నయా ఉదారవాద వ్యవస్థను ప్రపంచ వ్యాప్తంగా తిరిగి నెలకొల్పడం ద్వారా సామ్రాజ్యవాదం మళ్లీ ప్రపంచం మీద తన ఆధిపత్యాన్ని బలోపేతం చేసుకోగలిగింది. అయితే గతంలో వలస విధానం నాటి పరిస్థితికి, ప్రస్తుత నయా ఉదారవాద వ్యవస్థ కాలానికి ఒక కీలకమైన తేడా ఉంది. గతంలో సామ్రాజ్యవాద దేశాల నడుమ పరస్పర వైరుధ్యాలు ఉండేవి. ఇప్పుడు ఆ వైరుధ్యాలు మూగబోయాయి. గతంలో ఎన్నడూ లేనంత ఐక్యంగా ఇప్పుడు సామ్రాజ్యవాద దేశాలు వ్యవహరిస్తున్నాయి. దీనికి కారణం ఆ దేశాలను అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి నడిపిస్తోంది. దానికి ఈ ప్రపంచం ముక్కలు కావడం ఇష్టం లేదు. అందుచేత ప్రపంచ పెట్టుబడి అంతా ఏకమైంది. అది ప్రపం చం మొత్తం మీద ఉన్న శ్రామిక ప్రజానీకాన్ని-అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశాల కార్మికులనేగాక మూడవ ప్రపంచ దేశాలలోని కార్మికులను, రైతాంగాన్ని కూడా-తన దోపిడీకి బలి చేస్తోంది.

అయితే, ఈ విధంగా జరుగుతున్న దోపిడీ కారణంగానే ఇప్పుడు ఆ సామ్రాజ్యవాద పెత్తనం సంక్షోభంలో పడింది. తాను సాగిస్తున్న దోపిడీ కారణంగా శ్రామిక ప్రజల వినిమయశక్తి పడిపోయింది. దాని ఫలితంగా మార్కెట్‌లు పెరుగుదల లేకుండా నిలిచిపోయాయి. ఇప్పుడున్న ఉత్పత్తి కూడా చెల్లుబాటు అవని పరిస్థితులు వస్తున్నాయి. ఈ సమస్యకు నయాఉదారవాద చట్రం పరిధిలో పరిష్కారంలేదు. ప్రభుత్వాలు చురుకుగా మార్కెట్‌లో జోక్యం చేసుకుంటేనే పరిష్కారం దొరుకుతుంది. ఆవిధమైన జోక్యాన్ని నయా ఉదారవాదం సహించదు. ఈ విధంగా మార్కెట్‌లు పెరుగుదల లేకుండా పోయి ఉత్పత్తిలో చెల్లుబాటు కాకుండా పోతున్న కారణంగా ఉన్న ఉద్యోగాలు పోతున్నాయి. నిరుద్యోగం పెరుగుతోంది. అది మరింతగా మార్కెట్ ముడుచుకుపోడానికే దారితీస్తుంది. నయా ఉదారవాద వ్యవస్థ మనుగడకు ఉన్న ముప్పు మరింత తీవ్రతరమౌతోంది.

ఈ సంక్షోభమే ఫాసిస్టు ప్రభుత్వాల ఏర్పాటుకు దోహదం చేసింది. అంతేగాక పెట్టుబడిదారీ ప్రభుత్వాలు-అవి ఫాసిస్టు స్వభావం కలిగినవైనా, వాటికి ఫాసిస్టు స్వభావం లేకపోయినా, అన్నీ ఉమ్మడిగా శ్రామిక ప్రజలను అణచివేస్తున్నాయి. ఇతర దేశాల్లోని అణచివేతలను సమర్థిస్తున్నాయి. ఈ అణచివేతకు ఎటువంటి నీతి, నియమం లేవు. ఆటవికత తన విశ్వ రూపాన్ని ప్రదర్శిస్తోంది. ఆ ఆటవికత ఎక్కడ ఏ విధంగా వ్యక్తమైనా, దానిని పెట్టుబడిదారీ శక్తులన్నీ కట్టగట్టుకుని బలపరుస్తున్నాయి. ◆

(స్వేచ్ఛానుసరణ)

> పెట్టుబడిదారీ విధానం మానవీయమైనదన్న భ్రమ తొలగిపోయింది. పెట్టుబడిదారీ వ్యవస్థ క్రూరత్వం, ఆటవిక స్వభావం మునుపెన్నడూ లేనంతగా బయటపడుతోంది. గుండెలవిసిపోయేలాంటి తన క్రూరత్వం పాలస్తీనా ప్రజలపై సాగుతున్న మారణహోమంలో మనకు కనిపిస్తోంది. ఇప్పటికి సుమారు 28వేల మంది ప్రజలు హతులయ్యారు. వారిలో 70 శాతం మహిళలు, చిన్న పిల్లలు. లక్ష మందికి పైగా ప్రజలు కనిపించడం లేదు. వారిలో చాలామంది మరణించి వుంటారని భావిస్తున్నారు. అంటే ఈ మారణహోమంలో మృతుల సంఖ్య 28వేలకన్నా చాలా ఎక్కువే. చాలామందిని బాంబులు కురిపించి ఇండ్లు వదిలి పోయేలా చేశారు. బాధితులకు ఐరాస ద్వారా చేపట్టిన సహాయక చర్యలను పెట్టుబడిదారీ ప్రభుత్వాలు అడ్డుకున్నాయి. ఇప్పుడు పశ్చిమ ఆసియాలో సాగుతున్నది 21వ శతాబ్దంలోకెల్లా అత్యంత దారుణమైన దమనకాండ అని ఐరాసకు చెందిన ఆర్థిక సామాజిక కమిషన్ పేర్కొంది.

> ఈ విధంగా జరుగుతున్న దోపిడీ కారణంగానే ఇప్పుడు ఆ సామ్రాజ్యవాద పెత్తనం సంక్షోభంలో పడింది. తాను సాగిస్తున్న దోపిడీ కారణంగా శ్రామిక ప్రజల వినిమయశక్తి పడిపోయింది. దాని ఫలితంగా మార్కెట్‌లు పెరుగుదల లేకుండా నిలిచిపోయాయి. ఇప్పుడున్న ఉత్పత్తి కూడా చెల్లుబాటు అవని పరిస్థితులు వస్తున్నాయి. ఈ సమస్యకు నయా ఉదార వాద చట్రం పరిధిలో పరిష్కారం లేదు. ప్రభుత్వాలు చురుకుగా మార్కెట్‌లో జోక్యం చేసుకుంటేనే పరిష్కారం దొరుకుతుంది. ఆవిధమైన జోక్యాన్ని నయా ఉదారవాదం సహించదు. ఈ విధంగా మార్కెట్‌లు పెరుగుదల లేకుండా పోయి ఉత్పత్తిలో చెల్లు బాటు కాకుండా పోతున్న కారణంగా ఉన్న ఉద్యోగాలు పోతున్నాయి. నిరుద్యోగం పెరుగుతోంది. అది మరింతగా మార్కెట్ ముడుచుకుపోడానికే దారి తీస్తుంది. నయా ఉదారవాద వ్యవస్థ మనుగడకు ఉన్న ముప్పు మరింత తీవ్రతరమౌతోంది.

అంతా అభివృద్ధేనా! అలజడులు లేవా?




ఇటీవలకాలంలో కేంద్ర ప్రభుత్వం మన దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని, త్వరలో ప్రపంచంలోనే మూడో ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందుతుందని చెబుతూ మూడోసారి అధికారం చేపట్టాలనే ఆలోచనతో ప్రణాళికలు రచిస్తోంది. తాజాగా ఢిల్లీలో జరిగిన బీజేపీ జాతీయ సమావేశాల్లో ప్రధాని ఏకంగా 25 కోట్లమంది ప్రజలను పేదరికం నుంచి బయట పడేశామని తెలిపారు. ఇది వాస్తవమేనా..!? అయితే ఉచిత, సంక్షేమ పథకాలు ఎందుకు పెంచుతున్నారో ఏలుతున్న వారే చెప్పాలి.

రైతుల ఉద్యమంతో దేశ రాజధాని దద్దరిల్లుతోంది. మరోవైపు ఉద్యోగ, కార్మికులు నిరసనలు. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, అధిక ధరలు, హద్దు అదుపు లేకుండా పెరుగుతున్నాయి. ఉపాధి లేక అనేక మంది విదేశీ బాట పడుతున్నారు. యువత, విద్యార్థులు, పారిశ్రామిక వేత్తలు వలసలు వెళుతున్నారు. దేశంలో కుల, మత, జాతి, లింగ వివక్షతలు పెరుగుతున్నాయి. దానికి తాజా ఉదాహరణ గత పది నెలలుగా మణిపూర్‌లో జరుగుతున్న అల్లర్లు. బడ్జెట్‌లో ఉత్తరాది రాష్ట్రాల కంటే దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని అనేక మంది గళమెత్తుతున్నారు. కానీ దేశంలో ఒక మతాన్నే భుజాన్ని వేసుకుని వెళుతున్న పరిస్థితి. తినే తిండి, కట్టుకునే దుస్తుల మీద ఆంక్షలు. రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా పాలన చేస్తున్నారని తరచూ న్యాయస్థానాల్లో వాజ్యయాలు... మహిళలు బాలికలపై అఘాయిత్యాలు రోజురోజుకీ పెచ్చరిల్లిపోతున్నాయి. ఇక కేంద్ర ప్రభుత్వంచే నియమించబడిన గవర్నర్లల్లో చాలా మంది బీజేపీయేతర రాష్ట్రాల్లో ఆయా రాష్ట్రాలను ఇబ్బంది పెడుతున్నారు... తాజాగా కేరళ, ఢిల్లీ, తమిళనాడు రాష్ట్రాలు నిరసనలు. ఇక వివిధ విశ్వవిద్యాలయాల్లో గవర్నర్లు ఛాన్సలర్‌గా విచిత్ర ధోరణులు పురికొల్పడంతో విద్యార్థులు నిరసనలు చేస్తున్నారు. దేశ సంపద కొందరి చేతుల్లో పెట్టే విధానాలు, కార్పొరేట్ వ్యక్తులకు బడా పారిశ్రామికవేత్తలకు పెద్దపీట వేయడంపై ప్రజలు గరంగానే ఉంటున్నారు. ఇంకా పేదలకు విద్యా వైద్య సేవలు అందని ద్రాక్షగానే ఉన్నాయి. సెన్సెక్స్, నిఫ్టీ సూచీలు రికార్డు స్థాయిలో రాణించడం దేశం అభివృద్ధి చెందుతున్నది డంకా బాజయిస్తున్నారు. వాస్తవానికి ప్రజల తమ కనీస అవసరాలు తీర్చుకోవడానికి కనీస వేతనాలు అందటం లేదు. పోషకాహార లోపంతో బాధపడుతున్నవారి సంఖ్య మరింత పెరిగింది. నైపుణ్యాలు లేమితో యువత బాధపడుతున్న మాట వాస్తవం. రైతులు, విద్యార్థులు ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయి. వ్యవసాయ, పారిశ్రామిక రంగాలు అనుకున్నంత స్థాయిలో రాణించడం లేదు. కనీస మద్దతు ధర చట్ట రూపం ధరించలేదు. కౌలు రైతులకు భరోసా లేదు.

దేశీయ అంతర్జాతీయ స్థాయిలో వివిధ సంస్థలు మనదేశానికి ఇస్తున్న అనేక అంశాల్లో ర్యాంకులు దాదాపు అధ్వానంగా ఉంటున్నాయి. అయినప్పటికీ దేశం అభివృద్ధి చెందుతున్నది అని చెబుతూ, విగ్రహాలు నెలకొల్పుతూ.. ఇదే అభివృద్ధి అని నమ్మిస్తూ దేశ భవిష్యత్తును ప్రశ్నార్థకంగా చేస్తున్నారు. ఇకనైనా పౌర సమాజము వాస్తవాలు గ్రహించాలి. త్వరలో జరగబోయే ఎన్నికల్లో అప్రమత్తంగా ఉండాలి. విద్యా వైద్య రంగానికి, యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అందరూ కృషి చేయాలి. కార్మిక, కర్షక లోకం మేలు కోరే పార్టీలకు అండదండలు అందించాలి. అంకెల గారడీ చూసి మోసపోరాదు. కార్పొరేటీకరణ, కాషాయీకరణ వ్యాపారీకరణకు వ్యతిరేకంగా నిలబడాలి. డా. బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ ఆశయాల స్ఫూర్తితో పనిచేసే పార్టీలను, నాయకులను రాబోయే ఎన్నికల్లో గద్దెనెక్కించడానికి ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. రాబోయే ఐదేండ్లు కీలకమంటూ ప్రస్తుతం పాలిస్తున్న పాలకులు తరచూ ప్రతీ సందర్భంలోనూ మాట్లాడుతూ, మరోసారి అవకాశం ఇవ్వండి అంటూ అభ్యర్థిస్తున్నారు. ఇక్కడే ప్రజలు, ఓటర్లు జాగురతతో మెలగాలి. అందుకే కాళోజీ నారాయణరావు ఓటు వేసే ముందు "అభ్యర్థి ఏ పార్టీవాడని కాదు, ఏ పాటి వాడో చూడు.ఎన్నికంటే వెలగబెట్టడం కాదు. ఇప్పటివరకూ ఏంచేసాడో చూడు. పెట్టు కునే టోపీ కాదు, మనకు పెట్టిన టోపీ చూడు" అన్నారు. నిజమేకదా..!? వాస్తవాన్ని గుర్తించి ఓటు ద్వారా భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలి. ◆

- ఐ.పి.రావు, 6305682733

ఆరు గ్యారంటీల అమలెప్పుడు?



సారంపల్లి మల్లారెడ్డి
9490098666

2024 ఫిబ్రవరి 10వ తేదీన కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా ఓటాన్ అకౌంటు బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. 2023-24 అసలు బడ్జెట్ రూ.2,89,672.65 కోట్లు. కాగా 2024-25 బడ్జెట్ 2,74,186.71 కోట్లకు తగ్గించి ప్రస్తుత ప్రభుత్వ చూపడం జరిగింది. అనగా రూ.15,485.94 కోట్లు తగ్గింది. బడ్జెట్ తగ్గింపు వలన ఆరు గ్యారెంటీలు, 420 మ్యానిఫెస్టో హామీలు ఎలా అమలు చేస్తారని బీఆర్ఎస్ ప్రశ్నిస్తోంది. గత బడ్జెట్‌లో కేటా యింపులు ఎక్కువ చూపడం, తక్కువ వ్యయం చేయడం ఆనవాయితీగా వచ్చింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వాస్తవాదాయాలను చూపడంతో గత బడ్జెట్‌పై సుమారు రూ.15 వేల కోట్లు తగ్గింది. అయినప్పటికీ ప్రభుత్వం ప్రకటించిన అన్ని పథకాలకు నిధులు కేటాయింపు చూపారు. ఆరు గ్యారెంటీలకు రూ.53,196 కేటాయించారు.

రైతుబంధు పథకాన్ని ఎకరాకు రెండు పంటలకు రూ.15వేలకు పెంచుతూ ప్రకటించారు. కానీ, పాస్ పుస్తకాలు లేకపోవడం వల్ల అర్హులైన వారికి రైతుబంధు అందడం లేదు. అర్హులతోపాటు, కౌలుదారులను గుర్తించి వారందరికీ రైతుబంధు సహాయం చేయాలి. సాగుచేస్తున్న భూములకు రైతుబంధు అందేటట్టు చూడాలి. ఇందుకు రెవెన్యూ రికార్డులను సరిచేయడంతోపాటు ధరణిలో కౌలుదారులను గుర్తించే విధంగా చట్టమార్పిడీ చేయాలి. పంటల బీమా ప్రీమియం ప్రభుత్వమే చెల్లించి అమలు చేయాలి. రైతు బీమాను 18-59 సంవత్సరాల నుండి 18-65 సంవత్సరాలకు పెంచాలి. 65 సంవత్సవరాలు దాటిన వారికి పెన్షన్ వర్తింపజేయాలి. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ప్రకటించిన 9 పంటలకు మద్దతు అమలు చేయాలి. గతంలో వున్న 6 పంటల మద్దతు ధరలకు మించి వరి రూ.500, మొక్కజొన్న రూ.330, కందులు రూ.400, సోయా రూ.450, పత్తి రూ.475, చెరుకు రూ.85, జొన్నలు రూ.308లు క్వింటాల్‌కు బోనస్ చెల్లించాలి. నాణ్యతా ప్రమాణాలు ప్రతి మార్కెట్‌లో టెక్నికల్ ఆఫీసర్లను నియమించాలి. పంటలకు ఇచ్చిన మద్దతు ధరలను అమలు చేయాలి. మిరప రూ.15వేలు, పసుపు రూ.12వేలు, ఎర్రజొన్న రూ.3500లకు తగ్గకుండా కొనుగోలు చేయాలి. గతంలో మార్కెట్లలో జరిగిన కుంభకోణాలపై విచారణ జరిపి నష్టపోయిన రైతులకు పరిహారం ఇప్పించాలి.

ప్రస్తుతం 100 యూనిట్లలోపు విద్యుత్తు మాఫీకి రాష్ట్రంలో రూ.1,381.2 కోట్లు సబ్సిడీ ఇస్తున్నాం. అంటే 74 లక్షల కనెక్షన్లకు 3,900 మిలియన్ యూనిట్లు ఖర్చు అవుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన మరో వంద యూనిట్లు అనగా 200 యూనిట్లు వాడే వారు 30.1 లక్షల మంది వున్నారు. వీరు 5000 మి.యూనిట్లు వాడుతున్నారు. వీరికి రూ.1,958.96కోట్లు సబ్సిడీ కావాలి. 100 యూనిట్ల వాడకం సబ్సిడీ రూ.1381.02 కోట్లు, 100-200 యూనిట్ల వాడకం సబ్సిడీ రూ.1958.96 కోట్లు. అనగా మొత్తం 3,339.98 కోట్లు మాత్రమే వ్యయం అవుతుంది. 1.04 కోట్ల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుంది. అందువల్ల ఇది భారం కాదు. గత దశాబ్ద కాలంగా ఏటా రూ.12వేల కోట్లు ప్రభుత్వం విద్యుత్ రంగానికి సబ్సిడీ ఇస్తుంది. అందులో డిస్కంలు దుబారా చేస్తున్నాయి. దానిని నిరోధించాలి.

మహిళలకు ఉచిత ప్రయాణం వల్ల ప్రభుత్వంపై నెలకు ప్రస్తుత గణాంకాల ప్రకారం రూ.300 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తున్నది. ఏడాదికి రూ.3600 కోట్లు చెల్లించాలి. దీనివల్ల కోట్ల మంది మహిళా ప్రయాణికులు లబ్ధి పొందుతున్నారు. ఆర్టీసీలో ఆక్యుపెన్సీ పెరిగింది. అంతేకాకుండా మహిళలు తమ అవసరాల కొరకు స్వతంత్రంగా మార్కెటింగ్‌కు వెళ్లడంతో పాటు, ఉపాధి సౌకర్యాలను మెరుగ్గా పొందడానికి అవకాశం ఏర్పడింది. ఉచిత ప్రయాణంతో మహిళల్లో చైతన్యం పెరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు తన సబ్సిడీని చెల్లించడం వల్ల ఆర్టీసికి ఎలాంటి నష్టం వాటిల్లదు. ప్రయాణానికి అవసరమైన బస్సులను అదనంగా ఏర్పాటు చేయాలి. పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులను అవసరమైనంత ఎక్కువ పెంచాలి.

ప్రస్తుతం 5 లక్షల పరిమితి వుండగా ఆరోగ్యశ్రీకి రూ.800 కోట్ల నుంచి రూ.1000 కోట్లు ప్రభుత్వం సబ్సిడీ యిస్తున్నది. దానిని రూ.10 లక్షలకు పెంపుదల చేయడంతో మరో వెయ్యి కోట్ల అదనపు భారం మాత్రమే పడుతుంది. కానీ లక్షల మంది పేదలు ఈ పథకం వల్ల లబ్ధి పొందుతారు. కానీ, పేదలకు నేటికీ వైద్యం అందుబాటులో లేదు. ప్రతీ హాస్పిటల్‌లో ఆరోగ్యమిత్రను ఏర్పాటు చేసి రోగులను ఆరోగ్యశ్రీ లభ్యమయ్యే ఆస్పత్రులకు పంపించాలి. ప్రస్తుతం ఆరోగ్యశ్రీ లేదని, కొన్ని జబ్బులకు ఆరోగ్యశ్రీ వర్తించదని చెప్పి పేదలకు వైద్య సేవలందించకుండా చేస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతాలలోనే కాక, దళిత, గిరిజన వెనుకబడిన తరగతులకు చెందిన వారికి ఆరోగ్యశ్రీ అందుబాటులో లేదు. రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, ఓటర్‌కార్డు లేవనే సాకుతో వారికి ఆరోగ్యశ్రీని దూరం చేస్తున్నారు. అర్హులైన వారికి రేషన్‌కార్డులు లేవు. గ్రామీణ ప్రాంతాలలో అనారోగ్యానికి గురైన వారిని దవాఖానాలో చేర్చడానికి 108, 104 వాహనాలను తగిన సౌకర్యాలతో మరిన్ని అందుబాటులో పెట్టాలి. డయాలసిస్ కేంద్రాలను ప్రతి మండల కేంద్రంలోని పిహెచ్‌సిలలో పెట్టాలి. మొబైల్ వైద్య వాహనాలను అవసరమైన సిబ్బందితో ప్రతి మండలంలో ఏర్పాటు చేయాలి.

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్ల నిర్మాణం చేపడతామని బడ్జెట్‌లో రూ.7740 కోట్లు కేటాయింపు చూపారు. స్థలం ఉన్న వారికి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు సబ్సిడీకి హామీనిచ్చారు. అలాగే ఉద్యమకారులకు 250చ.గ.స్థలాన్ని ఇస్తామని ప్రకటించారు. ఇప్పటికే ప్రజా పాలనలో ఈ అంశంపై అనేక దరఖాస్తులు వచ్చాయి. ఇండ్లు లేని వారిని గుర్తించడానికి గ్రామాలు, మురికి వాడలలో సర్వే నిర్వహించాలి. అర్హులను గుర్తించి ఏడాదిలో ఇండ్లు నిర్మాణం జరిగే విధంగా నిధులు విడుదల చేయాలి. గత ఇందిరమ్మ ఇండ్లు, బీఆర్ఎస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్‌రూం ఇండ్లలో జరిగిన అవకతవకలపై విచారణ జరిపించాలి. నిర్మాణాలు పూర్తైన డబుల్ బెడ్‌రూం ఇండ్లను అర్హులకు పంపిణీ చేయాలి.

2024లో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం "రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు" ఇస్తామని ప్రకటించింది. ఈ కార్డు ద్వారా రానున్న ఐదేండ్లలో విద్యార్థులు ఆ డబ్బును తమ విద్యా అవసరాలకు వినియోగించుకోవచ్చు. అర్హులకు వెంటనే విద్యా కార్డులివ్వాలి. భవనాలు లేని పాఠశాలలకు నిధులు మంజూరు చేసి భవన నిర్మాణాలు, మౌలిక వసతులు చేపట్టాలి. గత ఫీజు రీ-యింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలి. రాష్ట్రంలో 30 లక్షల ఉద్యోగాలు ఖాళీలున్నట్లు నిరంతరం ప్రచారం జరుగుతున్నది. ఉద్యోగ పరీక్షలలో పేపర్ లీకేజీల వల్ల ఆశించిన వారికి ఉద్యోగాలు రాలేదు. టిఎస్‌పిఎస్సీని పునరుద్ధరించడం జరిగింది. రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని, ఏడాదిలో నియామకాలు పూర్తి చేస్తామని ప్రకటించిన హామీని నిర్ణీత కాలంలో అమలు చేయాలి. గ్రూపు-1,2,3 ల ఉద్యోగాలను భర్తీ చేయడానికి తగు ఏర్పాటు చేయాలి. రాష్ట్రంలోని నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత యివ్వాలి. జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించి నిర్దిష్ట కాలపరిమితిలో అమలు చేయాలి. ప్రతి జిల్లాకు స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీలు ఏర్పాటు చేస్తామన్న హామీని వెంటనే అమలు చేయాలి.



> ప్రస్తుతం ఆరోగ్యశ్రీ లేదని, కొన్ని జబ్బులకు ఆరోగ్యశ్రీ వర్తించదని చెప్పి పేదలకు వైద్య సేవలందించకుండా చేస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతాలలోనే కాక, దళిత, గిరిజన వెనుకబడిన తరగతులకు చెందిన వారికి ఆరోగ్యశ్రీ అందు బాటులో లేదు. రేషన్ కార్డు, ఆధార్ కార్డు, ఓటర్‌కార్డు లేవనే సాకుతో వారికి ఆరోగ్యశ్రీని దూరం చేస్తున్నారు. అర్హులైన వారికి రేషన్ కార్డులు లేవు. గ్రామీణ ప్రాంతాలలో అనారోగ్యానికి గురైనవారిని దవాఖానాలో చేర్చడానికి 108, 104 వాహనాలను తగిన సౌకర్యాలతో మరిన్ని అందుబాటులో పెట్టాలి. డయాలసిస్ కేంద్రాలను ప్రతి మండల కేంద్రంలోని పిహెచ్‌సిలలో పెట్టాలి. మొబైల్ వైద్య వాహనాలను అవసరమైన సిబ్బందితో ప్రతి మండలంలో ఏర్పాటు చేయాలి.

నిరుపేద కుటుంబాలకు ఏటా రూ.12వేలు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన సబ్సిడీని వెంటనే అందించాలి. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం 50 రోజుల పనిదినాలను పెంచటంతోపాటు రోజుకు వంద రూపాయల కూలీ అనగా 350 రూపాయలు పెంచుతామని ప్రకటించింది. వాస్తవానికి 200 రోజుల పనిదినాలకు రోజుకు 600 రూపాయలు ఇవ్వాలని చాలా కాలంగా వ్యవసాయ కార్మికులు ఆందోళన చేస్తున్నారు. ఈ పథకాన్ని పట్టణాలకు కూడా వర్తింపజేయాలి. ఇంతకు ముందున్న జాబ్ కార్డులకు తోడుగా కొత్తగా పనిచేసే వారికి జాబ్ కార్డులు ఇవ్వాలి. పనిజరిగే స్థలాలలో టెంట్లు, తాగునీరు, పసిపిల్లలకు రక్షణ ఏర్పాట్లు, పనివద్దకు ప్రయాణ సౌకర్యాలు కల్పించాలి. పై సమస్యల పరిష్కారానికి సత్వరమే యంత్రాంగాన్ని ఏర్పాటు చేసి అమలు చేయాలి. గతంలో జరిగిన అవినీతి, కుంభకోణాలు, అక్రమాల పై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు చేపట్టాలి. ◆

విద్యార్థులు సేవా దృక్పథం కలిగి ఉండాలి

నవతెలంగాణ-ముదిగొండ

విద్యార్థిని, విద్యార్థులు సేవా దృక్పథం కలిగి ఉండాలని ముదిగొండ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు కె.శాంతి అన్నారు. ముదిగొండ హైస్కూల్ విద్యార్థులకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ 300 మంది విద్యార్థులకు వితరణగా అందించిన రాగిజావ పాత్రలను ట్రస్ట్ చైర్మన్ పరిశ పుల్లయ్యతో కలిసి ఆమె సోమవారం విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, నిరంతర పఠనంతో ఉన్నత స్థానానికి ఎదుగుతారన్నారు. ఏకగ్రత, శ్రద్ధతో విద్యార్థులు బాగా చదివి మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చాలన్నారు. చదువుతోనే మంచి జీవితమని, విద్యలో రాణిస్తూ ఉత్తీర్ణత సాధించి గ్రామస్తులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పరిశ పుల్లయ్య విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పి.సురేష్, పిఆర్టియు మండల అధ్యక్షులు బంక గురవయ్య, హైస్కూల్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు శ్రీలక్ష్మి, శ్యామసుందరి, సునిత, శచ్చేంద్రబాబు, పద్మ, వెంకన్న, బాలకృష్ణ, విజయ అమృతకుమార్, అరుణశ్రీ, రామారావు, మాధవి, సుభాషిని, స్వరూప, బ్రహ్మాజీ, జయలక్ష్మి, సంధ్యశ్రీ, పద్మావతి, రెబ్బాని విద్యార్థులు పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ - బోనకల్

మండల పరిధిలోని ఆళ్ళపాడు-నారాయణపురం రోడ్డుకు నిధులు మంజూరు చేసినందుకు డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చిత్రపటానికి ఆళ్ళపాడు కాంగ్రెస్ నాయకులు సోమవారం పాలాభిషేకం చేశారు. ఆళ్లపాడు-నారాయణపురం రోడ్డు ఐదు కిలోమీటర్లకుగాను రూ.5.39 కోట్లు నిధులు మంజూరు చేశారు. అదే విధంగా గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణానికి కూడా నిధులు మంజూరు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు కందుల పాపారావు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుంగ రాములు తోటకూర వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బీఆర్ఎస్ 100 ఏళ్ల పరిపాలన కాలంలో ఈ రోడ్డు గురించి అనేకసార్లు జిల్లా ప్రజాప్రతినిధులకు నిధులు మంజూరు చేయాలని మొరపెట్టుకున్న ఏనాడూ స్పందించలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే ఈ రోడ్డు సమస్యను మల్లు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లామని, ఆయన వెంటనే స్పందించి బిటి రోడ్డుకు నిధులు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ఆళ్ళపాడు కాంగ్రెస్ కమిటీ తరపున మల్లు భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గీత కార్మిక సంఘం గ్రామ అధ్యక్షుడు కందుల సత్యం, మాజీ సర్పంచ్ వేల్పుల ఆనందరావు, మరీదు వెంకటరావు, మంద రామారావు, మరీదు ధనమూర్తి, మరీదు నాగభూషణం, మరీదు తిరుపతి, కందుల శ్రీను, మల్లాది వెంకన్న, చిత్తారి అంకురాజు, మర్రి నాగరాజు, షేక్ నాగుల్ మీరా, షేక్ మదార్, మర్రి గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.



గుత్తాను పరామర్శించిన మంత్రి తుమ్మల

నవతెలంగాణ-వేంసూరు

సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ గుత్తా వెంకటేశ్వరరావును సోమవారం లచ్చన్నగూడెంలో ఆయన నివాసంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరామర్శించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సత్యనారాయణపురంలో సీనియర్ నాయకులు దుగ్గి అప్పిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్, నాయకులు వెల్ది జగన్ మోహన్‌రావు, ఎండి ఫైజుద్దీన్, రాచూరి గంగరాజు, కాసర చంద్రశేఖర్‌రెడ్డి, బొంతు భాస్కరరావు, గడిపర్తి రాంబాబు, నాగళ్ళ లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.



ఖమ్మంలో ఆటోమోటివ్ కార్ ఆక్సిసరీస్ ప్రారంభం

నవతెలంగాణ ఖమ్మం

ఖమ్మంలో ఆటోమోటివ్ కార్ ఆక్సిసరీస్ నూతన షోరూమ్‌ను రాష్ట్ర రెవెన్యూ శాఖ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కార్ స్పేర్ పార్ట్స్ అండ్ ఆక్స సిరీస్ రంగంలో మెట్రోపాలిటన్ నగరాలకు ఏమాత్రం తీసిపోకుండా ఖమ్మం నగరం వర్తక, వాణిజ్య వ్యాపార రంగాలలో మరింత విస్తరించిందని పేర్కొన్నారు. ఖమ్మం యువకులు ఈ రంగంలో తమ ప్రావిణ్యతను, అనుభవాన్ని జతకలిపి వినియోగదారులకు నాణ్యమైన సేవలను మన్నికైన వస్తువులను అందించి వినియోగదారుల మన్ననలు పొందినప్పుడే తమ వ్యాపారాలు లాభసాటిగా ఆప్యాయతతో కొనసాగుతాయని మంత్రి అన్నారు. సంస్థ యజమానులు జావీద్, ఇమ్రాన్ ఇద్దరు కలిసి సంస్థను ఏర్పాటు చేసుకుని ఆటోమోటివ్ కార్ ఆక్సిసిరీస్ నూతన షోరూమ్ సేవలను మరిన్ని బ్రాంచ్‌లను విస్తరించే విధంగా కృషి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి జావీద్, ఇమ్రాన్‌లు శాలువాతో ఘనంగా సత్కరించారు.

ఖమ్మం జిల్లాకు భారీగా ఎంపీ నిధులు

బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఎంపీ నామ నాగేశ్వరరావు

నవతెలంగాణ-ఖమ్మంకార్పొరేషన్



ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లోని స్థానిక పార్టీ ప్రజా ప్రతినిధులు, రైతులు, బడుగు బలహీన వర్గాలు, ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు తాజాగా ఆయా ప్రాంతాల అభివృద్ధికి పెద్ద ఎత్తున ఎంపీ నిధులు మంజూరు చేశామని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సీసీ రోడ్లు, కల్వర్టులు, స్కూళ్లు, అంగన్వాడీ, హెల్త్ సబ్ సెంటర్ల కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ఎంపీ నిధులు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు.

ఖమ్మం, మధిర, పాలేరు నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, కల్వర్టుల నిర్మాణం కోసం తాజాగా రూ 2 కోట్ల10 లక్షల 60 వేల ఎంపీ నిధులు విడుదల చేశామని నామ నాగేశ్వరరావు వెల్లడించారు.

రఘునాథపాలెం మండలం మల్లేపల్లి, బాద్యా తండా, హర్యాతండా, మధిర మండలం కృష్ణాపురం, నాగవరప్పాడు, ఇల్లూరు, ముదిగొండ మండలం పెద్దమండవ, ఖానాపురం, వల్లభి, గోళినే పల్లి, ఎర్రుపాలెం మండలం బుచ్చిరెడ్డిపాలెం, అయ్యవారి గూడెం, ఇనగాలి, జమలాపురం, కొత్తపాలెం, నర్సింహాపురం, భీమవరం, బోనకల్లు మండలం గోవిందాపురం, రావినూతల, నారాయణ పురం, పెద్దబీరవల్లి, చింతకాని, మండలం ఆనంతసాగర్, పాతర్లపాడు, బొప్పారం, నాగులవంచ, నాగిలిగొండ, నేలకొండపల్లి మండలం సదాశివపురం, తిరుమలాయపాలెం మండలం జల్లేపల్లి, ఎర్రగడ్డ, భద్రాద్రి కొత్తగూడెం బాబు క్యాంప్, జూలూరుపాడు మండలం పాపకొల్లు (కొత్తూరు) గ్రామాల్లో మంజూరైన ఎంపీ నిధులతో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చెప్పారు. ఈ పనులకు త్వరలో శంకుస్థాపన చేసి, పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

వీవీ విద్యాలయం విద్యార్థులకు రాష్ట్రస్థాయి ర్యాంకులు

నవతెలంగాణ-సత్తుపల్లి



శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ (ఎస్ఆర్ఎఫ్) హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో గత నవంబరు నెలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఒలంపియాడ్‌లో సత్తుపల్లికి చెందిన వీవీ విద్యాలయం విద్యార్థులు అత్యంత ప్రతిభను కనబర్చి రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారు. ఎస్ఆర్ఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న లోక్‌సత్తా వ్యవస్థాపకుడు, మాజీ ఐఏఎస్ ఆఫీసర్ జయప్రకాశ్ నారాయణ్ చేతుల మీదుగా వీవీ విద్యాలయం ర్యాంకర్లకు బహుమతులు, జ్ఞాపికలకు ప్రదానం చేయించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థుల్లో ఒకరికి రాష్ట్రస్థాయి ర్యాంకు రాగా మరో నలుగురు జిల్లాస్థాయి ర్యాంకులు సాధించారు. ర్యాంకులు సాధించిన వారిలో వీవీ విద్యాలయం చెందిన 4వ తరగతి విద్యార్థి పుశాల్ రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించగా జిల్లాస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థుల్లో ఉమావర్షిణి (6వ తరగతి), 7వ తరగతి విద్యార్థులు జస్విత్, యువన్, వివేక్ ఉన్నారు. రాష్ట్ర, జిల్లాస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులను వీవీ విద్యాలయం కరస్పాండెంట్ ఒగ్గు భగవాన్‌రెడ్డి, హెచ్ఎం గోరంట్ల వంశీకృష్ణ, ఉపాధ్యాయులు అభినందించారు.

అక్కడ అంతా ఆయనే..!

ఎనిమిదేళ్లుగా సబ్ డివిజనల్ అధికారి కార్యాలయంలో తిష్ట

- అధికారుల పేర్లు చెప్పి అక్రమ వసూళ్లు
- క్రిమినల్ కేసుల్లో ముద్దాయిలకు సహాయ సహకారాలు
- తోటి సిబ్బందిపై ఉన్నతాధికారులకు చాడీలు
- అనధికారికంగా ప్రైవేట్ వ్యక్తుల కాల్ డేటాలు.. టవర్ లొకేషన్లు సేకరణ.?
- ఓ సబ్ డివిజనల్ కార్యాలయంలో క్యాంప్ క్లర్క్ ఘనకార్యాలు

నవతెలంగాణ- ఖమ్మం

ఖమ్మం పోలీస్ కమిషనరేట్‌లో అది ఓ కీలక సబ్ డివిజనల్ కార్యాలయం. జిల్లా కేంద్రంలో ప్రధానమైనది కూడా. ఆ కార్యాలయంలో 8 ఏళ్లుగా తిష్ట వేసిన ఓ వ్యక్తి ఇప్పటి వరకు అధికారుల పేర్లు చెప్పి సాగిస్తున్న కార్యకలాపాలు తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. పలు క్రిమినల్ కేసుల్లో ముద్దాయిలుగా ఉన్న వ్యక్తులకు తన కార్యాలయ అధికారాన్ని అడ్డం పెట్టుకుని అందిస్తున్న సహాయ సహకారాలు తీవ్ర ఆక్షేపణీయంగా మారాయి. గత 8 ఏళ్లుగా ఒకే చోట తిష్ట వేసిన ఈ వ్యక్తి బదిలీల సమయంలో జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులను మచ్చిక చేసుకుని తనపై ఆరోపణలు వస్తున్నా.. ఇక్కడి నుంచి మాత్రం కదలడం లేదు. కార్యాలయ అధికారిని కలిసేందుకు వస్తున్న వివిధ వర్గాల ప్రజలను ఆకట్టుకోవడంలో వారితో తన సొంత పనులను చేయించుకోవడం, అధికారి పేరు చెప్పి కొందరు వ్యాపార వర్గాలు, పర్మిషన్ల కోసం వచ్చే వారి నుంచి వారికి తన సంగతేంటంటూ, తను చూసుకోవాలంటూ అక్రమ వసూళ్లకు పాల్పడి బాగానే వెనకేసుకున్నట్లు తెలుస్తోంది. ఆ సబ్ డివిజన్ పరిధిలో సాగే కార్యకలాపాల్లో అధికారులకు వాటాల పేర్లతో ముక్కు పిండి మరీ వసూళ్లకు పాల్పడుతుంటాడని తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. సబ్ డివిజనల్ పరిధిలోని ఎస్‌హెచ్ఓల దగ్గర నక్క వినయాలు నటిస్తూ సిబ్బందిని గన్మెన్లను మాత్రం వేధిస్తుంటాడని ఆరోపణలు వినిపిస్తున్నాయి.



క్రిమినల్ కేసుల్లో ముద్దాయిలకు సహాయ సహకారాలు

- సబ్ డివిజన్ పరిధిలో క్రిమినల్ కేసుల్లో అరెస్ట్ అయ్యి, బెయిల్‌పై విడుదలైన ముద్దాయిలతో సదరు సబ్ డివిజనల్ అధికారి క్యాంప్ క్లర్క్ చెట్టా పట్టాలు వేసుకుని తిరగడం..తన కార్యాలయ అధికారం అడ్డం పెట్టుకుని నిందితులకు సహాయ సహకారాలు అందించడంలో ఆయనకు ఆయనే సాటిగా ప్రచారం ఉంది.
- కొంతమంది ప్రైవేట్ వ్యక్తుల కాల్ రికార్డులను, టవర్ లోకేషన్లను అనధికారికంగా సేకరించడం, ఆ సమాచారాన్ని తమకు కావలసిన వారికి అందిస్తుంటారనే ఆరోపణలు ఉన్నాయి.
- ఇక తన తోటి సిబ్బందిపై అసత్య ఆరోపణలు చేయడం, ఉన్నతాధికారులకు వారిపై చాడీలు చెప్పడంతో ఇతని తీరుతో విసిగిపోయిన సిబ్బంది కూడా అసహనం వెలిబిచ్చుతున్నారు. ఇటీవలే ఈ కార్యాలయానికి నూతనంగా సబ్ డివిజన్‌పై పూర్తి పట్టు కలిగిన, సమర్థవంతమైన అధికారిగా పేరు తెచ్చుకున్న ఓ అధికారి బాధ్యతలు స్వీకరించారు. దీంతో ఇతడి పప్పులు ఉడకవని, విచారణ జరిపిస్తే అనేక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని ఆ శాఖ సిబ్బంది అంటున్నారు.

ప్రజా పోరాటాలను ఉధృతం చేయాలి

నవతెలంగాణ-వైరాటౌన్



వైరా మండలం గన్నవరం గ్రామంలో అమరజీవి కామ్రేడ్ వేదగిరి శ్రీనివాసరావు నాలుగో వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు. ఈ సభలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు మాట్లాడుతూ వైరా మండలంలో యాదగిరి శ్రీనివాసరావు వ్యవసాయ కార్మికుల కోసం నిరంతర పోరాటం చేశారని అన్నారు. ఈ ప్రాంతం నుండి ఎంపీటీసీగా, మండల పరిషత్ అధ్యక్షులుగా, పార్టీ మండల కార్యదర్శిగా, జిల్లా కమిటీ సభ్యుడిగా, వ్యవసాయ కార్మిక సంఘంలో ఖమ్మం జిల్లా కార్యదర్శిగా రాష్ట్ర కమిటీ సభ్యులుగా అనేక బాధ్యత నిర్వహించారని అన్నారు. ముందుగా వారి చిత్రపటానికి సిపిఐ(ఎం) శాఖ కార్యదర్శి శీలం వెంకటరెడ్డి పూలు వేసి జోహార్లు అర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నాగరాజు, మల్లయ్య, దావీదు, సుధాకర్, శాంతయ్య, విశాఖ కృష్ణ, పౌలు, స్టాలిన్ ఏసోబు తదితరులు పాల్గొని చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు.

తుది ఓటరు జాబితా విడుదల

నవతెలంగాణ-ఖమ్మం



భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఓటరు జాబితా సవరణ కార్యక్రమం-2024లో భాగంగా తుది ఓటరు జాబితా రూపొందించి విడుదల చేయడం జరిగిందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్ కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్.డి.ఓ.లు, తహశిల్దార్లతో ఓటరు జాబితా, పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ, స్వీప్ ఓటింగ్ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణ కార్యక్రమం-2024లో భాగంగా ఫారం 6, 7, 8ల ద్వారా అందిన దరఖాస్తులను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి పరిశీలించి, సమగ్ర విచారణ జరిపి, పరిష్కరించి ఆన్లైన్లో వివరాలు నమోదు చేసి తుది ఓటర్ల జాబితాను ప్రకటించడం జరిగిందని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రతి వారం సమావేశాలు నిర్వహించి వారి సలహాలు, సూచనలను పరిగణలోకి తీసుకొని, మృతి చెందిన వారి వివరాలు జాబితాను తొలగించేందుకు నోటీసులు జారీ చేసి విచారణ అనంతరం తొలగించడం జరిగిందని, 18 సంవత్సరముల వయస్సు కలిగిన నూతన ఓటరు నమోదుకు దరఖాస్తులు స్వీకరించి పూర్తిగా పరిశీలించి జాబితాలో నమోదుకు చర్యలు తీసుకోవడం జరిగిందని, సర్వీస్ ఓటర్లపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో ఓటరు టర్న్ అవుట్ పెరిగే విధంగా విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని, ఓటరు నమోదుకు జనవరి 1, 2024 ప్రామాణికంగా తీసుకొని 18 సంవత్సరాల వయస్సు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరు జాబితాలో చోటు కల్పిస్తూ జాబితా రూపొందించడం జరిగిందని, శాసనసభ సెగ్మెంట్ల వారిగా నూతనంగా నమోదు అయిన ఓటర్ల జాబితా వివరాలను మరోసారి ధృవీకరించుకోవాలని తెలిపారు. ఎన్నికల సంబంధిత అంశాలపై స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం అందించాలని, రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో అర్హత గల ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.

కలెక్టర్ వి.పి.గౌతమ్ మాట్లాడుతూ ఎస్.ఎస్.ఆర్-2024లో భాగంగా నూతన ఓటరు నమోదు, పేరు, చిరునామా మార్పులు, మరణించిన వారి వివరాలు తొలగింపుపై భారత ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి చర్యలు తీసుకొని సమగ్రమైన జాబితా రూపొందించడం జరిగిందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు బి.సత్యప్రసాద్, డి.మధుసూదన్‌నాయక్, ఖమ్మం, కల్లూరు ఆర్డిఓలు జి.గణేష్, అశోకచక్రవర్తి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరీ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మల, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస్, మాస్టర్ ట్రైనర్లు కె.శ్రీరామ్, మదన్‌గోపాల్, కలెక్టరేట్ ఏ.ఓ అరుణ, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాంబాబు, ఖమ్మం అర్బన్ తహశిల్దార్లు స్వామి, తదితరులు పాల్గొన్నారు.

రాముని ఆలయం కట్టించడం పూర్వజన్మ సుకృతం

- రుద్రాక్షపల్లి వాసి జైపాల్‌రెడ్డి, శ్రీలక్ష్మీరెడ్డి దంపతులు
- ఈనెల 22 నుంచి 24 వరకు రుద్రాక్షపల్లిలో శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవాలు

నవతెలంగాణ-సత్తుపల్లి



జన్మించిన గ్రామంలో జగదభి రామునికి ఆలయం కట్టించడం పూర్వజన్మ సుకృతమని హైకోర్టు సీనియర్ న్యాయవాది, సత్తుపల్లి మండలం రుద్రాక్షపల్లి వాసి దాసరి జైపాల్‌రెడ్డి, శ్రీలక్ష్మీరెడ్డి దంపతులు అన్నారు. సోమవారం రుద్రాక్షపల్లిలోని వారి గృహంలో జైపాల్‌రెడ్డి, శ్రీలక్ష్మీరెడ్డి దంపతులు విలేకర్లతో మాట్లాడారు. గ్రామంలోని 65 యేండ్లనాటి రాముని ఆలయం శిథిలావస్థకు చేరి స్లాబు పడిపోతున్న నేపథ్యంలో గ్రామస్తులు కొందరి కోరిక మేరకు సొంతంగా సుమారు 20లక్షలు వెచ్చించి ఆలయ పునరుద్దరణకు పూనుకున్నామన్నారు. గ్రామంలో ఏ ఒక్కరూ సహకరించకపోగా ఆలయ నిర్మాణాన్ని వ్యతిరేకించారన్నారు. ఎవరు ఎన్ని ఇబ్బందులు పెట్టినా మొక్కవోని దీక్షతో ఆలయ నిర్మాణాన్ని చేపట్టడమే గాక మరో నాలుగైదు రోజుల్లో ప్రతిష్టించేందుకు ఆలయ నిర్మాణ కర్తలు పూర్తి కావచ్చాయన్నారు. నిర్మాణానికి అయ్యే ఖర్చు కాకుండా ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలకు మరో రూ. 20లక్షలు ఖర్చు పెట్టనున్నట్లు వారు తెలిపారు. దాతలెవరైనా ముందుకొచ్చి ఆలయ అభివృద్ధికి సహకారం అందించాలని వారు కోరారు. ఇదిలా ఉంటే 20యేండ్ల క్రితం మా ఇంటిపక్కన శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేయించి కొంత డబ్బు ఏర్పాటు చేసినప్పటికి నిర్మాణాన్ని ఎవరూ పట్టించుకోలేదన్నారు. సుమారు రూ.50లక్షల విలువ చేసే స్థలాన్ని శ్రీవేంకటేశ్వరుని గుడి నిర్మాణం కోసం భూరి విరాళం ఇవ్వడమేగాక మరో రూ. 50లక్షలు గుడి నిర్మాణానికి వెచ్చించామన్నారు. ఒకే ఊరిలో కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంతో పాటు ప్రపంచానికి ఆదర్శమూర్తి అయిన రాముడ్ని భద్రాచల రాముని విగ్రహాల మాదిరిగా సొంతూరు అయిన రుద్రాక్షపల్లిలో ప్రతిష్టించుకొనే అదృష్టం చేసుకోవడం గతజన్మ పుణ్యఫలమని జైపాల్‌రెడ్డి, శ్రీలక్ష్మీరెడ్డి దంపతులు అన్నారు.

ఈనెల 24న శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయ ప్రతిష్ట

ఈనెల 22 నుంచి 24 వరకు శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయ ప్రతిష్ట మహోత్స కార్యక్రమాలు శ్రీశ్రీశ్రీ తిరుమల తిరుపతి దేవస్థానముల ప్రధానాచార్యులు శ్రీ దివి బాలాజీ రంగాచార్యస్వామి వారి రుత్వికుల బృందం వారిచే ప్రతిష్ట కార్యక్రమం జరుగుతుందని ఆలయ నిర్మాణ కర్తలు దాసరి జైపాల్‌రెడ్డి, శ్రీలక్ష్మీరెడ్డి దంపతులు తెలిపారు. 22వ తేదీ (గురువారం) ఉదయం 9గంటల ఆచార్య స్తుతి, గోపూజ, తులసి పూజతో పూజా కార్యక్రమాలు ప్రారంభమై 24వ తేదీ (శనివారం) ఉదయం 11:46నిIIలకు ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం జరుగుతుందని వారు పేర్కొన్నారు. మూడు రోజుల పాటు పలు పూజా కార్యక్రమాల నడుమ అత్యంత భక్తిప్రపత్తులతో జరిగే శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాల్లో రుద్రాక్షపల్లి గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తజనులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీసీతారామచంద్రుల కృపకు పాత్రులు కాగలరని జైపాల్‌రెడ్డి, శ్రీలక్ష్మీరెడ్డి దంపతులు కోరారు. ప్రతిష్ట మహోత్సవాలకు సంబంధించి కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రతిష్ట కార్యక్రమ వలంటీర్లు సక్రూ, దేశ్‌బాబు, హలావత్ అర్జున్, అంగోతు మధు, అంగోతు భాగ్యరాజు, ఏడుకొండలు, నవీన్, ఆనంద్, భాస్కరరావు, సుధీర్, సూర్యనారాయణ పాల్గొన్నారు.



బాల్యమిత్రుని వైద్యానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-కారేపల్లి

కలిసి మెలిసి, ఆడుతూపాడుతూ చదువు నభ్యసించిన బాల్యమిత్రునికి ఆపదలో అపన్నహస్తం అందించి నీకు మేమున్నామంటూ వెన్నుతట్టి భరోసా ఇచ్చారూ తోటి మిత్రులు. 1993 లో కారేపల్లి హైస్కూల్ 10తరగతి నభ్యసించిన పేరుపల్లికి చెందిన శివ అగర్వాల్ బతుకుదెరువుకు హైదరాబాద్ వెళ్ళి తాత్కాలిక ఉపాధితో భార్యబిడ్డలను పోషించుకుంటున్నాడు. నాలుగు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలు పాలై చికిత్స తీసుకుంటున్నాడు. ప్రమాదంతో తాత్కాలిక ఉద్యోగం పోగా వైద్య చికిత్స చేయించుకోలేని స్థితిలో పడిపోయాడు. శివ అగర్వాల్ పరిస్థితిని తెలుసుకున్న 1993 పదోతరగతి మిత్రబృందం రూ.26 వేలను మిత్రుల ద్వారా సేకరించి వాటిని హైదరాబాద్ వెళ్ళి ఆదివారం కుటుంబ సభ్యులకు అందజేశారు. దీంతో మిత్రుని కంటిలో ఆనందబాష్పాలతో సాయం చేసిన మిత్రులకు కృతజ్ఞతలు తెలిపాడు. ఈకార్యక్రమంలో బాల్యమిత్రులు కందుల ప్రసాద్, నక్క వినయ్‌సాగర్, నిర్మల, తులసిరాం, ఆదెర్ల నాగేశ్వరరావు లు ఉన్నారు.

మేడారం మహాజాతరకు సెలవులు ప్రకటించాలి

నవతెలంగాణ-కారేపల్లి

మేడారం సమ్మక్క, సారలమ్మ మహాజాతరకు రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినాలను ప్రకటించాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ కారేపల్లి మండల అధ్యక్షులు యదలపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కారేపల్లిలో జరిగిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆసియా ఖండంలోనే అత్యంత ఆదరణ కలిగిన ఆదివాసి కుంభమేళాకు ప్రజల దర్శనార్థం సెలవులు ఇవ్వాలన్నారు. జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా సౌకర్యాలు కల్పించాలని, జాతరతో నష్టపోతున్న చుట్టుపక్కల ఆదివాసీలకు పరిహారం అందజేసి న్యాయం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఏఎస్పీ నాయకులు అలెం లింగరాజు, వట్టం నాగేశ్వరరావు, పూనెం శివరాం, ప్రసాద్, మునిందర్, సోది కోటేశ్వరరావు, జిగట ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

కారేపల్లి ఎస్సైగా రాజారాం

నవతెలంగాణ-కారేపల్లి



కారేపల్లి ఎస్సైగా ఎన్.రాజారాం సోమవారం బాధ్యతలు చేపట్టారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏడూళ్లబయ్యారం కరకగూడెంలో ఎస్సైగా పని చేసిన రాజారాం బదిలీపై కారేపల్లికి వచ్చారు. కారేపల్లిలో ఎస్సైగా పని చేసిన పుష్పాల రామారావును ఖమ్మం సీసీఎస్‌కు బదిలీ చేశారు. ఈసందర్భంగా నూతన ఎస్సై రాజారాం మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో మండల ప్రజలు సహకరించాలని కోరారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచనున్నట్లు తెలిపారు. బాధితులు తమ సమస్యలను నేరుగా పోలీసు స్టేషన్‌కు వచ్చి చెప్పుకోవచ్చన్నారు.



సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ-మధిర

మధిర మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో మధిర శాసనసభ్యులు, ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క సహకారంతో ఎన్ఆర్ఈజీఎస్ స్కీమ్ నుండి 8 లక్షలు మంజూరు అయ్యాయి. ఈ నిధులతో కష్ణాపురం ఎస్సీ కాలనీ నందు సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, కృష్ణాపురం మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు, గ్రామ శాఖ అధ్యక్షులు పోచేపల్లి శంకర్, వేల్పుల చెంచయ్యా, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు .

మండలాధికారులకు శుభాకాంక్షలు తెల్పిన నాయకులు

నవతెలంగాణ-కారేపల్లి

కారేపల్లి మండలంలో నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన అధికారులను సోమవారం వివిధ పార్టీల నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ సర్పంచ్ దారావత్ భద్రునాయక్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షులు గుగులోత్ హర్షానాయక్, నునావత్ సాయికిరణ్ ఆధ్వర్యంలో యువకులు ఎంపీడీవో జీ.సురేందర్, తహసీల్దార్ సంపత్‌కుమార్‌లను కలిసి వారిని శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం పథకాలను అర్హులైన పేదలకు అందేలా కృషి చేయాలని కోరారు.

కేఎల్ఆర్ ఫిజియోథెరపీ కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

నవతెలంగాణ-పాల్వంచ



స్థానిక కేఎల్ఆర్ కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ కళాశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే ను సోమవారం నిర్వహించారు. 2018 సంవత్సరం చెందిన 34 మంది విద్యార్థిని విద్యార్థులకు డిగ్రీ పట్టా అందజేసిన కేల విద్యాసంస్థల చైర్పర్సన్ కె నాగమణి ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోర్స్ కంప్లీట్ అయిన ప్రతి విద్యార్థి ఉన్నత భవిష్యత్తు కలిగి మెడికల్ రంగంలో మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ విద్యతో స్వయం ఉపాధి పొంది అందరికీ మార్గదర్శకంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ఎల్ లక్ష్మణరావు, కేఎల్ఆర్ విద్యా సంస్థ డైరెక్టర్లు మురళి ప్రసాద్, కాశీ విశ్వనాథం, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డేవిడ్ సునీల్‌రావు, అధ్యాపకులు విద్యార్థిని తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఆటోలో మరిచిపోయిన మెడికో విద్యార్థిని సెల్ ఫోన్ అందజేత

నవతెలంగాణ-ఖమ్మం



ఆటోలో మరిచిపోయిన మెడికో విద్యార్థిని సెల్ ఫోన్‌ను వెతికిపెట్టి, బాధితులకు కమాండ్ కంట్రోల్ సిఐ అంజలి అప్పగించారు. సోమవారం మమత కాలేజ్‌కు ఆటోలో వెళ్తున్న విద్యార్థిని సాయి ప్రియ మమత హాస్పిటల్ వద్ద ఆటో దిగి వెళ్లిపోయారు. కొద్దిసేపటి తర్వాత ఫోన్ ఆటో మరచిపోయినట్లు గుర్తించి ఖమ్మం ఖానాపురం హవేలి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితులు చేసిన ఖానాపురం హవేలి పోలీసుల సూచనలతో కమాండ్ కంట్రోల్ నుండి సీసీ కెమెరాలలో వారు ప్రయాణించిన ఆటోను గుర్తించి ఆటో డ్రైవర్ గోపి నాయక్ సంప్రదించారు. అతడు ఆటోను తనిఖీ చేయగా, సీటుపై సైలెంట్ మోడ్‌లో ఉన్న ఫోన్ కనిపించడంతో కమాండ్ కంట్రోల్ సిఐ అంజలి కి అందజేశాడు. బాధితులని పిలిచి ఆటో డ్రైవర్ చేతుల మీదుగా మొబైల్ ఫోన్ బాధితులకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో సీసీ టివి టెక్నిషన్ ప్రకాష్ గాంధీ పాల్గొన్నారు.

హరికిరణ్‌కు నివాళులు

నవతెలంగాణ-మధిర



మధిర మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ ఉపసర్పంచ్ హరికిరణ్ అనారోగ్యంతో ఆదివారం సాయంత్రం మృతి చెందారు. సోమవారం ఆయన మృతదేహానికి జిల్లా ప్రజా పరిషత్ చైర్మెన్ లింగాల కమల్ రాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో ఏఎంసీ మాజీ చైర్మెన్ చిత్తూరు నాగేశ్వరరావు, బిఆర్ఎస్ నాయకులు కరివేద సుధాకర్, చావా వేణు, బొగ్గుల భాస్కర్‌రెడ్డి, ధరావత్ వేణు తదితరులు ఉన్నారు.

మధ్యాహ్న భోజన ముగింపు సమావేశం

నవతెలంగాణ-కల్లూరు

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1977-79 విద్యా సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు నెలరోజుల పాటు ప్రస్తుతం ఇంటర్ చదువుతున్న విద్యార్థులకు పరీక్ష సమయంలో మధ్యాహ్న భోజనాన్ని అందించారు. దిగ్విజయంగా నెల రోజులు పాటు మధ్యాహ్న భోజనం అందించి సోమవారంతో 30 రోజులు కావడంతో ముగింపు సమావేశం నిర్వహించారు. సమావేశానికి ప్రిన్సిపాల్ కుతుంబాక శ్రీనివాస్, అధ్యక్షత వహించారు. డిసిఓ సభ్యులు అత్తునూరి రంగారెడ్డి, లక్కినేని కృష్ణ, పసుమర్తి చంద్రరావు, పూర్వ విద్యార్థులు దోసపాటి భాస్కరరావు, పసుపులేటి వెంకటేశ్వరరావు, వేల్పుల కృష్ణయ్య, ఎస్‌కే.ఇస్మాయిల్ తదితరులు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని కళాశాలకు మంచి పేరు తేవాలని కోరారు. అంతరం పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు సహబంతి భోజనం చేశారు.

స్థలం చూపించకుంటే....పోరు తప్పదు..

- సేవ్ కొత్తగూడెం..సేవ్ మున్సిపాలిటీ

నవతెలంగాణ-కొత్తగూడెం


కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో పంపిణీ చేసిన పట్టాదారులకు తక్షణమే స్థలం చూపించాలని, లేని పక్షంలో పోరు తప్పదని హెచ్చరిస్తున్నారు. గత ఏడాది బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఇంటి స్థలాల పట్టాలు పంపిణీ చేసింది. కానీ అధికారులు ఇప్పటి వరకు స్థలాలు చూపించలేదు. పట్టాలు పొందిన లబ్దిదారులు వారి ఇంటి స్థలం ఎక్కడో తెలియక తలలు పట్టుకుంటున్నారు. సంబధిత అధికారుల కార్యాలయాల చుట్టు తిరినప్పటికీ ఫలితం కనిపించడంలేదు. ఇప్పటికే పంపిణీ చేసి నెలలు గడిచిపోతుందని, ఇంకా కాలయాపన చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని, పట్టాదారులకు స్థలం ఎప్పుడు ఇస్తారు, బహిరంగ ప్రకటన చేయాలని అధికారును డిమాండ్ చేస్తున్నారు. లేదా ఇలాగే కాలయాపన చేస్తే మున్సిపల్ కార్యాలయం ముందు ఒక్కరోజు నిరసన నిద్ర ద్వారా మున్సిపల్ పాలకవర్గాన్ని, అధికారులను మేల్కొల్పుతామని సేవ్ కొత్తగూడెం..సేవ్ మున్సిపాలిటీ నిర్వహకులు ఎండి.జలాల్ హెచ్చరిస్తున్నారు. ఈ కార్యక్రమానికి కలిసొచ్చే రాజకీయ శక్తులన్నిటిని కలుపుకొని ముందుకు పోతామంటున్నారు.

మొక్కలు ఎండిపోకుండా చూడాలి

-ఎండీఓ చంద్రశేఖర్

నవతెలంగాణ-కల్లూరు

ప్రకృతి వనంలో నాటిన ప్రతి మొక్క ఎండిపోకుండా చూడాలని, తగిన చర్యలు చేపట్టాలని ఎంపీడీవో చంద్రశేఖర్ మేజర్ పంచాయతీ ఈవో కృష్ణారావును ఆదేశించారు. సోమవారం పట్టణంలోని పెద్ద చెరువు సమీపంలో ఉన్న ప్రకృతి వనం పార్కును ఎండిఓ పరిశీలించారు. మొక్కలు పెంపకం పట్ల అశ్రద్ధ వహించవద్దని అన్నారు. వేసవికాలంలో విపరీతమైన ఎండలు వచ్చే అవకాశం ఉందని, మొక్కలను బతికించేందుకు నీరు పోయాలన్నారు. పట్టణంలోని రెండు పార్కులను, ఆయన పరిశీలించారు. మొక్కలు నాటమే కాదు వాటి పరిరక్షించుటలోనే మన పనితనం కనపడుతుందన్నారు. వీరితో పాటు గ్రామపంచాయతీ సిబ్బంది ఉన్నారు.



ఏసీపీగా తిరుపతిరెడ్డి బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-ఖమ్మం రూరల్

ఖమ్మం రూరల్ ఏసీపీగా బి.తిరుపతిరెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఏసీపీగా ఉన్న బస్వారెడ్డిని నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ ఏసీపీగా బదిలీ చేశారు. మంచిర్యాల ఏసీపీగా పనిచేస్తున్న బి.తిరుపతిరెడ్డిని ఖమ్మం రూరల్ ఏసీపీగా నియమిస్తు ఇటీవల డీజీపీ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు తిరుపతిరెడ్డి బాధ్యతలు చేపట్టారు. "అనంతరం సీపీ సునిల్ దత్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

బహిరంగ వేలం ప్రకటన

ఇ.పి.నెం.416/2019

డిక్రిదారులు (DHR)

1.లేటు సుంకర పద్మ @ పద్మమ్మ భర్త: పుల్లయ్య, ఇం.నెం.3-4-320,గాంధీ నగర్, ఖమ్మం పట్టణం

2.మార్తా నాగమణి భర్త:నర్సింహారావు, ఇం.నెం.3-4-347,గాంధీనగర్,ఖమ్మం పట్టణం.

3.ఆదబోయిన శారద భర్త: అశోక్,ఇం.నెం.3-4-344,గాంధీనగర్,ఖమ్మం పట్టణం.

మరియు

ఋణగ్రస్తుడు (JDR)

రాయవరపు శ్రీనివాసరావు తం॥ నారాయణ ,ఇం.నెం.3-4-98,గాంధీనగర్, ఖమ్మం పట్టణం.

గౌరవ 1వ అదనపు జిల్లా జడ్జి,ఖమ్మం వారి ఉత్తర్వులు తేది:29.01.2024 ప్రకారం డిక్రిదారులకు శ్రీరామవరపు శ్రీనివాసరావు గారు గాంధీనగర్ బాకీ యుండి అట్టి దాని వసూలుకు ఈ క్రింద తెల్పబడిన ఆస్తిని ది॥05.03.2024న బహిరంగ వేలం ద్వారా విక్రయించుటకు నిర్ణయించడమైనది. ఆసక్తి గల వ్యక్తులు వేలములో పాల్గొని ఈ క్రింద తెల్పబడిన కోర్టువారి షరతులకు లోబడి ఆస్తిని కొనుగోలు చేసుకొనవచ్చును.

క్ర.సం.01,సర్వే నెం.121,విస్తీర్ణం,ఇం.నెం: 3-4-98,3-4-99,With Vacant Site of 275.13 Sq.Yards,ఆస్తి యజమాని పేరు:రాయవరపు శ్రీనివాసరావు,హద్దులు: E-భూతరాజు లలితపరమేశ్వరి గారి ఖాళీ స్థలం,W-10 అడుగుల గల్లీ, N-సంజీవరావు గారి ఖాళీ స్థలం,S-60 అడుగుల రోడ్డు,వేలం నిర్వహించు స్థలం:గౌ॥ 1వ అదనపు జిల్లా జడ్జి కోర్టు ఖమ్మం.

షరతులు:

1.వేలం సివిల్ ప్రొసీజర్ కోడ్ ప్రకారం నిర్వహించబడును.

2. కోర్టు సూచనల మేరకు ధరవత్ సొమ్ము చెల్లించవలెను.

3.వేలము పాటలో అత్యధిక మొత్తము పాడిన పాటదారులు కోర్టు వారి షరతుల ప్రకారం మిలిగిన సొమ్ము చెల్లించి పై ఆస్తిని స్వాధీనం చేసుకోవలెను.

4. వేలములో సరియైన ధర వచ్చినప్పుడు మాత్రమే ఖరారు చేయబడును.

5.వేలములో సరియైన ధర రాకపోయిన మరియు ఏ కారణం చూపకుండా వేలము నిలిపివేయుటకు లేదా వాయిదా వేయుటకు కోర్టు వారికి అధికారం కలదు.

6.ఇండ్లు మరియు ఖాళీ స్థలము,వైశాల్యము ఇతర వివరములు పాటదారులు ముందుగా తెలుసుకొని పాటలో పాల్గొనవలెను. ఆ తర్వాత జరుగు తప్పులకు కోర్టు వారికి ఎటువంటి భాద్యత లేదని స్పష్టముగా తెలుసుకోవలెను.

ఇట్లు
కె.పి.సత్యనారాయణరావు
వి.రామచంద్రరావు
అడ్వకేట్స్,ఖమ్మం.

తేది:19.02.2024,
ఖమ్మం.

రాష్ట్ర వ్యాప్తంగా బంజారాలు కాంగ్రెస్ పక్షాన నిలబడ్డారు..

- ఇందిరమ్మ రాజ్యం మీద బంజారాలకు నమ్మకం, విశ్వాసం ఉంది..
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-కూసుమంచి



మొన్న జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బంజారాలో సోదరీ, సోదరులు మొత్తం కాంగ్రెస్ పక్షాన నిలబడి కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారానికి రాటానికి వారు ఎంతగానో శ్రమించారని, రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంపైన బంజరాలకు పూర్తి విశ్వాసం ఉందని, ఆ నమ్మకాన్ని ఎప్పటికీ ఒమ్ము కాకుండా వారి పక్షాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిలబడుతుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో జరిగిన మండల కేంద్రంలోని బంజార భవన్ స్థలంలో నిర్వహించిన సంత్ సేవాలాల్ మహరాజ్ 285వ జయంతి ఉత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా బంజారాలు కాంగ్రెస్ పక్షాన నిలబడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాటానికి ఎంతగానో శ్రమించారని వారికి ఎల్లవేళలా రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని, అలాగే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలను వంద రోజుల్లో పూర్తి చేస్తామని, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 70 రోజుల మాత్రమే అయ్యిందని, ఇప్పటికే రెండు గ్యారెంటీలు అమలవుతున్నాయన్నారు. మరో రెండు అమలు కాబోతున్నాయి. ప్రజలకు మంచి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రాష్ట్రంలో ప్రజా పాలన అందిస్తామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 15న సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాయల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ, స్వర్ణకుమారి, పాలేరు నియోజకవర్గ మండల ఎంపీపీలు, జడ్పిటిసిలు, సేవాలాల్ ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య తేజ రైస్ మిల్లును ప్రారంభించిన మంత్రి తుమ్మల

నవతెలంగాణ-పెనుబల్లి



సూర్య తేజ రైస్ మిల్లును వ్యవసాయ పరిశ్రమల వస్త్రాల శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం ప్రారంభించారు. లంక సాగర్ క్రాస్ రోడ్ మందాలపాడు గ్రామపంచాయతీలో మిట్టపల్లి జనార్ధన్, వనమా సత్య ప్రసాద్, దోసపాటి రామారావు ఏర్పాటు చేసిన ఈ రైస్ మిల్‌ను తుమ్మల ప్రారంభించారు. లంకసాగర్ ప్రధాన రహదారి వ్యవసాయ ఆధారిత పరిశ్రమలక నిలయంగా మారడంతో రైస్ మిల్లులు నిర్మించేందుకు బ్యాంకు సహకారంతో చిన్న చిన్న వ్యాపారులు సైతం భారీ రైస్ మిల్లు నిర్మించడం పట్ల తుమ్మల తుమ్మలహర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చెక్కిలాల మోహన్‌రావు, ఎక్కిలాల మోహన్‌రావు, వంకాయలపాటి వెంకటేశ్వరరావు, మోరంపూడి బాబురావు, చింతనిప్పు సత్యనారాయణ, చెక్కిలాల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన దరఖాస్తులను వెంటనే పరిష్కారించాలి

- కలెక్టర్ వీపీ.గౌతమ్

నవతెలంగాణ-ఖమ్మం



ప్రజాపాలన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వెనువెంటనే పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ విపి.గౌతమ్ తెలిపారు. సోమవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరలో శాఖల వారీగా అందిన దరఖాస్తులపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఏ శాఖలో ఎన్ని దరఖాస్తులు పెండింగ్ ఉన్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. హైద్రాబాద్ ప్రజాభవన్‌లో నిర్వహించే ప్రజాపాలన కార్యక్రమంలో జిల్లాకు చెందిన అర్జీదారులు సమర్పించిన దరఖాస్తులపై సత్వర చర్యలు చేపట్టి తీసుకున్న చర్యలు తెలియజేయాలన్నారు. దరఖాస్తుల పరిష్కారంలో ప్రతేక శ్రద్ధ కనబర్చాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి.సత్యప్రసాద్, డి.మధుసూదన్ నాయక్, ఖమ్మం ఆర్డిఓ గణేష్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఆర్.సన్యాసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నమ్మ బలికే స్కీమ్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- పోలీస్ కమిషనర్ సునీల్ దత్

నవతెలంగాణ-ఖమ్మం



పెట్టుబడులు పెడితే రెట్టింపు నగదు చెల్లస్తామని నమ్మ బలికే స్కీమ్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. సోమవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నిర్వహించిన గ్రివేన్స్ డే కార్యక్రమం నిర్వహించారు. బాధితుల ఫిర్యాదులలో ఇన్‌వెస్ట్‌మెంట్ స్కీం పేరుతో లక్షల రూపాయల పెట్టుబడులు పెట్టిన వికలాంగులను మోసం చేశారని, నగరానికి చెందిన పలువురు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ ఆదేశించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 25 మంది బాధితుల ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించిన పోలీస్ కమిషనర్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులో అధికంగా భూ వివాదాలు, కుటుంబ, వ్యక్తిగత సమస్యలతో పాటు ఆర్థిక లావాదేవీలు, భార్యభర్తల సమస్యలపై వచ్చిన బాధితుల ఫిర్యాదులను పరిశీలించారు. ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకొవాలని సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు.

దళిత బంధు స్కీంలో బ్రోకర్ మోసం చేశాడు

స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్‌కు దళిత మహిళ ఫిర్యాదు

నవతెలంగాణ-ఖమ్మం

దళిత మందు స్కీమ్ లో ప్రభుత్వం తనకు అంజూర చేసినా రుణాల్లో ఒక లక్ష ఇరవై వేలు బొగ్గారపు భాను ప్రసాద్ అనే బ్రోకర్ మోసం చేసి బెదిరింపులకు పాల్పడుతూ.. కులం పేరుతో దూషణలకు పాల్పడుతున్నాడని బాధితురాలు కోట శాంతమ్మ సోమవారం గ్రీవెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేసింది. చింతకాని మండలం నేరడ అని తనకు దళిత బందు స్కీం లో 10 లక్షలు మంజూరు అయ్యాయి. మొదట బట్టల షాపు పెట్టుకునేందుకు ఐదు లక్షలు మంజూరు అయ్యాయి. మా ఊర్లో షాపు నడుపుకుంటున్నానని, కొన్ని రోజుల తర్వాత మా గ్రామానికి చెందిన కనక పూడి నాగేశ్వరావు అనే వ్యక్తి నా దగ్గరకు వచ్చి ఖమ్మంలో ఉండే బొగ్గారపు భాను ప్రసాద్ అనే వ్యక్తి మిగతా 5 లక్షలు కూడా మెటీరియల్ ఇప్పిస్తాడని చెప్పారు. అనంతరం ఇప్పటికే బట్టలు ఉన్నాయి కదా టీ స్టాల్ పెట్టుకోమని, దానికి మరో రుణం ఐదు లక్షలు మంజూరు చేస్తానని, తానే దళిత బంధు అధికారినని నన్ను నమ్మించారు. అనంతరం నా దగ్గర నుంచి నా బ్యాంకు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఇతర ధ్రువపత్రాలు తీసుకున్నారు. అనంతరం రూ 5 లక్షలు నా అకౌంట్ లో జమ అయిన ఆ నగదును బొగ్గారపు భాను ప్రసాద్ తనకు సంబంధించిన ఖాతాలోకి మరల్చుకొని, తనకు 3.80 లక్షలు ఖాతాలో జమ చేసి మరో ఒక లక్షా ఇరవై వేలు తనకు ఇవ్వకుండా మోసం చేశాడు. గత కొంతకాలంగా డబ్బుల కోసం అడుగుతుండగా ఖమ్మంలోని తన కార్యాలయానికి,ఇంటికి కాళ్ళు అరిగేలా తిప్పించుకుంటున్నాడు. నాలాగా ప్రతిరోజు చాలామంది మహిళలు అతని కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. ఇటీవల డబ్బులు కోసం గట్టిగా పట్టుపడితే తనను పరుష పదజాలంతో దూషించాడు. నీకు ఆ డబ్బులు ఇవ్వడమే ఎక్కువ మిగతా డబ్బులు నేను ఇచ్చేది లేదు, కులం తక్కువ దాన, మళ్లీ డబ్బులు అడిగితే చంపేస్తానని బెదిరింపులకు పాల్పడుతున్నాడు. అతడికి పోలీసు అధికారులు, రాజకీయ నాయకులు అండదండలుగా ఉన్నారని తను ఎవరు ఏమి చేయలేరని నీ దిక్కు ఉన్న చోట చెప్పుకోమని, నన్ను తీవ్ర బెదిరింపులకు పాల్పడ్డాడు. దీంతో తాను గ్రీవెన్స్ లో అడిషనల్ కలెక్టర్ కి లిఖితపూర్వక ఫిర్యాదు చేశాను. నన్ను బెదిరింపులకు పాల్పడిన ఘటన, దూషణలకు పాల్పడిన విషయంపై స్థానిక చింతకాని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి పది రోజులు గా స్టేషన్ చుట్టూ తిరుగుతున్నా కానీ నాకు న్యాయం జరగలేదు. జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ నాకు సహాయం చేసి రక్షణ కల్పించాలని కోరుతున్నారు.

బోనకల్ ఇంటిగ్రేటెడ్ సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ హాస్టల్ తనిఖీ

నవతెలంగాణ-బోనకల్

మండల కేంద్రంలో గల బాలికల గురుకుల పాఠశాలను మండల తహసీల్దార్ అనిశెట్టి పున్నం చందర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులు పరీక్షల కోసం ఏ విధంగా సిద్ధమవుతున్నారు, ఎలా చదువుకుంటున్నారు అనే అంశాలను ఆయన పరిశీలించారు. ప్రతిరోజు స్టడీ అవర్స్ పరీక్షల కోసం ఎలా సిద్ధమవుతున్నారు, ఏ విధంగా జరుగుతుంది అనే అంశాలను ఆయన పరిశీలించారు. విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు ఎలా సాధించాలి, అందుకు ఏ విధంగా సిద్ధం అవుతున్నారని ప్రశ్నించారు. పరీక్షలలో మంచి మార్కులు సాధించడానికి పరీక్షలు రాసేందుకు ఏ ఏ రకమైన జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయాలను ఆయన విద్యార్థులకు వివరించారు. అదేవిధంగా ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆరోగ్య సమస్యల తలెత్తిన వెంటనే సంబంధిత ఉపాధ్యాయులకు వెంటనే సమాచారం అందించాలని బాలికలకు సూచించారు. ప్రతిరోజు మెనూ ప్రకారం ఆహారం పెడుతున్నారని వారిని అడిగా ఆయన తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ బిపి గౌతమ్ సోమవారం గురుకుల పాఠశాలలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారని తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు తాను హాస్టల్ తనిఖీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినిల పట్ల నిత్యం అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం నిర్దేశించిన విధంగా మెనూ అమలు చేయాలని ప్రిన్సిపాల్ బుక్య పార్వతిని ఆదేశించారు. ఆయన వంట ప్రిన్సిపాల్ పార్వతి ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

CHANGE OF NAME

I KOLATI RADHIKA(Old name)H/o. KOLATI RADHA KRISHNA H-no:-8-2-128 , Balaji Nagar Khanapuram Haveli Khammam(Urban)Khammam District,State Telangana.I have changed my name as KOLETI RADHIKA. Here after my name as KOLETI RADHIKA H/o. KOLETI RADHA KRISHNA.

CHANGE OF NAME

I KOLATI RADHA KRISHNA (Old name)S/o.KOLATI RAMA RAO H-no:8-2-128,Balaji Nagar Khanapuram Haveli Khammam (Urban) Khammam District,State Telangana.I have changed my name as KOLETI RADHA KRISHNA Here after my name as KOLETI RADHA KRISHNA S/o.KOLATI RAMA RAO.

CHANGE OF NAME

I SHAIK LATEEF (Old name) S/o. SHAIK IMAM H-no:5-1-40/1,Kaviraj Nagar Khanpuram Haveli Khammam (Urban) Khammam District , State Telangana.I have changed my name as SHAIK LATHEEF. Here ofter my name known as SHAIK LATHEEF S/o SHAIK IMAM.

ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



నవతెలంగాణ-కల్లూరు

పోరాటయోధుడు ఛత్రపతి శివాజీ జయంతిని సోమవారం కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంతాన వేణుగోపాల స్వామి దేవాలయం దగ్గర నుండి బైక్ ర్యాలీ బైక్ ర్యాలీని మాజీ జెడ్పిటిసి లక్కినేని రఘు ప్రారంభించారు. పట్టణ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద ఇన్స్టిట్యూట్ హ్యూమన్ హుమెన్స్ ఎక్సాఫ్స్ సభ్యులు దేవికి వాసుదేవరావు ఛత్రపతి శివాజీ పోరాటం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గుండపనేని అనిల్ కుమార్, తుమ్మలపూడి పుల్లారావు, రామాచార్యులు, వెంకటేశ్వరరావు, సుబ్బారావు, నల్లని చక్రవర్తుల రాము, ప్రసాదు, బానోత్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



ఖమ్మం కార్పొరేషన్ : ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్థానిక ముస్తఫానగర్ ప్రాంతంలో బీజేపీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా

బీజేపీ పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు శ్రీ రక్షా హస్పిటల్ అధినేత గోంగూర వెంకటేశ్వర్లు కలిసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి పాలాభిషేకం చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డితో జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ కలిసి మాట్లాడుతూ..ధైర్యానికి, ధీరత్వానికి మరో పేరు శివాజీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు బోయినపల్లి చంద్రశేఖర్, మంద సరస్వతి, దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతమల్ల వీరస్వామి, జిల్లా అధికార ప్రతినిధి మారుతి వీరభద్ర ప్రసాద్, వన్ టౌన్ అధ్యక్షులు పిల్లలమర్రి వెంకట్, వన్ టౌన్ ప్రధాన కార్యదర్శి డి.కొండ శ్యామ్, వన్ టౌన్ ఉపాధ్యక్షులు పాలెపు రాము, దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల రీగన్ ప్రతాప్ , ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం లీగల్ కన్వీనర్ తుమ్మ శివ, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు చావా కిరణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్, ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



బీసీ కుల సంఘాల ఐక్య వేదక ఆధ్వర్యంలో...

మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్థానిక త్రీ టౌన్ ప్రాంతంలోని బీసీ కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు కాటం నరసింహయాదవ్ పిలుపుమేరకు జిల్లా అధ్యక్షులు జ్వాల నరసింహారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్టల వెంకట నరసయ్య ముదిరాజ్ పాల్గొని శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం బిసీ కుల సంఘాల ఐక్య వేదక సభ్యులందరూ కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అంకిత పాపారావు, రుద్రగాని మాధవరావు, బోడ నాగరాజు నాయక్, ఆర్ఎంపి డాక్టర్ నాగేశ్వరరావు పద్మశాలి తదితరులు పాల్గొన్నారు



.గోల్డ్ అండ్ సిల్వర్ రిఫినరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో

మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్థానిక త్రీ టౌన్ ప్రాంతంలోని గాంధీచౌక్ నందు వీర్ మరాఠా గోల్డ్ అండ్ సిల్వర్ రిఫినరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 24వ డివిజన్ కార్పొరేటర్ కమర్థపు మురళి, స్థానిక కార్పొరేటర్ రాంమోహన్‌రావు, ఖమ్మం బులియన్ అసోసియేషన్ పెద్దలు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్ష, కార్యదర్శులు, మరియు పాలకవర్గం సభ్యులు, ఎన్సిసి ఆర్మీ సోల్జర్స్, ఆర్ఎస్ఎస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన అధికారులు

నవతెలంగాణ-పాల్వంచ





రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బదిలీల్లో భాగంగా సోమవారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారిగా పదవీ బాధ్యతలు చేపట్టిన వి.బాబురావు, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజరగా పదవీ బాధ్యతలు చేపట్టిన తిరుపతయ్య కలెక్టర్ ప్రియాంక అలను ఐడీవోసీలో మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందచేశారు.

పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించండి

- ఎమ్మెల్యే జారేకు మొరపెట్టుకున్న హెచ్‌ఎంలు

నవతెలంగాణ-అశ్వారావుపేట



పాఠశాలల్లో పారిశుధ్యం నిర్వహణ కష్టంగా ఉందని, నీటి వసతి సరిపడా లేదని, పాఠశాలల్లో సరైన వసతులు లేవని జిల్లా పరిషత్ బాలురు, బాలికల ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు హరిత, వెంకయ్యలు ఎమ్మెల్యే జారే ఆదినారాయణకు మొర పెట్టుకున్నారు. సోమవారం నియోజక వర్గం కేంద్రం అయిన అశ్వారావుపేటలోని బాలికల పాఠశాలను సందర్శించిన సందర్భంగా వారు వినతి పత్రం అందజేసారు. బాలికలు ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్ల నిర్వహణ కష్టంగా ఉందని ఇందుకోసం స్కావెంజర్‌ను నియమించేలా చర్యలు తీసుకోవాలని, ఈ పాఠశాలకు సరైన రహదారి లేని కారణంగా బాలికలు తమ పుస్తకాలు సంచులతో ఎంతో దూరం నుండి పాఠశాలకు రావాల్సి వస్తుందని, పోలీస్ స్టేషన్ పక్కనుండి గతంలో కేటాయించిన దారిని పునరుద్ధరించాలని హెచ్‌ఎం వెంకయ్య కోరారు. బాలురు ఉన్నత పాఠశాలలో పారిశుధ్యం నిర్వహణ లేమితో పాటు నీటి సరఫరా లేనందున విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇందుకోసం అదనపు బోరు ఏర్పాటు చేయాలని, పారిశుధ్యం కార్మికులను కేటాయించాలని హెచ్‌ఎం హరిత వినతి పత్రంలో కోరారు. ఈ సందర్భంగా స్పందించిన ఎమ్మెల్యే జారే ఈఓ హరిక్రిష్ణను పిలిచి తాత్కాలికంగా పారిశుధ్యం కార్మికులను పాఠశాలలకు కేటాయించాలని ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా వైద్యం పై ప్రత్యేక దృష్టి సారించిందని పాఠశాలల్లో స్కావెంజర్‌లను నియమించే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొండలరావు, నరసింహారావు, కిషోర్ బాబులు ఉన్నారు.

పివి కాలనీ కంపెనీ క్వార్టర్స్‌కు కౌన్సిలింగ్

నవతెలంగాణ-మణుగూరు

మణుగూరు ఏరియాలోని పివి కాలనీలో సింగరేణి కంపెనీ క్వార్టర్ ఎలాట్మెంట్ ప్రక్రియ సోమవారం పివి కాలనీ కమ్యూనిటీ హాల్ నందు హౌస్ ఎలట్మెంట్ కమిటీ ద్వారా నిర్వహించారు. ఈ జనరల్ కౌన్సిలింగ్‌లో ఏరియాలో పని చేస్తున్న సింగరేణి ఉద్యోగుల్లో ఇప్పటివరకు కంపెనీ క్వార్టర్స్ కేటాయించబడని ఉద్యోగులకు కంపెనీ నిబంధనల మేరకు క్వార్టర్ పొందుటకు పూర్తి అర్హతలు, సీనియారిటీ కలిగిన ఉద్యోగులకు కంపెనీ క్వార్టర్స్ కేటాయింపుకై నిర్వహించబడిన జనరల్ కౌన్సిలింగ్‌లో పీవీ కాలనీ నందు ఖాళీగా ఉన్న స్పెషల్ డి, టి2, డీ టైప్ క్వార్టర్స్‌ను కేటాయింపు కోసం 70 క్వార్టర్లకు గాను 158 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ జి.దుర్గం రామ చందర్ ఆదేశాల మేరకు జనరల్ క్వార్టర్స్ కౌన్సిలింగ్ నిర్వహించి సీనియారిటీని పరిగణలోకి తీసుకొని ఖాళీగా ఉన్న క్వార్టర్స్‌ను అధికారికంగా కేటాయించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ ఎస్‌ఓటు జీఎం వెంగల రావు ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ యూనియన్ నాయకులు వై.రాంగోపాల్, ఐఎన్‌టీయూసీ యూనియన్ నాయకులు వి.కృష్ణం రాజు, సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్, అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైజర్ జాన్ వెస్లీ, జూనియర్ అస్సిస్టెంట్ శ్రియ వైష్ణవి, క్వార్టర్స్ సెక్యూరిటీ సిబ్బంది బి.రాజేష్, యస్.కె.చాంద్ పాషా, పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయి

- ఎమ్మెల్యే తెల్లం

నవతెలంగాణ-దుమ్ముగూడెం



ప్రతి ఒక్కరూ జీవితంలో క్రీడలను భాగస్వామ్యం చేసుకుని ముందుకు సాగాలని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఆకాంక్షించారు. మండలంలోని దుమ్ముగూడెం పీహెచ్సీ వద్ద జరుగుతున్న టిపిఎల్ క్రికెట్ క్రీడా పోటీల ముగింపు సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జరిగిన క్రికెట్ ఫైనల్ మ్యాచ్లో గెలుపొందిన దుమ్ముగూడెం జట్టుకు బహుమతి ప్రధానం చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. ఏజన్సీలో యువత క్రీడాస్ఫూర్తిని అలవర్చుకుని ముందుకు సాగాలని, క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. చెడు వ్యసనాలను దూరంగా యువత క్రీడలను అలవర్చుకోవాలన్నారు. ఫైనల్ మ్యాచ్లో గెలుపొందిన దుమ్ముగూడెం జట్టుకు ప్రథమ బహుమతిని అందించిన అనంతరం వెంకటాపురం మండలం కంగాల జట్టుకు రెండవ బహుమతిని ఆయన అందజేశారు. కార్యక్రమంలో జడ్పీటిసి తెల్లం సీతమ్మ, ఎంపిపి రేసు లక్ష్మీ, నాయకులు అన్నె సత్యాలు, రావులపల్లి రాంప్రసాద్, మట్టా శివాజీ, తునికి సీత, మడకం రామారావు తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వితరణ

నవతెలంగాణ-మణుగూరు



లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు ఆధ్వర్యంలో బుర్ర సీతారాములు తండ్రి బుర్ర మల్లయ్య జ్ఞాపకార్థం రూ.40 వేల విలువ గల ఫ్రిజ్‌ను సోమవారం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సౌకర్యం కోసం అందజేశారు. స్కూల్ హెచ్‌ఎం, లయన్స్ క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ పిల్లారి శెట్టి హరిబాబు, ప్రెసిడెంట్ గాజుల పూర్ణ చందర్ రావు హాజరై మాట్లాడారు. తండ్రి పేరు మీద మంచి కార్యక్రమం చేసారని సీతరాములుని అభినందనలు తెలిపారు. దాత సీతరాములు మాట్లాడుతూ ఇక ముందు కూడా లయన్స్ క్లబ్ చేసే కార్యక్రమంలకు నా వంతు సహాయం చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో డా.సమ్మయ్య, పిఆర్పి గాజుల రమేష్ కుమార్, అడబాల స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

వలస ఆదివాసీ గ్రామంలో పాఠశాల నిర్మించిన ఆధార్ స్వచ్ఛంద సంస్థ

నవతెలంగాణ-పినపాక



ఉమ్మడి పినపాక మండలం కన్నాయిగూడెం పంచాయతీ పరిధిలో అంగారిగూడెం ఆదివాసీ గ్రామంలో వలస ఆదివాసీ కోయ పిల్లల కోసం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, టిన్ షెల్టర్‌ను గుడ్ క్లాప్ సహకారంతో ఆధార్ సంస్థ ఆధ్వర్యంలో నిర్మించారు. సోమవారం ఆధార్ సంస్థ వ్యవస్థాపకులు తోలెం రమేష్ పాఠశాలను ప్రారంభించి మాట్లాడారు. గతంలో తాటాకుల గుడిశ ఉండేదని, ఎండకు, వానకు తడిసి పిల్లలు ఇబ్బంది పడేవారన్నారు. అది గమనించిన ఆదర్శంగా సంస్థ విద్యార్థుల కోసం ఈ పాఠశాల నిర్మించడం జరిగిందన్నారు. ఇక నుండి ఆ పరిస్థితులు ఉండవని పిల్లల తల్లీదండ్రులకు సూచించారు. పిల్లలను ప్రతి రోజు పాఠశాలకు పంపించాలని తల్లిదండ్రులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల టీచర్ తిరుమలరావు, సీఆర్పీ సాంబశివరావు, అంగన్వాడీ టీచర్ రవీంద్ర, ఆధార్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు బట్టా బిక్షపతి, గ్రామపెద్ద మడకం నందయ్య, కలం బీమయ్య, కుంజ రాము, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన మండల అధికారులు

నవతెలంగాణ-టేకులపల్లి



ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్యను నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్ ఎస్.నాగ భవాని, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.రవీంద్రరావులు సోమవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

శాంతి భద్రతల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి

- ఎస్ఐ సుమన్ కలిసిన సీపీఐ(ఎం) ప్రతినిధి బృందం

నవతెలంగాణ-బూర్గంపాడు



బూర్గంపాడు మండలంలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్సై సుమన్‌ను సీపీఐ(ఎం) ప్రతినిధి బృందం కోరింది. సోమవారం కొత్తగా వచ్చిన బూర్గంపాడు ఎస్ఐ సుమన్‌ను సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు, మండల కమిటీ సభ్యులు భయ్యా రాము, రాయల వెంకటేశ్వర్లు, నిమ్మల అప్పారావులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బత్తుల మాట్లాడుతూ మండలంలో గంజాయి విక్రయాలు జోరుగా సాగుతున్నాయని, యువత ఆగమై పోతున్నారని ఆయన అన్నారు. వాటిపై దృష్టి సారించాలని, అదేవిధంగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు పోలీస్ శాఖ ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. మట్టి మాఫియా బూర్గంపాడు మండలం నుండి ఇతర ప్రాంతాలకు లారీలతో తోలుతున్నారని, ఇసుక అక్రమంగా తరలిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. మండలంలో ఉన్న సమస్యలను పరిష్కరించే దిశగా ఎస్సై దృష్టి సారించాలని కోరారు.

సమస్యలు పరిష్కరించడంలో జాప్యం చేయెద్దు

- జిల్లా అధికారులకు కలెక్టర్ ఆదేశాలు
- కలెక్టరేట్లో ప్రజావాణి
- ప్రజల నుండి దరఖాస్తు స్వీకరణ

నవతెలంగాణ-పాల్వంచ



ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ప్రియాంక అలా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని పరిష్కారాన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు ఇలా ఉన్నాయి. బి.వీరం రాజు ప్రొప్రైటర్ వైజెఆర్ ఏజెన్సీస్ మర్లపాడు గ్రామం, వేంసూర్ మండలం, ఖమ్మం జిల్లా వాస్తవ్యులు. తాము భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని వివిధ మండలాల గ్రామ పంచాయతీలకు మొక్కలు, ట్రీ గార్డ్స్, బ్లీచింగ్, సున్నం మొదలగునవి సెక్రటరీ, సర్పంచులు కోరిన మేరకు సప్లై చేసినానని, 2020-21, 2021-22 సంవత్సరంలలో సప్లై చేసిన వాటికి నేటి వరకు ఎటువంటి చెల్లింపులు జరగబడలేదని, సర్పంచుల పదవీకాలం ముగిసినందున స్పెషల్ ఆఫీసర్ పదవీకాలంలో అయినా చెల్లించ గలరని కోరిన దరఖాస్తును జిల్లా పంచాయతీ అధికారికి ఎండార్స్మెంట్ చేయనిది. భూపతి శ్రీనివాసరావు కాంట్రాక్టర్ ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ భద్రాచలం ద్వారా ఆర్‌విఎం 2011-12 కింద మంజూరు అయినటువంటి నిధులలో భాగంగా కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం రావిక రాడు గ్రామంలో గల ప్రాథమిక ఉన్నత పాఠశాల యందు నాలుగు అదనపు తరగతి గదులు నా తండ్రి అయినా భూపతి అప్పారావు (కాంట్రాక్టర్) నిర్మించి ఉన్నారు. ఇందుకు సంబంధించిన బిల్లు రూ.1,35,000 రావాల్సి ఉన్నది. నా తండ్రి ది 7-4-2017న మరణించినారు. సదరు బిల్లు డబ్బులు రాక మేము తీవ్ర ఇబ్బందులు పడుతున్నాము. కావున దయతో పై నిధులు ద్వారా పూర్తి చేసినటువంటి పాఠశాల పనులు గాను మాకు రావలసిన బిల్లు ఇప్పించగలరని కోరిన దరఖాస్తును జిల్లా విద్యాశాఖ అధికారికి ఎండాస్మెంట్ చేయనైనది. గలిగ సావిత్రి భర్త లక్ష్మయ్య మాజీ సర్పంచ్ వెంకన్నపాలెం గ్రామపంచాయతీ జూలూరుపాడు మండలం డీఎంఎఫ్‌టీ నిధుల ద్వారా పంచాయతీ అభివృద్ధి పేరుతో మిషన్ భగీరథ పైప్లైన్ డామేజ్, కనెక్షన్లు గత రెండు సంవత్సరాల క్రితం ధ్వంసం చేయనిది. అప్పటినుండి ఇప్పటివరకు రిపేరింగ్ చేయలేదు. పలుమాలు గ్రీవెన్స్‌ందు కోరగా వివిధ శాఖల వారు తనిఖీ పేరుతో కాలం వెళ్లదీస్తున్నారు. రానున్న వేసవి దృష్టిలో పెట్టుకొని మా గ్రామ ప్రజలకు నీటి ఎద్దడి కలగకుండా సమస్య పరిష్కారానికి కోరిన దరఖాస్తును ఈఈ మిషన్ భగీరథకు ఎండార్స్మెంట్ చేశారు. భుక్యా రాంబాబు తండ్రి రామకోటి ఉప్పుసాక గ్రామం బుర్రకపాడు మండలం ప్రతి ఏటా వర్షాకాలంలో పాల్వంచ మండలంలో కిన్నెరసాని ప్రాజెక్టు నుండి ప్రాజెక్టు గేట్లు ఎత్తివేసినప్పుడు వరద నీళ్లు ద్వారా నా పట్టా భూమి సర్వే నెంబర్ 107 గల భూమి విస్తీర్ణం రెండు ఎకరాల 12 గుంటలు మొత్తం వరదకు గురై పంట నష్టం, నేల మొత్తం ఇసుక మరియు చెత్త చదరంతో కలుషితం అవుతుంది. ఎటువంటి పంటలు వేయకుండా పనికిరాకుండా పోతుంది. నా కుటుంబానికి ఆర్థికంగా చాలా ఇబ్బంది పడుతున్నాము. నేను ఉన్నత చదువు చదివి ప్రయోజనం లేదు. నా ఇబ్బందులు పరిశీలించి నాయందు దయతో నాకు ఉపాధి లేక ప్రభుత్వం నుండి నష్టపరిహారం వచ్చే విధంగా కోరిన దరఖాస్తును జిల్లా వ్యవసాయ అధికారికి ఎండార్స్మెట్ చేయనైనది. శ్రీరాముల భిక్షమా చారి పట్వారి గూడెం గ్రామం దమ్మపేట మండలం తనకు పట్వారిగూడెం గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 685 మింజుమలె 1-00 కుంటలు భూమి కలదు. అట్టి భూమిని మేము సేద్యం చేసుకుని జీవనం సాగిస్తున్నాము. ఇట్టి భూమిని మాకు తెలియకుండా మా కుటుంబానికి చెందిన ఒక వారసుడు సున్నం పుల్లయ్య చారి తండ్రిరామశాస్త్రి తన పేరుతో అక్రమంగా పట్టా పాసు పుస్తకం ముద్ర చేయించు కొనుటకు ప్రయత్నిస్తున్నారు. కావున తగు విచారణ జరిపి తనకు న్యాయం చేయగలరని కోరిన దరఖాస్తును ఆర్డిఓ కొత్తగూడెంకు ఎండార్స్ చేశారు. ముఖ్యమంత్రి ప్రజావాణికి 38 దరఖాస్తులు వచ్చినట్లు దరఖాస్తుదారులకు ఏడు రోజుల్లోగా నోటీసులు జారీ చేసి తదుపరి క్షేత్రస్థాయిలో పరీక్షించి నివేదికలు ఆన్లైన్లో సీఎం కార్యాలయం పంపినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.రాంబాబు, డీఆర్ఓ రవీంద్రనాథ్, డీఆర్‌డీఏ పీడీ విద్యాచందన, జిల్లా అధికారులందరూ పాల్గొన్నారు.

రహదారులకు మహర్దశ

- సీసీ రోడ్లకు శంకుస్థాపనలో రామనాథం

నవతెలంగాణ-పినపాక



గత ప్రభుత్వంలో అభివృద్ధికి నోచుకోని రోడ్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల వ్యవధిలోనే నిర్మిస్తున్నామని కాంగ్రెస్ మండల అధ్యక్షులు గోడిశాల రామనాథం అన్నారు. సోమవారం మండల పరిధిలోని పినపాక, మల్లారం గ్రామాలలో స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామాలలో సీసీ రోడ్ల నిర్మాణాలు చేపట్టడం ఎంతో అభినందనీయం అన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కృషిని కొనియాడారు. మండలంలో మరిన్ని రోడ్లను సైతం త్వరలో ప్రారంభిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాసరెడ్డి, ఎన్‌ఎస్‌యుఐ నాయకులు కోడిరెక్కల సాయి కుమార్, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి సైన్స్ సంబురాల్లో పేట విద్యార్థినులు

- ముగ్గురికి కన్సొలేషన్ బహుమతులు
- అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే జారే

నవతెలంగాణ-అశ్వారావుపేట



ప్రగతి కోసం సైన్స్ ఆశయంతో జన విజ్ఞాన వేదిక తెలంగాణ విభాగం నిర్వహించే సైన్స్ సంబురాలులో చెకుముకి ప్రతిభా పరీక్షలో అశ్వారావుపేట జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో తమ సత్తా చాటి అశ్వారావుపేట ఖ్యాతిని తెలంగాణ వ్యాప్తం చేసారు. ఇది తెలిసిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సోమవారం పాఠశాలను సందర్శించి విజేతలు అయిన ముగ్గురు విద్యార్థినీలను అభినందించారు. చెకుముకి మండల స్థాయి పరీక్షలు జనవరి 27 నిర్వహించారు. పలు పాఠశాలల నుండి అనేక మంది పాల్గొన్న పరీక్షల్లో ఎనిమిది, తొమ్మిది, పదో తరగతి చదివే ఓ.సంగీత, కే.శ్రావణి, ఎస్.యామినిలు ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపిక అయ్యారు. జిల్లా కేంద్రం అయిన కొత్తగూడెంలో ఫిబ్రవరి 3న జరిగిన జిల్లా స్థాయిలో మంచి మార్కులు సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపిక అయ్యారు. ఈ నెల 9, 10, 11న జిల్లా కేంద్రం అయిన జనగాం ఏకశిలా కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రాంగణంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సైన్స్ సంబురాలులో పాల్గొనేందుకు ఉపాధ్యాయులు జయశ్రీ, సుజాతలో పర్యవేక్షణలో ఈ ముగ్గురు విద్యార్థులు వెళ్ళారు. అక్కడ సైతం ప్రతిభ కనబరిచి కన్సొలేషన్ బహుమతిగా ముగ్గురికి రూ.27 వందలు నగదు, ప్రశంసా పత్రాలు అందజేసారు. దీంతో వీరిని ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో పాటు ప్రధానోపాధ్యాయులు వెంకయ్య, పాఠశాల సిబ్బంది అభినందనలు తెలిపారు.

ఆపన్నహస్తం కోసం ఎదురుచూపు

- వెన్నుపూసకు గాయంతో చలనం కోల్పోయిన యువకుడు
- మూడేళ్ళుగా మంచానికే పరిమితం

నవతెలంగాణ-దమ్మపేట



రెక్కాడితే గాని డొక్కాడని ఓ పేదకుటుంబం ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తుంది. కూలిపని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్న తరుణంలో అనుకోని ప్రమాదంతో ఆ యువకుడు మంచానికే పరిమితం కావడం, భార్య వదిలేసి వెళ్ళిపోవడంతో ఆ కుటుంభం చిన్నాభిన్నం అయింది. అసలే పేదరికం.. దీనికి తోడు అనారోగ్యం.. ఆపై ఆర్థిక భారం, ఖరీదైన వైద్యం చేయించుకోలేని దయనీయ పరిస్థితి..ఇది ఓ పేద కుటుంభ పరిస్థితి. వివరాలకు వస్తే... మండల పరిధిలోని రంగువారిగూడెం గ్రామానికి చెందిన యర్రా రాంబాబు కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇతనికి 8 సంవత్సరాల క్రితం వివాహం జరగ్గా వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. పిల్లలు శివపార్వతి, కార్తీక్‌లు స్థానికంగా గల ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారు. ఇలా కుటుంబం సాగిపోతున్న క్రమంలో మూడేళ్ళ కిందట గ్రామంలో ఓ పాత ఇంటిని కూల్చేపనికి రాంబాబు వెళ్ళాడు. ఆ సమయంలో ప్రమాదవశాత్తు పై నుండి కింద పడ్డాడు. దీంతో రాంబాబు తీవ్రంగా గాయపడగా వైద్యం పొందాడు. అయితే వెన్నుపూసకు గాయం కావడంతో నడుము కింద భాగం అంతా చలనం కోల్పోయింది. ఈ క్రమంలో తనకున్న కొద్దిపాటి పొలాన్ని అమ్మి వైద్యం చేయించుకున్నాడు. కానీ పరిస్థితి మెరుగు పడలేదు. వైద్యానికి ఎంత ఖర్చు పెట్టినా ఫలితం లేక పోవడం, మెరుగైన వైద్యానికి డబ్బులు లేక పోవడంతో రాంబాబు వీల్‌చైర్‌కే పరిమితమయ్యాడు. పెద్దాసుపత్రికి తీసుకువెళ్ళి ఫిజియోథెరఫీ చేయిస్తే ఫలితం ఉంటుందని చెబుతున్నప్పటికీ ఆ స్తోమత రాంబాబు కుటుంబానికి లేక పోవడంతో రాంబాబు మంచానికే పరిమితమై దేవునిమీద భారం వేశాడు. ఈ నేపథ్యంలో భార్య రాంబాబు, ఇద్దరు పిల్లలను వదిలేసి పుట్టింటికి వెళ్ళిపోయింది. దీంతో కుటంభ భారం అంతా రాంబాబు తల్లి బసవమ్మ మీద పడింది. బసవమ్మ కూలి పనులు చేసుకుంటూ వచ్చిన డబ్బులతో కొడుకును, మనవళ్ళను పోషించుకుంటూ కాలం గడుపుతుంది. రాంబాబుకు సదరం సర్టిఫికెట్ ఉన్నప్పటికీ ఆసరా పించను రావడం లేదు. అరకొరగా వచ్చే తల్లి కూలి డబ్బులతో కుటుంబ పోషణ సాగలేక అనేక అవస్థలు పడుతున్నాడు. ఈ తరుణంలో ఆ పేద కుటుంబం అర్థాకలితో అలమటిస్తూ ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తుంది. కొడుకు పరిస్థితి చూసి తల్లి, తల్లి రెక్కల కష్టం మీద కటుంబం నడుస్తుండటంతో రాంబాబు ఏమిచేయాలో తెలియక కన్నీటి పర్యంతం అవుతున్నాడు. ఒకపక్క పిల్లను ఓదార్చుతూ దాతల ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్నాడు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని, దాతలు తమ ఉదారతను చాటు కోవాలని వేడుకుంటున్నాడు.

తుప్పు పడుతున్న మున్సిపల్ వాహనాలు

- ప్రభుత్వ వాహనాలను నిర్లక్ష్యం చేస్తున్న మున్సిపల్ అధికారులు

నవతెలంగాణ-మణుగూరు



మణుగూరు మున్సిపల్ కార్యాలయంలో ప్రజల సౌకర్యార్థం చెత్తను తరలించేందుకు, ఇతర సౌకర్యాల కోసం ప్రభుత్వం కొనుగోలు చేసిన మున్సిపల్ వాహనాలు తుప్పు పడుతున్నాయి. ప్రతి సంవత్సరం లక్షలాది రూపాయలు వాహనాల మెయింటెనెన్స్ కోసం డబ్బులు ఖర్చు పెడుతున్నారు. కానీ వాహనాలు బాగుపడడం లేదు. చెత్తకుప్పలకే పరిమితమవుతున్నాయి. తుప్పు పట్టి పోతున్నాయే తప్ప వాహనాలు బాగుపడడం లేదు. ప్రభుత్వం ప్రజల కోసం వీటిని కొనుగోలు చేసింది. వాహనాలు పనికిరాకుండా పోతున్నాయి. అదే కాకుండా మరికొన్ని కొత్త వాహనాలు కొనుగోలు చేసి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. ప్రజల కోసం కొనుగోలు చేసిన వాహనాలను తమ స్వలాభం కోసం వాడుకుంటున్నారని పట్టణ వాసులు వాపోతున్నారు. తనకి ఇష్టమైన వారి కోసం నీటిని సరిపడా చేస్తున్నారని, ఎవరైనా పేదవారు ఆపద కోసం అడుగుతే నిర్లక్ష్యం చేస్తున్నారని తెలుపుతున్నారు. మానవ రహిత రోడ్డును శుభ్రం చేసి వాహనాన్ని కొనుగోలు చేశారు. కొంతకాలం పాటు ప్రజల దర్శనార్థం రోడ్డుపైన తిప్పారు. కానీ ప్రస్తుతం కొనుగోలు విషయంలో డబ్బులు చేతులు మారాయని, అధికారులు లాభపడ్డారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

అధికారం మాటున కమీషన్లు

- వేధింపులు తాళలేక ఆత్మహత్యాయత్నానికి సిబ్బంది
- తిలా పాపం తల కొద్దిగా
- వెలుగు చూస్తున్న పాల్వంచ సీడీపీఓ అక్రమాలు

నవతెలంగాణ-పాల్వంచ

రోజురోజుకు పాల్వంచ ప్రాజెక్ట్ సీడీపీఓ అక్రమాలు వెలుగు చూస్తున్నాయి. అధికారం అడ్డం పెట్టుకొని అటు సిబ్బందిని ఇటు నిత్యావసర వస్తువులను సరఫరా చేసే కాంట్రాక్టర్లను బెదిరిస్తూ కమీషన్లు దండుకుంటున్నట్లు ఆరోపణలు వెలువడుతున్నాయి. కిందిస్థాయి అధికారుల నుంచి జిల్లా స్థాయి అధికారుల వరకు వాటాలు చెల్లించాలంటూ పెద్ద మొత్తంగా అక్రమాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తుంది. కేంద్రాలకు సరఫరా చేస్తున్న కందిపప్పు కాంట్రాక్టర్ నుండి నాసిరకం కందిపప్పు సరఫరా చేస్తున్నారని ఆరోపణలతో రూ.మూడు లక్షలు దండుకున్నారని ఆరోపణలు వస్తున్నాయి. అంగన్వాడీలు అప్ గ్రేడ్ అయిన అంగన్వాడీల నుంచి వసూలు చేసి దాంట్లో సూపర్వైజర్లు సంఘం నాయకులకు జిల్లా అధికారికి వాటాలు ఇవ్వాలంటూ వసూల్ చేసినట్లు తెలుస్తోంది. ఇది ఇలా ఉండగా ఈమె వేధింపులు తాళలేక కొంతమంది సూపర్వైజర్లు అంగన్వాడీ టీచర్లు ఆత్మహత్యకు పాల్పడే స్థాయికి చేరిందంటే అధికారి వేధింపులు ఏ పాటిదో అర్థమవుతుంది. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కేంద్రంలోని కూరగాయలు ఆకుకూరలు పెంపొందినందుకు మౌలిక వసతులు కల్పనకు మంజూరు చేస్తున్న పదివేల రూపాయల్లోనూ భారీ మొత్తంలో అక్రమాలు చోటుచేసుకున్నాయని తెలుస్తోంది. ఈ అధికారి వాక్చాతుర్యంలో కిందిస్థాయి అధికారం బెదిరిస్తూ జిల్లా స్థాయిలో అధికారులను మభ్యపెడుతూ గత ఐదేళ్లగా పాల్వంచలో తిష్ట వేయడం గమనారం. అంతేకాకుండా ఏ ఏడాదిగా ఒకటి రెండుసార్లు తనకు సన్మానం చేయాలంటూ చీరే శాలు పెట్టాలంటూ అంగన్వాడీ టీచర్లు సూపర్వైజర్లను వేధింపుకు గురి చేసినట్లు తెలుస్తోంది. ఆమెకు అనుకూలమైన వారి సిబ్బంది పట్ల సానుకూలంగా వ్యవహరిస్తూ నిబంధనలు ప్రశ్నించిన వారిపట్ల వేధింపులకు గురి చేసినట్లు తెలుస్తోంది. గతంలో కందిపప్పు పై సంఘం నాయకులు ఆందోళన నేపథ్యంలో అప్పటి పిడి గోదాము తనిఖీ చేసే క్రమంలో నిల్వ ఉన్న కందిపప్పును ఒక వాహనంలో హుటాహుటిన తరలించినట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు ఈ ప్రాజెక్టు అధికారి పై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని అంగన్వాడీలు కోరుతున్నారు.

విచారణ చేపట్టి నివేదిక అందజేస్తా

గత మూడు రోజులుగా నవతెలంగాణ దినపత్రికలో వస్తున్న కథనాలపై స్పందించిన జిల్లా సంక్షేమ అధికారి విజేత ఆ ప్రాజెక్టు అధికారి అక్రమాలపై విచారణ చేస్తున్నట్లు తెలిపారు. మూడు రోజులు సమగ్ర విచారణ చేసి ఉన్నతాధికారులకు నివేదికలు సమర్పించినట్లు చెప్పారు.



పదిలో మంచి ఫలితాలు సాధించాలి

- టాలెంట్ టెస్ట్ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్

నవతెలంగాణ-ఇల్లందు

పదో తరగతి పరీక్షా ఫలితాలలో మంచి ఫలితాలు సాధిస్తే బంగారు భవిష్యత్తు మీదేనని మున్సిపల్ చైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక సింగరేణి ఉన్నత పాఠశాలలో సోమవారం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో చైర్మెన్ డివి ప్రశ్నాపత్రాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. ఇల్లందు విద్యార్థులు చదువుల్లో రాణించాలని, బంగారు భవిష్యత్తుకు 10వ తరగతి తొలిమెట్టు అన్నారు. ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు ఉపయోగపడుతుందని అన్నారు.

ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్‌కు విశేష స్పందన

ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి టాలెంట్ టెస్ట్‌కు విశేష స్పందన వచ్చింది. 800 మంది విద్యార్థులు హాజరయ్యారు. టాలెంట్ టెస్ట్ ఒక ప్రాక్టీస్‌గా ఉంటుందని పదవ తరగతి పబ్లిక్ పరీక్షకు ఏమాత్రం భయం లేకుండా విద్యార్థినీ, విద్యార్థులు రాయగలుగుతారని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కాళంగి హరికృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బయ్యా అభిమన్యు, సింగరేణి హై స్కూల్ హెడ్మాస్టర్ వెంకటేశ్వర్లు శ్రీనివాస్, ప్రవీణ్, నరసింహారావు, సౌజన్య, సరళ, జిల్లా కమిటీ సభ్యులు కిషన్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
8
భద్రాద్రి కొత్తగూడెం
మంగళవారం | ఫిబ్రవరి 20, 2024 | www.navatelangana.com

ఉన్నత చదువులతోనే విద్యార్థులకు భవిష్యత్తు

- కె.వరలక్ష్మి, కె.రమేష్

నవతెలంగాణ-ఆళ్ళపల్లి



ఉన్నత చదువులతోనే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని, దాంతో సమాజంలో గౌరవం లభిస్తుందని గుండాల వివేకవర్ధిని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కటకం వరలక్ష్మి, అక్షర శ్రీ ఒకేషనల్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ కీసరి రమేష్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ మేరకు సోమవారం మండల పరిధిలోని మర్కోడు గ్రామంలోని అక్షర శ్రీ ఒకేషనల్ జూనియర్ కాలేజ్‌లో సీనియర్ ఇంటర్ విద్యార్థులకు ఫేర్వెల్ కార్యక్రమం ప్రిన్సిపాల్ రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరలక్ష్మి హాజరై మాట్లాడుతూ.. ఈ మారుమూల ప్రాంతంలో ఎంతోమంది విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఒకేషనల్ జూనియర్ కాలేజ్ ఏర్పాటు చేసి, విజయవంతంగా నడిపించడం గర్వకారణమని తెలిపారు. ప్రిన్సిపాల్ రమేష్ మాట్లాడుతూ.. రానున్న పరీక్షల దృష్ట్యా విద్యార్థులు ఇప్పటి నుంచే ప్రణాళికా బద్ధంగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి, తల్లిదండ్రులు, కాలేజీ, మర్కోడు గ్రామానికి పేరు ప్రఖ్యాతులు తేవాలని కోరారు. గత 12 సంవత్సరాల కాలంలో చాలా మంది విద్యార్థులు ఈ కాలేజీలో చదివి మంచి ఉద్యోగాలు చేస్తున్నారని గుర్తు చేశారు. కాలేజ్ విజయవంతంగా నడిపించడంలో కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ పాయం రమేష్ సేవలు ఎనలేనివని కొనియాడారు. అనంతరం విద్యార్థులు ఫేర్వెల్ వేడుకలు డీజే పాటలతో జరుపుకున్నారు. తదనంతరం ముఖ్య అతిథికి శాలువాతో సత్కరించారు. గుండాల వివేకవర్ధిని డిగ్రీ కళాశాల డైరెక్టర్ కటకం వెంకటేశ్వర్లు, బాలుర ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు కొమరం రాంబాబు, కాలేజీ స్టాఫ్ లెక్చరర్లు రామయ్య, కృష్ణ, కరుణ, కంప్యూటర్ ఆపరేటర్ చందు, తదితరులు పాల్గొన్నారు.

విప్లవ పార్టీల ఐక్యత మహాసభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-జూలూరుపాడు

మార్చి 3, 4, 5 తేదీలలో ఖమ్మంలో జరుగు సీపీఐ (ఎమ్ఎల్) ప్రజాపంథా, సీపీఐ (ఎమ్ఎల్) ఆర్ఐ, పీసీసీ సీపీఐ (ఎమ్ఎల్) 3 విప్లవ పార్టీల ఐక్యత జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ (ఎమ్ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జాటోత్ కృష్ణ పిలుపు ఇచ్చారు. సోమవారం మండల పరిధిలో అన్నారుపాడు గ్రామంలో పార్టీ కార్యకర్తలతో కలిసి జాతీయ ఐక్యత మహాసభల గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ రైతులు, కార్మికులు, ఉద్యోగ సంఘాలు, రైతు కూలీలు ఈ సభలలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

దేశంలో మారుతున్న పరిస్థితులను, అంచనా వేసి పేద ప్రజల హక్కుల కోసం, శ్రామిక వర్గ రాజ్యం కోసం ప్రజాపంథా పార్టీ ఆధ్వర్యంలో ఎన్నో మాత్రమే నిర్వహించడం జరిగిందని కృష్ణ తెలిపారు. నేడు దేశంలో ప్రజాపంథా పార్టీతో పాటు సీపీఐ ఎంఎల్ ఆర్ఐ, పీసీసీ సిపిఐ ఎంఎల్ పార్టీలు విలీనమై సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ దేశ వ్యాప్త పార్టీగా ఆవిర్భిస్తున్న జాతీయ మహాసభలకు ఎంతో ప్రాముఖ్యత ఉందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి భానోత్ ధర్మ, నాయకులు ధనవంతురావ్, సేవియా, కైలా, సుజాత, సర్దార్, నరేష్, శ్రీను, ఈరు, బీమా, చిన్నా, జగదీష్, వీరభద్రం, మధు, తావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అల్పాహారం ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే జారె

నవతెలంగాణ-దమ్మపేట



మండల పరిధిలోని గండుగులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతన్న 10వ తరగతి విద్యార్థులకు అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ తన స్వంత ఖర్చులతో అల్పాహారం ప్రారంభించారు. సోమవారం జరిగిన కార్యక్రమంలో ఆయన 10 విద్యార్థులకు ప్రత్యేక తరగతులు జరుగుతున్న నేపథ్యంలో రూ.10వేలను అల్పాహారం నిమిత్తం హెచ్ఎం హనుమంతరావుకు విరాళంగా ఇచ్చారు. అదే విధంగా హెచ్ఎం హనుమంతరావు కూడా రూ.3వేలు, మాజీ సర్పంచ్ మడకం రాజేష్ రూ.2వేలు విరాళంగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సోయం ప్రసాద్, కాసాని ప్రసాద్, ఎర్రా వసంతరావు, తుమ్మల శేషుబాబు, ఉపేంద్రబాబు, వెంకటరావు, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

వీగిన అవిశ్వాసం...

ప్రతిపాదించినవారే పత్తా లేకుండా పోయారు

- కోరం లేక ఏర్పాటు చేయని సమావేశం
- ప్రత్యేక అధికారి, ఆర్డీఓ డి.మధు

నవతెలంగాణ-కొత్తగూడెం


మున్సిపల్ కార్యాలయం


వివరాలు వెల్లడిస్తున్న ప్రత్యేక అధికారి డి.మధు

కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్‌పై పెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. చైర్‌పర్సన్ తీరుపై 22 మంది కౌన్సిలర్స్ జిల్లా కలెక్టర్‌కు జనవరి 23న ఫిర్యాదు చేసి, అవిశ్వాసాని అనుమతి ఇవ్వాలని కోరిన విషయం పాఠకులకు విధితమే. సమగ్ర విచారణ అనంతరం కలెక్టర్ ఈనెల 19వ తేదీన అవిశ్వాస తీర్మాణానికి అనుమతి ఇచ్చారు. ఈ నేపథ్యంలో ప్రత్యేక అధికారి, కొత్తగూడెం ఆర్డీఓ డి.మధు సోమవారం కొత్తగూడెం మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు మున్సిపల్ కౌన్సిలర్స్ ఒక్కరూ కూడా సమావేశానికి హాజరు కాలేదు. దీంతో ప్రత్యే అధికారి మధ్యాహ్నం 1:30 నిమిషాలకు తిరిగి సమావేశం ఏర్పాటుకు మరోసారి సమయం ఇచ్చారు. 2 గంటల వరకు అవిశ్వానికి ప్రతిపాధించిన వారి నుండి కూడా ఒక్క కౌన్సిలర్ రాలేదు. మున్సిపల్ పరిధిలోని 28 వార్డు కౌన్సిలర్ మండలి ఆమని ఒక్కరు మాత్రమే హాజరయ్యారు. వెంటే వెళ్లిపోయారు. పరిస్థితులు గమనించిన అనంతరం ఎంతకి పూర్తి స్థాయిలో ప్రత్యేక సమావేశం ఏర్పాటుకు అవకాశంలేక పోవడం, కోరం పూర్తికానందన అవిశ్వాస తీర్మాణ సమావేశం జరగలేదని, అవిశ్వాసం వీగిపోయినట్టు ప్రత్యేక అధికారి, కొత్తగూడెం ఆర్డీవో మధు మీడియా ఎదుట ప్రకటించారు.

అవిశ్వాసం వీగిపోయింది...

కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ సీతాలక్ష్మి అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని, వార్డుల అభివృద్ధికి నిధుకేటాయింపులో పక్షపాత ధోరణి అవలంభిస్తుందని ఆరోపిస్తు జనవరి 23న సుమారు 22 మంది కౌన్సిలర్స్‌తో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అవిశ్వాస తీర్మాణం పెట్టలని కోరారు. ఫిర్యాదు చేసిన కౌన్సిలర్స్‌లో ఒక్కరు కూడా సోమవారం నిర్వహించిన అవిశ్వాస తీర్మాణా సమావేశానికి హాజరు కాపపోడడాన్ని పట్టి చూస్తే చట్టాలపై వారికున్న చిత్తశుద్ధి ఏమిటో తెలుస్తుంది. ప్రస్తుత చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మీ పక్షాన సుమారు 16 మంది ఉన్నారు. వీరంతా గోవా క్యాంపుకు తరలి వెళ్లారు. వీరు సైతం సమావేశానికి హాజరు కాలేదు. హైద్రాబాద్‌లో ఉన్న, అవిశ్వాసానికి ప్రతి పాధించిన బీమా శ్రీవల్లి వర్గానికి చెందిన 22 మందిలో కూడా ఒక్కరు సమావేశానికి హాజరు కాలేదు. వీరంతా రాకపోవడం పట్ల వారికి ప్రజాస్వామ్యం పట్ల ఉన్న గౌరవ తెలుస్తుంది. మొత్తంగా జరిగిన హైడ్రామాలో కౌన్సిలర్స్‌కు భారీగా ముడుపులు అందాయని ఆరోపణలు ఉన్నాయి. ముడుపులు అందుకున్న కౌన్సిలర్స్ కూడా గౌరవ ప్రత్యేక అధికారి నిర్వహిస్తున్న సమావేశానికి రాలేదు. హైడ్రామాగా జరిగిన సంఘటన పట్ల పలువురు రాజకీయ ప్రముఖులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అవిశ్వాసానికి పూర్తి స్థాయి మద్దతు లేకుండా గుడ్డిగా ఎలా డిమాండ్ చేశారంటున్నారు. ఇలాంటి వారిపై మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాని ప్రజలు, ప్రజాసంఘ, సామాజిక ఉద్యమకారులు డిమాండ్ చేస్తున్నారు.

నిజాయితే గెలిచింది...



చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మిపై పెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. సమావేశానికి కోరం సభ్యులు ఎవరు రాక వీగిపోయింది. ఈ సందర్భంగా చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మిని చరవాణిలో మీడియా సభ్యుల వివ రణ కోరగా అధికారం, డబ్బు ఉంటే ఏదైనా చేయవచ్చు అనుకున్న వారికి తగిన గుణపాఠం వచ్చిందన్నారు. ప్రజలచే ఎన్నుకోబడ్డ ప్రజల మనుషులుగా వారి హృదయాల్లో నిలిచిన కౌన్సిలర్లు ప్రజల శ్రేయస్సు కోసమే పనిచేస్తారని చెప్పారు. ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుందని, ప్రలోభాలకు ఎట్టి పరిస్థితుల్లోని లొంగరని కొత్తగూడెం మున్సిపాలిటీలో ఉన్న కౌన్సిలర్లు నిరూపించడం జరిగిందని, నాకు మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్క కౌన్సిలర్లకు కృతజ్ఞతలని సీతాలక్ష్మీ తెలిపారు.

- చైర్ పర్సన్ సీతాలక్ష్మి

పదో తరగతి విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ

- శిక్షణ కలెక్టర్ మాయక్ సింగ్

నవతెలంగాణ-భద్రాచలం రూరల్



పదవ తరగతి ప్రీ ఫైనల్ పరీక్షలు మార్చి ఒకటి నుంచి ప్రారంభమవు తున్నందున, గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల, గురుకులాల్లో చదివే పదవ తరగతి గిరిజన విద్యార్థిని, విద్యార్థుల పట్ల సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పబ్లిక్ పరీక్షల నాటికి వారికి నిష్ణాతులుగా తయారుచేసి పరీక్షలు బాగా రాసేలా కృషి చేయాలని, ఉమ్మడి ఖమ్మం జిల్లా శిక్షణ కలెక్టర్ మాయాంక్ సింగ్ అన్నారు. సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన గిరిజన దర్బార్లో ఐఏఎస్ శిక్షణలో భాగంగా గిరిజన దర్బార్‌లో ఆయన పాల్గొని వివిధ సమస్యల గురించి విన్నవించడానికి వచ్చిన గిరిజనుల నుండి ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి డేవిడ్ రాజ్ మరియు యూనిట్ అధికారుల సమక్షంలో ఆయన అర్జీలు స్వీకరించి, ఐటీడీఏ పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు. గిరిజన దర్బార్ కు ఎక్కువ శాతం గిరిజనులు పోడు భూముల పట్టాలకు, గిరి వికాసం ద్వారా సబ్సిడీపై కరెంటు, బోరు, మోటార్లకు, పోడు భూముల పట్టాలు ఆన్లైన్ చేయించుటకు, స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి ఆర్థిక వెసులుబాటు కల్పించుటకు, అలాగే భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, గిరిజన గ్రామాలలో వ్యవసాయం చేసుకోవడానికి బోరు, మోటార్లు ఇప్పించుటకు, మారుమూల ప్రాంత గిరిజన గ్రామాలకు వెళ్లడానికి రోడ్డు సౌకర్యం, కరెంటు ఇప్పించుటకు, నూతనంగా మత్య సొసైటీలు ఏర్పాటుకు, గురుకులం కళాశాల, పాఠశాలలో ఏఎన్ఎం పోస్టులు ఇప్పించుట తదితర సమస్యలపై అర్జీలు పెట్టుకున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఆర్సిఓ గురుకులం వెంకటేశ్వర రాజు, ఎస్ఓ సురేష్ బాబు, ఏపీఓ పవర్ మునీర్ పాషా, ఏడి అగ్రికల్చర్ భాస్కరన్, ఏసిఎంఓ రమణయ్య, డిటిఆర్ఓఎఫ్ఆర్ శ్రీనివాస్, మేనేజర్ ఆదినారాయణ, కొండరెడ్ల విభాగం అధికారి నరేష్ కుమార్, జేడీఎం హరికృష్ణ పాల్గొన్నారు.



మేడారంకు బయలుదేరిన 'పగిడిద్ద రాజు'

నవతెలంగాణ-గుండాల

గుండాల మండలం యాపలగడ్డ గ్రామం నుంచి సోమవారం మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు పగిడిద్ద రాజు బయల్దేరాడు. కాలినడక ఆయన (అరెం) వంశీయులు పడగలలో పయనమయ్యారు. రెండేళ్లకోసారి ములుగు జిల్లా తాడ్వాయి మండలంలో జరిగే మేడారం జాతరకు సమ్మక్క భర్త పగిడిద్దరాజును యాపలగడ్డ గ్రామస్తులే తీసుకెళ్తారు. ఈ క్రమంలో సోమవారం అరెం వంశీయులు పగిడిద్దరాజు గర్భగుడి వద్ద పడగలకు (జెండాలకు), శివసత్తులకు పురాతన కాలంనాటి ఆభరణాలకు పూజారులు, వడ్డెలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక పగిడిద్దరాజు గద్దెల వద్దకు తీసుకెళ్లి అక్కడ పూజలు నిర్వహించారు. పడగలను, నగలు, గజ్జెలు ధరంచిన వడ్డెలు భుజాన పెట్టుకుని ఊరేగింపుతో పయననమయ్యారు. గ్రామ గ్రామం మీదుగా గిరిజన నృత్యాలతో, డప్పు వాయిద్యాల నడుమ ఊరేగింపు నిర్వహించుకుంటూ తీసుకెళ్లారు. యాపలగడ్డ గ్రామ ప్రజలంతా చిన్నా, పెద్దా తేడా లేకుండా నత్యం చేశారు. పగిడిద్ద రాజు పూజలను, ఊరేగింపును అంగరంగ వైభవంగా నిర్వహించారు. వరంగల్ జిల్లా పూనుగొండ్ల పెనకం వంశీయులు లక్ష్మీపురం గ్రామం వద్ద వీరిని కలుసుకుంటారు. రెండు రోజుల పాటు పాదయాత్ర చేసి జాతర ముందురోజు జంపన్న వాగులో బస చేస్తారు. బుధవారం పగిడిద్దరాజుతో పాటు, కొండాయిగూడెం నుంచి గోవిందరాజును, కన్నెపల్లి నుంచి సారలమ్మను ఆయా గ్రామాల పూజారులు తీసుకువస్తారు. ఆ ముగ్గురు వన దేవతలకు మేడారంలోని గర్భగుడిలో ప్రత్యేక పూజలు చేస్తారు. గురువారం నాటికి సమ్మక్క (దేవత)ను చిలకలగుట్ట నుంచి గద్దెల వద్దకు తీసుకువస్తారు. అదేరోజు రాత్రి పగిడిద్దరాజు-సమ్మక్కల దేవతలకు నాగవెళ్లి(పెళ్లి) చేస్తారు. దీంతో నిండు జాతర ప్రారంభమవుతుంది. సమ్మక్కను శనివారం వనానికి తీసుకెళ్లగా జాతర ముగుస్తుంది. తిరిగి అరెం వంశీయులు పగిడిద్ద రాజును పాదయాత్రతో గుండాలకు చేర్చుతారు. అనంతరం ప్రతీ విటా యాపలగడ్డలో పగిడిద్ద రాజు-సమ్మక్కల నాగవెళ్లి జాతరను మార్చి మొదటి వారంలో నిర్వహిస్తామని అరెం వంశీయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కె.రాజశేఖర్, వడ్డెలు, పూజారులు అర్రెం అప్పయ్య, బుచ్చయ్య లక్ష్మినర్సు, చిన్న కాంతారావు, సత్యం, జోగయ్య ఇద్దయ్య, పెద్ద కాంతారావు, నాగేశ్వరావు, సమ్మయ్య, ముత్తయ్య భిక్షం, రమేష్, నాగేష్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



నృసింహ భక్త కుటుంబమే నా ఆస్తి

- అందరూ బాగుండాలి అందులో మనముండాలి
- డా.కృష్ణ చైతన్య స్వామి

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

భద్రాచలం ఆయన ఓ సాధారణ అర్చకులు కానీ అసాధారణ సేవకులు, ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర సరిహద్దు రాష్ట్రాలలో సైతం ఆయన చేస్తున్న సేవలు అమోఘం. ప్రతి సంవత్సరం పేద ధనిక తారతమ్యాలు లేకుండా నృసింహ దీక్షలు వేయించి కొన్ని వందలమందిని అహెూబిలం యాత్రకు తీసుకొని వెళ్లి పరమాత్ముని దర్శనం చేపించి పరశించి పోతున్న ఈ అర్చకులు ఎందరికో మార్గదర్శి. ఆపత్కాలంలో డా.కృష్ణ చైతన్య స్వామి చేసిన సేవలు ఎంతో మందిని ఆశ్చర్యపరిచింది. లోకంలో ఇంకా ఇటువంటి మహాత్ములు ఉన్నారు కాబట్టే ధర్మం నిలబడుతుందనడంలో సందేహం లేదు. మారుమూల పల్లెల్లో ధర్మం గురించి ప్రచారం చేస్తూ హైందవ ధర్మ ఖ్యాతిని విస్తరింపజేయడానికి వారు చేస్తున్న కృషి అభినందనీయం అందుకే ఆ మహాత్ముణ్ణి వరించింది విశ్వగురు వరల్డ్ రికార్డు, ప్రతి నిత్యం స్వామి సేవతో పాటు సమాజసేవ చేస్తూ ప్రతి పేద గడపలో ఆపద అంటే చాలు తాను పెద్ద కొడుకుగా అండగా నిలిచి సేవలందిస్తున్న భక్తులు పాలిట పెన్నిధి ఈ చైతన్య స్వామి. 32 రోజుల నృసింహ దీక్షలు సొంత ఖర్చులతో వేయించి ఎంతో మందిని గర్వాపసి చేసిన ఈ ధర్మనిరతి ఎందరికో స్ఫూర్తి మరెందరికో ఆదర్శం అవకాశం ఉంటే మనమందరం వారు చేస్తున్న సేవల్లో భాగస్వామ్యులమవుదాం ధర్మరక్షణలో మన వంతు సేవలను అందిద్దాం.

విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్
- కలెక్టర్ ప్రియాంక అలాకు ఆదేశం

నవతెలంగాణ-పాల్వంచ



ఓటర్ టర్న్ అవుట్ పెరిగే విధంగా విస్తతంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. స్వీప్ కార్యక్రమాల నిర్వహణ, పెండింగ్ ఓటరు దరఖాస్తులు వంటి పలు అంశాలపై ఆయన సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా, అదనపు కలెక్టర్ పి.రాంబాబు, పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ...ఓటర్ల నమోదుకు జనవరి 1, 2024 ప్రామాణికంగా తీసుకుని అప్పటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో చోటు కల్పిస్తూ ఓటరు జాబితా రూపొందించామని, అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా నూతనంగా నమోదైన ఓటర్ల జాబితా వివరాలను మరోసారి ధ్రువీకరించుకోవాలని ఆయన సూచించారు. పారదర్శకంగా ఓటరు జాబితా రూపొందించడం జరిగిందని ఓటరు జాబితాలో వచ్చే మార్పులపై ఎప్పటి కప్పుడు స్థానిక రాజకీయ పార్టీల ప్రతినిధులకు సమాచారం అందించాలని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకునే విధంగా వినూత్న రీతిలో స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్సులో భద్రాచలం ఆర్డీవో మంగీలాల్, ఇల్లందు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య, కొత్తగూడెం ఆర్‌డీఓ మధు, ఎన్నికల విభాగం సూపరిండెంట్ దారా ప్రసాద్, ఎలక్షన్ సిబ్బంది నవీన్, ఇల్లందు, భద్రాచలం, మణుగూరు, కొత్తగూడెం తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రి ఆకస్మికంగా తనిఖీ

- ఆస్పత్రి నిర్వహణ నిర్లక్ష్యంపై తీవ్ర అసంతృప్తి
- మెరుగైన సేవలందించి ప్రభుత్వ వైద్యంపై నమ్మకాన్ని కలిగించండి
- శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు

నవతెలంగాణ-కొత్తగూడెంటౌన్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ప్రధాన ఆస్పత్రిని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సోమవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని అన్నివార్డులను, డియాలసిస్ సెంటర్‌ను సందర్శించి రోగుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అపరిశుభ్రంగా ఉన్న పరిసరాలు, బాత్రూములు, మరుగుదొడ్ల నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వార్డుల్లో, ఆస్పత్రి ఆవరణలో విద్యుత్ దీపాలు, ఫ్యాన్లు రోగుల సంఖ్యకు అనుగుణంగా ఏర్పాటు చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తొమిదివందల మందికి పైగా ఇన్ పేషెంట్లుగా ఆస్పత్రిలో వైద్య సేవలు పొందుతున్నారని వీరికి సరైన సౌకర్యాలు అందించడంలో నిర్లక్ష్యం వహించడం సరికాదన్నారు. పేద, మధ్యతరగతి వర్గాలే ప్రభుత్వ వైద్యశాలలను సందర్శింస్తారని ఇలాంటివారికి మెరుగైన వైద్య సేవలు అందించి ప్రభుత్వ వైద్యంపై నమ్మకాన్ని కలిగించాల్సిన భాద్యత వైద్యశాఖ అధికారులు, వైద్యులు, సిబ్బందిపై ఉందన్నారు. ఏజెన్సీ మండలాలకు, గ్రామాలకు కేంద్రమైన జిల్లా ఆస్పత్రిలో సరైన వైద్యసేవలు అందడంలేదని ఆరోపణలు వస్తున్నాయని, దీన్ని సరిచేసుకోవాల్సిన భాద్యత జిల్లా వైద్య శాఖపై ఉందన్నారు. అంబులెన్సు సౌకర్యంతో పాటు మరో ఐదు డయాలసిస్ యంత్రాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఈ అంశంపై వైద్యశాఖ మంత్రిని, రాష్ట్ర స్థాయి అధికారులను సంప్రదించి వాటి ఏర్పటికోసం కృషి చేస్తానని తెలిపారు. కొద్ది రోజుల్లో మరోసారి ఆస్పత్రిని సందర్శిస్తానని, అప్పటిలోగా లోటుపాట్లు సరిచేయాలని, లేనిపక్షంలో తగు చర్యకు సిఫార్సు చేయాల్సివస్తుంది హెచ్చరించారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే.సాబీర్ పాషా, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్, ప్రసూతి సూపరింటెండెంట్ లక్ష్మణ్‌రావు, డిసిఎంఎస్ రవిబాబు, డిఎం అండ్ హెచ్వో శిరీష, ఆర్ఎంవో పుష్పలత, స్థానికులు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, ఎస్‌కె. ఫహీమ్, గడ్డం ప్రభాకర్, యు. హరీష్, సత్యనారాయణ, ఖయూమ్ తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్స్ సమస్యల పరిషారాకిని ఉద్యమాలు తప్పవు

నవతెలంగాణ-కొత్తగూడెం



రిటైర్డ్ ఉద్యోగులు అనేక సమస్యలు ఎదుర్కోంటున్నారని, పెన్షనర్స్ ఎదుర్కోంటున్న సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు తప్పవని రాష్ట్ర నాయకులు స్పష్టం చేశారు. సోమవారం కొత్తగూడెంలో యూటిఎఫ్ భవన్‌లో జరిగిన ఆల్ పెన్స్ నర్స్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెంజిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ కార్య క్రమానికి రాష్ట్ర ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలకుర్తి కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు మచ్చ రంగయ్య, రాష్ట్ర కార్యదర్శి కళ్యాణం నాగేశ్వరావు, ఆర్.శ్రీరాములు, టిఎన్ రావు, జిల్లా అధ్యక్షులు చల్లగుల్ల నాగేశ్వరావు, గౌరవ అధ్యక్షులు ఎంవిఎస్ నారాయణ, జిల్లా కోశాధికారి, భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు, భద్రాచలం డివిజన్ నాయకులు రాజబాబు, శివ ప్రసాద్, డివిజన్ కోశాధికారి డి. కృష్ణమూర్తి, డివిజన్ నాయకులు విష్ణు మొలకల సుబ్రహ్మణ్యం, ఐలయ్య, కొత్తగూడెం జిల్లా నాయకులు ఎం.యాదగిరి, సౌహార్ద ప్రతినిధులుగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి. రాజు, జిల్లా కార్యదర్శి ఎస్. కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



108 వాహనంలో పండంటి మగ బిడ్డకు ప్రసవం

నవతెలంగాణ-దుమ్ముగూడెం

మండల పరిధిలోని చెరుపల్లి గ్రామం వద్ద కాన్పు కోసం 108 వాహనం ఎక్కిన ఓ గర్భిణీ కి అదే వాహనంలోనే సిబ్బంది కాన్పు చేసి పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. చెరుపల్లి గ్రామానికి చెందిన గుండి పద్మకు మూడవ కాన్పు కాగా నొప్పులు తీవ్రంగా రావడంతో ఆదివారం అర్ధరాత్రి కుటుంబ సభ్యులు 108 వాహనానికి ఫోన్ చేశారు. హుటా హుటిన ఆ ప్రాంతానికి వెళ్ళిన 108 వాహనంలో గర్భిణీ పద్మను ఎక్కించి భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలిస్తున్నారు. ఈ క్రమంలో 108 వాహనంలో పద్మకు నొప్పులు తీవ్రతరం కాగా ఆ వాహనంలోనే ఉన్న ఈఎన్టి వెంకట్, పైలెట్ అనిల్ లు వాహనాన్ని నిలిపి ఆశా వర్కర్ సుభద్ర స హాయంతో పద్మకు కాన్పును పూర్తి చేశారు. కాగా పద్మ పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది.

యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందాలి

- సీఆర్పిఎఫ్ కమాండెంట్ రితీష్

నవతెలంగాణ-దుమ్ముగూడెం

విద్యార్థులు ఆది నుంచి క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని తద్వారా మానసిక ఉల్లాసంతో పాటు ఉద్యోగ అవకాశాలు కూడా పొందే అవకాశ ఉందని సిఆర్పిఎఫ్ 141 కమాండెంట్ రితీష్ డాకూర్ అన్నారు. సోమవారం మండలంలోని లక్ష్మీనగరం బాలికల ఆశ్రమ పాఠశాలలో జరిగిన వాలీబాల్ పోటీల ఫైనల్ మ్యాచ్కు ఆయన పాల్గొన్నారు. విద్యార్థినులకు జరిగిన వాలీబాల్ క్రీడల్లో మంగవాయిబాడువ, ఏకలవ్య విద్యార్థినులు తలపడగా మంగవాయబాడువ టీం గెలుపొంది ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా ఇరు టీంలకు


బహుమతులు ప్రధానం చేసిన అనంతరం రితీష్ డాకూర్

మాట్లాడారు. యువత ఆది నుంచి క్రీడలను అలవర్చుకోవడం వలన భవిష్యత్లో ఎన్నో ఉద్యోగావకాశాలు పొందవచ్చునని అన్నారు. అసాంఘిక శక్తుల వైపు మళ్ళకుండా విద్యార్థులు పోలీసులు చూపిన మార్గంలో ముందుకు వెళ్ళి సమాజ శ్రేయస్సు కోసం పాటు పడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సెకండ్ కమాండెంట్లు కమల్వీర్, పి.ప్రీతి, అసిస్టెంట్ కమాండెంట్ రిత్వి అర్జున్, దుమ్ముగూడెం సీఐ బొడ్డు అశోక్, ఎస్సైలు కేశవ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటాలి

- కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం

నవతెలంగాణ-పినపాక

వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక దృష్టి సారించిందని పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ మండల అధ్యక్షులు తెలియజేశారు. సోమవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం అధ్యక్షతన నియోజకవర్గ ఏడు మండలాల కాంగ్రెస్ మండల అధ్యక్షులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో పార్లమెంట్ ఎన్నికలు జరగనుండగా తెలంగాణలోని 17 లోక్‌సభ స్థానాలను కైవసం చేసుకోవాలని కాంగ్రెస్ లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఇందులో భాగంగా మహబూబాబాద్ పార్లమెంట్ స్థానం పార్టీ ఎవరికి కేటాయించిన కచ్చితంగా అత్యధిక మెజార్టీతో గెలిపించి తీరుతామని తెలియజేశారు. కాంగ్రెస్ నాయకులు, శ్రేణులను సమాయత్తం చేసే దిశలో పార్టీ కార్యకలాపాలు మొదలుపెట్టామన్నారు. దీనిలో భాగంగా ఇప్పటికే బూత్ కమిటీలు పూర్తి చేశామని తెలిపారు. ఈ సమావేశంలో పినపాక, మణుగూరు, కరకగూడెం, అశ్వాపురం, బూర్గంపాడు, ఆళ్లపల్లి, గుండాల మండలాల అధ్యక్షులు గోడిశాల రామనాథం, పిరినాకి నవీన్, సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, ఓరుగంటి బిక్షమయ్య, దుర్గంపూడి కృష్ణారెడ్డి, పాయం రామ నరసయ్య, ముత్యమాచారి, మైనార్టీ సెల్ జిల్లా నాయకులు మహమ్మద్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

మేడారం జాతరకు సెలవు ప్రకటించండి

- తెలంగాణ ఆదివాసీ గిరిజన అభ్యుదయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ దొర

నవతెలంగాణ-పినపాక

ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఆదివాసీ జాతర అయినటువంటి మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు తెలంగాణ వ్యాప్తంగా ప్రభుత్వం సెలవు దినం ప్రకటించాలని జాతీయ ఆదివాసీ గిరిజన అభ్యుదయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ దొర ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం పినపాక తహశీల్దార్ కార్యాలయంలో సంఘం నాయకులతో కలిసి సూపర్డెంట్ రమేష్ కు వినతి పత్రం అందించారు. అనంతరం సంఘం జిల్లా కార్యదర్శి రామకృష్ణ దొర మాట్లాడుతూ కోట్లాది మందికి కొంగుబంగారమై కోరికలను తీర్చే శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు ప్రభుత్వం సెలవు దినం ప్రకటించకపోవడం శోచనీయమన్నారు. 1994 రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించినప్పటికీ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే జాతర జరుగు 21, 22, 23 తేదీలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనేందుకు సెలవు ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం పినపాక మండల అధ్యక్షులు కొమరం శ్రీను,ప్రధాన కార్యదర్శి కుర్సం సారయ్య పాల్గొన్నారు.

గృహజ్యోతి పథకానికి సహకరించండి

- ఈ బయ్యారం విద్యుత్ శాఖ ఏఈ కావ్య

నవతెలంగాణ-పినపాక

తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన ద్వారా అందిస్తున్న గృహ జ్యోతి పథకానికి రాయితీ పొందేందుకు విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఏఈ కావ్య కోరారు. సోమవారం ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో గల విద్యుత్ శాఖ కార్యాలయంలో మాట్లాడారు. విద్యుత్ శాఖ అధికారులు వినియోగదారుల ఇండ్లకు వచ్చినప్పుడు ఆధార్ కార్డు, రేషన్ కార్డ్, గృహ జ్యోతి దరఖాస్తు ఫారం, కరెంట్ బిల్లు, ఫోన్ నెంబర్, కరెంట్ బిల్లు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. గ్రామాలలో పూర్తి వివరాలు ఇవ్వని వినియోగదారులు ఉంటే స్థానికంగా ఉండే విద్యుత్ శాఖ అధికారులకు ఇవ్వవచ్చని తెలిపారు. ప్రజాపాలన దరఖాస్తు ఫారం, రేషన్ కార్డ్ లేకపోయినా ఆధార్ కార్డ్, ఫోన్ నెంబర్ అందజేసిన సరిపోతుందని తెలిపారు. ఇప్పటికి 93 శాతం ఆన్లైన్ ప్రక్రియ చేశామని తెలియజేశారు. మిగిలిన వారు కూడా స్వచ్ఛందంగా వివరాలు అందజేసి ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏమైనా అనుమానాలు ఉంటే విద్యుత్ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్‌కు విశేష స్పందన

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరభద్రం



నవతెలంగాణ పినపాక

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పినపాకలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన టాలెంట్ టెస్ట్ కు విశేష స్పందన లభించిందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరభద్రం తెలియజేశారు. సోమవారం పినపాక మండలంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి.వీరభద్రం మాట్లాడుతూ మండల స్థాయి టాలెంట్ టెస్ట్ మొదటి రోజు పినపాక, ఇల్లందు, అశ్వారావుపేట మండల కేంద్రాల్లో నిర్వహించగా 3500 మంది విద్యార్థులు హాజరయ్యారని ఆయన తెలిపారు. ఈ పరీక్ష గత 25 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యారంగంలో నిష్ణాతులైన వారిచే ప్రశ్నాపత్రం రూపొందించినట్లు తెలిపారు. 10వ తరగతి పరీక్షలు సమీపిస్తున్న వేళ ఎస్ఎఫ్ఐ నిర్వహించే టాలెంట్ టెస్ట్ విద్యార్థుల మెదళ్ళ మానసిక అభివృద్ధికి ఉత్ప్రేరకంగా ఉంటుందన్నారు. జిల్లా స్థాయిలో రాణించిన మొదటి ముగ్గురికి రూ.5000, 3000, 1500 నగదు తో పాటు షీల్డ్ అందించనున్నట్లు తెలిపారు. టాలెంట్ టెస్ట్ కు జిల్లా ఉపాధ్యక్షులు సందీప్, నాగకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు రామ్ చరణ్, హరీష్ తదితరులు హాజరయ్యారు.

అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట

నవతెలంగాణ-వైరాటౌన్

వైరా మండలం సోమవరం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో సోమవారం శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, పలు రాజకీయ పార్టీల నాయకులు, పాల్గొన్నారు.

వైరా ఏడిఏగా మిట్టపల్లి సతీష్



నవతెలంగాణ-వైరా

వైరా డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు (ఏడిఏ.) అడిషనల్ చార్జి మిట్టపల్లి సతీష్ కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. వైరా ఏడిఏగా దీర్ఘకాలం పనిచేసిన బాబురావు జిల్లాకు బదిలీపై వెళ్లారు. వ్యవసాయ కమీషనర్ హైదరాబాద్ వారి ఉత్తర్వుల మేరకు రైతు శిక్షణా కేంద్రం ఏడిఏ సతీష్ కుమార్‌కు సహాయ వ్యవసాయ సంచాలకులుగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ సందర్భంగా వైరా డివిజన్ పరిధిలోని ఆయా మండలాల వ్యవసాయాధికారులు ఎస్.పవన్ కుమార్, డి.బాలాజీ, నరసింహారావు, ఉమామహేశ్వర రెడ్డి, ఏడిఏ కార్యాలయ సిబ్బంది ఏఈవోలు వాహిని, కమలాకర్, స్వరూప లు పాల్గొని అభినందనలు తెలిపారు.

సిమెంట్ రోడ్డు పనులకు శంకుస్థాపన

ఎర్రుపాలెం : తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్ర మార్క నిధులతో మంజూరైన సిమెంటు రోడ్డుకు సోమవారం శంకుస్థాపన చేశారు. మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో ఐదు లక్షల రూపాయల నిధులతో సిమెంటు రోడ్డు పను లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దేవర కొండ శిరీష, ఎంపీటీసీ సభ్యులు దోమందుల సామేలు, గ్రామ పంచాయితీ మాజీ సర్పంచ్ బొగ్గుల లక్ష్మీ గోవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, నాయకులు బండారు నరసింహారావు పాల్గొన్నారు.

వైరా ఎంవిఐగా వరప్రసాద్ బాధ్యతలు స్వీకరణ



నవతెలంగాణ-వైరా

వైరా ఎంవిఐగా ఏ.వరప్రసాద్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు వైరా ఎంవిఐగా పనిచేసిన శంకర్ నాయక్ ఆసిఫాబాద్ జిల్లా నాగపూర్ సరిహద్దులోని వాంకిడి చెక్పోస్ట్ కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో వైరా ఎంవిఐగా వరప్రసాద్ ను నియమించారు. స్థానిక ఎంవిఐ కార్యాలయంలో సోమవారం బాధ్యతలు స్వీకరించిన వరప్రసాద్ తనను కలిసిన విలేకరులతో మాట్లాడారు. వాహన చోదకులు రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరూ బాధ్యత అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి వాహనానికి అన్ని డాక్యుమెంట్లతో పాటు వాహనం నడిపే డ్రైవర్ కు తప్పనిసరిగా లైసెన్స్ ఉండాలని చెప్పారు. వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం పరిధిలో ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలు పాటించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు.

అందరి ప్రయాణం... మేడారం వైపు

- తరలిపోతున్న సందర్శకులు
- ఖాళీ అవుతున్న పల్లెలు..

నవతెలంగాణ -బూర్గంపాడు

రెండేళ్లకు ఒకసారి జరిగే మహా కుంభమేళాగా పేరుగాంచిన మేడారం సమ్మక్క సారక్క మహా జాతరకు పల్లె పల్లెలు తరలిపోతున్నాయి.. పిల్లా జల్లాలతో.. వయసు బేధం లేకుండా అందరూ మేడారం సమ్మక్క సారక్కను దర్శించుకుందామని ఆశతో పయనం అయిపోతున్నారు.. దీంతో పల్లెలన్నీ ఖాళీ అవుతూ మేడారం వైపు కదులు తున్నాయి.. ఒకప్పుడు మహా జాతరకు తరలి వెళ్లాలంటే పిల్లా జల్లాలతో వృద్ధులతో కుటుంబ సమేతంగా బండి వెనుక బండి కట్టి బండిలో ప్రయాణమై మేడారం జాతరకు వెళ్లేవారు. మారు తున్న కాలంలో ఎడ్లబండ్లు మాయమై పోగా ట్రాక్టర్లతో ట్రాక్టర్ వెనక ట్రాక్టర్లు పెట్టి ఈ జాతరకు తరలి వెళ్తున్నారు.

మహా మేడారం జాతరకు...

ప్రతి రెండు సంవత్సరాలకు ఒక సారి జరిగే మేడారం



గిరిజన కుంభమేళా మహా జాతరకు ఇప్పటికే పెద్ద మొత్తంలో భక్తులు చేరుకొని అమ్మ వార్లను దర్శించుకొని మొక్కులు తీర్చుకుంటున్నారు. కోరుకున్న భక్తులకు కొంగుబంగారంగా పిలువబడే సమ్మక్క, సారలమ్మ జాతరకు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి భక్తులు మూడు రోజులు మకాం వేసి వంటావార్పు నిర్వహించి గడుపుతారు. మండల కేంద్రంలోని ముదిరాజ్ బజార్, గౌతమీపురం కాలనీలకు చెందిన నుండి మేడారం మహా జాతరకు మేళా తాళాలతో దేవర పునకాలతో, మేకపోతులతో 50 ట్రాక్టర్ల ద్వారా పలు వాహనాల ద్వారా సోమవారం ఉదయం పిల్లా జల్లాతో బయలు దేరారు. భద్రాచలం, పినపాక అసెంబ్లీ నియోజకవర్గాల లోని ప్రతి పల్లె నుంచి ప్రజలందరూ మేడారం మహా జాతరకు ట్రాక్టర్లు, ఆటోలు, బస్సులు, మినీ డీసీఎం వాహనాలు ద్వారా తరలిపోతున్నారు. భద్రాచలం నియోజకవర్గంలోని దుమ్ముగూడెం, చర్ల, భద్రాచలం, వెంకటాపురం, పినపాక నియోజకవర్గంలోని బూర్గంపాడు, అశ్వాపురం , మణుగూరు, పినపాక, కరక గూడెం, గుండాల తదితర మండలాలలోని పల్లె నుంచి భక్తులు తరలి వెళ్తున్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రానికి సమీపంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పోలవరం ముంపు ప్రాంతాలైన కుక్కునూరు, వేలేరు పాడు, ఎటపాక, కూనవరం, వీఆర్ పురం ప్రాంతాల నుంచి ఈసారి భక్తులు పెద్ద ఎత్తున వివిధ రకాల వాహనాల ద్వారా తరలి వెళ్తూ అమ్మవార్లను దర్శించుకునేందుకు వెళ్తున్నారు.

రాజ్యాంగ వ్యవస్థలన్నింటిని నాశనం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు

నవతెలంగాణ- బోనకల్

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ వ్యవస్థలు అన్నింటిని నాశనం చేస్తుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు ఘాటుగా విమర్శించారు. మండల కేంద్రంలోని వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల భవనంలో సీపీఐ(ఎం) మండల స్థాయి విస్తృత సమావేశం వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి బంధం శ్రీనివాసరావు అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఈ నెల 16న నిర్వహించిన భారత బంద్ విజయవంతంగా జరిగిందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదేళ్లు పూర్తయింది అన్నారు. అయినా రైతాంగ, కార్మిక వర్గ, ప్రజా సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారన్నారు. నిరుద్యోగం గత 50 సంవత్సరాల గరిష్ట స్థాయికి చేరిందని విమర్శించారు. ప్రపంచంలోనే 125 దేశాలలో ఆకలిలో భారత్ 111వ స్థానంలో ఉందని విమర్శించారు. మానవాభివృద్ధిలో 191 దేశాల్లో భారతదేశం 132వ స్థానంలో ఉందన్నారు. 2023లో బిజెపి ప్రభుత్వం కార్పోరేట్లకు 2.14 లక్షల కోట్ల బ్యాంకు రుణాలను మాఫీ చేసిందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను, సహజ వనరులను బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ల పరం చేస్తుందని విమర్శించారు. వ్యూహాత్మక అమ్మకాల పేరుతో ప్రభుత్వ రంగ సంస్థల్లో 100 శాతం వాటాలను బిజెపి ప్రభుత్వం తెగ నమ్ముతుందని విమర్శించారు. కార్పోరేట్లు ఎగ్గొట్టిన రుణాలతో ప్రభుత్వ రంగ బ్యాంకులను నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. ఈ విధానాలు ఉద్యోగుల భద్రతతో పాటు దేశ ఆర్థిక స్వావలంబనకే ముప్పుతెస్తున్నాయన్నాయని విమర్శించారు. అనేక త్యాగాలతో పోరాడు సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడలు తీసుకువచ్చి కార్మికులను వీధిన పడేసిందని విమర్శించారు. 2014లో స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు రైతుల పండించిన పంటలకు మినిమం సపోర్ట్ ప్రైస్ చెల్లిస్తామని ఇచ్చిన హామీని బిజెపి ప్రభుత్వం తుంగలో తొక్కిందని విమర్శించారు. అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర ఏసి 2 ప్లస్ 50 శాతం ఉండేలా చట్టబద్ధత కల్పించాలని, కేరళ తరహా రణ విమోచన చట్టం తీసుకురావాలని, అన్ని బ్యాంకింగ్ సంస్థల నుండి ఒకేసారి రుణమాఫీ



చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యుత్ సవరణ చట్టం ద్వారా విద్యుత్తు రంగాన్ని ప్రైవేటీకరణ వెంటనే నిలుపుదల చేయాలని, మూడు రైతు చట్టాల సందర్భంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు మాట్లాడారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు తుళ్లూరు రమేష్, గుగులోతు పంతు, కిలారి సురేష్, జొన్నలగడ్డ సునీత, కూచిపూడి మురళీకృష్ణ, పెద్దప్రోలు కోటేశ్వరరావు, బంధం వెంకటరాజ్యం, బండి శ్రీనివాసరావు, కొండ నాగేశ్వరరావు, బొప్పాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గృహజ్యోతి లబ్దిదారులకు ఆధార్ కార్డు తప్పనిసరి



నవతెలంగాణ - బోనకల్

గృహజ్యోతి లబ్దిదారులకు ఆధార్ కార్డును తప్పనిసరి చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని క్షేత్ర స్థాయిలో విద్యుత్ పంపిణీ సంస్థలు - డిస్కంలు అమలు చేయనున్నట్లు ప్రకటించింది. డిస్కంలకు చెందిన సిబ్బంది క్షేత్ర స్థాయి పరిశీలనకు వచ్చినప్పుడు తప్పనిసరిగా ఆధార్ కార్డును చూపించాలని లబ్దిదారులకు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఆధార్ కార్డు పరిశీలనతో పాటు లబ్ధిదారుల బయోమెట్రిక్ ను తీసుకుంటారని ప్రభుత్వం తెలిపింది. ఒకవేళ బయోమెట్రిక్ సరిగ్గా పనిచేయకుంటే వారి ఐరీస్ ను స్కాన్ చేస్తారని ప్రభుత్వం ఉత్తర్వులలో పేర్కొంది. బయోమెట్రిక్ పరికరాలు పనిచేయకపోతే ఆధార్ నంబరును నమోదు చేయగానే దాని యజమాని సెల్ ఫోన్ కు వచ్చే ఓటీపీ ద్వారా ధ్రువీకరించాలని సూచించింది. ఈ సమాచారం ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలని డిస్కంలను ఆదేశించింది. లోపాలు తలెత్తినా వాటిని పరిష్కరించి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తామని ప్రభుత్వ స్పష్టం చేసింది. ఆధార్ లేకపోతే వెంటనే దరఖాస్తు చేసుకొని అందుకు సంబంధించిన ఆధారాలను విద్యుత్ శాఖ అధికారులకు చూపించాలని కోరారు. ఆధార్ జారీ అయ్యేవరకు ఏదైనా ఇతర గుర్తింపు కార్డు విద్యుత్ సిబ్బందికి అందజేయాలని విద్యుత్తు వినియోగదారులను కోరారు. బ్యాంకు లేదా పోస్టాఫీసు పాస్‌బుక్‌లో ఖాతాదారుడి ఫొటోతో ఉన్న జిరాక్స్, పాస్‌కార్డు, పాస్‌పోర్టు, ఓటరు గుర్తింపు కార్డు, ఉపాధి హామీ పథకం గుర్తింపు కార్డు, కిసాన్ పాస్‌బుక్, డ్రైవింగ్ లైసెన్స్, రేషన్‌కార్డు, ఎవరైనా గెజిటెడ్ అధికారి లేదా ఎమ్మార్వో ఇచ్చిన ధ్రువీకరణ పత్రాలలో ఏదో ఒకటి విద్యుత్ సిబ్బందికి చూపించి పేర్లు నమోదు చేసుకోవచ్చని ఇంధనశాఖ అధికారులు స్పష్టం చేశారు. అందుకు సంబంధించిన సమాచారం ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలని డిస్కంలను ఆదేశించింది. అర్హులైన ప్రతి ఒక్కరికి గృహజ్యోతి పథకం వర్తింప చేయటమే ప్రభుత్వ లక్ష్యం అని ఆ ఉత్తర్వులలో స్పష్టం చేసింది.

ప్రతిభా పరీక్షలతో పెరుగనున్న మేధస్సు

- ఆస్పత్రి అభివృద్ధికి నిధులు మంజూరు ఎమ్మెల్యే జారె

నవతెలంగాణ-అశ్వారావుపేట

ప్రతిభా పరీక్షలు తరుచూ రాయడంతో పరీక్షలు అంటే భయంపోతుందని, తెలివితేటలు పెరిగి మేధస్సు పెంపొందుతుందని స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. అలాగే విద్యతో పాటు క్రీడా నైపుణ్యం పెంపొందించుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. మేధా శక్తిని పెంచుకోవటానికి శారీరక, మానసిక ఉల్లాసం, స్నేహ భావం క్రీడలతో సాధ్యం అని స్పష్టం చేశారు. నియోజక వర్గం కేంద్రం అయిన అశ్వారావుపేటలో సోమవారం ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించారు. విద్యార్థులతో ముచ్చటించారు. ఇటీవల జరిగిన చెకుముకి పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీలకు నగదు ప్రోత్సాహంతో పాటు ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం ప్రతి విద్యార్థి ప్రగతి ప్రణాళికలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని పాఠశాల ఉపాధ్యాయులకు సూచించారు. గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థుల విద్యా నైపుణ్యాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సి.హెచ్ వెంకయ్య, ఉపాధ్యాయులు జయశ్రీ, సుజాత, ముస్లిం మైనార్టీ పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ సంగీత, ఈ.ఓ గజవల్లి హరిక్రిష్ణలు ఉన్నారు.

ఆసుపత్రికి రూ.24.50 లక్షలు మంజూరు

అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రి మౌళిక వసతుల ఏర్పాటుకు రూ.24.50 లక్షల నిధులు మంజూరు అయినట్లు ఎమ్మెల్యే 'జారె' తెలిపారు. ఆసుపత్రిలో మార్చురీతో పాటు అవసరమైన వసతులు కల్పించనున్నట్లు తెలిపారు. అలాగే డయాలసిస్



కేంద్రానికి అవసరమైన వైద్యులు, వసతులను ప్రభుత్వం కల్పించనుందని చెప్పారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళిన వెంటనే సానుకూలంగా స్పందించి నిధులు మంజూరుకు అంగీకరించినట్లు వివరించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు రమేష్, చెన్నకేశవ రావు, వీరభద్రరావు, సత్యవరపు తిరుమల బాలగంగాధర్, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు పాషా తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పథకాలు అర్హులకు అందించేందుకు కృషి చేస్తా

- ఎంపీడీవో చంద్రమౌళి

నవతెలంగాణ తల్లాడ



ప్రభుత్వ పథకాలు అర్హులకు అందించేందుకు కృషి చేస్తానని మండల ప్రజలు సహకరించాలని ఎంపీడీవో మెట్టకుల చంద్రమౌళి కోరారు, సోమవారం లేక మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు నుండి తల్లాడ వచ్చానని తెలిపారు మండల నాయకులు ప్రజల సహకారంతో మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తానన్నారు, ప్రజా ప్రతినిధులు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు,

మాస్ లైన్ పోస్టల్ ఆవిష్కరణ

నవతెలంగాణ కల్లూరు

మార్చి 3, 4, 5 తేదీలలో ఖమ్మంలో జరుగు సిపిఐఎంఎల్ ప్రజాపంథా, విప్లవ పార్టీల ఐక్యత మహాసభలను జయప్రదం చేయాలని కల్లూరులో సోమవారం పోస్టల్ ఆవిష్కరిమచారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి కే పుల్లారావు మాట్లాడుతూ... 3న ఖమ్మంలో బహిరంగ సభకు రైతులు, కార్మికులు, ఉద్యోగ సంఘాలు, రైతు కూలీలు వేలాది సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

ఎస్సై మధుబాబుని మర్యాదపూర్వకంగా కలిసిన సీపీఐ(ఎం) నాయకులు

నవ తెలంగాణ - బోనకల్

బోనకల్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా అధికార బాధ్యతలు స్వీకరించిన కడగండ్ల మధుబాబుని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు, మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు స్థానిక పోలీస్ స్టేషన్లో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోనకల్ మండలం రాజకీయ చైతన్యానికి మారుపేరన్నారు. శాంతి భద్రతలను కాపాడటంలో, నేరస్తులను పట్టుకోవడంలో, పార్లమెంటు ఎన్నికల నిర్వహణ సందర్భంలో సీపీఐ(ఎం) పూర్తిస్థాయిలో సహకరిస్తుందని ఎస్ఐకి హామీ ఇచ్చారు. న్యాయం కోసం పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని ఎస్ఐ అని కోరారు. కేవలం పైరవీల కోసమే వచ్చేవారిపట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులతో నేరుగా మాట్లాడి వారికి న్యాయం చేయాలని కోరారు. బోనకల్ పోలీస్ స్టేషన్ కు జిల్లాలను ప్రత్యేకమైన గుర్తింపు ఉందన్నారు. ఇటీవల మండలంలో వరుస దొంగతనాలు జరుగుతున్నాయని, రాత్రి సమయంలో పెట్రోలింగ్ నిర్వహించి దొంగతనాలను నిరోధించాలని ఎస్సైని కోరారు. దీంతో ఎస్సై స్పందిస్తూ పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు తప్పనిసరిగా న్యాయం చేస్తానన్నారు. మండలంలో ఏదైనా అసాంఘిక కార్యక్రమాలు, సంఘటనలు జరిగితే తమకు సమాచారం అందించాలని ఎస్సై వారిని కోరారు. వారి వెంట సీపీఐ(ఎం) మండల నాయకులు బంధం శ్రీనివాసరావు, కిలారి సురేష్ ఉన్నారు.

విగతజీవిగా యువకుడు

- వైద్యుల నిర్లక్ష్యం అంటూ పోలీసులకు బాధితుని తండ్రి ఫిర్యాదు

నవతెలంగాణ-తల్లాడ



ఆర్ఎంపీ, ఖమ్మం వైద్యుల నిర్లక్ష్యం కారణంగా తమ కుమారుడు ఆరోగ్యం క్షీణించిందని బాధితుని తండ్రి బొగ్గుల జగన్మోహన్ రెడ్డి ఆరోపించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని, లక్ష్మీపురం గ్రామానికి చెందిన బొగ్గుల జితేందర్ రెడ్డి(27) అవివాహితుడు. మిట్టపల్లి గ్రామంలో ఆటోమొబైల్ షాప్ నిర్వహిస్తున్నాడు. ఈనెల 7న చలితో జ్వరం వచ్చింది. కుర్నవల్లి గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యుడు వేమిరెడ్డి సత్యనారాయణరెడ్డి నాలుగు రోజులు వైద్యం చేశారు. నాల్గవ రోజు ఒళ్లంతా వాపు వచ్చింది. ఖమ్మంలోని ఓ ఆసుపత్రికి వెళ్ళమని గ్రామీణ వైద్యుడు సలహా ఇచ్చాడు. అక్కడ మూడు రోజులు వైద్యం చేసిన అనంతరం, పరిస్థితి విషమించిందని, హైదరాబాద్ యశోద ఆసుపత్రికి తీసుకువెళ్లాలని ఖమ్మం వైద్యులు తెలిపారన్నారు. హైదరాబాదులో నాలుగు రోజులు వైద్యం చేయించాం, 8 లక్షల వరకు ఖర్చయ్యాయి, అయినా గ్యారెంటీ చెప్పలేమని డ్రగ్ రియాక్షన్ వచ్చిందని యశోద వైద్యులు తెలిపారు. ఖర్చులు భరించలేక నిమ్స్ ఆస్పత్రికి తరలించాం, ఆర్గాన్స్ అన్ని దెబ్బతిన్నాయని వైద్యులు తెలపడంతో, ఖమ్మం న్యూ హెూప్ ఆస్పత్రిలో ప్రస్తుతం వైద్యం చేయిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కోలుకోవడం కష్టమని, వైద్యులు చెబుతున్నారని, గ్రామీణ వైద్యుడు ఖమ్మం ఇండస్ వైద్యులు కుమ్మక్కై లోపాయికారీ ఒప్పందాలు చేసుకొని, డ్రగ్ రియాక్షన్ అనే విషయాన్ని తమకు తెలుపకుండా 8 రోజులు వైద్యం చేసి, తమను మోసం చేశారని నిర్లక్ష్యంగా వ్యవహరించి తన కుమారుని విగత జీవిగా మిగిల్చిన వైద్యులపై తగిన చర్య తీసుకుని తమకు న్యాయం చేయాలంటూ, బాధితుని తండ్రి సోమవారం తల్లాడ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

పోలీస్ కమిషనర్‌ని కలిసిన ఖమ్మం రూరల్, ట్రాఫిక్ ఏసీపీలు

నవతెలంగాణ-ఖమ్మం



ఖమ్మం రూరల్ ఏసీపీగా భాధ్యతలు స్వీకరించిన బి.తిరుపతిరెడ్డి, ట్రాఫిక్ ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన బి. శ్రీనివాసులు సోమవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

వర్గ పోరాటాలతోనే దోపిడీ లేని సమాజం సాధ్యం

- ఘనంగా వేదగిరి శ్రీనివాసరావు వర్ధంతి

నవతెలంగాణ-వైరాటౌన్



వర్గ పోరాటాలతోనే దోపిడీ లేని సమాజం సాధ్యం అవుతుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు అన్నారు. సోమవారం వైరా సీపీఐ(ఎం) కార్యాలయంలో వైరా స్టడీ సర్కిల్ వ్యవస్థాపక సభ్యులు, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు వేదగిరి శ్రీనివాసరావు నాలుగు వర్ధంతిని వైరా స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్ అధ్యక్షతన జరిగిన సభలో బొంతు రాంబాబు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల పైన పన్నుల భారం వేసి వచ్చిన ఆదాయం కార్పొరేట్ సంస్థలకు రాయితీలు ఇవ్వడం ద్వారా ఖర్చు చేస్తుందని అన్నారు. భారత దేశ అభివృద్ధి, సంపద వ్యక్తులు వద్ద కేంద్రీకృతమై పేదరికం, నిరుద్యోగం పెరుగుతుందని, అసమానతల అభివృద్ధి ఆర్థిక సంక్షోభంకు దారితీస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) వైరా మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, పారుపల్లి కృష్ణారావు, ఎస్.కె జమాల్, మందడపు రామారావు, రాములు, తోట కృష్ణవేణి, ప్రేమ్, నాగరాజు, అబ్బాస్, మెహిరన్నబెగం, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

బుర్రి రవి మరణం పార్టీకి తీరని నష్టం

ఎర్రుపాలెం : సీపీఐ(ఎం) సిద్ధాంతాలకు కట్టుబడి తుది శ్వాస వరకు పార్టీ నాయకుడిగా కొనసాగాలని గ్రామంలో పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేసిన బుర్రి రవి ఈరోజు మన మధ్యలో లేకపోవటం పార్టీకి తీరని నష్టమని సీఐటీయూ మండల ఆర్గనైజర్ సగ్గుర్తి సంజీవరావు పేర్కొన్నారు. గత కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి బుర్రి రవి మృతి చెందారు. రామాపురం గ్రామంలో రవి దశ దిశ కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ నాయకులు రవి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సాను భూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నాగుల వంచ వెంకట్రామయ్య, కూడెల్లి నాగేశ్వరరావు, లగడ పాటి అప్పారావు, మాదల వెంకట నర్సయ్య, గవరరా జు రాములు, తాళ్లూరి వెంకటనారాయణ, దూదిగం బసవయ్య, కోటి సుబ్బారెడ్డి, పెండ్లి వెంకయ్య, వేముల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

అమరనేని విఠలమ్మ మృతికి రాంబాబు నివాళులు

నవతెలంగాణ-వైరాటౌన్

మండలంలోని గోల్లెనపాడు గ్రామానికి చెందిన అమరనేని విఠలమ్మ (96) వయో భారంతో ఆదివారం రాత్రి మృతి చెందారు. విఠలమ్మ పార్థివ దేహానికి సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారితోపాటు మండల కార్యదర్శివర్గ సభ్యులు కిలారు శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు కోణిదెన కోటేశ్వరరావు, నల్లమోతు వెంకటనారాయణ, శాఖ కార్యదర్శి అమరనేని వెంకటేశ్వరరావు, ఎంపిటిసి కిలారు లక్ష్మి తదితరులు నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులు అమరనేని అప్పారావు, రాంప్రసాద్ కు సానుభూతి తెలిపారు.

బిజినెస్



పాక్ జీడీపీని మించిన టాటా గ్రూపు

- రూ.30 లక్షల కోట్లకు మార్కెట్ విలువ

న్యూఢిల్లీ : ఉప్పు నుంచి సాఫ్ట్‌వేర్ రంగాల్లో రారాజుగా ఉన్న టాటా గ్రూప్ కంపెనీల మార్కెట్ విలువ పాకిస్తాన్ జిడిపిని మించిపోయింది. గడిచిన ఏడాది కాలంలో టాటా గ్రూప్‌లోని లిస్టెడ్ కంపెనీలు స్టాక్ మార్కెట్‌లో భారీగా రాబడిని ఆర్జించాయి. దాంతో టాటా గ్రూప్ ఉమ్మడి మార్కెట్ విలువ 365 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.30లక్షల కోట్లు)గా నమోదయ్యింది. ఇది పాక్ ఆర్థిక వ్యవస్థ కంటే ఎక్కువ. పాక్‌లో ప్రస్తుతం నెలకొన్న రాజకీయ అస్థిరత, రుణ సంక్షోభం, ద్రవ్యోల్బణంతో ఒత్తిడిలో ఉంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ (ఐఎంఎఫ్) అంచనాల ప్రకారం.. పాక్ జీడిపి 341 బిలియన్ డాలర్లుగా ఉంది.

టాటా గ్రూప్‌నకు చెందిన అన్ని లిస్టెడ్ కంపెనీల్లో ఒక్క టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) మార్కెట్ విలువనే 170 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.15 లక్షల కోట్లు)గా ఉంది. టాటా గ్రూప్ కంపెనీలన్నీ మొత్తం గ్రూప్ మార్కెట్ విలువ పెరుగుదలకు దోహదం చేస్తున్నాయి. టాటా మోటార్స్ షేర్లు కేవలం ఏడాది సమయంలోనే 110శాతం పెరిగాయి. టాటా టెక్నాలజీస్, టిఆర్ఎఫ్, బెనారస్ హోటల్స్, టాటా ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్, టాటా మోటార్స్, ఆటోమొబైల్ కార్పొరేషన్ ఆఫ్ గోవా, ఆర్ట్సన్ ఇంజినీరింగ్ తదితర షేర్లు మంచి వృద్ధిని నమోదు చేశాయి. టాటా గ్రూపులోని 25 కంపెనీలు స్టాక్ మార్కెట్ లిస్టింగ్‌లో ఉన్నాయి.

ఆస్ట్రేలియా లిథియం గనులపై కోల్ ఇండియా దృష్టి



న్యూఢిల్లీ: ఆస్ట్రేలియాలోని లిథియం గనులపై దృష్టి పెట్టామని ప్రభుత్వ రంగంలోని కోల్ ఇండియా ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ పిఎం ప్రసాద్ తెలిపారు. ఇందుకోసం ఆ దేశంతో ప్రాథమిక చర్చలు జరుగుతున్నాయన్నారు.

ప్రస్తుత ఆర్థిక సంవత్స రంలో తాము 780 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని చేరనున్నా మన్నారు. ఈ నెల చివరి వారంలో భారత గనుల మంత్రిత్వ శాఖ నిర్వహించ నున్నట్లు పలు మినరల్ గనుల వేలంలో కోల్ ఇండియా మూడు బిడ్డింగ్‌లు వేయనుందన్నారు. ఆస్ట్రేలియాలోని లిథియం, నికెల్ మైన్లను పొందడానికి ఫిబ్రవరి 26న జరగనున్న బిడ్డింగ్‌లో పాల్గొననున్నట్లు సమాచారం.

అపోలో మైక్రో సిస్టమ్ విస్తరణ

apollo microsystems

హైదరాబాద్ : ఎలక్ట్రో మెకానికల్ సొల్యూషన్స్ డిజైన్ రంగంలోని అపోలో మైక్రో సిస్టమ్స్ లిమిటెడ్ కొత్తగా ఇంజినీయస్ డిఫెన్స్ సిస్టమ్స్ (ఐపిఐడిఎస్) కోసం ఇంటిగ్రేటెడ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. హైదరాబాద్‌లోని హార్డ్‌వేర్ పార్క్‌లో ఇప్పటికే కేటాయించిన 2.5 ఎకరాల భూమికి ప్రక్కనే ఉన్న అదనంగా 2.5 ఎకరాల భూమి కోసం దరఖాస్తు చేసుకోవడం జరిగిందని పేర్కొంది. ఐదు ఎకరాల భూమిలో ఐపిఐడిఎస్ స్థాపనకు వినియోగించ బడుతుందని పేర్కొంది. ఇందుకోసం రూ.210 కోట్ల పెట్టుబడుల ప్రణాళికలు రూపొందించినట్లు వెల్లడించింది.

డివీపీతో ఎల్గీ ఎక్విప్‌మెంట్ ఒప్పందం

న్యూఢిల్లీ : ప్రపంచంలోని ప్రముఖ ఎయిర్ కంప్రెసర్ తయారీదారులలో ఒకటైన ఇటలీకి చెందిన డివిపి వాక్యూమ్ టెక్నాలజీ ఎస్‌పిఎతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఎల్గీ ఈక్విప్‌మెంట్ తెలిపింది. ఇందులో భాగంగా భారత్‌లో డివిపికి చెందిన యాజమాన్య వాక్యూమ్ ఉత్పత్తులను తయారు చేయనున్నట్లు పేర్కొంది. అదే విధంగా ఆ సంస్థ ఉత్పత్తులను పరీక్షించడం, విక్రయించడం కూడా చేయనున్నట్లు ఎల్గీ పేర్కొంది.

దావంగెరె షుగర్ లాభాల్లో 144 శాతం వృద్ధి

హైదరాబాద్ : చక్కెర ఉత్పత్తి కంపెనీ దావంగెరె 2023 డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో 144.11 శాతం వృద్ధితో రూ.5.61 కోట్ల నికర లాభాలు సాధించినట్లు ప్రకటించింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.2.30 కోట్ల లాభాలు నమోదు చేసింది. కాగా ఇదే సమయంలో రూ.93.07 కోట్లుగా ఉన్న అమ్మకాలు.. గడిచిన త్రైమాసికంలో 15.85 శాతం తగ్గి రూ.78.31 కోట్లుగా నమోదయ్యాయి. కంపెనీ బోర్డు సమావేశంలో వ్యర్థ మొలాసిస్ కిణ్వ ప్రక్రియను ధృవీకృత కార్బన్ డైయాక్సైడ్, డ్రై ఐస్‌గా మార్చడానికి రూ.3 కోట్లతో ప్లాంట్ ఏర్పాటుకు ఆమోదం తెలిపారని ఆ సంస్థ పేర్కొంది.

బాలాజీ టెలీఫిల్మ్స్‌కు రూ.490 కోట్ల రెవెన్యూ

హైదరాబాద్ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్‌తో ముగిసిన తొమ్మిది మాసాల కాలంలో బాలాజీ టెలిఫిల్మ్ 8.5 శాతం వృద్ధితో రూ.490 కోట్ల రెవెన్యూ నమోదు చేసినట్లు తెలిపింది. ఇంతక్రితం 2022-23 ఇదే సమయంలో రూ.448.3 కోట్ల ఆదాయాన్ని ప్రకటించింది.

గడిచిన డిసెంబర్ త్రైమాసికంలో రూ.138.3 కోట్ల ఆదాయాన్ని నమోదు చేసినట్లు పేర్కొంది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.165.4కోట్ల రెవెన్యూ ఆర్జించింది. సంస్థ రూ.214 కోట్ల నిధుల సమీకరణ యోచనలో ఉంది.

మ్యాక్స్ 500 స్టోర్లకు చేరిక

పూణె : ప్రముఖ ఫ్యాషన్ ఉత్పత్తుల రిటైలర్ మ్యాక్స్ భారత్‌లో 500 స్టోర్లకు విస్తరించినట్లు ప్రకటించింది. ఈ స్టోర్‌ను పూణెలో తెరవడంతో నూతన మైలురాయికి చేరినట్లు పేర్కొంది. భారత్‌లో తాము 2006లో ప్రస్థానాన్ని ప్రారంభించినట్లు తెలిపింది. నాలుగు కోట్ల కుటుంబాలను ఆకర్షించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు మ్యాక్స్ ఫ్యాషన్ ప్రెసిడెంట్, డిప్యూటీ సిఇఒ సుమిత్ చంద్నా పేర్కొన్నారు. ఈ ఏడాది కొత్తగా 50 పైగా స్టోర్లను తెరువాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.





నత్తనడకన రైల్వే ప్రాజెక్టులు

848 ప్రాజెక్టుల అమలులో మూడేండ్ల జాప్యం
ఖజానాపై తప్పని అదనపు భారం



న్యూఢిల్లీ : దేశంలో అనేక రైల్వే ప్రాజెక్టులు నత్తనడక నడుస్తున్నాయి. 848 ప్రాజెక్టుల అమలులో సగటును మూడు సంవత్సరాలకు పైగా జాప్యం జరుగుతోంది. ఒక్కో ప్రాజెక్ట్ విలువ రూ.150 కోట్లకు పైగా ఉంటుందని 'హిందూ బిజినెస్‌లైన్' పత్రిక తెలిపిం ది. మొత్తం 1,820 ప్రాజెక్టుల్లో 56 ప్రాజెక్టులు షెడ్యూలు కంటే ముందే పూర్తవుతున్నాయని, 431 ప్రాజెక్టుల వ్యయం పెరిగిపోయిందని, 268 ప్రాజెక్టుల విషయంలో జాప్యం జరగ డతో పాటు ఖర్చు కూడా పెరిగిందని ఆ పత్రిక వివరించింది. 848 ప్రాజెక్టు ల అమలులో సగటున 36.59 నెలల జాప్యం జరిగింది. దీంతో ప్రాజెక్టుల వ్యయం 18.5% పెరిగింది. లలిత్‌పూర్-సాత్నా-రేవా-సింగ్రౌలీ రైల్వే లైన్ ప్రాజెక్టు అమలులో ఏకంగా 16 సంవత్సరాల జాప్యం జరి గింది. ఉధంపూర్-శ్రీనగర్- బారా ముల్లా ప్రాజెక్టు అమలులో రికార్డు స్థాయిలో 21 సంవత్స రాల 3 నెలల జాప్యం జరిగింది. మౌలిక సదుపా యల అభివృద్ధికి సంబంధించిన ప్రాజెక్టుల అమలులో కూడా జాప్యం జరుగుతోంది. 2022లో 56 ప్రాజెక్టు లు ఆలస్యమైతే గత సంవత్సరం 98 ప్రాజెక్టుల అమలులో జాప్యం జరిగింది.దేశంలో మౌలిక సదుపాయా లకు సంబంధించి 24 రంగాలు ఉండగా ప్రాజెక్టుల జాప్యం విషయం లో రైల్వేలు రెండో స్థానంలో ఉన్నాయి. రోడ్డు రవాణా, రహదారుల రంగం మొదటి స్థానంలో ఉంది. 800 ప్రభుత్వ ప్రాజెక్టుల్లో జాప్యం కారణం గా 2022 డిసెంబర్ నాటికి రూ.4.5 ట్రిలియన్ల అదనపు వ్యయం జరిగిం దని గత సంవత్సరం ప్రభుత్వం రాజ్య సభకు తెలియజేసింది. రూ.20.4 ట్రిలియనతో 1,438 ప్రాజెక్టులు చేప ట్టాలని ప్రభుత్వం భావించగా వాటి వ్యయం 2022 డిసెంబర్ నాటికి రూ.24.9 ట్రిలియన్లకు చేరింది.

మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీస్: యూనిట్ నం. 203, అమిత్ బిల్డింగ్, పిరమల్ అగస్త్య కార్పొరేట్ పార్క్, అగ్నిమాపక దళం స్టేషన్ ఎదురుగా కమని జంక్షన్, L.B.S. మెయిన్ రోడ్, కుర్లా (పశ్చిమ) ముంబై - 400 070

బ్రాంచి కార్యాలయం: ఇంటి నెం : 12-85/45, 2వ అంతస్తు, సూర్య లాడ్జ్ ఎదురుగా, హుజూరునగర్ రోడ్, కోదాడ, సూర్యాపేట జిల్లా, తెలంగాణ-508206.


స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు) See rule 8(1)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ మరియు ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు - 2002 పరిధిలో ఈ క్రింది సంతకందారు మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇప్పటి నుండి MRHFL గా పరిగణించునది), కార్పొరేట్ ఆఫీస్: యూనిట్ నం. 203, అమిత్ బిల్డింగ్, పిరమల్ అగస్త్య కార్పొరేట్ పార్క్, అగ్నిమాపక దళం స్టేషన్ ఎదురుగా కమని జంక్షన్, L.B.S. మెయిన్ రోడ్, కుర్లా (పశ్చిమ) ముంబై - 400 070 ఇండియా వద్ద మరియు బ్రాంచి కార్యాలయం: ఇంటి నెం : 12-85/45, 2వ అంతస్తు, సూర్య లాడ్జ్ ఎదురుగా, హుజూరునగర్ రోడ్, కోదాడ, సూర్యాపేట జిల్లా, తెలంగాణ-508206. వద్ద కలిగియున్న సంస్థ అధీకృత అధికారిగా మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్ మెంట్) రూల్స్ 2002 యొక్క 3వ రూలుతో కూడిన సదరు చట్టం 13 (12) విభాగం క్రింద సంక్రమించిన అధికారాలతో ఈ క్రింది ప్రతి ఖాతాకు ఎదురుగా సూచించిన మొత్తమును చెల్లించవలసినదిగా సంబంధిత రుణగ్రహీత/లను సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగా ప్రతి ఖాతా ఎదురుగా తెలిపిన తేదీలలో డిమాండ్ నోటీసు/లు జారీ చేసినారు. రుణగ్రహీత/లు సదరు మొత్తమును తిరిగి చెల్లింపు చేయుటలో విఫలమైనారు. కనుక రుణగ్రహీత/లుకు మరియు యావన్మంది ప్రజానీకమునకు తెలియచేయునది ఏమనగా సదరు చెప్పిన నియమావళి యొక్క రూ.లు 8 తో కూడిన సదరు చట్టం 13 (4) విభాగం పరిధిలో అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో దిగువ వివరించిన ఆస్తి/ఆస్తులను క్రింది సంతకందారు ప్రతి ఖాతా ఎదురుగా తెలిపిన తేదీన స్వాధీన పరచుకొనినారు. రుణగ్రహీత/లుకు ప్రత్యేకంగాను మరియు యావన్మంది ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు అట్టి లావాదేవీలు ఏవైనను మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి లోను అగ్రిమెంటు ప్రకారం చెల్లించవలసిన మొత్తము మరియు అందుపై వడ్డీ చెల్లింపునకు లోబడి మాత్రమే నిర్వర్తించవలెను. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు సదరు చట్టం 13వ విభాగం (8)వ ఉప-విభాగం నియమావళి పరిధిలో తగిన సమయం లభించునని రుణగ్రహీతలకు సూచించటమైనది.

వ. నెం	అగ్రిమెంట్ నెం. / ఫిన్ నెం.	రుణ గ్రహీత /సహ-రుణ గ్రహీత / హామీదారు(లు)	డిమాండ్ నోటీస్ తేదీ	డిమాండ్ నోటీస్ ప్రకారం మొత్తం	స్వాధీన పరచుకున్న తేదీ	స్థిరాస్తి వివరణ
1	XRESKOD0104 0025/1348394	శ్రీ & శ్రీమతి గూడూరు రవీంద్ర తండ్రి రోశయ్య (రుణగ్రహీత) శ్రీ & శ్రీమతి గూడూరు లక్ష్మి భర్త రవీంద్ర (సహ-రుణగ్రహీత) సర్వే నెం: 35, ఇంటి నెం. 1-53, జక్కేపల్లి గ్రామం, కూసుమంచి మండలం, ఖమ్మం జిల్లా, తెలంగాణ-507159. శ్రీ & శ్రీమతి జిల్లా రాజీవ్ తండ్రి సాయిలు (హామీదారు) ఇంటి నెం. 1-135, జక్కేపల్లి గ్రామం, కూసుమంచి మండలం, ఖమ్మం జిల్లా, తెలంగాణ-507159.	16-08-2023	రూ. 1,75,579/- (లక్షా డెబ్బై ఐదు వేల ఐదు వందల డెబ్బై తొమ్మిది రూపాయలు మాత్రమే)	13-02-2024	ఇంటి నెం. 1-53, జక్కేపల్లి గ్రామం, కూసుమంచి మండలం, ఖమ్మం జిల్లా, తెలంగాణ-507159. వద్ద సర్వే నెం: 35, యూనిట్ ప్లింత్ ఏరియా : 32, భూమి విస్తీర్ణం: 200(చ.అ.) సంపూర్ణ ఆస్తి సరిహద్దులు **తూర్పు:** జి యల్లమంచి గారి ఇల్లు, **పడమర:** G & P రోడ్డు, **ఉత్తరం:** పి వంగేష్ గారి ఇల్లు, **దక్షిణం:** జి యేసు రత్నం గారి ఇల్లు
2	XRESKOD0108 2423/1424328	శ్రీ & శ్రీమతి కాసాని వెంకటేశ్వర్లు తండ్రి భిక్షం (రుణగ్రహీత) శ్రీ & శ్రీమతి కాసాని స్వప్న భర్త వెంకటేశ్వర్లు (సహ-రుణగ్రహీత) ఇంటి నెం. 1-40, నారాయణ గూడెం గ్రామం, మునగాల మండలం, సూర్యాపేట జిల్లా, తెలంగాణ- 508233. శ్రీ & శ్రీమతి మామిడి గురుమూర్తి తండ్రి లచ్చయ్య (హామీదారు) ఇంటి నెం. 1-97, నారాయణ గూడెం గ్రామం, మునగాల మండలం, సూర్యాపేట జిల్లా, తెలంగాణ-508233.	16-08-2023	రూ. 1,11,122/- (లక్షా పదకొండు వేల నూట ఇరవై రెండు రూపాయలు మాత్రమే)	13-02-2024	ఇంటి నెం. 1-40, నారాయణ గూడెం గ్రామం, మునగాల మండలం, సూర్యాపేట జిల్లా, తెలంగాణ- 508233. యూనిట్ ప్లింత్ ఏరియా : 18, భూమి విస్తీర్ణం: 1440(చ.అ.) సంపూర్ణ ఆస్తి సరిహద్దులు **తూర్పు:** గ్రామపంచాయతీ CC రోడ్డు, **పడమర:** కాసాని యాలాద్రి గారి ఇల్లు, **ఉత్తరం:** ఎస్ కె నాభి గారి ఇల్లు, **దక్షిణం:** గ్రామ పంచాయతీ CC రోడ్డు
3	XRESKOD0108 2424/1422912	శ్రీ & శ్రీమతి మిట్టగడుపుల జగన్నాధం తండ్రి గురవయ్య (రుణగ్రహీత) శ్రీ & శ్రీమతి మిట్టగడుపుల అరుణ భర్త జగన్నాధం (సహ-రుణగ్రహీత) ఇంటి నెం. 1-346, నారాయణగూడెం గ్రామం, మునగాల మండలం, సూర్యాపేట జిల్లా, తెలంగాణ-508233. శ్రీ & శ్రీమతి తాళ్లపాక వీరయ్య తండ్రి ఈదరరావు (హామీదారు) ఇంటి నెం. 57, నారాయణగూడెం గ్రామం, మునగాల మండలం, సూర్యాపేట జిల్లా, తెలంగాణ-508233.	05-08-2023	రూ. 2,16,521/- (రెండు లక్షల పదహారు వేల ఐదు వందల ఇరవై ఒక్క రూపాయలు మాత్రమే)	13-02-2024	ఇంటి నెం. 1-346, నారాయణగూడెం గ్రామం, మునగాల మండలం, సూర్యాపేట జిల్లా, తెలంగాణ-508233. యూనిట్ ప్లింత్ ఏరియా : 59, భూమి విస్తీర్ణం: 1485(చ.అ.) సంపూర్ణ ఆస్తి సరిహద్దులు **తూర్పు:** తాళ్లపాక వెంకటేశ్వర్లు గారి ఇల్లు, **పడమర:** తాళ్లపాక కుటుంబరావు గారి ఇల్లు, **ఉత్తరం:** మిట్టగడపుల లింగయ్య గారి ఇల్లు, **దక్షిణం:** గ్రామ పంచాయతీ రోడ్డు
4	XRESKOD0096 1574/1210532	శ్రీ & శ్రీమతి షేక్ నాగుల్ మీరా తండ్రి సైదులు (రుణగ్రహీత) శ్రీ & శ్రీమతి షేక్ రసూలీ భర్త నాగుల్ మీరా (సహ-రుణగ్రహీత) సర్వే నెం. 160, ఇంటి నెం. 2-53, ఈశ్వరమాదారం గ్రామం, కూసుమంచి మండలం, ఖమ్మం జిల్లా, తెలంగాణ-507159. శ్రీ & శ్రీమతి బొమ్మగాని రవి తండ్రి వెంకటేశ్వర్లు (హామీదారు) సర్వే నెం: 160, ఇంటి నెం. 2-3/1, ఈశ్వర మాదారం గ్రామం, కూసుమంచి మండలం, ఖమ్మం జిల్లా, తెలంగాణ-507159.	16-08-2023	రూ. 1,31,181/- (ఒక లక్ష ముప్పై ఒక్క వేల నూట ఎనభై ఒక్క రూపాయలు మాత్రమే)	13-02-2024	ఇంటి నెం. 2-53, ఈశ్వరమాదారం గ్రామం, కూసుమంచి మండలం, ఖమ్మం జిల్లా, తెలంగాణ-507159. వద్ద సర్వే నెం. 160, యూనిట్ ప్లింత్ ఏరియా : 19, భూమి విస్తీర్ణం: 202 (చ.అ.) సంపూర్ణ ఆస్తి సరిహద్దులు **తూర్పు:** జవాహర్ భిక్షం గారి ఇల్లు, **పడమర:** రోడ్డు, **ఉత్తరం:** కాకునూరి వీరయ్య గారి ఇల్లు, **దక్షిణం:** రోడ్డు
5	XRESKOD0107 4935/1411072	శ్రీ & శ్రీమతి మోదుగు ఎల్లేష్ తండ్రి వెంకన్న (రుణగ్రహీత) శ్రీ & శ్రీమతి మోదుగు ఉమా భర్త ఎల్లేష్ (సహ-రుణగ్రహీత) ఇంటి నెం. 2-59, ఈశ్వరమాదారం గ్రామం, కూసుమంచి మండలం, ఖమ్మం జిల్లా, తెలంగాణ-507157. శ్రీ & శ్రీమతి చెరుకుపల్లి రజినీకాంత్ తండ్రి సైదులు (హామీదారు) ఇంటి నెం. 1-173/A, ఈశ్వరమాదారం గ్రామం, కూసుమంచి మండలం, ఖమ్మం జిల్లా, తెలంగాణ-507157.	16-08-2023	రూ. 1,05,868/- (లక్షా ఐదు వేల ఎనిమిది వందల అరవై ఎనిమిది రూపాయలు మాత్రమే)	13-02-2024	ఇంటి నెం. 2-59, ఈశ్వర మాదారం గ్రామం, కూసు మంచి మండలం, ఖమ్మం జిల్లా, తెలంగాణ-507157. యూనిట్ ప్లింత్ ఏరియా : 34 భూమి విస్తీర్ణం: 121 (చ.అ.) సంపూర్ణ ఆస్తి సరిహద్దులు **తూర్పు:** గ్రామపంచాయతీ రోడ్డు, **పడమర:** ఇరుగు రామయ్య గారి ఇల్లు, **ఉత్తరం:** మోదుగు ముత్తయ్య గారి ఇల్లు, **దక్షిణం:** గ్రామ పంచాయతీ రోడ్డు
6	XRESKOD0099 5468/1282782	శ్రీ & శ్రీమతి చెరుకుపల్లి రజినీకాంత్ తండ్రి సైదులు (రుణగ్రహీత) శ్రీ & శ్రీమతి చెరుకుపల్లి వీరమ్మ భర్త సైదులు (సహ-రుణగ్రహీత) సర్వే నెం. 41, D.నెం. 3-40, ఈశ్వరమాదారం గ్రామం, కూసుమంచి మండలం, ఖమ్మం జిల్లా, తెలంగాణ-507159. శ్రీ & శ్రీమతి మోదుగు ఎల్లేష్ తండ్రి వెంకన్న (హామీదారు) D.నెం. 1-142, ఈశ్వరామాధారం గ్రామం, కూసుమంచి మండలం, ఖమ్మం జిల్లా, తెలంగాణ-507159.	16-08-2023	రూ. 1,48,011/- (లక్షా నలభై ఎనిమిది వేల పదకొండు రూపాయలు మాత్రమే)	13-02-2024	D.నెం. 3-40, ఈశ్వర మాదారం గ్రామం, కూసుమంచి మండలం, ఖమ్మం జిల్లా, తెలంగాణ-507159. వద్ద సర్వే నెం. 41, యూనిట్ ప్లింత్ ఏరియా : 17, భూమి విస్తీర్ణం: 163 (చ.అ.) సంపూర్ణ ఆస్తి సరిహద్దులు **తూర్పు:** రోడ్డు, **పడమర:** చెరుకుపల్లి వెంకన్న గారి ఇల్లు, **ఉత్తరం:** ఇరుపుల లక్ష్మయ్య గారి ఇల్లు, **దక్షిణం:** ఇరుగు వెంకన్న గారి ఖాళీ స్థలం
7	XRESKOD0103 3593/1329481	శ్రీ & శ్రీమతి బానోతు నాగరాజు తండ్రి భాస్కర్ (రుణగ్రహీత) శ్రీ & శ్రీమతి బానోతు భాస్కర్ తండ్రి చందా (సహ-రుణగ్రహీత-01) శ్రీ & శ్రీమతి బానోతు భద్రమ్మ భర్త భాస్కర్ (సహ-రుణగ్రహీత-02) సర్వే నెం: 52, ఇంటి నెం. 4-81, పలారం తండా గ్రామం, నడిగూడెం మండలం, సూర్యాపేట జిల్లా, తెలంగాణ-508206. శ్రీ & శ్రీమతి బానోతు లక్ష్మణ్ తండ్రి చందు (హామీదారు) ఇంటి నెం. 1-344, పలారం తండా గ్రామం, నడిగూడెం మండలం, సూర్యాపేట జిల్లా, తెలంగాణ-508206.	16-08-2023	రూ. 1,28,214/- (లక్షా ఇరవై ఎనిమిది వేల రెండు వందల పద్నాలుగు రూపాయలు మాత్రమే)	13-02-2024	ఇంటి నెం. 4-81, పలారం తండా గ్రామం, నడిగూడెం మండలం, సూర్యాపేట జిల్లా, తెలంగాణ-508206. వద్ద సర్వే నెం: 52, యూనిట్ ప్లింత్ ఏరియా : 162, భూమి విస్తీర్ణం: 276 (చ.అ.), సంపూర్ణ ఆస్తి సరిహద్దులు **తూర్పు:** బానోతు సైదమ్మ గారి ఇల్లు, **పడమర:** సునావత్ రాంబాబు గారి ఇల్లు, **ఉత్తరం:** గ్రామపంచాయితీ రోడ్డు, **దక్షిణం:** గుగులోతు నాగులు ఇల్లు
8	XRESKOD0101 7386/1311825	శ్రీ & శ్రీమతి కలకొండ హరీష్ తండ్రి వెంకన్న (రుణగ్రహీత) శ్రీ & శ్రీమతి కలకొండ వెంకన్న తండ్రి బుచ్చయ్య (సహ-రుణగ్రహీత-01) శ్రీ & శ్రీమతి కలకొండ నాగమణి భర్త వెంకన్న (సహ-రుణగ్రహీత-02) సర్వే నెం.32, ఇంటి నెం. 4-72/16, రత్నవరం గ్రామం, నడిగూడెం మండలం, సూర్యాపేట జిల్లా, తెలంగాణ-508234. శ్రీ & శ్రీమతి ములుగురి నాగరాజు తండ్రి గురవయ్య (హామీదారు) సర్వే నెం. 32, ఇంటి నెం. 2-56 రత్నవరం గ్రామం, నడిగూడెం మండలం, సూర్యాపేట జిల్లా, తెలంగాణ-508234.	16-08-2023	రూ. 1,22,988/- (లక్షా ఇరవై రెండు వేల తొమ్మిది వందల ఎనభై ఎనిమిది రూపాయలు మాత్రమే)	13-02-2024	ఇంటి నెం. 4-72/16, రత్నవరం గ్రామం, నడిగూడెం మండలం, సూర్యాపేట జిల్లా, తెలంగాణ-508234. వద్ద సర్వే నెం.32, యూనిట్ ప్లింత్ ఏరియా : 28, భూమి విస్తీర్ణం: 125 (చ.అ.), సంపూర్ణ ఆస్తి సరిహద్దులు **తూర్పు:** మొలుగూరి సురేష్ గారి ఇల్లు, **పడమర:** గ్రామపంచాయతీ బజార్, **ఉత్తరం:** మొలుగూరి సువార్త గారి ఇల్లు, **దక్షిణం:** గ్రామపంచాయితీ బజార్
9	XRESKOD0104 8716/1360526	శ్రీ & శ్రీమతి చేకూరి నాగరాజు తండ్రి రాములు (రుణగ్రహీత) శ్రీ & శ్రీమతి చేకూరి స్వప్న భర్త నాగరాజు (సహ-రుణగ్రహీత-01) శ్రీ & శ్రీమతి చేకూరి నరసింహారావు తండ్రి రాములు (సహ-రుణగ్రహీత-02) సర్వే నెం:36, ఇంటి నెం. 5-73, తెల్లబల్లి గ్రామం, నడిగూడెం మండలం, సూర్యాపేట జిల్లా, తెలంగాణ-508233. శ్రీ & శ్రీమతి రెడ్డి వెంకటేశ్వర్లు తండ్రి వీరయ్య (హామీదారు) ఇంటి నెం. 1-147, తెల్లబల్లి గ్రామం, నడిగూడెం మండలం, సూర్యాపేట జిల్లా, తెలంగాణ-508233.	16-08-2023	రూ. 1,21,318/- (లక్షా ఇరవై ఒక్క వేల మూడు వందల పద్దెనిమిది రూపాయలు మాత్రమే)	13-02-2024	ఇంటి నెం. 5-73, తెల్లబల్లి గ్రామం, నడిగూడెం మండలం, సూర్యాపేట జిల్లా, తెలంగాణ-508233. వద్ద సర్వే నెం:36, యూనిట్ ప్లింత్ ఏరియా : 23, భూమి విస్తీర్ణం: 120 (చ.అ.), సంపూర్ణ ఆస్తి సరిహద్దులు **తూర్పు:** ఈవలపంగు అచ్చమ్మ గారి ఇల్లు, **పడమర:** కొల్లు శ్రీనివాసరావు గారి స్థలం, **ఉత్తరం:** జీపీ రోడ్డు, **దక్షిణం:** చేకూరి రాములు గారి ఇల్లు
10	XRESKOD0103 8828/1342595	శ్రీ & శ్రీమతి ఐంకెల మధు తండ్రి లింగయ్య (రుణగ్రహీత) శ్రీ & శ్రీమతి ఐంకెల్ పద్మ భర్త మధు (సహ-రుణగ్రహీత) సర్వే నెం: 51, ఇంటి నెం. 5-47, తాడ్వాయి గ్రామం, మునగాల మండలం, సూర్యాపేట జిల్లా, తెలంగాణ-508233. శ్రీ & శ్రీమతి మాతంగి శోభన్‌బాబు తండ్రి నాగయ్య (హామీదారు) ఇంటి నెం. 4-119 తాడ్వాయి గ్రామం, మునగాల మండలం, సూర్యాపేట జిల్లా, తెలంగాణ -508233.	05-08-2023	రూ. 1,10,524/- (లక్షా పదివేల ఐదు వందల ఇరవై నాలుగు రూపాయలు మాత్రమే)	13-02-2024	ఇంటి నెం. 5-47, తాడ్వాయి గ్రామం, మునగాల మండలం, సూర్యాపేట జిల్లా, తెలంగాణ-508233. వద్ద సర్వే నెం: 51, యూనిట్ ప్లింత్ ఏరియా : 39, భూమి విస్తీర్ణం: 133 (చ.అ.), సంపూర్ణ ఆస్తి సరిహద్దులు **తూర్పు:** శ్రీయంశెట్టి పిచ్చయ్య గారి ఇల్లు, **పడమర:** దళవాయి మట్టమ్మ గారి ఖాళీ స్థలం, **ఉత్తరం:** కోల వెంకయ్య గారి ఖాళీ స్థలం, **దక్షిణం:** CC రోడ్డు
11	XRESKOD0089 3193/1114669	శ్రీ & శ్రీమతి సోమిశెట్టి శ్రీనివాస్ తండ్రి వెంకటేశ్వర్లు (రుణగ్రహీత) శ్రీ & శ్రీమతి సోమిశెట్టి సైదమ్మ భర్త శ్రీనివాస్ (సహ-రుణగ్రహీత) సర్వే నెం.584, ఇంటి నెం. 1-30/1, రామాపురం గ్రామం, మేళ్ల చెరువు మండలం, సూర్యాపేట జిల్లా, తెలంగాణ-508246. శ్రీ & శ్రీమతి చాట ముత్తయ్య తండ్రి సత్యం (హామీదారు) సమీప ఇంటి నెం. 1-30/1, రామాపురం గ్రామం, మేళ్ల చెరువు మండలం, సూర్యాపేట జిల్లా, తెలంగాణ-508246.	16-08-2023	రూ. 1,22,161/- (లక్షా ఇరవై రెండు వేల నూట అరవై ఒక్క రూపాయలు మాత్రమే)	14-02-2024	ఇంటి నెం. 1-30/1, రామాపురం గ్రామం, మేళ్ల చెరువు మండలం, సూర్యాపేట జిల్లా, తెలంగాణ-508246. వద్ద సర్వే నెం.584, యూనిట్ ప్లింత్ ఏరియా : 36, భూమి విస్తీర్ణం: 117 (చ.అ.), సంపూర్ణ ఆస్తి సరిహద్దులు **తూర్పు:** GP రోడ్డు, **పడమర:** GP రోడ్డు, **ఉత్తరం:** మాదవర వెంకటనర్సింహా గారి ఇల్లు, **దక్షిణం:** GP రోడ్డు
12	XRESKOD0105 2130/1364385	శ్రీ & శ్రీమతి కోట పుల్లయ్య తండ్రి బిక్షమయ్య (రుణగ్రహీత) శ్రీ & శ్రీమతి కోట వీరమ్మ భర్త పుల్లయ్య (సహ-రుణగ్రహీత) సర్వే నెం. 42, ఇంటి నెం. 2-136/1, వేపల మాదారం గ్రామం, మేళ్ల చెరువు మండలం, సూర్యాపేట జిల్లా, తెలంగాణ-508246. శ్రీ & శ్రీమతి కోట పోలమన్ తండ్రి కోటయ్య (హామీదారు) ఇంటి నెం. 2-89, యాపలమాధారం గ్రామం, మేళ్ల చెరువు మండలం, సూర్యాపేట జిల్లా, తెలంగాణ -508246.	16-08-2023	రూ. 1,12,752/- (లక్షా పన్నెండు వేల ఏడు వందల యాభై రెండు రూపాయలు మాత్రమే)	14-02-2024	ఇంటి నెం. 2-136/1, వేపల మాదారం గ్రామం, మేళ్ల చెరువు మండలం, సూర్యాపేట జిల్లా, తెలంగాణ-508246. వద్ద సర్వే నెం. 42, యూనిట్ ప్లింత్ ఏరియా : 38, భూమి విస్తీర్ణం: 200 (చ.అ.), సంపూర్ణ ఆస్తి సరిహద్దులు **తూర్పు:** రోడ్డు, **పడమర:** గుండెపంగు పెద్ద నాగయ్య గారి ఇల్లు, **ఉత్తరం:** కోట సునీత గారి ఇల్లు, **దక్షిణం:** కోట ఎలిజబెత్ గారి ఇల్లు
13	XRESKOD0089 2540/1114673	శ్రీ & శ్రీమతి గుండెపంగు గోపి తండ్రి కొండయ్య (రుణగ్రహీత) శ్రీ & శ్రీమతి గుండెపంగు కుమారి భర్త కొండయ్య (సహ-రుణగ్రహీత-01) శ్రీ & శ్రీమతి గుండెపంగు కొండయ్య తండ్రి నాగయ్య (సహ-రుణగ్రహీత-02) సర్వే నెం.55, ఇంటి నెం. 2-100, వేపలమాదారం గ్రామం, మేళ్ల చెరువు మండలం, సూర్యాపేట జిల్లా, తెలంగాణ-508246. శ్రీ & శ్రీమతి చిలక సాయికుమార్ తండ్రి వెంకటి (హామీదారు) ఇంటి నెం. 2-134, వపలమాధారం గ్రామం, మేళ్ల చెరువు మండలం, సూర్యాపేట జిల్లా, తెలంగాణ-508246.	05-08-2023	రూ. 1,77,910/- (లక్షా డెబ్బై ఏడు వేల తొమ్మిది వందల పది రూపాయలు మాత్రమే)	14-02-2024	ఇంటి నెం. 2-100, వేపల మాదారం గ్రామం, మేళ్ల చెరువు మండలం, సూర్యాపేట జిల్లా, తెలంగాణ-508246. వద్ద సర్వే నెం.55, యూనిట్ ప్లింత్ ఏరియా : 37, భూమి విస్తీర్ణం: 84 (చ.అ.), సంపూర్ణ ఆస్తి సరిహద్దులు **తూర్పు:** గొండపొంగు సంజీవరత్నం, **పడమర:** GP రోడ్డు, **ఉత్తరం:** GP రోడ్డు, **దక్షిణం:** గొండపొంగు నాగయ్య గారి ఇల్లు
14	XRESKOD0098 9655/1266667	శ్రీ & శ్రీమతి శేషం తిరుపతయ్య తండ్రి రంగయ్య (రుణగ్రహీత) శ్రీ & శ్రీమతి శేషం ఈశ్వరమ్మ భర్త తిరుపతయ్య (సహ-రుణగ్రహీత) సర్వే నెం. 62, D.నెం. 4-62, వెల్లటూరు గ్రామం, మేళ్ల చెరువు మండలం, సూర్యాపేట జిల్లా, తెలంగాణ-508246. శ్రీ & శ్రీమతి కాటేబోయిన వెంకటేశ్వర్లు తండ్రి సైదులు (హామీదారు) సర్వే నెం. 62, D.నెం.2-110, వెల్లటూరు గ్రామం, మేళ్ల చెరువు మండలం, సూర్యాపేట జిల్లా, తెలంగాణ-508246.	16-08-2023	రూ. 1,14,396/- (లక్షా పద్నాలుగు వేల మూడు వందల తొంభై ఆరు రూపాయలు మాత్రమే)	14-02-2024	D.నెం. 4-62, వెల్లటూరు గ్రామం, మేళ్ల చెరువు మండలం, సూర్యాపేట జిల్లా, తెలంగాణ-508246. వద్ద సర్వే నెం. 62, యూనిట్ ప్లింత్ ఏరియా : 33, భూమి విస్తీర్ణం: 201 (చ.అ.), సంపూర్ణ ఆస్తి సరిహద్దులు **తూర్పు:** షేక్ హుస్సేన్ గారి ఖాళీ స్థలం, **పడమర:** GP రోడ్డు, **ఉత్తరం:** రౌతు తిరుపతయ్య గారి ఇల్లు, **దక్షిణం:** షేక్ వీర గారి ఖాళీ స్థలం
15	XRESKOD0100 4593/1295098	శ్రీ & శ్రీమతి సలిగంటి బిక్షం తండ్రి వెంకయ్య (రుణగ్రహీత) శ్రీ & శ్రీమతి సలిగంటి రూపా భర్త బిక్షం (సహ-రుణగ్రహీత) సర్వే నెం. 361/D2, D.నెం. 1-5/1, గడ్డిపల్లె గ్రామం, కోదాడ మండలం, సూర్యాపేట జిల్లా, తెలంగాణ-508201. శ్రీ & శ్రీమతి సాలిగంటి చంద్రయ్య తండ్రి యలమంధయ్య (హామీదారు) సర్వే నెం. 361/D2, D.నెం.1-38, గడ్డిపల్లె గ్రామం, కోదాడ మండలం, సూర్యాపేట జిల్లా, తెలంగాణ-508201.	16-08-2023	రూ. 1,90,879/- (లక్షా తొంభై వేల ఎనిమిది వందల డెబ్బై తొమ్మిది రూపాయలు మాత్రమే)	14-02-2024	D.నెం. 1-5/1, గడ్డిపల్లె గ్రామం, కోదాడ మండలం, సూర్యాపేట జిల్లా, తెలంగాణ-508201. వద్ద సర్వే నెం. 361/D2, యూనిట్ ప్లింత్ ఏరియా : 39, భూమి విస్తీర్ణం: 228 (చ.అ.), సంపూర్ణ ఆస్తి సరిహద్దులు **తూర్పు:** సలిగంటి రాములు & పందిరి రంగయ్య గారి ఇల్లు, **పడమర :** 15 అడుగుల రోడ్డు శ్రీనివాస రెడ్డి, **ఉత్తరం:** సాలిగంటి సైదమ్మ గారి ప్లాట్ నెం.6, **దక్షిణం:** గంటా శ్రీనివాస రెడ్డి గారి ప్లాట్ నెం.9
16	XRESKOD0107 3137/1403864	శ్రీ & శ్రీమతి సయ్యద్ జానిమియా తండ్రి ఖాషుమియా (రుణగ్రహీత) శ్రీ & శ్రీమతి సయ్యద్ గౌసియాబేగం భర్త జానిమియా (సహ-రుణగ్రహీత) సర్వే నెం.77, ఇంటి నెం. 4-207, మర్రిగూడెం గ్రామం, హుజూర్‌నగర్ మండలం, సూర్యాపేట జిల్లా, తెలంగాణ-508204. శ్రీ & శ్రీమతి షేక్ సలీమ్ తండ్రి రాజనాలి (హామీదారు) ఇంటి నెం. 4-178, మర్రిగూడెం గ్రామం, హుజూర్‌నగర్ మండలం, సూర్యాపేట జిల్లా, తెలంగాణ-508204.	16-08-2023	రూ. 1,26,243/- (లక్షా ఇరవై ఆరు వేల రెండు వందల నలభై మూడు రూపాయలు మాత్రమే)	14-02-2024	ఇంటి నెం. 4-207, మర్రి గూడెం గ్రామం, హుజూర్ నగర్ మండలం, సూర్యాపేట జిల్లా, తెలంగాణ-508204. వద్ద సర్వే నెం.77, యూనిట్ ప్లింత్ ఏరియా : 31, భూమి విస్తీర్ణం: 1440 (చ.అ.), సంపూర్ణ ఆస్తి సరిహద్దులు **తూర్పు:** షేక్ యాకుబ్ మియా గారి ఇల్లు, **పడమర:** గ్రామపంచాయతీ రోడ్డు, **ఉత్తరం:** గ్రామ పంచాయతీ రోడ్డు, **దక్షిణం:** సయ్యద్ జబేమియా గారి ఇల్లు
17	XRESKOD0103 4792/1340829	శ్రీ & శ్రీమతి మల్లెపంగు రవి తండ్రి కోటయ్య (రుణగ్రహీత) శ్రీ & శ్రీమతి మల్లెపంగు కుమారి భర్త రవి (సహ-రుణగ్రహీత) సర్వే నెం. 72, ఇంటి నెం. 9-143/1, చిలుకూరు గ్రామం, కోదాడ మండల్, సూర్యాపేట జిల్లా, తెలంగాణ-508206. శ్రీ & శ్రీమతి ముదిగొండ వీరబాబు తండ్రి ముత్తయ్య (హామీదారు) ఇంటి నెం. 9-130/1, చిలుకూరు గ్రామం, కోదాడ మండలం, సూర్యాపేట జిల్లా, తెలంగాణ-508206.	05-08-2023	రూ. 1,84,443/- (లక్షా ఎనభై నాలుగు వేల నాలుగు వందల నలభై మూడు రూపాయలు మాత్రమే)	14-02-2024	ఇంటి నెం. 9-143/1, చిలుకూరు గ్రామం, కోదాడ మండల్, సూర్యాపేట జిల్లా, తెలంగాణ-508206. వద్ద సర్వే నెం. 72, యూనిట్ ప్లింత్ ఏరియా : 28, భూమి విస్తీర్ణం: 140 (చ.అ.), సంపూర్ణ ఆస్తి సరిహద్దులు **తూర్పు:** మల్లెపంగు వెంకటేష్ గారి ఇల్లు, **పడమర:** గ్రామ పంచాయతీ రోడ్డు, **ఉత్తరం:** మల్లెపంగు కోటయ్య గారి ఇల్లు, **దక్షిణం:** మల్లెపంగు వెంకటేష్ గారి ఇల్లు
18	XRESKOD0100 2643/1289755	శ్రీ & శ్రీమతి బోడ సైదా తండ్రి జగ్గా (రుణగ్రహీత) శ్రీ & శ్రీమతి బోడ కమలమ్మ భర్త సైదా (సహ-రుణగ్రహీత) సర్వే నెం. 30, D.నెం. 6-61, మంగళికుంట తండా గ్రామం, మేళ్ల చెరువు మండలం, సూర్యాపేట జిల్లా, తెలంగాణ-508238. శ్రీ & శ్రీమతి బానోతు శోభన్ తండ్రి రాము (హామీదారు) సర్వే నెం. 30, D.నెం.2-81 భీమ్లాతాండ R/o రామ లక్ష్మీపురం గ్రామం, యర్రారం, కోదాడ మండలం, సూర్యాపేట జిల్లా, తెలంగాణ-508206.	16-08-2023	రూ. 1,24,169/- (లక్షా ఇరవై నాలుగు వేల నూట అరవై తొమ్మిది రూపాయలు మాత్రమే)	14-02-2024	D.నెం. 6-61, మంగళికుంట తండా గ్రామం, మేళ్ల చెరువు మండలం, సూర్యాపేట జిల్లా, తెలంగాణ-508238. వద్ద సర్వే నెం. 30, యూనిట్ ప్లింత్ ఏరియా : 17, భూమి విస్తీర్ణం: 371 (చ.అ.), సంపూర్ణ ఆస్తి సరిహద్దులు **తూర్పు:** బోడ నాగేశ్వర రావు గారి ఇల్లు, **పడమర:** భూక్య వాలు గారి ఇల్లు, **ఉత్తరం:** భూక్య సైదా గారి ఇల్లు, **దక్షిణం:** ముత్యాలమ్మ కాలువ & రోడ్డు
19	XRESKOD0106 8206/1399041	శ్రీ & శ్రీమతి కొమరగిరి ప్రమోద్ కుమార్ తండ్రి మను బ్రహ్మచారి (రుణగ్రహీత) శ్రీ & శ్రీమతి కొమరగిరి దుర్గమ్మ భర్త మను బ్రహ్మచారి (సహ-రుణగ్రహీత-01) శ్రీ & శ్రీమతి కొమరగిరి మను బ్రహ్మచారి తండ్రి చినతిరప (సహ-రుణగ్రహీత-02) సర్వే నెం. 35, ఇంటి నెం.3-134, గణపవరం క్రాస్ రోడ్ గ్రామం, మునగాల మండలం, సూర్యాపేట జిల్లా, తెలంగాణ-508233. శ్రీ & శ్రీమతి సిరికొండ రాజేష్ తండ్రి వెంకటేష్ (హామీదారు) ఇంటి నెం. 6-19/3, ముత్యాలమ్మ బజార్ గ్రామం, మునగాల మండలం, సూర్యాపేట జిల్లా, తెలంగాణ-508233.	16-08-2023	రూ. 1,77,788/- (లక్షా డెబ్బై ఏడు వేల ఏడు వందల ఎనభై ఎనిమిది రూపాయలు మాత్రమే)	16-02-2024	ఇంటి నెం.3-134, గణపవరం క్రాస్ రోడ్ గ్రామం, మునగాల మండలం, సూర్యాపేట జిల్లా, తెలంగాణ-508233. వద్ద సర్వే నెం. 35, యూనిట్ ప్లింత్ ఏరియా : 47, భూమి విస్తీర్ణం: 2340 (చ.అ.), సంపూర్ణ ఆస్తి సరిహద్దులు **తూర్పు:** గ్రామపంచాయతీ రోడ్డు, **పడమర:** కుందూరు నర్సయ్య గారి ఇల్లు, **ఉత్తరం:** ముత్యాల సత్యనారాయణ గారి ఇల్లు, **దక్షిణం:** ఉప్పల గోవింద రెడ్డి గారి ఇల్లు
20	XRESKOD0085 0032/1054271	శ్రీ & శ్రీమతి బాగోత్ పాండురంగా రావు తండ్రి గోప్య (రుణగ్రహీత) శ్రీ & శ్రీమతి బాగోత్ విజయ భర్త పాండు రంగారావు (సహ-రుణగ్రహీత), సర్వే నెం. 127, ఇంటి నెం. 1-49, భీక్య తండా గ్రామం యర్రారం, కోదాడ మండలం, సూర్యాపేట జిల్లా, తెలంగాణ-508206. శ్రీ & శ్రీమతి బుక్యా వెంకటేశ్వర్లు తండ్రి హేమ్లు (హామీదారు) ఇంటి నెం. 1-51, భీక్య తండా గ్రామం, యర్రారం, కోదాడ మండలం, సూర్యాపేట జిల్లా, తెలంగాణ-508206.	16-08-2023	రూ. 2,25,928/- (రెండు లక్షల ఇరవై ఐదు వేల తొమ్మిది వందల ఇరవై ఎనిమిది రూపాయలు మాత్రమే)	16-02-2024	ఇంటి నెం. 1-49, భీక్య తండా గ్రామం యర్రారం, కోదాడ మండలం, సూర్యాపేట జిల్లా, తెలంగాణ-508206. వద్ద సర్వే నెం. 127, సంపూర్ణ ఆస్తి సరిహద్దులు **తూర్పు :** బజారు, **పడమర:** ఎ.కృష్ణారెడ్డి గారి వ్యవసాయ భూమి, **ఉత్తరం:** భూక్య వెంకటేశ్వర్లు గారి ఇల్లు, **దక్షిణం:** బొంతు పంతులు గారి ఇల్లు

స్థలం : కోదాడ
తేదీ : 20 -02-2024

సం /- అధీకృత అధికారి
M/S. మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్



తల్లి కోసం త్యాగం చేసింది...

అంకితా శ్రీవాస్తవ... ఓ సీరియల్ ఎంటర్‌ప్రెన్యూర్.. ఆర్గాన్ డోనర్.. వరల్డ్ ట్రాన్స్‌ప్లాంట్ గేమ్‌లలో రికార్డ్ హోల్డర్. తన 18 ఏండ్ల వయసులో లివర్ సిర్రోసిస్‌తో బాధపడుతున్న తన తల్లికి కాలేయాన్ని దానం చేసింది. మూడు నెలల తర్వాత ఆమె తల్లి మరణించింది. దానం చేసిన తర్వాత ఆమె శరీరం సున్నితంగా మారింది. నాటి నుండి చిన్న చిన్న అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటూనే ఉంది. వాటితో పోరాడుతూనే నేడు వరల్డ్ ట్రాన్స్‌ప్లాంట్ గేమ్స్‌లో రెండు ప్రపంచ రికార్డులను సాధించిన ఆమె జీవిత పరిచయం నేటి మానవిలో...

అంకితకు 13 ఏండ్లు ఉన్నప్పుడు ఆమె తల్లి లివర్ సిర్రోసిస్ వ్యాధి బారిన పడింది. ప్రసవించినప్పుడు ఆమెకు హెపటైటిస్ సోకిన రక్తాన్ని ఎక్కించినందు వల్లే ఈ ప్రమాదం వచ్చిందని డాక్టర్లు నిర్ధారించారు. ఆ సమయంలో అంకిత చాలా చిన్నది. దాంతో18 ఏండ్లు వచ్చే వరకు తన కాలేయంలో కొంత భాగాన్ని తన తల్లికి ఇవ్వలేకపోయింది. నిస్సహాయంగా ఆమె ఎదురు చూసింది. చివరకు దానం చేసే వయసు వచ్చింది. అయితే కొన్ని సమస్యలు ఎదురయ్యాయి. అంకిత 50 కిలోల బరువు ఉండేది. ఆమె తల్లి బరువు దాదాపు ఆమెకు రెట్టింపు. దాని కోసం ఆమె తన బరువును పెంచుకునే ప్రయత్నం చేసింది.

నమ్మకం లేకపోయినా...

'నా లివర్ అమ్మకు ఇవ్వడానికి నా బరువును బాగా పెంచుకోవలసి వచ్చింది. దాని కోసం బాగా తిన్నాను. ఒక్కోసారి వాంతులు అయ్యేవి. అయినా తింటూనే ఉండేదాన్ని. మా అమ్మ కోమాలోకి వెళ్లింది. లివర్ మార్పిడి జరగాలంటే ఆమె అందులో నుండి బయటకు రావాలి. అమ్మ మళ్ళీ స్పృహలోకి వచ్చే వరకు వేచి చూశాము' అని ఆమె గుర్తు చేసుకుంది. లివర్ మార్పిడికి అంతా సిద్ధం చేశారు కానీ అది విజయవంతం అవుతుందనే నమ్మకం వైద్యులు ఇవ్వలేకపోయారు. అయినా ప్రయత్నించారు. ఇక అంకిత కాలేయంలో 74శాతం తీసి ఆమె తల్లికి అమర్చారు. కానీ విధి మరోలా చేసింది. మార్పిడి జరిగిన మూడు నెలల తర్వాత తల్లి మరణించింది.

ఒంటరి అయ్యింది

'అనారోగ్యంతో ఆసుపత్రికి వెళ్లి ఆరోగ్యంగా తిరిగి రావడం చాలామందికి సాధారణం. కానీ మా జీవితంలో దీనికి భిన్నంగా జరిగింది. లివర్ మార్పిడి తర్వాత నేను 18 రోజులు ఐసీయూలో ఉన్నాను. నడవడానికి రెండు నెలలు పట్టింది. నేను కోలుకున్నానో లేదో మా అమ్మ మరణించింది' అంటూ ఆమె కన్నీరు పెట్టుకుంది. తల్లి మరణం నుండి తేరుకోక ముందే తండ్రి కూడా కుటుంబాన్ని విడిచి ఎటో వెళ్ళిపోయాడు. అంకిత ఒంటరి అయ్యింది. అలాంటి ఆమె ఇప్పుడు ఒక సీరియల్ వ్యవస్థాపకురాలు, అవయవ దానం కోసం పని చేస్తున్న సామాజిక కార్యకర్త. అంతేనా అంతర్జాతీయ ఒలింపిక్ అసోసియేషన్ నిర్వహించిన వరల్డ్ ట్రాన్స్‌ప్లాంట్ గేమ్స్‌లో అథ్లెట్, ప్రపంచ రికార్డ్ హోల్డర్.

పార్ట్‌టైం ఉద్యోగం చేసి

ఇప్పుడు ఇన్ని విజయాలు సాధించిన ఆమె 19 ఏండ్ల వయసులో తన జీవితం, దానితో చేసిన పోరాటాన్ని గుర్తు చేసుకుంది. అమ్మమ్మ దగ్గర ఉంటూ కాలేజీ ఫీజులు కట్టేందుకు పార్ట్‌టైం ఉద్యోగాలు చేసింది. భోపాల్‌లోని ప్రింటింగ్, పబ్లిషింగ్ సంస్థల్లో పని చేసింది. ఇదే వినోద ప్రపంచంలోకి సీరియల్ ఎంటర్‌ప్రెన్యూర్‌గా ప్రవేశించడానికి పునాది వేసింది. గత ఏడేండ్లుగా ఆమె ఎనిమిది బ్రాండ్‌లను (ప్రీ-స్కూల్ యానిమేషన్ పాత్రలు) నిర్మించింది. ఇందులో పర్పుల్ టర్టిల్ 25 దేశాలలో అందుబాటులో ఉంది. వీజుచీకాలోని డిస్కవరీ కిడ్స్‌లో 350కిపైగా పుస్తకాలు, టీవీ షోను కలిగి ఉంది. ఆమె భారతదేశం, నేపాల్‌లోని 14 పర్పుల్ టర్టిల్ ప్రీ-స్కూల్స్‌కు ఫ్రాంఛైజర్. 'నేను పర్పుల్ టర్టిల్ టీవీ సిరీస్‌ను రూపొందించడానికి సైబర్ గ్రూప్ స్టూడియోస్ (ప్రపంచంలోని టాప్ 10 డిస్ట్రిబ్యూటర్స్), టెలిగేల్, ఐర్లాండ్, 5 గొప్ప అవార్డులు పొందిన విజేతలతో భాగస్వామిగా ఉన్నాను' అని ఆమె అన్నది.

మార్పిడి ఆటలకు సిద్ధమవుతోంది

ఈ ఆటలను ఇంకా భారతదేశం గుర్తించలేదు. దాంతో దీనికి ప్రభుత్వ మద్దతు లేదు. ప్రస్తుతం వార్టన్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో ఎంబీఏ చదువుతున్న అంకిత ఆస్ట్రేలియాలోని పెర్త్‌లో ఈ ఏడాది ఏప్రిల్ 15న ప్రారంభమయ్యే వరల్డ్ ట్రాన్స్‌ప్లాంట్ గేమ్స్ కోసం సిద్ధమవుతుంది. 'ఇటు రోజుకు ఆరు గంటలు ఆటల కోసం సిద్ధమవ్వాలి. అటు చదువు కూడా కొనసాగించాలి. ఇది మనలోని శక్తిని తగ్గించి వేస్తుంది. పైగా ఇక్కడ నేను ఒంటరిగా ఉన్నాను' ఆమె చెప్పింది. ఆమె తన ఎయిర్‌ఫిట్ కోసం కూడా పని చేస్తోంది, నిధులను సేకరిస్తోంది. త్వరలో 20 నిమిషాల వ్యాయామ సెషన్ కోసం విమానాశ్రయాలలో క్రాస్-ఫిట్ సెంటర్‌లను తెరవాలని ఆమె అనుకుంటుంది. అలాగే అంకిత అవయవ దానం కోసం అకింతమై పని చేస్తుంది. మధ్యప్రదేశ్ ప్రభుత్వం, క్రీడా మంత్రిత్వ శాఖ, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీతో పాటు ఇతర సంస్థలతో కలిసి అవగాహన పెంచేందుకు కృషి చేస్తుంది.

నాకు బాధ లేదు

ఆమె తన కాలేయంలో చాలా భాగాన్ని దానం చేసిన దాదాపు 11 ఏండ్ల తర్వాత కూడా చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటూనే ఉంది. 'దానం తర్వాత కాలేయం పెరిగినప్పటికీ గతం కంటే నా పరిస్థితి భిన్నంగా ఉంది. లివర్ తీసింది నాకు కుడివైపు, కనుక ఆ వైపే పెరగాలి. కానీ అది ఎడమ వైపున పెరగడం ప్రారంభించింది. దాంతో నా ప్లీహంపై ఒత్తిడి పడింది. అది మరొక అవయవాన్ని తాకి పెరగడం ఆగిపోయింది. దానం తర్వాత అనేక అలెర్జీలకు గురయ్యాను. కాబట్టి నిత్యం చెక్-అప్‌ల కోసం వెళుతూనే ఉండాలి. కఠినమైన ఆహార నియమాలను అనుసరించాలి' అని ఆమె చెప్పింది. ఆమె పొరపాటున కూడా జంక్ ఫుడ్, శీతల పానీయాలు తీసుకోకూడదు. ఒక్కసారి తీసుకున్నా అది ఆమె ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపిస్తుంది. ఇలా ఆమె ముందుకు వెళ్ళే మార్గం ఇప్పటికీ సున్నితంగా ఉంది. అయినా ఆమెలో ఏ మాత్రం బాధ లేదు. 'నా లివర్‌ను అమ్మకు ఇవ్వడం, ఆ తర్వాత అమ్మ కనీసం మూడు నెలలు జీవించి ఉండడం నాకు చాలా సంతోషంగా ఉంది' అని ఆమె చెప్పింది. అనారోగ్యంతో నిత్యం యుద్ధం చేస్తూనే ఒక వ్యాపారవేత్తగా విజయం సాధించింది. అథ్లెట్‌గా భారతదేశం కోసం ఆడింది. ప్రజలు అవయవ దాతలుగా మారడానికి ప్రేరణగా నిలుస్తుంది.

– సలీమ

ఆరు నెలలు పట్టింది

బాస్కెట్‌బాల్, స్విమ్మింగ్‌లో జాతీయ స్థాయి క్రీడాకారిణి అయిన ఆమెను 2019లో న్యూకాజిల్‌లో జరిగే వరల్డ్ ట్రాన్స్‌ప్లాంట్ గేమ్స్‌లో పాల్గొనాల్సిందిగా స్నేహితురాలు సూచించారు. వాస్తవానికి అంకిత మార్పిడి తర్వాత ఆడటం మానేసింది. అయితే 1978లో ప్రారంభమైన ఈ గేమ్స్‌లో గ్రహీతలు, దాతలు ఉన్నారు. ఈ ఎడిషన్‌లో 60 దేశాల నుండి పాల్గొన్నారు. 'నా ఆరోగ్యాన్ని పునరుద్ధరించడానికి, క్రీడలో పాల్గొనగలిగే స్థాయికి చేరుకోవడానికి నాకు ఆరు నెలలు పట్టింది. ఆర్గాన్ ఇండియా నుండి పాక్షిక స్పాన్సర్‌షిప్ పొందాను. 2019లో మూడు పతకాలు, 100 మీటర్లలో ఒక రజతం, లాంగ్ జంప్, షాట్‌పుట్‌లో రెండు స్వర్ణాలు సాధించాను' అని ఆమె చెప్పింది.





గ్రూప్-1కు కొత్త నోటిఫికేషన్

(మొదటిపేజీ తరువాయి)

ఇచ్చిన హాజరు సంఖ్యకు పొంతన లేదని పలువురు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ అంశంపై న్యాయస్థానం విచారణ జరిపింది. అనంతరం పరీక్ష రద్దు చేసి మరోసారి నిర్వహించాలని తీర్పు ఇచ్చింది. దీనిని డివిజన్ బెంచ్ కూడా సరైనదేనని స్పష్టం చేసింది. దీంతో టీఎస్‌పీఎస్సీ న్యాయ నిపుణులతో చర్చించి సుప్రీంకోర్టులో అప్పీలు పిటిషన్ వేసింది. ఈలోపు రాష్ట్రంలో ఎన్నికలు జరిగి ప్రభుత్వం మారింది. దీంతో టీఎస్‌పీఎస్సీ ప్రక్షాళనపై కొత్త సర్కార్ దృష్టి సారించింది. ఈ క్రమంలోనే కమిషన్ చైర్మెన్, సభ్యులు రాజీనామా చేశారు. దానికి గవర్నర్ ఆమోదముద్ర వేశారు.

టీఎస్‌పీఎస్సీ సభ్యులను నియమించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసి నియామకం చేపట్టింది. కొత్త చైర్మెన్‌గా మాజీ డీజీపీ మహేందర్ రెడ్డితో పాటు సభ్యులను ప్రభుత్వం నియమించింది.

ఈ నేపథ్యంలోనే సుప్రీంకోర్టులో గతంలో వేసిన పిటిషన్‌ను టీఎస్‌పీఎస్సీ వెనక్కి తీసుకుంది. గతంలో 503 పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వగా, తాజాగా మరో 60 పోస్టులకు ఆమోదం తెలిపింది. దీంతో మొత్తం పోస్టుల సంఖ్య 563కి చేరింది. వీలైనంత త్వరగా ఈ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వాలని టీఎస్‌పీఎస్సీకి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. గత నోటిఫికేషన్‌లో రెండోసారి నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్ష సైతం రద్దైన తరుణంలో నిరుద్యోగ అభ్యర్థులు మూడోసారి పరీక్ష రాయాల్సి ఉంటుంది. ఈ నోటిఫికేషన్ ద్వారా 18 రకాల పోస్టులను భర్తీ చేయనున్నారు.

ఇందిరమ్మ రాజ్యంలో ఆడబిడ్డలకు న్యాయం

- రోస్టర్ పాయింట్లు రద్దు సరికాదు..
- తక్షణమే జీవో 3ను వెనక్కి తీసుకోవాలి :

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఇందిరమ్మ రాజ్యం పేరిట అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇంటి ఆడబిడ్డలకు తీరని అన్యాయం చేస్తున్నదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. ఉద్యోగావకాశాల్లో మహిళల హక్కులను హరించేలా రోస్టర్ పాయింట్లు లేని హారిజాంటల్ రిజర్వేషన్లు అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం దారుణమని పేర్కొన్నారు. ఆడబిడ్డలకే కాకుండా వికలాంగుల ఉద్యోగాలకు భద్రత లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. నియామకాల్లో ఆడబిడ్డలకు అన్యాయం జరిగే జీవో 3ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. జీవో 3ను వెనక్కి తీసుకునేలా సీఎం రేవంత్ రెడ్డిని ఆదేశించాలంటూ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేకు సోమవారం నాడు కవిత లేఖ రాశారు. ఈ సందర్భంగా తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ..రాష్ట్రంలో ఇప్పటి వరకు మహిళలకు రోస్టర్ పాయింట్లతో కూడిన హారిజాంటల్ రిజర్వేషన్లు అమలవుతున్నాయనీ, వారికి హారిజాంటల్ రిజర్వేషన్ ఇస్తూనే వర్టికల్ రిజర్వేషన్లతో సమానంగా అమలు చేయాలంటే రోస్టర్ పాయింట్లను పెట్టాలనే ప్రతిపాదన 1996లో తెరమీదికి వచ్చిందని పేర్కొన్నారు. దాంతో జీవో 41, 56లను ప్రభుత్వం జారీ చేసిందని గుర్తు చేశారు. 100 ఉద్యోగాల ఉంటే 33 ఉద్యోగాలు కచ్చితంగా మహిళలకు వస్తాయనీ, అదనంగా మరన్ని ఉద్యోగాలు కూడా వచ్చే ఆస్కారం ఉండేదని వివరించారు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం హారిజాంటర్ రిజర్వేషన్లు అమలు చేస్తూనే రోస్టర్ పాయింట్లు ఎత్తివేయడానికి జీవో 3ని తీసుకొచ్చిందని తెలిపారు. రోస్టర్ పాయింట్లు రద్దు చేయడం వల్ల 100 ఉద్యోగాల్లో మహిళలకు 33 ఉద్యోగాలు ఇవ్వాలన్న నిబంధనకు భంగం కలుగుతుందని, 33 కంటే తక్కువ ఉద్యోగాలు వచ్చే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళలకే తీవ్రంగా నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం 16 ఉద్యోగాలు ఉంటేనే ఒక ఎస్సీ మహిళకు ఉద్యోగం వచ్చే అవకాశం ఉంటుందని ఉదాహరించారు. మహిళలకు రావాల్సిన ఉద్యోగాలు పురుషులకు దక్కుతాయని తెలిపారు. ఇది రిజర్వేషన్ల స్ఫూర్తికి భంగం కలిగిస్తుందనీ ఆ రకంగా ప్రభుత్వం నిర్ణయించటం సరికాదని విమర్శించారు.

లాభాల యూనిట్లను ప్రయివేటీకరిస్తారా?

న్యూఢిల్లీ : లాభాలు ఆర్జిస్తున్న నాలుగు ఉత్పత్తి యూనిట్లను ప్రయివేటీకరించేందుకు రైల్వే బోర్డు చేసిన ప్రతిపాదనపై పీపుల్స్ కమిషన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకొని పరిశీలించాలని కాగ్‌ను కోరింది. చెన్నయ్ (తమిళనాడు)లోని ఇంటెగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ, లాతూర్ (మహారాష్ట్ర)లోని మరట్వాడా రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, వారణాసి (ఉత్తరప్రదేశ్)లోని బనారస్ లోకోమోటివ్ వర్క్స్, దాహోద్ (గుజరాత్)లోని రైల్వే వర్క్‌షాపును విదేశీ ప్రయివేటు సంస్థలకు ధారాదత్తం చేయాలని రైల్వే బోర్డు ప్రతిపాదించింది. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ పీపుల్స్ కమిషన్ కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ జీసీ ముర్ముకు ఓ లేఖ రాసింది.

ఈ నాలుగు యూనిట్ల పనితీరుపై ముందుగానే సమగ్ర ఆడిట్ నిర్వహించాలని, లేనిపక్షంలో అవి ప్రయివేటు సంస్థల చేతుల్లోకి వెళతాయని, ఫలితంగా రైల్వే శాఖకు పెద్ద ఎత్తున నష్టం వాటిల్లుతుందని, దీర్ఘకాలిక ప్రజా ప్రయోజనాలకు విఘాతం కలుగుతుందని ఆ లేఖలో పీపుల్స్ కమిషన్ వివరించింది. పీపుల్స్ కమిషన్‌లో ఈఎంఎస్ శర్మ, ప్రభాత్ పట్నాయక్, అదితి మెహతా, థామస్ ఇసాక్ వంటి ప్రముఖ విద్యావేత్తలు, న్యాయకోవిదులు, మాజీ అధికారులు, కార్మిక సంఘాల నేతలు, సామాజిక కార్యకర్తలు సభ్యులుగా ఉన్నారు. బోగీలు, లోకోల ఉత్పత్తిలో దేశీయ, విదేశీ బహుళజాతి సంస్థలకు ప్రవేశం కల్పించడానికి రైల్వే బోర్డు ఆతృత ప్రదర్శిస్తున్నదని పీపుల్స్ కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దేశ ప్రయోజనాలను ఫణంగా పెట్టి, ప్రభుత్వ రంగ సంస్థలను బలహీనపరుస్తూ వ్యూహాత్మక పనులను విచక్షణారహితంగా ఔట్‌సోర్సింగ్‌కు ఇస్తోంది. ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే పీఎస్‌యూల్లో ఖాళీలను భర్తీ చేయకుండా తాత్సారం చేస్తోంది. దీంతో ఆ సంస్థలు ప్రయివేటు కంపెనీలకు తలుపులు తెరిచి వాటిని ఆహ్వానిస్తున్నాయి. మౌలిక సదుపాయాలకు సంబంధించిన ఆస్తులను దోచుకునేందుకు వీలు కల్పిస్తున్నాయి. ప్రయివేటు బిడ్డర్లతో పోటీ పడే శక్తిని కోల్పోయేలా చేస్తున్నాయి' అని పీపుల్స్ కమిషన్ ఆ లేఖలో వివరించింది.

ఒకవైపు ప్రభుత్వ రంగ యూనిట్లను ప్రయివేటు పరం చేస్తూ మరోవైపు ప్రధాని నరేంద్ర మోడీ 'ఆత్మనిర్భర భారత్' అంటూ డొల్ల కబుర్లు చెబుతున్నారని పీపుల్స్ కమిషన్ ఎద్దేవా చేసింది. రైల్వే ఉత్పత్తి యూనిట్లు ఎంతో కాలంగా స్వావలంబన సాధిస్తున్నాయని, వాటిలో పనిచేస్తున్న ఉద్యోగులు అంకితభావంతో విధులు నిర్వర్తిస్తున్నారని గుర్తు చేసింది. అలాంటి వాటిని ఏ బాధ్యతాయుత ప్రభుత్వమైనా మరింత బలోపేతం చేస్తుందని, కానీ మోడీ ప్రభుత్వం మాత్రం వాటిని ప్రయివేటుకు అప్పగించాలని చూస్తోందని కాగ్‌కు రాసిన లేఖలో పీపుల్స్ కమిషన్ విమర్శించింది.

కనీవినీ ఎరుగని రీతిలో మేడారం జాతర

(మొదటిపేజీ తరువాయి)

రెండు కోట్ల మందికి పైగా మేడారం రానున్నట్టు అంచనా వేస్తున్నామన్నారు. మేడారంలో దాదాపు 16వేలమంది ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారని, జాతర నిర్వహణలో అనుభవం ఉన్న అధికారులను ప్రత్యేకంగా నియమించామని తెలిపారు. రవాణాకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా 6000 ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటివరకు 17కోట్లమంది మహిళలు జీరో టికెట్‌తో ప్రయాణం చేసినట్టు తెలిపారు. జాతరకు మహిళలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున బస్సుల కేటాయింపులో వారికి తగ్గట్టు జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, పారిశుధ్య నిర్వహణకు 4వేలమంది కార్మికులను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. 270 కిమీ రోడ్లను అభివృద్ధి చేశామని, తాగు నీరుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. సందర్శకుల సౌలభ్యం కోసం మంత్రి సీతక్క స్వయంగా పనులు చూసుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తరవాత జరుగుతున్న అతి పెద్ద జాతర అని, ఇందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని తెలిపారు.

మంత్రి సీతక్క మాట్లాడుతూ.. సులభంగా దర్శనం చేసుకొని క్షేమంగా ఇంటికి తిరిగి వెళ్లేలా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. రెండు నెలల నుండే మేడారానికి సందర్శకులు పోటెత్తారని, ముందస్తుగా ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలు రావడం ఇదే ప్రథమమని తెలిపారు. నిరంతరం మేడారం పనులు పర్యవేక్షించిన అధికార యంత్రాంగానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ట్రాఫిక్‌కి అంతరాయం కలగకుండా ఆర్టీసీ బస్సుల్లో జాతరకు రావాలని సూచించారు. ఇది రాష్ట్ర పండుగ అని, జాతర విజయవంతానికి అందరూ సహకరించాలని కోరారు. ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా తమ దృష్టికి తీసుకురావాలని మీడియాను కోరారు. జాతర అనంతరం ప్రతి రూపాయి లెక్క ప్రజలకు తెలియజేస్తామన్నారు. మేడారంలో శాశ్వత ప్రాతిపదికన పనులు చేపడతామని తెలిపారు. వనదేవతల కీర్తి ప్రతిష్టలు శిలాశాసనం చేసి చరిత్ర లిఖించేందుకు కృషి చేస్తున్నట్టు చెప్పారు. జిల్లా అధికారులందరూ జాతరలో విధులు నిర్వహిస్తున్నందున గ్రామాల్లో మంచి నీటి, ఇతర సమస్యలు ఎదురైతే పరిష్కరించేందుకు స్థానిక నాయకులు చొరవ తీసుకోవాలన్నారు. ఇందుకు ప్రజలు సహకరించాలని కోరారు. వారి వెంట సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ హనుమంత రావు, ములుగు కలెక్టర్ త్రిపాఠి తదితరులు ఉన్నారు.

పుస్తకం ఒక దిక్సూచి

(మొదటిపేజీ తరువాయి)

భవిష్యత్తులోనూ విజయవంతంగా ముందుకెళ్లాలని ఆకాంక్షించారు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత కె.శివారెడ్డి మాట్లాడుతూ..పుస్తకం లేకపోతే తాను లేననీ, పుస్తకమే తనను ప్రపంచమంతా తిప్పిందని చెప్పారు. తమ అమ్మ మనుషులను చదవడం నేర్పిందనీ, మనుషులు కూడా పుస్తకాల్లాంటి వారేనని అన్నారు. తల్లి ఓ ఫోన్, తండ్రి ఓ ఫోన్ పట్టుకుని కూర్చుంటే పిల్లలు కూడా ఫోన్లకే అతుక్కుని వాటికి బానిసలు అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వీలైన మేరకు పిల్లలతో తల్లిదండ్రులు ఎక్కువ గడపాలనీ, అప్పుడే పిల్లలు సమాజంపై గౌరవాన్ని కలిగి ఉంటారని చెప్పారు. ప్రొఫెసర్, రచయిత్రి రమా మెల్కొటే మాట్లాడుతూ..నేడు మన దేశంలో చరిత్ర వక్రీకరణకు గురవుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. చరిత్ర వక్రీకరణ, ఎత్తివేతకు పాల్పడితే భవిష్యత్ తరాలకు గతం గురించి ఏం తెలుస్తుందని ప్రశ్నించారు. సెక్యులరిజం, లౌకికతత్వం వంటి పదాలను రాజ్యాంగం నుంచి తొలగించాలనే చర్చ నడవడం బాధాకరమన్నారు. మహిళలు రాసే రచనలకు స్త్రీవాదం అనే ముద్ర వేసి పక్కనపెట్టేయడం తగదని హితవు పలికారు. సెల్‌ఫోన్లు, టీవీలను పక్కనబెట్టకపోతే ఉన్న జ్ఞానం పోతుందనీ, ఆలోచనాతత్వం పోతుందని హెచ్చరించారు. వీలైనంత మేరకు పిల్లల చేత ప్రముఖుల జీవిత చరిత్రలను చదివించాలనీ, వాటి ద్వారా ప్రశ్నించేతత్వం, ఆలోచించే తత్వం మెరుగవుతాయని సూచించారు. తెలంగాణ సాంస్కృతిక శాఖ కార్యదర్శి మామిడి హరికృష్ణ మాట్లాడుతూ..పుస్తక సంస్కృతిని తెలంగాణ వ్యాప్తంగా వ్యాపింపజేయడమే తమ లక్ష్యమన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ రవీందర్ మాట్లాడుతూ..అన్ని ఐడియాలజీలున్న వ్యక్తులందర్నీ ఒక చోటకు చేరుస్తున్న ఘనత బుక్‌ఫెయిరేదనని కొనియాడారు. యూఎస్‌లోని పబ్లిక్ లైబ్రరీలో చాలా మంది తాము కొని చదివిన పుస్తకాలను అక్కడ ఇచ్చేసి వేరేవి తీసుకెళ్లి చదువుతారనీ, ఆ తర్వాత వాటిని తిరిగి లైబ్రరీలకే ఇచ్చేస్తారని చెప్పారు. ఇలా చేయడం వల్ల ఎక్కువ పుస్తకాలు అందుబాటులో ఉండే అవకాశముంటుందన్నారు.ట్రాన్స్‌జెండర్ హక్కుల కోసం పోరాడుతున్న ముద్రబోయిన రచన మాట్లాడుతూ..ట్రాన్స్‌జెండర్ల జీవితాలు, వారి కష్టాలపై కవితలు, నవలలు రావాల్సిన అవసరం ఉందని నొక్కిచెప్పారు. వచ్చే బుక్‌ఫెయిర్‌లో ట్రాన్స్‌జెండర్ల తరఫున ఒక బుక్‌స్టాల్ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గద్దర్ కుమారుడు సూర్యం, హైదరాబాద్ బుక్‌ఫెయిర్ వ్యవస్థాపకులు రాజేశ్వర్‌రావు, కార్యదర్శి ఆర్.వాసు, అధ్యక్షులు జూలూరీ గౌరీశంకర్, ఉపాధ్యక్షులు కె. చంద్రమోహన్, నారాయణరెడ్డి, సంయుక్త కార్యదర్శి శోభన్‌బాబు, కమిటీ సభ్యులు బాల్‌రెడ్డి, విజయరావు, జనార్ధన్‌మూర్తి, యాకూబ్, సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఎంఎస్‌పీ చట్టం చేయం

(మొదటిపేజీ తరువాయి)

ప్రవేశపెట్టింది. ఆదివారం రాత్రి చండీగఢ్‌లోని మహాత్మా గాంధీ ఇనిస్టిట్యూట్‌లో రైతులతో కేంద్ర మంత్రులు చర్చలు జరిపారు. రాత్రి 8 గంటలకు ప్రారంభమైన చర్చలు సోమవారం తెల్లవారుజామున 1.30 వరకూ 5:30 గంటల పాటు సుదీర్ఘంగా జరిగాయి. ఈ సమావేశంలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి అర్జున్ ముండా, కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ పాల్గొన్నారు. ఈ చర్చల్లో పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్, పంజాబ్ వ్యవసాయ శాఖ మంత్రి గుర్మీత్ సింగ్ ఖుడియాన్ కూడా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కేంద్ర మంత్రుల బృందం కీలక ప్రతిపాదన చేసింది. ప్రభుత్వ ఏజెన్సీలు రైతులతో చట్టపరమైన ఒప్పందం కుదుర్చుకున్న తరువాత ఐదేండ్లపాటు మూడు పప్పుధాన్యాలు (మినుములు, కందులు, ఎర్రకందిపప్పు), మొక్కజొన్న, పత్తిని కనీస మద్దతు ధర వద్ద కొనుగోలు చేస్తాయని ప్రతిపాదించింది. కేంద్రం తెచ్చిన ఈ ప్రతిపాదనపై రెండు రోజుల్లో తమ ఫోరమ్‌లలో చర్చించి, ఆ తరువాత భవిష్యత్తు కార్యాచరణను నిర్ణయిస్తామని మంత్రులకు రైతు నేతలు తెలిపారు.

ఆందోళన కొనసాగుతుంది : రైతు నేతలు

చర్చల అనంతరం రైతు నేతలు దల్లెవాల్, సర్వన్ సింగ్ పంధేర్ విలేకరులతో మాట్లాడుతూ "ప్రభుత్వం చేసిన ప్రతిపాదనపై సంబంధిత ఫోరమ్‌లు, నిపుణులతో చర్చిస్తాం. అప్పుడు, మేం ఒక నిర్ధారణకు వస్తాం" అని తెలిపారు. "రాబోయే రెండు రోజుల్లో తుది ఫలితం రాకపోతే ఈ నెల 21 నుంచి మా 'ఢిల్లీ చలో' కొనసాగుతుంది అన్నారు.

ప్రభుత్వ ప్రతిపాదనను తిరస్కరించిన ఎస్‌కేఎం

ఎ2 ప్లస్ ఎఫ్ఎల్ ప్లస్ 50 శాతంతో కూడిన మొక్కజొన్న, పత్తి, కందులు, మినుములు, ఎర్రకందిపప్పు వంటి ఐదు పంటలను కొనుగోలు చేయడానికి, పంటల వైవిధ్యతను ప్రోత్సహించడానికి రైతులు ఐదు సంవత్సరాల ఒప్పందం కుదుర్చుకోవాలని చండీగఢ్‌లో కేంద్ర మంత్రులు చేసిన ప్రతిపాదనను సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) తిరస్కరించింది. ఇది 2006లో ఎంఎస్ స్వామినాథన్ అధ్యక్షతన జాతీయ రైతు కమిషన్ సిఫార్సు చేసిన సి2ప్లస్50 శాతంతో కూడిన ఎంఎస్‌పీ హామీతో కూడిన అన్ని పంటల సేకరణ డిమాండ్‌ను దారి మళ్లించడమేనని ఎస్‌కేఎం పేర్కొంది. ఏ పంటలకైనా సి2ప్లస్50శాతంతో కూడిన ఎంఎస్‌పీ కంటే తక్కువ ఇచ్చిన ఏ హామీ దేశ రైతులకు ఆమోదయోగ్యం కాదని పేర్కొంది. రుణమాఫీ, విద్యుత్ ప్రయివేటీకరణ, సమగ్ర ప్రభుత్వ రంగ పంటల బీమా పథకం, 60 ఏండ్లు పైబడిన రైతులకు నెలవారీ రూ.10 వేల పెన్షన్, లఖింపూర్ ఖేరీ మారణకాండకు ప్రధాన కుట్రదారు కేంద్ర హోం సహాయ మంత్రి అజయ్ మిశ్రాను తొలగించి, ప్రాసిక్యూట్ చేయాలనే డిమాండ్లపై మోడీ ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందో స్పష్టం చేయాలని కేంద్ర మంత్రులను ఎస్‌కేఎం డిమాండ్ చేసింది. మోడీ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను, కార్పొరేట్ అవినీతిని బట్టబయలు చేసేందుకు రైతులు పోరాటాన్ని మరింత ఉధృతం చేయాలని పిలుపునిచ్చింది. పంజాబ్ సరిహద్దుల్లో ఆందోళన చేస్తున్న రైతులపై క్రూరమైన అణచివేతకు స్వస్తి పలకాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. దేశ వ్యాప్తంగా బీజేపీ, ఎన్డీయే ఎంపీల నియోజకవర్గాల్లో శాంతియుత ప్రదర్శనలు, బహిరంగ సభలు నిర్వహించాలని ఎస్‌కేఎం పిలుపునిచ్చింది. ఈ నెల 21, 22 తేదీల్లో జరగనున్న ఎస్‌కేఎం జనరల్ బాడీ సమావేశం పరిస్థితిని సమీక్షిస్తుందనీ, అన్ని డిమాండ్లను నెరవేర్చే వరకు పోరాటాన్ని ఉధృతం చేసేందుకు భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తుందని తెలిపింది.

రైతులపై పెల్లెట్ గన్‌ల ప్రయోగంపై జోక్యం చేసుకోండి : సుప్రీంకోర్టును కోరిన మానవ హక్కుల సంఘాలు

హర్యానా పోలీసులు, కేంద్ర బలగాలు ఢిల్లీకి మార్చ్ చేస్తున్న రైతులపై పెల్లెట్ గన్‌లను ప్రయోగించకుండా ఆపేలా జోక్యం చేసుకోవాలని మానవ హక్కుల సంఘాలు న్యాయస్థానాన్ని కోరాయి. ఈ మేరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్‌కు లేఖ రాశాయి. లేఖ రాసిన వాటిలో పంజాబ్‌కు చెందిన మానవ హక్కుల సంఘాలు ఖల్రా మిషన్ ఆర్గనైజేషన్ (కేఎంఓ), పంజాబ్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ (పీహెచ్ఆర్ఓ), హ్యూమన్ రైట్స్ జస్టిస్ ఫోరమ్ ఉన్నాయి. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతులపై పోలీసులు పెల్లెట్ గన్‌లను ప్రయోగిస్తున్నందున జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశాయి. ముగ్గురు రైతులకు చూపు పోయిందనీ, వారిలో పలువురు పంజాబ్, చండీగఢ్‌లోని పలు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని ఈ సంఘాల నేతలు తెలిపారు.

యూపీలో ఎస్మా ప్రయోగం

● ఆరు నెలల పాటు సమ్మెలు, నిరసనలపై నిషేధం ● తీవ్రంగా వ్యతిరేకిస్తున్న కార్మిక, ఉద్యోగ సంఘాలు



లక్నో : హర్యానా, పంజాబ్ రాష్ట్రాల్లో అన్నదాతల ఆందోళనల నేపథ్యంలో నిరసనలపై ఉక్కుపాదం మోపేందుకు ఉత్తరప్రదేశ్‌లోని యోగి అదిత్యనాథ్ ప్రభుత్వం ముందస్తు అణచివేత చర్యలకు దిగింది. పాత ఫించను విధానం పునరుద్ధరణ కోసం కార్మిక , ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు ఉద్యమించేందుకు సిద్ధమవుతున్న తరుణంలో యోగి ప్రభుత్వం అత్యవసర సర్వీసుల నిర్వహణ చట్టాన్ని (ఎస్మాను) ప్రయోగించింది. అన్ని రాష్ట్ర ప్రభుత్వ విభాగాలు, కార్పొరేషన్లలోని ఉద్యోగులు, అధికారులు సమ్మెలు, నిరసనలు చేయడంపై ఆరు నెలలు పాటు నిషేధం విధించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి (ఏసీఎస్) దేవేశ్ చతుర్వేది సోమవారం ఒక నోటిఫికేషన్ విడుదల చేశారు. 'ఉత్తరప్రదేశ్ ఎస్మా 1966లో సెక్షన్-3లో సబ్ సెక్షన్ 1 ప్రకారం ఈ నోటిఫికేషన్ వెలువడిన తేదీ నుంచి ఈ నిషేధం ఆరు నెలల పాటు అమలులో ఉంటుందన్నారు.

ఈ అప్రజాస్వామిక చర్యను తాము వ్యతిరేకిస్తామని కార్మిక, ఉద్యోగ సంఘాలు పేర్కొన్నాయి. సీఐటీయూ ప్రధాన కార్యదర్శి ప్రేమ్ నాథ్ రాయ్ మీడియాతో మాట్లాడుతూ ఇటువంటి బెదిరింపులకు తాము భయపడేది లేదన్నారు. 'నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, కనీస వేతనం, రైతులకు ఎంఎస్పీ వంటి నిజమైన సమస్యలపై దశలవారీగా ఆందోళనలను ఉధృతం చేయాలని సీఐటీయూ, సంయుక్త కిసాన్ మోర్చా నిర్ణయించుకున్నాయి.

ఈ ఎస్మా నోటిఫికేషన్‌ను యూపీ రాజ్య విద్యుత్ కర్మచారిస్ సంయుక్త్ సంఘర్ష్ సమితి కన్వీనర్ శైలేంద్ర దూబే అసంబద్ధంగా విమర్శించారు. 'సాధారణంగా ఉద్యోగులు సమ్మె నోటీసు ఇచ్చినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఎస్మాను తీసుకొని వస్తుంది. అయితే ఇక్కడ ఉద్యోగులు ఎలాంటి సమ్మె నోటీసు ఇవ్వలేదు' అని అన్నారు. ఉద్యోగుల ప్రజాస్వామిక హక్కులను కాలరాసే ప్రయత్నంలో భాగంగానే ఎస్మాను తీసుకొచ్చారని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఓపీఎస్ అంశంపై ఉద్యోగులు సమ్మె నోటీసు ఇస్తారనే భయంతోనే యోగి ప్రభుత్వం ఎస్మాను తీసుకొచ్చిందని తెలిపారు.

ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల జాతీయ స్థాయి సంఘమైన రాష్ట్రీయ శైక్షిక్ మహాసంఘ్ (ఆర్ఎస్ఎం) జాతీయ అధికార ప్రతినిధి వీరేంద్ర మిశ్రా మీడియాతో మాట్లాడుతూ 'ఈ ప్రభుత్వం ఉద్యోగులకు వ్యతిరేకి. కొన్నేండ్ల నుంచి నిరసనలు చేస్తున్నా ఒపిఎస్‌ను పునరుద్ధరించడంలేదు' అని విమర్శించారు. ఎస్మా లేదా సెక్షన్ 144 విధించిన మా ప్రజాస్వామ్య హక్కుల కోసం మేం పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

29వేలు దాటిన పాలస్తీనా మృతులు

● పెరుగుతున్న ఆకలి కేకలు ● అత్యంత జనసాంద్రత కలిగిన ప్రాంతం రఫా :యునిసెఫ్

● ఇజ్రాయిల్ ఆక్రమణలకు ముగింపు పలకాలి ● అంతర్జాతీయ న్యాయ స్థానంలో పాలస్తీనా డిమాండ్

ది హేగ్ : పాలస్తీనా భూభాగాల ఆక్రమణకు తక్షణమే స్వస్తి చెప్పాలంటూ పాలస్తీనా ప్రతినిధులు కోరారు. ఇజ్రాయిల్ అమలు చేస్తున్న వర్ణ వివక్ష వ్యవస్థకు ముగింపు పలకాన్నారు. అంతర్జాతీయ న్యాయస్థానంలో సోమవారం ప్రారంభమైన విచారణల సందర్భంగా పాలస్తీనా విదేశాంగ మంత్రి రియాద్ అల్ మలికి, ఐక్యరాజ్య సమితిలో పాలస్తీనా దూత రియాద్ మన్సూర్‌లతో పాటూ పలువురు విద్యా, న్యాయ నిపుణులు పాల్గొన్నారు. ఈ విచారణలు 26 వరకు సాగుతాయి. ఇజ్రాయిల్‌కు వ్యతిరేకంగా దక్షిణాఫ్రికా వేసిన ఊచకోత కేసుతో సంబంధం లేకుండా జరుగుతున్న కేసు విచారణ ఇది. దశాబ్దాలుగా ఇజ్రాయిల్ సాగిస్తున్న పాలస్తీనా ప్రాంతాల ఆక్రమణకు న్యాయ, చట్టపరమైన పర్యవసానాలను నిర్ణయించేందుకు ఈ విచారణ చేపట్టారు. కాగా ఈ విచారణతో క్షేత్ర స్థాయిలో పరిస్థితులు మారవచ్చని పాలస్తీనియన్లు ఆశాభావంతో వున్నారు.

24గంటల్లో 107మంది మృతి

గత 24గంటల్లో 107మంది పాలస్తీనియన్లు మరణించారు. దీంతో గాజాలో ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణ హోమంలో మృతుల సంఖ్య 29,092కి చేరుకుంది. 69,028మంది గాయపడ్డారు. మరోవైపు ఆపకుండా సాగుతున్న దాడులతో గాజాలో ఆకలి కేకలు ఉధృతమవుతున్నాయి. ఇజ్రాయిల్ బలగాలు తమపై కాల్పులు ప్రారంభించిన నేపథ్యంలో పారిపోవడానికి ముందు కూడా వందలాదిమంది పాలస్తీనియన్లు సహాయక ట్రక్కుల వైపునకు పరుగులు పెట్టకుంటూ వస్తున్న వీడియోలు వైరల్ అయ్యాయి. ఖాన్ యూనిస్‌లోని నాసర్ ఆస్పత్రిలో 8మంది మృతి చెందినట్లు పాలస్తీనా ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు.

గాజాలో పాలస్తీనా మహిళలు, పిల్లలను నిర్బంధించడం, ఉరి తీయడం, లైంగిక దాడులు జరపడం వంటి అమానుష ఘటనలు చోటు చేసుకుంటున్నాయని, వాటికి విశ్వసనీయమైన సమాచారం కూడా వుందని ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల కార్యాలయం తెలిపింది. ఇజ్రాయిల్ బలగాలతో దిగ్బంధించబడిన రఫా నగరం ప్రస్తుతం ఈ భూమండంపై గల అత్యంత జన సాంద్రత గల ప్రాంతాల్లో ఒకటిగా వుందని యునిసెఫ్ ప్రకటించింది.



ఇండీ రేసింగ్‌కు మూడో స్థానం

● తొలి రేసులోనే పోడియం ఫినిషింగ్
● ఎఫ్ఐఎం ఈ ఎక్స్‌ప్లోరర్ వరల్డ్‌కప్



ఒసాక (జపాన్): ఎఫ్ఐఎం ఈ ఎక్స్‌ప్లోరర్ వరల్డ్‌కప్ 2024 తొలి రేసులో భారత జట్టు ఇండీ రేసింగ్ పోడియం ఫినిషింగ్ ప్రదర్శనతో మెప్పించింది. జపాన్‌లోని ఒసాకలో జరిగిన సీజన్ తొలి రేసులో ఇండీ రేసింగ్ రేసర్లు శాంద్ర గోమేజ్, స్పెన్సర్ విల్టన్ అద్వితీయ స్పీడ్, నైపుణ్యంతో దూసుకెళ్లారు. ఓవరాల్‌గా 121 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచారు. జపాన్‌కు చెందిన హోండా రేసింగ్ కార్పోరేషన్ (హెచ్ఆర్‌సీ) 132 పాయింట్లతో అగ్రస్థానంలో నిలువగా.. ఆబీ మడిసన్ రేసింగ్ 131 పాయింట్లతో ద్వితీయ స్థానం సాధించింది. మహిళా రేసర్లలో గత సీజన్ చాంపియన్ శాంద్ర గోమేజ్ సత్తా చాటింది. మెరుపు వేగంతో రేసు ముగించి మహిళా రేసర్లలో చాంపియన్‌గా అవతరించింది. అరంగ్రేట రేసులోనే అద్భుత ప్రదర్శనతో మూడో స్థానంలో నిలువటంపై ఇండీ రేసింగ్ జట్టు యజమాని కంకణాల అభిషేక్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఎఫ్ఐఎం ఈ ఎక్స్‌ప్లోరర్ రెండో రేసు మే 3-4న నార్వేలో జరుగనుంది.

హైదరాబాద్ బ్లాక్‌హాక్స్ బోణీ

● ముంబయి మెటియర్స్‌పై 3-2తో గెలుపు
● ప్రైమ్ వాలీబాల్ లీగ్ 2024



చెన్నై : ప్రైమ్‌వాలీబాల్ లీగ్ 2024 సీజన్లో హైదరాబాద్ బ్లాక్‌హాక్స్ బలంగా పుంజుకుంది. ముంబయి మెటియర్స్‌తో జరిగిన గ్రూప్ దశ మ్యాచ్‌లో బ్లాక్‌హాక్స్ ఉత్కంఠ విజయం సాధించింది. ఐదు సెట్ల పాటు హెూరాహెూరీగా సాగిన మ్యాచ్‌లో హైదరాబాద్ బ్లాక్‌హాక్స్ 7-15, 12-15, 15-10, 15-11, 20-18తో ముంబయి మెటియర్స్‌ను ఓడించింది. ఐదు సెట్ల పాటు సాగిన మ్యాచ్‌లో ముంబయి మెటియర్స్ 2-0తో ముందంజ వేసినా.. హైదరాబాద్ బ్లాక్‌హాక్స్ సంచలన ప్రదర్శనతో చివరి మూడు సెట్లను గెల్చుకుని మ్యాచ్‌ను కైవసం చేసుకుంది. అష్మత్ ఉల్లా ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును దక్కించుకున్నాడు. హైదరాబాద్ ఆటగాళ్లలో అష్మత్ 13, కుమార్ సాహిల్ (10), హేమంత్ (8) రాణించారు. ముంబయి మెటియర్స్ తరఫున అమిత్ సింగ్, షంషీముద్దీన్, శుభమ్ చౌదరి పదేసి పాయింట్లు సాధించారు. తమిళనాడు యువజన సర్వీసులు, క్రీడాశాఖ మంత్రి ఉదయనిధి స్టాలిన్ సోమవారం చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో జరిగిన హైదరాబాద్ బ్లాక్‌హాక్స్, ముంబయి మెటియర్స్ మ్యాచ్‌ను ప్రారంభించారు.

టైటిల్ ముంగిట!

● హైదరాబాద్ లక్ష్యం 198, ప్రస్తుతం 71/1
● మేఘాలయతో రంజీ ప్లేట్ ఫైనల్



నవతెలంగాణ-హైదరాబాద్ : రంజీ ట్రోఫీ ప్లేట్ లీగ్ ఫైనల్‌కు హైదరాబాద్ చేరువైంది. మేఘాలయతో టైటిల్ పోరులో 198 పరుగుల ఛేదనలో హైదరాబాద్ ప్రస్తుతం 71/1తో దూసుకెళ్తోంది. సీనియర్ ఓపెనర్ తన్మయ్ అగర్వాల్ (0) డకౌట్‌గా నిష్క్రమించి నిరాశపరిచినా.. నైట్‌వాచ్‌మన్ తనయ్ త్యాగరాజన్ (17 నాటౌట్, 35 బంతుల్లో 1 ఫోర్) తోడుగా రాహుల్ సింగ్ (50 నాటౌట్, 29 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్స్‌లు) అజేయ అర్థ సెంచరీతో మెరిశాడు. ఏడు ఫోర్లు, రెండు సిక్సర్లు బాదిన రాహుల్ సింగ్ హైదరాబాద్‌ను గెలుపు దిశగా నడిపించాడు. మూడో రోజు ఆట చివర్లో 11 ఓవర్లు ఆడిన హైదరాబాద్ వికెట్ నష్టానికి 71 పరుగులు చేసింది. రంజీ ట్రోఫీ ప్లేట్ టైటిల్‌కు హైదరాబాద్ మరో 127 పరుగుల దూరంలో నిలిచింది. ఇక అంతకుమందు మేఘాలయ రెండో ఇన్నింగ్స్‌లో మంచి స్కోరు సాధించింది. ఓపెనర్ రాజ్ బిశ్వ (100, 114 బంతుల్లో 11 ఫోర్లు, 4 సిక్స్‌లు) సెంచరీతో చెలరేగాడు. సచ్‌దేవ్ సింగ్ (81, 157 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్స్‌లు) సైతం అర్థ సెంచరీతో మెరువగా మేఘాలయ రెండో ఇన్నింగ్స్‌లో 71.3 ఓవర్లలో 243 పరుగులు చేసింది. రాజ్ బిశ్వ, సచ్‌దేవ్ మినహా ఆ జట్టులో ఎవరూ చెప్పుకోదగిన స్కోరు చేయలేదు. హైదరాబాద్ స్పిన్నర్ తనయ్ త్యాగరాజన్ (5/86) ఐదు వికెట్ల ప్రదర్శనతో మెరిశాడు. రోహిత్ రాయుడు (2/60), తిలక్ వర్మ (1/4), రిషబ్ (1/16) రాణించారు. తొలి ఇన్నింగ్స్‌లో మేఘాలయ 304 పరుగులు చేయగా, హైదరాబాద్ 350 పరుగులు చేసింది. ఛేదనలో 6.45 రన్‌రేట్‌తో దంచికొడుతున్న హైదరాబాద్ నేడు ఉదయం సెషన్లోనే లాంఛనం ముగించేందుకు సిద్ధమవుతుంది.

బుమ్రాకు విశ్రాంతి?!



రాంచి : ఇంగ్లాండ్‌తో నాల్గో టెస్టులో భారత పేస్ దళపతి జస్‌ప్రీత్ బుమ్రాకు విశ్రాంతి లభించే అవకాశం ఉంది. తొలి మూడు టెస్టుల్లో రివర్స్ స్వింగ్‌తో ఇంగ్లాండ్‌ను వణికించిన బుమ్రా.. శుక్రవారం నుంచి ఆరంభం కానున్న నాల్గో టెస్టుకు బెంచ్‌కు పరిమితం కానున్నాడని సమాచారం. అతడి స్థానంలో ముకేశ్ కుమార్ తుది జట్టులో ఆడే సూచనలు ఉన్నాయి. ధర్మశాల వేదికగా చివరి టెస్టుకు బుమ్రా బరిలోకి దిగనున్నాడని తెలుస్తోంది. ఇక గాయంతో గత రెండు టెస్టులకు దూరమైన కెఎల్ రాహుల్.. రాంచి టెస్టుకు అందుబాటులోకి రానున్నాడు. సెలక్టర్లు అతడిని జట్టులోకి ఎంపిక చేసినా మ్యాచ్ ఫిట్‌నెస్ లేమి కారణంగా రాజ్‌కోట్ టెస్టుకు దూరమయ్యాడు. రజత్ పటీదార్ స్థానంలో కెఎల్ రాహుల్ బ్యాటింగ్ లైనప్‌లోకి వచ్చే అవకాశం ఉంది. ఐదు మ్యాచుల టెస్టు సిరీస్‌లో భారత్ 2-1 ఆధిక్యంలో నిలిచింది.



కాలం సూపుల గాలంరా..

చైతన్య రావు, భూమి శెట్టి జంటగా నటించిన చిత్రం 'షరతులు వర్తిస్తాయి'. కుమారస్వామి(అక్షర) దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని స్టార్ లైట్ స్టూడియోస్ బ్యానర్‌పై నాగార్జున సామల, శ్రీష్ కుమార్ గుండా, డాక్టర్ కృష్ణకాంత్ చిత్తజల్లు నిర్మించారు. ఈ సినిమా త్వరలో థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. సోమవారం ఈ సినిమా నుంచి 'కాలం సూపుల గాలంరా..' లిరికల్ సాంగ్‌ను సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి రిలీజ్ చేశారు. 'కాలం సూపుల గాలంరా ఇది కవ్వించేటి మేళము తాళము..మంటిని మింటిని వేళము వేసేటి అంగడి ఆటరా..కాసుల కట్టల ఆశరా ఇది కాటికి పోయిన ఇడువదు ఒడువదు దోసిలికందదు దప్పిక తీరదు ఎండమావిరా కొండలమీది సుక్కల పందిరి అందేదెన్నడు సోదరా హద్దులు లేని ఆకాశానికి అంచులు వెతకకురా ' అంటూ సగటు మనిషి జీవితానికి, అతని భావోద్వేగాలకు అద్దం పట్టేలా సాగుతుందీ పాట.

ఈ సందర్భంగా కీరవాణి మాట్లాడుతూ, "ఈ పాటకు గోరేటి వెంకన్న సాహిత్యాన్ని అందించగా, రామ్ మిర్యాల పాడాడు. స్నేహితుడు అరుణ్ చిలువేరు సంగీతాన్ని అందించారు. ఈ సినిమాను షరతులు పెట్టకుండా ఆడియెన్స్ చూసి విజయవంతం చేస్తారని కోరుకుంటున్నా' అని అన్నారు.

'అరుణ్ ఇచ్చిన ట్యూన్ ఆడియెన్స్‌కు బాగా రీచ్ అవుతుంది. త్వరలోనే థియేటర్స్ ద్వారా రిలీజ్ చేయబోతున్నాం' అని హీరో చైతన్య రావ్ చెప్పారు. డైరెక్టర్ కుమారస్వామి మాట్లాడుతూ, 'ఈ పాటకు గోరేటి వెంకన్న సాహిత్యం, అరుణ్ చిలువేరు కంపోజిషన్, రామ్ మిర్యాల పాడిన విధానం మిమ్మల్ని ఆకట్టుకుంటాయి. ఈ పాట వినండి, మీ స్నేహితులకు షేర్ చేయండి' అని హీరో చైతన్య రావ్ తెలిపారు.

మామిడి హరికృష్ణ మాట్లాడుతూ, 'ఇదొక మంచి మిడిల్ క్లాస్ ఫ్యామిలీ డ్రామా. కరీంనగర్ బ్యాక్ డ్రాప్‌లో సినిమా ఉన్నా కథలోని ఎమోషన్ యూనివర్సల్‌గా అందరికీ కనెక్ట్ అయ్యేలా ఉంటుంది. మానవ సంబంధాల్లో వస్తున్న పరిణామాల చుట్టూ ఈ కథ సాగుతుంది. ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకుల్ని అలరిస్తుందనే నమ్మకం ఉంది. కంటెంట్ బాగుంటే చిన్నా పెద్దా అని తేడా లేకుండా ప్రేక్షకుల్ని బాగా ఆదరిస్తున్నారు' అని అన్నారు.

సరికొత్త పాయింట్




ఆయుషి పటేల్, విశ్వ కార్తికేయ

నాని మూవీ వర్క్స్, రామా క్రియేషన్స్ ఆధ్వర్యంలో విశ్వ కార్తిక్, ఆయూషి పటేల్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం 'కలియుగం పట్టణం'. ఓ డిఫరెంట్ మూవీగా దీన్ని కందుల గ్రూప్ విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి నిర్మిస్తున్నారు.

కథ, డైలాగ్స్, స్క్రీన్ ప్లే, దర్శకత్వం ఇలా అన్ని బాధ్యతలను రమాకాంత్ రెడ్డి నిర్వర్తిస్తున్నారు. ఈయన్ని దర్శకుడిగా పరిచయం చేస్తూ డాక్టర్ కె.చంద్ర ఓబుల్ రెడ్డి, జి మహేశ్వరరెడ్డి, కాటం రమేష్‌లు ఈ మూవీని నిర్మిస్తున్నారు. ఈ మూవీలో చిత్రా శుక్లా ప్రధాన పాత్రను పోషిస్తున్నారు. టాలీవుడ్‌లో ఇది వరకు ఇలాంటి కాన్సెప్ట్‌తో సినిమాలు రాలేదు. సరికొత్త పాయింట్‌తో మంచి సందేశాన్ని ఇస్తూ కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రంగా దర్శక, నిర్మాతలు ఈ చిత్రాన్ని రూపొదించారు. ప్రస్తుతం ఈ మూవీ చిత్రీకరణ పూర్తయింది. కడప జిల్లాలోనే చిత్రీకరణ ఫినిష్ చేశారు. 45 రోజుల కాల వ్యవధిలో ఎటువంటి ఆటంకాలు లేకుండా, విజయవంతంగా పూర్తి చేశామని, అందుకు సహకరించిన యూనిట్‌కు థ్యాంక్స్ చెప్పారు నిర్మాత. ప్రస్తుతం ఈ చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ పనులు చివరి దశకు చేరుకున్నాయి. మార్చి 22న ఈ మూవీని విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. విశ్వ కార్తికేయ, ఆయుషి పటేల్, చిత్రా శుక్లా తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీత దర్శకుడు : అజయ్ అరసాడ, కెమెరామెన్ : చరణ్ మాధవనేని, సాహిత్యం : చంద్రబోస్, భాస్కర భట్ల, ఎడిటర్ : గ్యారీ బీహెచ్.

నవచిత్రం

23న తెలుగులో విడుదల



మమ్ముట్టి ప్రధాన పాత్రలో సైకలాజికల్ హర్రర్ థ్రిల్లర్ చిత్రంగా బ్లాక్ అండ్ వైట్‌లో రూపొందిన మలయాళ బ్లాక్‌బస్టర్ 'భ్రమయుగం'. ఈ సినిమా తెలుగులో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ద్వారా ఈనెల 23న విడుదల కానుంది. కొందరు నటులు తమ నటనా నైపుణ్యంతో భాష, ప్రాంతంతో సంబంధం లేకుండా ప్రపంచవ్యాప్తంగా ఎంతో గుర్తింపు తెచ్చుకుంటారు. మమ్ముట్టి అటువంటి లెజెండరీ నటుడే. ఆయన నటించిన సినిమా వస్తుందంటే ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తారు. మమ్ముట్టి తాజా చిత్రం 'భ్రమయుగం' కూడా అలాగే అందరి దృష్టిని ఆకర్షించింది.

నైట్ షిఫ్ట్ స్టూడియోస్, వైనాట్ స్టూడియోస్ పతాకాలపై చక్రవర్తి రామచంద్ర, ఎస్. శశికాంత్ నిర్మించిన ఈ చిత్రం ఇటీవల మలయాళంలో విడుదలై బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. సినిమాలోని వైవిధ్యమైన కథాంశానికి, ఇందులోని మమ్ముట్టి అద్భుతమైన నటనను ప్రేక్షకులు, విమర్శకుల నుంచి ప్రశంసలు కురిశాయి. మమ్ముట్టితో పాటు అర్జున్ అశోకన్, సిద్ధార్థ్ భరతన్, అమల్దా లిజ్ వంటి నటీనటులు కూడా అద్భుతంగా నటించి మెప్పించిన ఈ చిత్రం.. ప్రేక్షకులకు వెండితెరపై ఓ కొత్త అనుభూతిని అందిస్తోంది.

రచయిత-దర్శకుడు రాహుల్ సదాశివన్, సినిమాటోగ్రాఫర్ షెహనాద్ జలాల్, ఆర్ట్ డైరెక్టర్ జోతిష్ శంకర్, సంగీత దర్శకుడు క్రిస్టో జేవియర్, ఎడిటర్ షఫీక్ మహమ్మద్ అలీ, సౌండ్ డిజైనర్ జయదేవన్ చక్కాడత్, ఫైనల్ మిక్స్ ఇంజనీర్ ఎం.ఆర్. రాజాకృష్ణన్.. ఇలా చిత్ర బృందమంతా మనసుపెట్టి పనిచేసి, సమిష్టి కృషితో అద్భుతమైన అవుట్ పుట్ ని అందించారు.

మలయాళం భాషలో ఇప్పటికే 'భ్రమయుగం' చిత్రాన్ని వీక్షించిన ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులు.. ఇది ప్రతి సినీ ప్రియుడు తప్పక చూసి అనుభూతి చెందాల్సిన సినిమా అని చెబుతున్నారు.

సిసలైన స్నేహానికి ప్రతిబింబం



ఆశిష్ గాంధీ, అశోక్ హీరోలుగా, వర్ష, హ్రితిక హీరోయిన్లుగా రాజశేఖర్ రావి దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'హద్దు లేదురా'. టైగర్ హిల్స్ ప్రొడక్షన్, స్వర్ణ పిక్చర్స్ బ్యానర్స్ పై వీరేష్ గాజుల బళ్లారి నిర్మిస్తున్నారు.

రావి మోహన్ రావు సహనిర్మాత. తాజాగా మేకర్స్ టీజర్‌ని లాంచ్ చేశారు. హీరో ఆశిష్ గాంధీ మాట్లాడుతూ,'నేను నటించిన 'నాటకం' టీజర్ ఇక్కడే లాంచ్ అయ్యింది. అది చాలా మంచి హిట్ అయ్యింది. అలాగే ఈ సినిమా కూడా పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను. మా సినిమా ఖచ్చితంగా ప్రేక్షకులని అలరిస్తుంది. అవుట్ పుట్ అద్భుతంగా వచ్చింది. ప్రతి ఒక్కరూ సినిమా చూసి ఆదరించాలి' అని అన్నారు. 'కృష్ణార్జునులు స్నేహంగా ఉంటూ వారి సమస్యలను ఎలా పరిష్కరించారో ఈ జనరేషన్‌లో ఇద్దరు స్నేహితులు కృష్ణార్జునులైతే వారికి వచ్చిన సమస్యలని ఎలా పరిష్కరిస్తారో ఇప్పటి యూత్‌కి కనెక్ట్ అయ్యేలా చాలా అద్భుతంగా తెరకెక్కించాం. ఆల్రెడీ షో వేశాం. చాలా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. సురేష్ ప్రొడక్షన్ లాంటి గొప్ప సంస్థకి సినిమా నచ్చడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. కమల్ కుమార్ అద్భుతమైన ఐదు పాటలు ఇచ్చారు. ఆయన మన మధ్య లేకపోవడం చాలా బాధకరం. ఆయన ఇచ్చిన పాటలు ప్రేక్షకుల మనసులో చిరస్థాయిగా నిలిచిపోతాయి. ఈ సినిమాలో క్లైమాక్స్ చాలా అద్భుతంగా వచ్చింది' అని దర్శకుడు రాజశేఖర్ రావి చెప్పారు.



సాయిరామ్ శంకర్, ఆశీమా నర్వాల్

అంతా.. ఒక పథకం ప్రకారం

వినోద్ విజయన్ ఫిలిమ్స్, విహరి సినిమా హౌజ్ బ్యానర్స్ పై సాయిరామ్ శంకర్, ఆశీమా నర్వాల్, శృతీ సోధిలు హీరో,హీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం 'ఒక పథకం ప్రకారం'.

ఎన్నో జాతీయ, అంతర్జాతీయ అవార్డులు అందుకున్న వినోద్ విజయన్ దీనికి దర్శకత్వం వహిస్తున్నారు. వినోద్ విజయన్, గార్లపాటి రమేష్ నిర్మించారు. ఈ చిత్రాన్ని మార్చిలో థియేటర్ విడుదల చేయనున్నట్లు ప్రకటించింది చిత్రబృందం.

ఈ సందర్భంగా నిర్మాత, దర్శకుడు వినోద్ విజయన్ మాట్లాడుతూ, 'విభిన్నమైన కథాంశంతో ఈ సినిమా రూపొందింది. ఈ థ్రిల్లర్ సినిమాలో హీరో సాయిరామ్ శంకర్ విభిన్నమైన, పవర్ ఫుల్ అడ్వకేట్ పాత్రలో కనిపిస్తారు. సముద్రఖని పోలీస్ ఆఫీసర్ పాత్రలో అత్యద్భుతంగా నటించారు. గోపిసుందర్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ సినిమాకే హైలైట్‌గా నిలుస్తుంది. రాహుల్ రాజ్ అద్భుతమైన రెండు పాటలు అందించగా, సిధ్ శ్రీరాం ఆ పాటలకు ప్రాణం పోశారు. ఇప్పటికే టిప్స్ మ్యూజిక్ ద్వారా విడుదలైన మొదటి పాట "ఒసారిలా రా" మంచి రెస్పాన్స్ అందుకుంది. డి.ఓ.పి రాజీవ్ రవి, ఆర్ట్ డైరెక్టర్ సంతోష్ రామన్, సౌండ్ ఎస్ రాధా కృష్ణన్, మేకప్ పట్టణం రషీద్, పట్టణం షా, ఇలా ఐదుగురు నేషనల్ అవార్డు విన్నర్స్ ఈ చిత్రానికి టెక్నీషియన్స్‌గా పని చేశారు' అని అన్నారు.

ప్రేక్షకుల్ని భయపెట్టడం ఖాయం

'కాలింగ్ బెల్', 'రాక్షసి' వంటి హర్రర్ థిల్లర్స్‌తో ప్రేక్షకుల్ని ఆకట్టుకుని దర్శకుడిగా తనకంటూ ఓ ప్రత్యేకమైన బ్రాండ్‌ని ఏర్పరుచుకున్నారు పన్నా రాయల్. మార్చి 1న రిలీజ్ అవుతున్న 'ఇంటి నెం.13' చిత్రంతో మరోసారి ప్రేక్షకుల్ని భయపెట్టేందుకు సిద్ధమవుతున్నారు. డిఫరెంట్ మిస్టీరియస్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ చిత్రాన్ని రీగల్ ఫిలిం ప్రొడక్షన్స్ పతాకంపై డా. బర్కతుల్లా సమర్పణలో హేసన్ పాషా నిర్మించారు. సినిమా రిలీజ్ అవుతున్న నేపథ్యంలో చిత్ర రిలీజ్ పోస్టర్‌ను విడుదల చేసింది చిత్ర యూనిట్. దర్శకుడు పన్నారాయల్ మాట్లాడుతూ,'ఇప్పటివరకు తెలుగు ఆడియన్స్ ఎన్నో హర్రర్ సినిమాలు చూశారు. వాటికి పూర్తి భిన్నంగా ఉండే సినిమా ఇది. సినిమాలో ప్రతి పది నిమిషాలకు వచ్చే ట్విస్ట్‌తో ఆడియన్స్ థ్రిల్ అవుతారు. హర్రర్ జోనర్‌లో ఈ సినిమా డెఫినెట్‌గా ఒక కొత్త ట్రెండ్‌ని క్రియేట్ చేస్తుంది. టెక్నికల్ వేల్యూస్ ఈ సినిమాకి పెద్ద ప్లస్‌పాయింట్ అని చెప్పొచ్చు' అని అన్నారు. 'పన్నా నాకు ఏదైతే చెప్పారో దాన్ని యాజిటీజ్‌గా స్క్రీన్‌పై ప్రజెంట్ చేశారు. ఒక కొత్త తరహా చిత్రమిది' అని నిర్మాత హేసన్ పాషా తెలిపారు.



Printed and Published by Nandayla Narsimha Reddy on behalf of Navatelangana Printers Private Limited, Printed at Navatelangana Printers Private Limited Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Telangana State, Published at Navatelangana Printers Private Limited, Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60886